శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

ము ౫.] రాజమహేంద్రవరము. మన్మథసంవత్సర ఆషాఢమాసము. [సంచిక. ౧.

కృతివిమర్శనము.

సునందనీపరిణయము:—బళ్ళారిమునసఫుకోర్టులో న్యాయవాదియగు మ-రా-శ్రీ కోలాచలం శ్రీనివాసరావు పంతులవారిచే రచియింపఁబడిన 'దురాశాభంగ' మను అపర నామముగల 'సునందనీపరిణయ' మను నవీనమైన తెలుఁగు నాటకము మాకార్యస్థానముఁ జేరినది. ఇది యైదంకముల నాటకము. ఇందలికథ రమ్యమై మనోహరముగా నుండును. దురాశాపరులోనయి కళింగదేశాధీశ్వరుని మంత్రియగు సుమతిచేఁ జేయఁబడిన దుష్కార్యములు చక్కఁగ వర్ణింపఁబడినవి. నాటకమునందుఁ బద్యములు దరువులు మొదలగునవి మెండుగనున్నవి. నాటకారంభమునందును నాటకాంతమునందును గల బంధవృత్తములచే నీకవి బంధకవిత్వమందు మిగుల ప్రౌఢిగలవాఁడని చూపట్టుచున్నది. ఈ నాటకమునందు శృంగారరసము ప్రధానమైనదిగా గానుపించుచున్నది. శైలి మృదువై నాతికఠినమైయున్నది. వలయువారు గ్రంథకర్తగారికి వ్రాసి పుస్తకములను తీసికొనవచ్చును. దీనివెల యొకరూపాయి. ఈ గ్రంథంబున నానావిధ వృత్తంబులు గానుపించుచున్నవి. గ్రంథకర్తగారి శైలి నుదాహరించుటకై కొన్నిపద్యంబుల నీక్రిందఁ బొందుపఱచుచున్నాము.

మ. మనుమేఘుండను వడ్డి వర్తకుఁడు, తా భూలోక జీవాళికిన్
ఘనరూపంబున నప్పులిచ్చి, మఱల న్గాలంబులో నీక యీ
మనుజుల్మోసము సేయ; ధూర్తుఁడగు నా మార్తాండునింబంపి, ము
న్గొని సేవించినయప్పు వడ్డి మొదలుంగోఁజాఁడు నత్యుగ్రుఁడై. తృతీయాంకము.

ఉ. అంగజ సంగరంబుల నవాంగనలందమిఁ జూడ వాయువు
ప్పొంగుచు, గుబ్బసందులకుఁ బోయిన, నాథులుగాంచి తాడనా
భంగురఘట్టనాది బహుభంగుల నేఁచుచు, ఘర్మనీరధిన్
గ్రుంగఁగ ముంచియెత్తినిడఁ, గూడె వనంబుల గూఢగామియై. తృ.

మ. హరిణంబుంచును, దోషజన్ముఁడహహా! హాలాహలంబాత్మలో
ధరియించున్, ఘనమార్గమంచు, బయలం దాఁదారు; మిత్రాగమం
బరయన్గానఁడు రాకఁగూడఁ; గుజవర్గానందుఁడై నిక్కెడున్
సిరితోఁబుట్టినవానికీగుణము సంసిద్ధంబుగాదే భువిన్? తృతీయాంక.

చ. భువినవిధేయసేవకునిఁ బ్రోచుట చెంగటఁ బామువెంచుటే,
యవినయపుత్రుఁ బెంచుటది యాఁకొనుబెబ్బులి నింటనుంచుటే,
సవతుల నింటనుంచుటది సౌఖ్యముల న్మెడఁబట్టి గెంటుటే,
తివిరి కృతఘ్నుసాకుటది తీపని హాలహలంబుఁ గ్రోలుటే. తృతీయాంకము.

గీ. ఓపికనుబాపు,బుద్ధినిమాపు,సుఖము।నాఁపు,నురుపాపములఁగూర్పు,నోపు,నయము
ద్రాపుఁబెడఁబాపు,రూపునుమాపు,నౌర।।కోపమనురోగతాపంబుడాపవలదె?
పంచమాంకము.

చిత్రనళీయనాటకము.

బళ్ళారిమండల న్యాయస్థానమందలి న్యాయవాదియు, 'ఆంధ్రగీర్వాణ కర్ణాట కాంగిలేయ గీర్విశారదుండు' ను నగు ధర్మవరము, రామకృష్ణమాచార్యులచే రచింపఁబడిన చిత్రనళీయమను నూతననాటకము మాకార్యస్థానము నలంకరించినది. ఇందలి కథాంశము నళ దమయంతుల చరిత్ర. ఇం దైదంకములుగలవు. దరువులు పద్యములు మొదలగునవి మెండుగానున్నవి. శైలి సులభమై సర్వజనసామాన్య గ్రాహ్యమై యున్నది. గ్రంథకర్తగారు కన్నడభాషయందుగూడ కొన్ని నాటకములను వ్రాసియున్నట్టు పీఠికలో దెలియఁజేసియున్నారు. సరసవినోదినీ సభకై గ్రంథకర్తగారిరువది నాటకంబుల రచించియున్నారు. వీరిశైలి నుదాహరించుటకీక్రింద గొన్నిపద్యంబుల వ్రాయుచున్నారము.

శా. ఆనందంబు లభింప మేనఁ బులకల్ హర్షాశ్రువుల్ప్రొంగగా
వేనోళ్ళాలియింపఁగంటిమి నళోర్వీనాథ చూడామణి
న్నానాభూప కిరీటసంఘటిత రత్నవ్రాత నిర్యాత శో
భానీరాజిత పాదపంకజుని నూభాగ్యంబు సామాన్యమే.

ఉ. కాంతదిగంతసంచయ వికాసితచంద్రవిభావిరాజితా
నంత యశస్సనాథుని నళావని నాథువరించినట్టి దు
ర్దాంత పతివ్రతామహిమధన్యను పెండియుఁ బెండ్లిసేయఁగా
నంతటి మూర్ఖజాతుఁడనె యంతటి వెఱ్ఱినె యంతద్రోహినే.

ఒడయనంబివిలాసము.

ఈ గ్రంథము నరసాపురము తాలూకాలోచేరిన ఆచంట గ్రామముయొక్క స్థలపురాణము. ఇది అజ్జరపు పేర కవిగారిచే రచియింపఁబడినది. ఈ గ్రంథకర్త కాలమును నిర్ణయించుటకుఁ దగిన ఆధారములేవియు ప్రస్తుతమందుఁ గానరాకున్నవి. కొందఱి యభిప్రాయ మీగ్రంథకర్త బమ్మెర పోతరాజుగారి భావమరిదియని యూహించుచున్నారుగాని అట్టియూహ కొన్నివిషయములను పట్టిచూడగా సరియైనదికాదని మాకుఁ దోఁచుచున్నది. గ్రంథకర్తశైలి మిగుల రమ్యమై రసవంతమైయున్నది. పాకము ద్రాక్షాపాకము. కథకూడ మిక్కిలి మనోహరముగా నుండును. ఈ గ్రంథ మిదివఱకు అచ్చుపడియుండలేదు. ఈమధ్యను ఆచంట సూర్యనారాయణరాజుగారిచేనచ్చొత్తింపఁబడి ప్రకటింపఁబడినది. ఈప్రతియందు దప్పులు మెండుగాఁ గానుపించుచున్నవి. వలయువారీగ్రంథము ఆచంట సూర్యనారాయణరాజుగారిపేర అత్తిలి గ్రామమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. దీనివెల తొమ్మిది అణాలు.

'శారద'

అత్తిలిలో మహారాజశ్రీ ఆచంట సూర్యనారాయణరాజుగారిచేఁ బ్రకటింపఁబడుచున్న 'శారద' యను మాసపత్రిక మొదటిసంచిక మాకందినది. ఇదివిద్యార్థులయొక్కయు పాఠశాలోపాధ్యాయులయొక్కయు ఉపయోగార్థము ప్రచురింపఁబడుచున్నది. పేరుకూడ సార్థకనామమయ్యే యున్నది. ఈ శారదపత్రిక చిరకాలము వర్థిల్లుఁగాత.

A. S.

ఉత్సాహము.

తే. మూలఁగూర్చుండి చింతాబ్ధి మునిఁగిమునిఁగి। వనటవందురి వందురి వనరివనరి
కాలకర్మ ఫలాకాంత్రలీల నోరు। తెఱచుకంటెను మేలుముందఱకుఁబోక.

తే వ్యర్థమనఁబోకయెన్నండునవనిదేహ। యాత్ర సల్పెడు నవ్వారలనుదినంబు
నెదురెదురఁబోవధృతిఁబూనియెలమిమిగుల। నెగడుదురుగాక పెఱవారునెగడఁగలరె.

తే. కన్నుగిలిగి మెలంగఁగఁ గలుగుదేని। నాలుకెడపక యాడింపఁ జాలుదేని
యిడుము గుడువంగవలసిన యెడనడలక। కడిమి యెడదనునిలుపంగఁ గలుగుదేని.

ఆ. వసుధవేనవేలు వైరులు పయిఁబడి। శౌర్యమేని వారిఁ బోరలీల
గెలుతుసుమ్మినరుఁడ గెలుపేలరాదను। వాగలూరులకంటె బలులుగారె.

తే. కానముందంజ వేయుము కడఁగి సృష్టి। రుంతవై సూటిగా నీదుత్రోవనడుము
నీసిరియు విద్యతేజంబు నీసుకతన। నోరు వకకాల్లు ప్రేలెడు వారినుఱక.

తే. ఓటువడవంచు నిచ్చలు నుత్సహించి । పాటువడువాని సద్బుద్ధి పాటవమున
వడివడిన్ వాని యెవ్వనివారుపొడవ । డంగుద్ధురుదాన నెల్ల యడ్డములుతీఱు. ౬.

ఆ. అన్ననీదు బాల్యమందునఁ గౌమార । మందు యౌవనంబునందువార్ధ
కంబునందు నీవు కార్యముల్ సేయుచో । వ్యర్థమనకు మనెడి వాక్కు నూను. ౭.

క. ఇడుమలు గుడిచెడు నత్తఱిఁ । గడుసుఖములు గుడుచుతఱిని గడఁక యెలర్పక
నడుతుము మాకు జయము చే । పడుఁ గష్టము వ్యర్థమంచుఁ బలుకము సుమ్మీ. ౮.

మిడుఁగురుఁబురువు.

తే. అల్ల దేయేటి యాచాయ ననుదినంబు । పవలుకంటికిఁ గనరాక పరిపరివిధ
ముల వెలుంగుచు రేలెల్ల నెలమిఁ బుట్టుఁ । దిరుగుచున్నది మిడుఁగుఱుఁబురువుగంటె.

తే. ఇందు దానిప్రయోజన మెట్టులున్న । మనకు రవి శశితారకలను సృజించి
మింటవెలుఁగంగఁజేయు నమ్మేటివిభుఁడు । దానికొలఁదికిఁ దగువెల్గు దయనొసంగె.

తే. అవనినిసుమంత కొలఁదిదియైన దీని । కాంతిరేయిటఁ దెరువరి కాలుజాయి
తగిలిపడకుండఁ జూపంగఁ దగునుగాన । నక్కటా దీనినెన్నండు ద్రొక్కఁబోక

తే. తెరువరీ నీవునడిచెడు తెఱ్ఱుకన్ను । భ్రమయకరయుము జాగ్రదవస్థగలిగి
యనుచుఁ జెప్పంగఁ గాఁబోలు నల్లదివ్వె । యిచ్చె మనలకుఁ గరుణతో నీశ్వరుండు.

తే. దాని భగవంతుఁడే వెల్గ నానతిచ్చె । నానతిచ్చుట రిత్తగా దకటవాని
భావమెట్లున్న మదిశంక వదిలినరుఁడ । యెఱుఁగు మిదిదేవ నిశ్చయమ్మింతవట్టు.

బొండుమల్లె.

తే. అల్ల మీనాక్షి మధుప్రన కంపినట్టి । బొండుమల్లియ వానకు మెంతఁతడిసె
నల్ల తడిపెల్లు భారమై యకటతోఁపఁ । బువ్వ తనతలవాల్చెను నుద్దుపోఁప. ౧.

తే. దానికడుపెల్ల నీరయ్యె దానిరేకు । లెల్లఁదడిసెను జెల్లుల్లసిల్లులతలఁ
గరము సొంపారుతోడి మొగ్గలను బాసి । వచ్చితినటంచు నదియేడ్చు పగిదిఁదోఁచె.

తే. చింతఁ గన్నీరుమున్నీరు చేయు మల్లి । క యనుభవయోగ్యగాదైనఁ గరుణఁబాలి
పట్టి యాడించితిని బిట్టుబంతిఁబోలె । నంతపూనఁగ తేకులు నకటరాలె. ౩.

తే. ఇట్టిదేసుమ్మి క్రూరులై యింపుఁ గొంద । ఱకటనెవ్వగఁ బొగిలెడు నట్టిమృదుహృ
దయుల రొడవారిదైన హృదయముపగులు । నంచు నెంచక నాదగముంచువిధము. ౪.

తే. అల్లమృదు మల్లికను మెల్లనార్తునేనిఁ । గొండొకింపులు విభునొద్దఁ గులుకుఁగదవె
నేర్పుతో మెల్లమెల్లఁ గన్నెటినొత్తఁ । బరగఁ జిలునగ విగురొత్తవచ్చుఁగదవె.

తా- లక్ష్మీనరసింహారావు.

ఘనతకెక్కిన స్త్రీపురుషుల చరిత్రము.

(౪ వ సంపుటము. ౧౧౪ పుటశేషము.)

ఆన 1874 వ సంవత్సరమునందు ఘనతకెక్కిన శ్రీ నార్త్‌బ్రూక్ ప్రభువుగారు మహారాజాగారి దర్శనమునకు వచ్చిరి. 1876 వ సంవత్సరమునందు దరబార్ గౌరవమును పొందిరి. ఈకుటుంబమువారి కెప్పుడును మర్యాదగుండ్లు వేయఁబడు మామూలు కలదు 1870 వ సంవత్సరము జనవరినెలలో హిజ్ రాయల్ హైనెస్ ది డ్యూక్ ఆఫ్ యెడింబరో ప్రభువుగారును, 1876 వ సంవత్సరను జనవరినెలలో హిజ్ రాయల్ హైనెస్ ది ప్రిన్స్ ఆఫ్ వేల్సు ప్రభువుగారును శ్రీ మహారాజుగారిని కాశీపట్టణమందు సందర్శించిరి. ఎడింబరో ప్రభువుగారు శ్రీ మహారాజుగారికి శ్రీరాణిగారి కుటుంబముయొక్క ప్రతిమయు, నొకకత్తియు బహుమానమిచ్చిరి. శ్రీప్రిన్స్ ఆఫ్ వేల్సు ప్రభువుగారదివరకే చెన్నపట్టణమందు 1875 వ సంవత్సరము డిశంబరు నెలలో శ్రీ మహారాజుగారిని సందర్శించినప్పుడు బంగారు ప్రతిమయు, ఉంగరమును, పటకాతో గూడిన ఖడ్గమును కానుకగా నిచ్చిరి. ఇంతియకాక మంచిపుపాకియు, దంతపుకొండా, శ్రీరాణిగారి కుటుంబమువారి పటములుగల యొకపుస్తకమును, పలువిధములగు రంగులనుగూర్చిన శాస్త్రసంబంధమైన పుస్తకము నొకదానినికూడ బహుమతి యొసగిరి. పైన చెప్పఁబడిన వస్తువులన్నిటిమీఁదను ‘ఘనతకెక్కిన శ్రీప్రిన్స్ ఆఫ్ వేల్సు ప్రభువుగారిచే ఘనతకెక్కిన మహారాజా మిర్జా విజయరామ గజపతిరాజ్ మన్యసుల్తాన్ బహదర్ కె. సి. యస్. ఐ. ఆఫ్ విజయనగరము గారికి బహుమానమీయఁబడిన’ దని చెక్కబడియున్నది. అప్పుడప్పుడు శ్రీమహారాణీగారు శ్రీమహరాజుగారిపేర నుత్తరములు వ్రాయువాడుకకూడ కలదు.

ఆఖరుపర్యాయము బంగాళాదేశమును పశ్చిమోత్తర పరగణాలను సందర్శించిన వెనుక శ్రీ మహారాజుగారు 1876 వ సంవత్సరము యేప్రల్ 28 వ తేదిని విజయనగరము జేరిరి. చట్టనిర్మాణసభలో సాంఘికులుగా నుండుటకు నాలవసారి శ్రీ లిట్టన్ ప్రభువుగారు కోరినప్పుడు శరీరమందలి రుగ్మతచే శ్రీ మహారాజుగారంగుల కియ్యకొనరైరి. తరువాత మూడుసంవత్సరములు నెమ్మదిగా కాలము గడపిరి.

వారు స్వగ్రామమును చేరిన మూడవసంవత్సరమునం దనగా 1879 వ సంవత్సరము యేప్రల్ నెల 28 వ తేదిని శ్రీమహారాజుగారు పరలోకగతులైరి. మరణతత్పూర్వము పదునెనిమిది దినములుజ్వరముతో బాధపడిరి. ఆయన 30 సంవత్సరములు 11 మాసముల 23 దినములు అవిచ్ఛిన్నముగా రాజ్యపరిపాలనఁ జేసిరి.

శ్రీ మహారాజాగారి మరణవార్త వినినతోడనే లార్డు లిట్టను ప్రభువుగారును, శ్రీ ప్రిన్సిఆఫ్‌వేల్సు ప్రభువుగారును, ది డ్యూక్ ఆఫ్ బక్కింగామ్ ప్రభువుగారును, ఘనతకెక్కిన సర్-యఫ్-పి-హెయిన్సుగారును, శ్రీ సయామువేశపు చక్రవర్తిగారును, నవాబ్ సర్‌సలార్‌జంగ్ బహదరు జి-సి-యస్-ఐ-గారును, నేపాళదేశపు మహారాజుగారగు జగత్‌జంగు బహదరుగారును, జైపూరు మహారాజుగారును, ఇందూరు మహారాజుగారును, తిరువాన్కూరు మహారాజుగారు మొదలగువారందఱు శ్రీ కుమార మహారాజుగారికి తంతిసమాచారములు ఉత్తరములద్వారా వారి విచారమును తెలియఁజేసిరి.

శ్రీ మహారాజుగారి యనంతరము వారి కుమాళ్ళగు శ్రీ మహారాజా ఆనందగజపతిరాజు బహద్దరుగారు సింహాసనమునకు వచ్చిరి. వీరికిఁగల విద్యాసామర్థ్యమును, [illegible]ర్యమును, దానశీలత, ప్రజానురాగమును సమస్తదేశములవారికి విశదమయ్యేన్నవి. వీరి సుగుణసంపదవలన తండ్రిగారితో సమానమైన ప్రఖ్యాతిగాంచుచున్నారు. కొన్ని విషయములలో వీరి ఖ్యాతి తండ్రిగారికంటెగూడ గొప్పదియని చెప్పవచ్చును. మదరాసు రాజకీయశాసన నిర్మాణసభలో వీరు చిరకాలమునుండి సాంఘికులుగానున్న సంగతి అందరకు తెలిసినవిషయమయ్యే యున్నది. వీరి పరిపాలన మిగుల శ్లాఘనీయమైనది.

లేటు మహారాజాగారి ప్రఖ్యాతి జగద్విఖ్యాతమైయున్నది. వారి సుగుణాతిశయముచే స్వదేశీయులలో మిగుల వన్నెగాంచి దొరతనమువారివలనను, ఇతరదేశీయులవలనను మిక్కిలి శ్లాఘింపఁబడెను. స్వదేశప్రభువులలో వీరితో సమానమైన ఖ్యాతిగాంచిన వారెవ్వరునులేరు. వారికిఁగల యశ్వ విద్యానైపుణ్యము, వేఁటయందలి యాసక్తి, ఇతరదేశీయుల యాటలయందు సామర్థ్యము మిగుల శ్లాఘాపాత్రములు.

పైన చెప్పిన యంశము లన్నిటికంటెను ముఖ్యమైనదియును, స్వదేశీయులకెల్లపుడు వారిని మఱపునకు రాకుండజేయునదియు లేటు మహారాజుగారి దానశీలతయే యని చెప్ప నక్కఱలేదు. వారికిఁగల దాతృత్వ సంపద మరియేస్వదేశప్రభువులకును లేదు. వారి దాతృత్వము డంబముకొఱకు చేయఁబడినదికాదు. స్వదేశమందుమాత్రమే చేయఁబడినదికాదు. ప్రజలక్షేమము నభివృద్ధిపరచు ప్రతివిషయమునకు వారు చాలినంత ద్రవ్యమును వినియోగపరచియున్నారు. వారి దాతృత్వమహిమ హిందూదేశమందే కాక ఇంగ్లాండునందుకూడ వ్యాపించియున్నది.

ధార్మికుండను ఖ్యాతిగాంచిన యీ ప్రభువు దొరతనమువారి యెడల మిగుల భక్తివిశ్వాసములు గలిగియుండెను. వారు ౧౯౧౪వ సంవత్సరము కలహములో దొరతనమువారికిఁ జేసిన సాహాయ్యమునకు మదరాసు గవర్నరుగారగు లార్డు హారీసు ప్రభువుగారొక వజ్రపుటుంగరముపై ‘‘సదావిశ్వాసముగల’’అను వాక్యమును చెక్కించి దానిని శ్రీ మహారాజుగారికి గానుకగా సమర్పించిరి.

శ్రీ గవర్నరు జనరల్‌గారి శాసన నిర్మాణసభలో వీరు దేశమునకు జేసిన యుపకారము మిగుల శ్లాఘనీయమైనది. ఆయనను మూడుపర్యాయములు దొరతనమువారా స్థానమునకు నియమించిరి. ఇప్పుడు మన దేశములో శాస్త్రముగా వాడఁబడుచున్న ‘‘మెజారిటీ బిల్లును’’ వీరివలననే చట్టముక్రింద నేర్పాటు గాఁబడినది. స్వదేశీయులలో నిట్టి కార్యమును చేసినవారిలో వీరలే మొదటివారు.

శ్రీ మహారాజాగారి దాతృత్వమునుగూర్చి పైన చెప్పియున్నాము. ఆయనచని పోయేవఱకు పదిహేనులక్షల ద్రవ్యముకలదు. ఆయన సంస్థానములో విశేషద్రవ్యము కర్చుపెట్టినారు. ' రోడ్లు, వంతెనలు మొదలగువానికొఱకు లక్షలకొలది ధనము వ్యయపరచియున్నారు. హైస్కూలు నొకదానిని, సంస్కృతపాఠశాలయు, బాలికా పాఠశాలయు, శిల్పిశాస్త్రముల నేర్పు పాఠశాలయును స్థాపించిరి. శ్రీ ప్రిన్స్ ఆఫ్ వేల్సుగారి హిందూస్థాన సందర్శన గౌరవసూచనార్థముగా నొక పెద్ద బాజారును కట్టించి దానికి ‘ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్టు’ అని పేరుపెట్టిరి. మదరాసులో నయిదు బాలికాపాఠశాలలను స్థాపించి, యొక యున్నత స్థలమందు ‘చలమ’ నొకదానినికూడ నేర్పరచియున్నారు. శ్రీ మహారాజుగారెప్పుడును కాశీపట్టణమునకు మఱపురుకారు. ఎచ్చటఁజూచినను ఆయన చేసిన ఘనకార్యములు జ్ఞప్తికివచ్చును. ఆ పట్టణమునందు ఆంగ్లేయులకు రాకెట్టుకోర్టు నొకదానిని, కార్మైకెల్ లైబ్రెరీ అను పుస్తకభాండాగారమును, విజయనగరము డిస్పెన్సరీ అను వైద్యశాలయును స్థాపించుటయేకాక జనోపయోగమై కాశీనగరమునకు శ్రీ డ్యూక్ ఆఫ్ ఎడింబరో ప్రభువువారు వచ్చినప్పుడు వారి సందర్శనసూచనార్థమై యొక పురమందిరమును కూడఁ గట్టించిరి. బాలికలకై నాలుగు పాఠశాలలనుకూడ నేర్పరచిరి. ప్రయాగపట్టణమందుకూడ వీరు విశేషముగా దాతృత్వమును జేసియున్నారు. మ్యూర్ కాలేజీ భవనమునకు లక్షరూపాయిల నిచ్చియున్నారు. ఒక ‘క్లాక్‌టవర్’ను కూడ గట్టించియున్నారు. మన దేశమందలి ‘సివిల్ యింజనియరింగ్ కాలేజీలలో విద్యార్థివేతనముల నేర్పఱచియున్నారు. కలకత్తా, మదరాస్, అలిఘుర్, కటకం, గాజీపూర్, మొదలగు పట్టణములలోనున్న శాస్త్ర పాఠశాలలు మొదలగువానికి విశేషధనము నిచ్చియున్నారు. లండను పట్టణమందలి

హైడ్ పార్కు' నందలి నల్లరాతితోఁ గట్టఁబడిన శృంగారమైన చెలమ (Fountain) వీరు కట్టించినదయ్యే యున్నది. ఇంగ్లాండునందలి 'వింబల్డన్' లో ప్రతిసంవత్సరము లార్డుస్, కామన్స్ దెబ్బలాడునట్టి "గిన్నె" శ్రీ మహారాజుగారి పేరెప్పుడును ఇంగ్లాండులో మఱవకుండఁ జేయుచున్నది. ఆయన దాతృత్వమును కొనియాడుటకు మనము చాలము.

హిందూదేశమందు ఆంగ్లేయదొరతనము స్థాపింపఁబడినదిమొదలు, స్వదేశ ప్రభువులలో దొరతనమువారితో నతిమిత్రత్వము కలిగి లేటు మహారాజాగారివలె ప్రసిద్ధిగాంచినవారెవ్వరును లేరు. వారి కుమారులగు యిప్పటి మహారాజుగారన్ని విధములచేతను తండ్రిగారితో సమానమైన కీర్తిని సంపాదించుచున్నారు. ఈసంస్థానముయొక్క విస్తీర్ణము సుమారెనిమిదివేల చదరపుమైళ్లు. జనము ౯ లక్షలు.

ఆ. సుందరరామయ్య.

రామాభ్యుదయము. (౨౪౪-పుట శేషము)

వ. అనిపలికి కీలామాలికాభీలంబైన వాలంబు ద్రిప్పుచు.

ఉ. కోటలమీఁదఁ జుట్టుఁజని గొప్పయలంగపు టిండ్లుచూడి య
ప్పేటికినెల్ల నట్టనడువీథిని మీటుగఁ గట్టిపట్టి శృం
గాటక చంద్రశాలకొన గాలిచి యాయెఱమంటలంటి యె
ప్పాట నటించునోయనుచుఁ బావనివేడుకఁ జూచుచున్నెడన్.

చ. అనలజ్వాల వినిర్మితాంగద కిరీటాభీలన్గై రావణా
ది నిలింపాహితకోటి నాహుతి గొనందెంపూని సాక్షాత్కరిం
చెనొకో తద్దురితాధిదేవతయనం జిచ్చుట్టకడుం గోటవెం
టను ద్యోత్తోనుమేడను న్నిగిడిమంటన్ లంకచూపట్టినన్.

గీ. అలబలంబులేచెఁ గలయంగ మందిరా । గ్రంబులకును నిండుకడవ లెక్కెఁ
గల్లుమిమ్ములెసఁగె నల్లోలకీలికి । లోపశాంతియెందు నొదవదయ్యె.

వ. వెండియుఁ దచ్చండకిరణ తనయామాత్య ప్రతిష్ఠిత పవనసఖ బహుముఖశిఖా సంఘాతంబులు నిరస్త విఘాతంబులై బందిమందిరంబులఁ గ్రందుకొను బృందారక పురంధ్రీ సందోహంబుల నిట్టూర్పు గాడ్పుల సాహాయ్యంబువడసి పొనుంగువడని సహస్రాక్ష పీఠా విక్షిప్తంబులగు నిప్పులం దప్పులువట్టి విస్ఫులింగంబులు మొంగోలు పొంజులై తేజరిల్ల సీతాశాతోదరీ హృదయ పరితాపంపు టుడుకుం బుడికి పుచ్చుకొని పెచ్చుపెరిగిన సెగ దిగంతంబుల దీటుకొన గవనులు రవులుకొలిపి కోటలకు బీటలు నెఱపి మళిగలవెలింగి మేలుమచ్చులు నేలకుందెచ్చి హట్టంబులు ముట్టుకోలు వట్టి వాడలుగోడలు చిక్కంజేసి లాయంబుల కపాయంబు దెచ్చి గుల్లగుల్లిచి నగళ్ళకు నడచి చవికెల నప్పళించి చప్పరంబుల కెసరుపెట్టి యుప్పరిగల కుప్పరంబు లెగసి పొగసిన పొగల నఘమన్నిగుడునప్పుడు కప్పుం గుప్పసంబులు దొడవిన వడువును భాసురభసిత ధూసరంబులైన యపుడు యోగి వేషంబులం బొషించిన సంచును విటంకమణి విభావిసరంబులతోడ జోడైకూడినపుడు విందులం గలసిన చందంబున చటచటత్కార చమత్కారంబులం దేఱిన యపుడు వికవిక నగిన యనువునుం జూపుచుఁ దమవేఁడిమిం దామతాళుకొనంజాలక చనుపోలికఁ గేళీ కాననంబులు దూఱియు దూపటిలినజాడం గ్రీడాసరోవరంబులకుం జేరియు నాఁకటి సోఁకోర్వనికాఁకం బోలెఁ బాకశాలలకుం బరువులువాఱియు వారింపరాకయ చేష్ట విహారంబులు సలుపుచుండె నయ్యవసరంబున.

సీ. పొదివితేఁ గానక పొత్తులలోపట్లఁ బోనాడుకొనినలేఁ బురిటియాండ్రుఁ
బొగచుట్టుకొనవెంటఁ దగులనేరని వయస్యలనోసపోయిన జవ్వనులును

దొడవులేమేనియు వెడలింపఁ బోనిచ్చి పతులఁ గోల్పోయిన భామినులును
నరుగలేనిముసళ్ళ న త్తమామలఁబాయఁ జాలైనపోషిత భర్తృకలును
జాలిఁ దమతమ ముంగిళ్ళఁ గూలఁబడుచు । నూఁచముట్టుగ గీనులాహుతిగొనంగ
ముఖరపావక శిఖలపై మోఁదుకొనిరి । యది దశగ్రీవు కీడుగా నరయరేమొ.

క. పాకారిదుర్గాలోక । ప్రాకారాకారపుర పరాభవపరిపా
కాకులులై కాకులవలెఁ । గాకైచనఁ జొచ్చిరెల్ల కడలకు నసురల్.

క. తనకొంప గాలఁదెచ్చెన్ । దనుజ కులక్షోభ గాంచ దశకంఠుఁ డిలా
తనయనని పలుకఁ దొడఁగిరి । కని తెలిసిన పెద్దవరుసగల తొలివేల్పుల్.

చ. వనచర వీరుఁడానగరి వాకిట మున్నటులన్ హితంబు ప
ల్కిన కతనన్ విభీషణ నికేతనవాటి సకేతనంబుగా
ననలశిఖానికాయముల యావళిఁబోవకయుండఁగాచి త
క్కినపురమంతయుం గెడపి కేవలభస్మముగాఁగఁజూచినన్.

క. ఆయెఁగదా వచ్చినపని । పోయెద నిఁక నిన్న నింతప్రొద్దున నేనున్
మాయంగదాదులుం బెడ । వాయక జలరాశి వేలపైనుంటిమిగా.

క. ఈమేలివార్తనాచే । వేమాఱున్ గ్రుచ్చిగ్రుచ్చి వినుదనుకఁగుల
స్వాములకెంతయుఁ జింతా । సామగ్రీమంతములు నిజస్వాంతంబుల్.

చ. అనుచుఁ బ్రవాళవల్లికలయల్లికలం బొడువాటి పోఁక ప్రమా
ణానరినరీతినున్న తనయున్నతవాలము వహ్నికీలముల్
పెనఁగొనఁ బొల్పుదానిఁ గదలింపుచు రాముని రాణివాసముం
డినయెడకు న్వెసంజనివినీతిమెయిం బ్రణమిల్లి నిల్చినన్.

క. గొబ్బూరివంశమణిహ । న్నిబ్బరగండాంక మేదినీశ్వరతిలకా
బిబ్బోకవతీ మదన క । దుబ్బంధుర సురభికీర్తి కుసుమోత్తంసా.

ఉ. చిత్తసరోరుహాంతర వశీకృత నందకుమారభృంగ భూ
భృత్తిలక స్తవార్హా రణభీకర పట్టు తలాడరాయ రా
హుత్త భుజంగకార్ముక రఘూత్తమ కృత్తమహారిసాహితీ
విత్తమవిత్తమర్దిత కవివ్రజదైన్యవదాన్యశేఖరా.

క. యజ్వజనాధార ప్రతా । పజ్వాలిగ్రస్తరిపు నృపాలారణ్యా
బుజ్వాలాపకలాప స । ముజ్జ్వల గుణకాండ హత్తు మువ్వరగండా.

గద్య. ఇది శ్రీమదొంటిమెట్ట రఘువీరశతక నిర్మాణకర్మఠ జగదేకఖ్యాతి ధుర్యా య్యల
రాజు తిప్పయమనీషి పర్వతాభిధాన పౌత్రాక్క యార్యపుత్ర పరిశీలితసమిద్ధ

రామానుజమతసిద్ధాంతమర్మ ముమ్మడి వరదాచార్యకటాక్ష వీక్షాపాత్రహృదయ పద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవి ప్రణీతంబయిన రామాభ్యుదయ మహా ప్రబంధంబునందు షష్ఠమాశ్వాసము.

సప్తమాశ్వాసము.

క. శ్రీలలనానాయకపద । నాళీకరసానుభూత్య నారతనంద
ప్రోలంబ సకల దిగ్జయ । శీలా గొబ్బూరి నారసింహనృపాలా.

వ. అవధరింపుము తదనంతర కథావిధానం బెట్టిదనిన.

క. వాలవలద్వహ్ని శిఖా । మాలికలీక్షించి జాలిమాలిన్ సీతా
నాళీకవదన పెదవులు । నాలుకతుదఁ దడుపుకొనఁగ నగినగచరుఁడున్.

గీ. వెఱపునటియించెదేటికి విశ్వజనని । బిరుదుకెందమ్మి దండలై బెరసినాకుఁ
దోఁకనంటినమంటలు తోడుచూప । నెంత దీవించితివొకాని యిచటనుండి.

క. కాకున్నఁ గెంపు వెన్నెల । రేకులవలెఁ జలువ గుమ్మరించునె తల్లీ
యీకారుమంట లిటులన్ । నీకున్నీమహిమచూప నేఁబని వింటిన్.

వ. అని పునఃపునః ప్రణామంబు లాచరించి యాచారపవిత్రయగు నప్పద్మపత్రనేత్ర చేత ననుజ్ఞాతుండై యుత్తరదిశా వియత్తలంబున కెగసి సంరంభ విజృంభణంబున నంభోధిపయిం జనుచు నల్లోలంబులగు కల్లోలంబులం దన వాలానల జ్వాలలు జాళించుకొని నిజజంఘా విశృంఖల మారుతంబులచేత దూరోద్ధూతంబులై శరచ్ఛర దశకల సంఘాతంబులు గోలాంగూలంబుల వేలంబులమీఁదం బడుచున్నం గనుంగొని యందు విచార నిశ్చయవేదులైన జాంబవదాదు లుప్పొంగి తప్పదిది యప్పవన తనయాగమన వేగంబయగు నతండు దడయకవచ్చుటం బోయిన పనిపండుకాని కాయగాదని చాయగాఁ దనమాటలయె తలపోసికొనుచుండ నద్దండునకుఁ గన్నుల పండువై తోఁచ నేలాపులినంబున వాలి వాలినందనునకుం బ్రణమిల్లి యెల్లరకుం దేటతెల్లంబుగాఁ గార్యసిద్ధి తెఱంగెఱింగించిన నంగదాదులు చెంగలించిన యంతరంగంబులతోఁ బ్లవంగపుంగవుంగనుంగొని ప్రసంగవశంబున నాక్రాంతసూచితంబైన యతని పరాక్రమంబు విరివియగుట తలంపుల వెరవునం దెలిసినవారై యిట్లనిరి.

సీ. అలఘు పారావార మెలదోఁటు కాల్వగాయే యవలి కివ్వలినుండి యడుగుపెట్ట
నక్షరక్షోవీర హర్యక్ష మరకాలిదూళియై తాటించి నేలఁగలప
బ్రహ్మాస్త్రబంధంబు పట్టుఁ దోరపుదూయ ముడియె యనాయాసమునను విడువ

నరిభయంకర లంక యంబేదకొంపయె కోపించుకొని పోయి కొఱవిఁజూడ
నింతలావుచేసి యీడేర్చుకొనిరాఁగ । దొల్లి యెంతకైనఁ జెల్లెనయ్య
నీకుఁ జెల్లెఁగాక నేఁడ హా పతిహితా । వహవిహార గంధవహకుమార.

ఉ. దారుణకంఠపాశమగు దానవకోటికిఁ బంక్తికంఠ కం
ఠీరవవీరికిన్ బ్రతిఘటించిన వీరమగున్ గురుత్వ సం
హారకమైన చూఁడుఁగొడుపౌనిదిలంకకు బాపురేయసా
ధారణమేమనంగలము తావకవాలము వాయునందనా.

ఉ. అంచుఁ బురస్కరించుకొని యందఱు నాయనతోడఁ గూడ నే
తెంచిరి భానునందనుని తేనియతోఁటకు లూటిచేసి ద
క్కించుకొనంగ వేళయని కేరుచు దూఱుచుఁ దిట్టికొట్టి దం
డించిరి మించి తన్మధువనీపరిపాలకు లడ్డగించినన్.

గీ. తియ్యపండ్లుదినిరి తేనియల్ ద్రావిరి । తెలియాడిరెల్ల దీర్ఘికలను
ఘటితకార్యులైన కతమున వారికిఁ । జేసినంతవట్టు చెల్లిపోయె.

క. ఇవ్విధమున నధ్వశ్రమ । మవ్వనమునఁ దీర్చుకొని వనాటప్రవరుల్
నవ్వుమొగంబులతోఁజని । మువ్వురుదొరలకును జాగిమ్రొక్కినపిదపన్.

వ. లక్ష్మణసుగ్రీవులిరువురు నిరుగెలంకులనిలిచియుండ సాంజలియై యాంజనేయుండు
మనుకులపుంగవుం గనుంగొని.

మత్తకోకిల. దేవకంటిఁగదయ్య సీత నతిప్రయాసకృశన్ భవ
ద్దేవి మజ్జనయిత్రిఁ దావక దివ్యవిగ్రహభావనో
జ్జీవనవ్రత నంచు నన్నియుఁ జెప్పఁగా నతఁడప్పుడా
పోవఁగ్రోలె వధూకథామృత పూరముం జెవిదోయిటన్.

వ. అనంతరంబ,

క. సీతాదత్తశిరోమణి । వాతూల తనూజుఁ డానవాలని యొసఁగెన్
జేతంగొని యురమున సం । ప్రీతింజేర్చుకొని రఘువరేణ్యుండంతన్.

క. మునువెక్కసముగఁ గ్రోలిన । వనితావార్తాసుధాద్రవము చిప్పిలునో
కనుఁగవనఁ బ్రమదాశ్రులు । మొనజెప్పలఁ గురియఁ బ్రణయమూర్ఛం బొరసెన్.

గీ. అపుడు లక్ష్మణసుగ్రీవు లాచరించి । రుచిత శిశిరోపచారము లొక్కకొన్ని
దానఁ దెలివొంది కన్నీటి వానతోన । లేచికూర్చుండి మణివంకఁ జూచివిభుఁడు.

క. నినుఁజూడఁ గలిగినప్పటి । యనుమోదం బింతలోనె యధికవ్యథయై
కనకనమనఁ జొచ్చెఁగదే । మనమున సీతాశిరోగ్ర మాణిక్యంబా.

చ. ఘనుకకుఁ గేలిసౌధమణి వేదులనాయెదఁ బవ్వళించి య
జ్జనకజయున్న నీవు నడుచక్కన నామకహారవీధిన
ల్లనఁ గదియంగ నబ్బెఁదరళవ్యయలాభము తద్విభూషకా
యునికికి ముచ్చటయ్యెడు నయోధ్యకుఁ బోవుదునో శిఖామణీ.

క. అనిదిగ్గన లేచి పురం । బునకై పోఁబోవ నడ్డముగ నిరుగడలన్
జనిలక్ష్మణసుగ్రీవులు । జననాయక సీత లేదు సాకేతమునన్.

మ. వినవే వాయుజుఁ డేమిచెప్పె నిదిగో శిల్లంది లంకాపురీ
దనుజశ్రేణి వధించిరం డిపుడె సీతం దెండు లేలెండనన్
విని యోఁగాయని తెల్విదెచ్చుకొని యుర్వీమండలాధీశ్వరుం
డినపుత్రుం గనుఁగొన్న నాత్మఁ డిదె గొండే తెంచె మద్వాహినుల్.

వ. అనిపలికి యయ్యవసరంబున.

క. గవయగజగంధమాదన । గవాక్ష నలనీలదధిముఖర్షభ మైంద
ద్వివిధ శరభ శతబలిముఖ । భువనోన్నత కపులఁ దెచ్చి పొడగనిపించెన్.

వ. ఇట్లు సమ్ముఖంబునం బెట్టి.

క. ఒక్కొకఁడు కుక్కకోటుల । వెక్కసపుంగపులఁ గూర్చి విప్పంగలవా
రుక్కనఁ గావలెనన్నం । బుక్కిటఁ బట్టుదురు వీరు భువనము లెల్లన్.

వ. అని విన్నవించి మఱియును.

గీ. జాంబవంతునిఁ జూపి యోస్వామి యితఁడు । వెరవునకు లావునకు ధురంధరుఁ డసువ్వో
కలరు నాకిట్టి చేరువకాండ్రు దేవ । చక్కఁబడకున్నె మీప్రయోజనము లెల్ల.

క. ఇది మంచిముహూర్తం బిఁకఁ । గదలుఁడు దండునకుఁ బండుఁగాయగలపాలం
బడి యొఱఁగి త్రోవ వెట్టం । బదిలక్షల కపులమున్న పంచినవాఁడన్.

గీ. వాయునందనుండు వాలినందనుఁడును । దేవరకును నూర్మిళావరునకుఁ
బ్రోవఁబోవునపుడు తురగసారథులకు । నాసపడనితేరు లవనినాథ.

క. అనుమాటతోనె వెలికిన్ । హనుమంతుఁడు వహనవాంఛనాయితపడి వ
చ్చినఁ జూచి రఘువరేణ్యుఁడు । తనమదిలో నాదరంబు దైవారంగన్.

క. ఇపుడా నన్నెత్తుకొనం । గృపపుట్టుట నీకు జానకీవృత్తాంతం
బెపుడుం గొనివచ్చితచ్చటి । కపుడే నన్నెత్తికొంటి వనిలకుమారా.

సీ. అని చేరఁదిగిచి గాఢాలింగనంబున బాంధవస్నేహ సంభ్రమము నెఱపి
యతని మనోవాంఛ కనుగుణంబుగఁ దదీయ స్కంధమున నెక్కె యక్ష్వాఘుండు
గదలె లక్ష్మణుఁడు నంగద భుజాశృంగాధిరూఢుఁడై యన్నపిఱుందఁ జనిరొఁ

గటురటత్కపికంఠ పటహనిష్ఠురముగా సేనల నడిపించె భానుజుండు
బలభరంబుచేత భారతవర్షంపు । టుర్వి చెఱఁగు మోఁచియున్న దిక్క
పడగలారగశేష ఫణికగ్రభాగంబు । మలకచుట్టకంటె సెలఁగఁబడియె.

వ. అప్పుడు.

సీ. ఇది మహాసరంభ మెఱుఁగ నిత్తమటంచు మూఁడులోకములకు ముట్టనార్చి
యెదురునో రెత్తంగ నిత్తు మెతమనంచుఁ గొండలగవులలో గుండ్లుగొట్టి
యివి దూఁటితూలి పోనింత యేమిటికంచు దుర్గమారణ్యముల్ ధూళిఁగలిపి
యీలీలమున్నిటి నెచ్చనీరాదంచు నెల్లకూలంకషలింకఁద్రావి
వనరుహాప్త తనయవాహినీ వానర । వరులు సహ్యమలయగిరులు గడచి
త్రోవలంక దెసకు మొత్తుతూర్పెత్తుచుఁ । జనిరి వెసమహేంద్రశైలమునకు.

ఉ. అగ్గిరియెక్కి దాశరథు లట్లుప్లవంగతురంగమంబులన్
డిగ్గననంగదుండిదెసుఁడీ మనమారుతి త్రొక్కి లేచినన్
దిగ్గన నేలఁదూఁటి చనుదెంచినకొండ యెఱుంగరాదె యీ
డగ్గఱికూటకాంచన తటంబులనంటిన మంటిబేటులన్.

క. అనవిని పవనసుతకృతం । బునకుం బ్రతిగలదె జగతిఁ బురుషాచారం
బనఁగాఁ బరోపకారం । బనఁగా నీరూపుదాల్చెనని పేర్కొనుచున్.

వ. రామలక్ష్మణులు దక్షిణంబు నిరీక్షించి.

సీ. పరితఃప్రకీర్ణమై పరిచినట్లున్న శైవాలజాలము నీలిజాలుగాఁగఁ
బ్రబలి పైఁబ్రాఁకిన పవడంపులతలింపు దగనైచిన పసిండిత్రాళ్లుగాఁగ
బ్రహ్మాండపాటనోద్భటమూలై మిన్నుముట్టు ఘోరఘోషములు ఘీంకారములుగ
వేలాగహనపక్షి కోలాహలము లెల్ల నాగిగట్టినపౌఁజు నదలుపులుగ
నెగసి వ్రాలెడు జలజంతు లెక్కనెక్కఁ । గూలవిసరినఁ బడు మావటీలుగాఁగ
నూర్మిరేఖాకరంబు బిట్టూఁచికొనుచు । గంధగజలీలఁ గ్రాలుసాగరముఁగాంచి.

క. అగురగుర ముఖరముఖుఁడై । జగమువినందమ బలంబుచాటుసముద్రుం
డొగిబిరుదఢక్కయద్యోన్ । సగరకుమారులు కదా ప్రశంసార్హతముల్.

వ. అదియట్లుండె నిది దాఁటు నుపాయంబెద్దియొకోయని తలపోసికొనుచు రాజన్యులు కొండడిగి దండునకుఁ బాళెంబులు దిగఁ బాళెంబులెత్తి వేలావనంబుల నెలవులు చూపించి విడియించియున్న సమయంబున.

చ. అగచరబాలుఁడాది నొకఁడాఁకొని పైకొని యెంతచేసె నీ
యగచరులెందఱేని గలరందఱు నాఁకలిగొన్నవారలే

తెగువకుఁ జొత్తురో యనికదే చరమాచల శృంగమెక్కి యొ
ప్పగ నిటు చూడ నేవెఱచిపోయె ననన్ రవి గ్రుంకె నవ్వేళన్.

క. ఎఱసంజ విరిసె నెఱసెం । జిఱుచీఁకటి తెగసి గగన సీమంబలసెన్
గుఱుకుర తెగలై కనఁబడి । తఱుచై వెనువెనుకఁ జుక్క తారలు తోఁచెన్.

క. పుంజీభవించి మించిన । పెంజీఁకటి చెత్తమీఁదఁ జెట్టిన చెడిదం
పుంజంద్రు నిప్పుచాడ్పునఁ । గంజాహిత బింబమరుణ కళతోఁ దోఁచెన్.

వ. అంతనప్పుడు జనకతనయా మనోహరం బొక రమ్యప్రదేశంబున హనుమత్కృతం
బైన పల్లవతల్పంబునం బవ్వళించియుండి యాయల్లకభరంబున నుల్లంబు దల్లడిల్లం
జొచ్చిన నచ్చకోరహితునిం దేఱిచూచి లేచి కూర్చుండి.

క. ఈపూపునవాలెదనని । యేపొందఁగఁ బొఁగఁబెట్టితే జలరాశిన్
నీపగయింతునఁ దీఱెనె । పాపాత్మా యేమిగంటి పద్మారాతీ.

క. అని యాదవమఱచి పలుకఁగ । వెనుకదెసం జల్లగాలి వీతెంచిన గ్ర
క్కున నులికిపడి పదంపడి । హనుమంతుని దిక్కుచూచి యవ్విభుఁడనియెన్.

ఉ. నాలితనంబు వేర్చుకొన్ని నక్కుచు నక్కుచు వాడవాడ వే
లాలవలీలతావలి కెలంకులనుం డిటువచ్చివచ్చి దం
భోళియుఁ బోలె మీఁదఁబడిపోయెడుఁ బల్మఱుఁ జిల్చి తెల్పవే
తాళుకొనంగ నీయనుఁగుఁదండ్రికి ధన్యవిచార మారుతీ.

సీ. వచ్చు దక్షిణగంధ వాహంబు వలతేని కౌపవాహ్యము గదా యాంజనేయ
వనరాశి మీనకేతనునకు బిరుదాంక పరిపాలకుఁడు గదా పవనతనయ
తోయజారాతి సహాయసంపద గదా శ్రీనందనునకు సుగ్రీవసచివ
విరహవ్యథా ౹ ధావిహితవేళ విభావరి గదా యనంగున కగచరేంద్ర
యింతవట్టును నాపాల నిచటఁ గూడె । నేమి చేయుదుఁ బనికిఁ బై యెత్తుతోఁచ
దనుచుఁ జింతాపరంపరాత్యంత దంతు । రాంతరంగంబుతో నుండె నవ్విభుండు.

క. కింకరుల చేత నంతన్ । లంకకు వేగంబె నందినన్వినియంకా
పొంకాలు దరికొనంగ ని । రంకుశ సాహస సమర్థుఁడగు దశముఖుఁడున్.

వ. నిజనగరగోపురోపరి భాగాధిరూఢుండై.

గీ. కడలిచెలియలికట్టు పైకడకు విడిసి । యున్న శ్రీరామసేనల యురవు చూచి
చూచినప్పుడ వీరవిస్ఫూర్తి నడచి । యద్భుతరసంబున మునింగె నతని మనము.

మ. ఇటులాశ్చర్య నిమగ్నుఁడై మఱియు సంవీక్షించి పేవచ్చి యొ
క్కటనాప్తుల్ భజియింప నేకతమునం గూర్చుండి కర్ణంబు లె

మైటువచ్చెం గనుఁగొంటిరే కపిబలంబియ్య బుధిం బాయపు
చ్చుటకుం జొచ్చుటకున్ సమర్థమనితోఁచున్ నామదిన్ నావ్రుడున్.

గీ. యూపధూమ్ర విరూపాక్షు లురగవృశ్చి । కాసిరోములు మొదలైన యసురవరులు
విచ్చుగత్తుల ఝళిపించి వికటహసిత । వికృతిఁ బలికిరి బొంగుగొంతుకలు మెఱయ.

చ. పడగిలువట్టిచింపుదును పాంబదొరం దల కొక్కుక్రక్కగాఁ
దునుతు మొవహ్నిలోచనము ధూర్జటిపైఁ జని చుట్టుగట్టుతోఁ
బుడమిచెఱంగులెత్తి యిటుబోరగిలం బడఁద్రిప్పివైతు మో
విడుసెలవిచ్చిమమ్ము నాకవేడుక చూతువు గాని రావణా.

ఉ. చివ్వకువచ్చి నిన్నెదురఁ జెల్లినదైత్యకులాధినాథ ము
న్నెవ్వరికైన నెంతగలదీపని కెవ్వరమైనఁ జాలమే
యివ్వలి నేల చేమొనల నెత్తి సశైల జలగ్రహంబుగా
నవ్వలిసేనమీఁద మకరాకరమంతయుఁ డొల్లఁబంతుమే.

క. నావుడు విభీషణుం డో । హో వీరాలాపములనె యోడించితిరే
పైవచ్చినబల్లవంతుల । నావననిధి యొడ్డగిల్లి నట్లనెయుండన్.

క. మీరేలవంచవలయుం । బారావారము ప్రయాసపడి వడదేరన్
వారే పైఁజిలికికొనం । గోరుదురఁట రోమకూప కోటులనింకన్.

గీ. వారిమీఁద వనధివంచినంతఫలంబు । వారివాఁడు తగులవైచినిన
మిగిలికాలుచున్న మీమీగృహంబుల । చిచ్చులాఱనీరు చిలికికొనిన.

మ. అనియంతం దమయన్నఁ జూచి దశకంఠా యిప్పుడీవానతి
చ్చినవాక్యంబు నిజంబు తక్కపిబలస్తోమంబు సామాన్య భా
వనకున్నోచెనె యింతబల్మిగలదైవం బాతఁడల్పుండె భో
రన నాస్వామికి సీతనిచ్చుటయె కార్యం బెన్నిటంజూచినన్.

క. అనవినియెవ్వరినాఁగా । దనకంతఃపురమునకు దశాననుఁడరిగెన్
దనుజులు నిండ్లకు నరిగిరి । చనియె విభీషణుఁడు నాత్మసదనంబునకున్.

వ. మఱునాఁడు సూర్యోదయానంతరంబునం గాల్యకరణీయంబులు నిర్వర్తించి విభీషణుండు వెండియుం దమయన్న కొలువిచ్చియున్న యవసరంబునఁ జనుదెంచి యాతని కానతుండైయంతకుమున్న సమాప్త నిద్రానియమ సమయుండై వచ్చియున్న కుంభకర్ణునకుఁ బ్రణమిల్లి యుచితపీఠంబునం గూర్చుండె నంతఁబంక్తికంధరుండు.

గీ. నేఁడె నిద్దుర దెలిసినవాఁడు గాన । నీప్రసంగంబులేమియు నెఱుఁగఁడనుచు
నంతవృత్తాంతమును దెలియంగఁబలుక । లెస్సగాఁ గుంభకర్ణుఁడాలించి పలికె.

ఆంధ్రభాషాభివృద్ధి.

THE PROGRESS OF TELUGU LITERATURE.

[ఈ యుపన్యాసము చెన్నపురిరాష్ట్ర కళాశాలాంధ్రభాషాభివర్ధనీ సమాజ చతుర్థ సంవత్సరోత్సవ సమయమునఁ జదువఁబడినది. నేను దీనిని మొదటఁ బ్రచురింప వలయునను నుద్దేశముతో వ్రాయకపోయినను దీనిని నాఁడు వినినవారు మిగుల నాదరబుద్ధితో ప్రచురింప నన్నుఁ బ్రోత్సాహపఱచుటచే సాహసించి దీనిని నేనిప్పుడు ప్రచురించుచున్నాఁడను. దీనినిఁ జదువువారిందలి లోపములను పాటింపక గుణములను గ్రహింతురని నమ్ముచున్నాను.]

మహాజనులారా! నేటిసాయంకాలము నే నుపన్యసింపఁ బోవు విషయము మీ కిందఱకు నిదివఱకే తెలుపఁబడియున్నది. ఆంధ్రభాషాభివృద్ధి యనెడి మహావిషయమునుగూర్చి నాకుఁగల కించిత్ జ్ఞానముతోడను నతిస్వల్పానుభవముతోడను బ్రసంగింపఁ బూనుకొనుటకు నే నెంతమాత్రమును తగినవాఁడను కాను. ఈ సభామందిరము నలంకరించిన మహాజనులలో నీ యుద్యమమును జక్కఁగా నిర్వర్తింపఁగల పండితాగ్రగణ్యు లెందఱో యుండఁగా వారియెదుటఁ దెలిసినవానివలెఁ జెప్పఁ బ్రయత్నించుట నాకే మిక్కిలి హాస్యాస్పదముగాఁ గానుపించుచున్నది. అయినను నాంధ్రభాషాభివర్ధనీ సమాజ కార్యదర్శిగారు తమకు నాయెడలఁగల గౌరవాతిశయముఁ బ్రకటింప నత్యాదరముతో నేదైన నొక యంశమునుఁ గూర్చి వ్యాసము వ్రాసి చదువవలసినదని కోరుటచే నేనీ మహోద్యోగమునకుఁ బూనుకొంటిని; గావున నీయుపన్యాసవిషయమునందు మీకుఁగల యభిరుచిచేనైనను, పాండిత్య విశేషము గాని యెక్కువ యనుభవము గాని లేని నా ప్రయత్నము నుత్సాహపఱుపఁగోరి యీయుపన్యాసమును విన నేతెంచుటవలన నిదివఱకే ప్రకటీకృతమైన మీకు నాయెడలఁ గల దయాదరణబుద్ధిచేనైనను నేఁ జెప్పఁబోవు నంశమునుఁగూర్చి సావధాన మనస్కులై వినఁగోరుచున్నాను.

ఈ విషయమునుగూర్చి మీ కిదివఱకుఁ దెలిసియున్నదానికంటె నే నెక్కువ చెప్పఁగలననియుఁ గ్రొత్తసూత్రములను గనిపెట్టి నూతనాంశములనుఁ దేటపఱుపఁ గలననియు నా యభిప్రాయ మెంతమాత్రమును గాదు. ఆంధ్రభాషయందు నాకుఁగల కొద్ది యనుభవముచేతను, నే నిదివఱకు మహనీయులవలన వినుటవల్లను నాకుఁదోఁచిన కొన్ని విషయముల నీ యంశమునుగూర్చి నా యనుభవగోచర మగునంతవఱకుఁ బ్రశంసింపఁ బూనుకొనుచున్నాఁడను. సకలభాషా మాతృభూతయు వేదవేదాంగ

శాస్త్ర పురాణేతిహాసములకుఁ బంటభూమియు, ననాది నాగరికతకు పురాతన స్వస్థానమును, కాళిదాసాది కవి సార్వభౌములకు రచ్చపట్టును, వివిధావస్థల నంటించుచు సరసాగ్రగణ్యుల యుల్లముల రంజిల్లఁజేయు నాంధ్రకవితా వనితకు సభామందిరమును నగు నీ భరతఖండమునందీ యాదిభాషావృక్షము సృష్ట్యాదియని సాధారణముగా నందరిచే నమ్మబడు పూర్వకాలమున నార్యావర్తదేశమున నెక్కడనో యంకురించి తరువాత భాషాభిమానులును, పండితమాన్యులును నగు వారిచేఁ బోషింపఁబడి పెరిగి, వృద్ధినొంది మహోన్నత్యదశనొంది తన శాఖామూలముల ననేకదేశములఁ జేరి, ఆయా దేశముల నెల్లెడల వ్యాపించి పలుతెఱంగుల భాసిల్లుచున్నయది. భాషయనఁగా భాషింపఁబడునది లేక మాటలాడునదియని భావము. తన యభిప్రాయముల నితరులకుఁ దెలియఁజేసి యితరుల యభిప్రాయములను తాను మరల గ్రహించుటకు సాధనసంపత్తి యగు శబ్దధ్వని విశేషమే భాషయనఁబడును. మొదట భాష కేవలధ్వని రూపముననే చిరకాలముండినది. తరువాత సూక్ష్మజ్ఞానులా భాషయందలి ధ్వనులను దెలియపఱచుటకు సూత్రములు నేర్పఱచి ఆయాధ్వనులకు వేఱువేఱుగా లిఖితరూపములయిన కొన్ని సంజ్ఞలఁ గల్పించి హ్రస్వదీర్ఘప్లుతములఁ దెలుపు పదియారచ్చులను, ధ్వనిజనితస్థానములఁ బట్టియు ధ్వనికృతావయవములబట్టియు మూర్ధాంతస్థకంఠతాలునాసికాది భేదములగల ముప్పదినాలుగు హల్లులను సంస్కృతమునకు వర్ణములుగా వాడుకొనుచున్నారు. ఆలిపి దేవనాగరమని పండితు లొప్పుకొనుచున్నారు. ఇట్టి ప్రకృతి రూపముగల సంస్కృతమునకు రెండవదిగా వికృతియగు ప్రాకృతమని యొకభాష కలదు; అందువలననే సంస్కృతమున కాద్యప్రకృతియనియుఁ బ్రాకృతమునకు ద్వితీయ ప్రకృతియనియు నామధేయంబులుగలవు. ప్రాకృతము సరస్వతి తన శైశవమున మాటలాడిన భాషయనియు నది ప్రాకృతము, శౌరసేని, మాగధి సంజ్ఞిక, చూళిక, పైశాచికము, అపభ్రంశము అని యాఱువిధములనియుఁ బూర్వలాక్షణికులు చెప్పియున్నారు. సంస్కృత భాషావృక్షమునకు శాఖోపశాఖోపమానములుగాఁ దోచు దేశభాషలన్నియుఁ దాము వ్యవహరింపఁబడు దేశములఁబట్టి తన్నామములఁ బిలువఁబడుచున్నవి. ఇందు మనకుఁ బ్రకృతాంశమగు నాంధ్రమొకటియని సాధారణముగా నమ్ముచున్నారు. ఇది యాంధ్రదేశమున వాడఁబడుటచే నాంధ్రమనియుఁ ద్రిలింగదేశమున వాడఁబడుటచే తెలుగు లేక తెనుగు అనియు, సంస్కృత ప్రాకృతములకు వికృతియగుటచే వికృతియనియు ముత్తెఱంగులఁ బ్రసిద్ధమైయున్నది. ఈ యాంధ్రభాషయందు సంస్కృతమునుండి వికృతిఁజెంది కొని పదములును, ప్రాకృతమార్గమున వికృతిఁజెంది కొన్ని పదములునుఁ జేరియున్నవి.

ఆంధ్రమని మనమిప్పుడు వ్యవహరించుభాష కా పేరెట్లుగలిగెనో యవకాశమగుపించదు; కాని యీ పేరు త్తరదేశమునుండివచ్చిన యార్యులిచ్చిరనుటకుఁ గొన్ని నిదర్శనము లగుపించుచున్నవి.

క్రీస్తుశకమున కారువందల సంవత్సరములకుఁ బూర్వమే బౌద్ధాయన ఋషి దక్షిణదేశమున ధర్మశాస్త్రము వేర్పఱచినట్లాతని ధర్మశాస్త్రములవలననే నిదర్శనము లగపడుచున్నవి. బౌద్ధాయనుఁడు దాక్షిణాత్యుఁడే యనియు నార్యుఁడు కాఁడనియుఁ గొందఱూహించెదరు. బౌద్ధాయనుఁడు క్రీస్తుశకమున కారువందల సంవత్సరములకుఁ బూర్వముండినచో నాపస్తంబు డాంధ్రదేశమున నంతకుఁ బూర్వమే యుండియుండవలయును. కృష్ణాగోదావరీ మధ్యప్రదేశమున నాపస్తంబుఁడు కొంతకాలముండి తన ధర్మశాస్త్రము నక్కడిజనుల కుపదేశించెనను సంగతి యీదినమువఱకును ఆదేశమున నాపస్తంబసూత్రమునందుఁ గల గౌరవమునుబట్టియే మనము దెలిసికొనగలము. క్రీస్తుశకమునకు నాలుగువందల సంవత్సరములకుఁ బూర్వమే దక్షిణ హిందూదేశమంతయు నార్యులచే జయింపఁబడినటులును, చోళ, చేర, పాంచాలరాజ్యములా దేశమును చేర్పడి నటులునుఁ బ్రబల నిదర్శనము లగపడుచున్నవి. సెల్యూకస్‌చే నంపఁబడిన మెగాస్తనిస్సను రాయభారి క్రీస్తుశకమునకుఁ బూర్వము 300వ సంవత్సర ప్రాంతమునఁ జంద్రగుప్తుని రాజధానియగు పాటలీపుత్రమునకు వచ్చినట్లును, అంతకుఁ బూర్వమే దక్షిణహిందూస్థానమంతయు నార్యులచే జయింపఁబడినట్లును గ్రీకుదేశ చారిత్రకులు చెప్పుచున్నారు. ఇట్లాంధ్రవంశపు రాజులు మగధదేశమునందుఁ గొన్ని సంవత్సరములు రాజ్యముచేసి కాలక్రమమున దక్షిణ హిందూస్థానమును జయించి తమ యేలికకు లోఁబఱచుకొని మనదేశమునందుండినప్పు డిచ్చటివారిలోఁ దమ పోలికల నేమైనఁ గనిపెట్టియో లేక దక్షిణదేశస్థులను హేతుమాత్రమును బట్టియో మనదేశమున కాంధ్రదేశమని పేరిడిరి. కొందఱు కలకత్తా మొదలుకొని నెల్లూరు జిల్లాలోని వంగవోలు పర్యంతముఁ బూర్వ మాంధ్రదేశమని వాడఁబడుచుండెనని చెప్పుదురు. ఆంధ్రశబ్దమునకును మనదేశమునకునుఁ గల సంబంధమాశబ్దముయొక్క యుత్పత్తినిఁబట్టి సాధించుటకాశబ్దము రూఢముగా నగుపించుటచే నెంతయు వీలు కానరాదు. ఏది యెట్లున్నను కృష్ణాగోదావరీ మధ్యప్రదేశము ఆంధ్రదేశమని పూర్వము వ్యవహరింపఁబడెడిదను సంగతి నిశ్చయము. ఈ యాంధ్రదేశమున వాడఁబడుభాషయే ఆంధ్రము. మఱియు నీ యాంధ్రదేశమునకే త్రిలింగదేశమని కొంతకాలమునకుఁ బూర్వ మొకనామము కలిగెను. నన్నయభట్టాంధ్రమున భారతము రచించుటకుఁ బూర్వమే యీ దేశమునకుఁ ద్రిలింగదేశమని పేరుండినట్లు నిదర్శనములు

గలవు. త్రిలింగదేశమనగా ద్రాక్షారామము, శ్రీశైలము, కాళహస్తియను క్షేత్రములందలి మూఁడులింగములకు నడుమనుండు దేశమని యప్పకవి చెప్పియున్నాఁడు; కాని యిది నిశ్చయమని చెప్పుట కవకాశ మగుపించదు. మొట్టమొదట నీత్రిలింగము కొద్దిదైననుఁ దరువాత వ్యాప్తమయి ఓరుగల్లు విజయనగరము మొదలగు రాజధానుల నాక్రమించికొని యుండును. ఈ త్రిలింగశబ్దమున కనేకు లనేకములయిన యితర ఉత్పత్తులనుఁ జెప్పియున్నారు.

మఱియు మహేంద్రపర్వతముండిన దేశమునకు శ్రీశైలమును, ద్రాక్షారామమును, కాళహస్తిని త్రిద్వారములుగా నేర్పఱచుకొని నిశంభుఁడను రాక్షసుఁడు తద్దేశమును పాలించుచుండెననియుఁ, గలియుగాదిని స్వాయంభువ మన్వంతరమునఁ గాకుళవంశస్థుఁడగు సుచంద్రుని కొమారుఁడగు ఆంధ్రమహావిష్ణువను రాజాతని నోడించి ఆదేశము నాక్రమించుకొని గోదావరీనదీతీరమున రాజధాని నేర్పఱచుకొని పరిపాలించినట్లును అప్పటినుండి యాదేశమునకుఁ ద్రిలింగదేశమని నామము కలిగినట్లును ఆంధ్రకౌముదియందుఁ జెప్పఁబడియున్నది. కాఁబట్టి పైనిచెప్పిన యంశమును నాంధ్రకౌముదియందుఁ జెప్పఁబడిన యంశమును పోలియుండుటఁ జూడగా నాంధ్రమహావిష్ణువు మగధదేశమునుఁ బాలించిన ఆంధ్రవంశజుఁడనియు నాతఁడు దక్షిణహిందూదేశమును జయించుతఱిని శంభుని నోడించి యతనిదేశమును పుచ్చుకొనెననియుఁ గొంతవఱకు నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఆంధ్రమహావిష్ణునిచే నాక్రమించుకోఁబడినతరువాతనే మనదేశమునకుఁ ద్రిలింగ మధ్యస్థమగుటచేఁ ద్రిలింగదేశమనియు, నాంధ్రరాజులచేఁ బరిపాలనము చేయఁబడుటచే నాంధ్రదేశమనియుఁ, దద్దేశ్యవ్యవహారసిద్ధమగు భాష తెలుగు లేక తెనుగనియు, నాంధ్రమనియు పిలువఁబడుచుండినదని నే నూహించెదను. కొంతకాలమునకు ఈ దేశము కృష్ణానదీ దక్షిణభాగమున విస్తారముగా వ్యాపింపఁజొచ్చి యోరుగల్లు, విజయనగరము ముఖ్యరాజధానులుగాఁ గలిగియుండెను. మహమ్మదీయ ప్రభుత్వము హెచ్చినతరువాతను, కులుబర్గ సంస్థానమేర్పడినతరువాతను, దేశస్థులకు రాజులవలని బాధ లెక్కువగుటచే వారు దక్షిణమునకును, బశ్చిమమునకునుఁబోయి యాయాదేశములఁ గాపురముండిరి. ప్రప్రథమమున మన యాంధ్రదేశము కడు చిన్నదయ్యును కాలక్రమమున నలుదిక్కులను వ్యాపించినది; ఆంధ్రదేశస్థులును నన్నియెడలఁ జెదరి యక్కడక్కడఁ బ్రాతకాపులయియుండిరి. ప్రస్తుతను, తెలుఁగుత్తరమున పెద్ద శ్రీకాకుళము మొదలుకొని దక్షిణమునఁ జదరంగపట్టణమువఱకును, బశ్చిమమున మహిసూరు, మహారాష్ట్రదేశములవఱకును వ్యాపించి కడప, కర్నూరు, బళ్లారి, అనంతపురము జిల్లాలయందును

నైజాము దేశములోఁ జాల భాగమందును, గొంతవఱకు నాగపూరు దేశమునను వ్యవహరింపఁబడుచున్నది.

ఆంధ్రులచే జయింపఁబడక పూర్వము మనదేశమునందు నాగరికతలేని యొక తెగవారుండిరి నాగరికత బొత్తుగా నెఱుఁగక స్వల్పవ్యాపారముల జీవించుచు విలక్షణవంతులుగానుండిన యా తెగవారికే ఆర్యులు రాక్షసులని పేరిడియుందురు. ఆర్యులీదేశము నొక్కపెట్టున జయించక క్రమక్రమముగా నాక్రమించుకొనుటచేతను, అట్లు వారోడించిన దేశస్థులను రూపుమాప యత్నించక కొంతవఱకు తమకు కలహములుడిగినతరువాత వారిని దయతో నాదరించి తమ యేలికయందుంచుకొనుటచేతను, ఆంధ్ర మప్పుడే కేవలశబ్దమాత్రముగాక నిప్పటివఱకును, దేశభాషగా వ్యవహరింపఁబడుచున్నది. ఆర్యుల నాగరికత నవలంబించి వారివలన ననేకవిషయముల నేర్చుకొని కొంతకాలమునకు పరార్యులు వీరు దేశస్థులను భేద మించుకయుఁ దెలియకుండునట్లుగా తెలుగుదేశపువారు వృద్ధిఁజెందిరి. ఆర్యులతో సంబంధము హెచ్చినకొలఁది వారిభాషయగు సంస్కృతమును తెలుగుదేశస్థులుగూడ నేర్చుకొని రాజకీయ కార్యముల జేయుచుండిరి. శ్రుతులు, ధర్మశాస్త్రములు, తంత్రములు మొదలగునవి యార్యుల వల్లనే సంస్కృతమున మొట్టమొదట మనదేశమువారు నేర్చుకొనిరి. జనసామాన్యులనేకు లప్పటికిని తమ స్వభాషనే సాధారణముగ వాడుకొనుచుండినను, రాజకీయోద్యోగులును, రాజకీయ వ్యవహారములలో మెలగువారును విద్యాగంధమెఱిఁగిన నాగరికులును సంస్కృతమును నేర్చుకొని యాభాషనే వ్యహరించుచుండిరి. ఆర్యుల నాగరికత చొరని జానపదులును ఇతరులును తమ స్వభాషయగు తెలుగే వాడుకొనుచుండిరి. ఆర్యులసంబంధ మెంత హెచ్చినను, నాగరికత యెంత వృద్ధియయినను, విద్యనేర్చుకొని భాషలను జదివి ధర్మశాస్త్రములఁ దెలిసికొనవలయునను నభిలాష యెంత ప్రబలినను, సంస్కృతము చదువుకొని మాటలాడ గలిగినవారు స్వదేశస్థులలో నతిస్వల్పముగానే యుండుటచేతను, జనసామాన్యులతోడి యుత్తర ప్రత్యుత్తరముల కార్యులకుఁగూడ వారిభాషయగు తెలుగు నేర్చుకొనుటత్యావశ్యక మగుటచేతను క్రమక్రమముగా నాంధ్రము వృద్ధియయ్యెను.

మనమిప్పుడు వాడుకొనుచుండినఆంధ్రభాషయందు తత్సమపదములు కొన్నియుఁ దద్భవపదములు కొన్నియు, దేశ్యపదములు మఱికొన్నియు, గ్రామ్యములు కొన్నియు, నన్యదేశ్యపదములు కొన్నియు, గానఁబడుచున్నవి. శుద్ధాంధ్రపదములగు నచ్చపుదేశ్యపదము లిందతి స్వల్పముగాఁ గనఁబడుచున్నవి. తత్సమ తద్భవపదములుమాత్రమే సంస్కృత ప్రాకృతములనుండి వికృతినొంది మన తెలుగునఁ జేరినవి ఆంధ్రదేశము

వైశాల్యమున హెచ్చినకొలది నందలి జనులు యితరదేశములఁ గాపురముండుటచే వారికి ద్రావిడ, కర్ణాటక, హిందూస్థానీ దేశస్థులతో సంబంధ మెక్కువయయి తమ భాషయగు తెలుగునం దాయా దేశభాషా సంపర్కదోషమున నందలి పదములలో గొన్నిఁటినిఁ జేర్చుకొనిరి. క్రీస్తుశకము ౧౫౩౦ వ సంవత్సరప్రాంతమున కర్ణాటక దేశమును, నైజాందేశమునఁ గొంతభాగమును బరిపాలించిన కృష్ణదేవరాయని కాలమందును, తంజావూరునందు రాజ్యముచేసిద అచ్యుతేంద్ర రఘునాథమణి కాలమునందును ఆంధ్రమున విస్తారముగా హిందూస్థానీ కర్ణాటకపదములును, కొంతవఱకు ద్రావిడపదములునుఁ జేరియున్నవి కొన్ని నూతనాభిప్రాయములఁ దెలియపఱచుటకు పదములు స్వభాషయందు లేకపోవుటచే నట్టి యభిప్రాయములను సులభముగా ద్యోతకముచేయ ఇతరభాషలలోని పదములను వాడుకలోనికిఁ దెచ్చుకొని స్వభాషా పదములతో నుపయోగించుట సాధారణము. ఇతరభాషా సంపర్క మెంతమాత్రమునుఁ గూడదను స్వభాషాభిమానులు కొందఱట్టి నూతనాభిప్రాయములఁ దెలియపఱచుటకుఁ గ్రొత్త సమాసపదములను గల్పించి వాడుకొనుచున్నారు; కాని యిది యన్నియెడలను సాధ్యముకాదు. భాష వృద్ధిఁజెందినకొలఁదిని, ఇతరభాషా సంపర్కము దానికి హెచ్చినకొలదిని ఆయా యితరభాషలనుండి కొన్నిపదములు మొదట జనుల వాడుకయందును తరువాత గ్రంథములయందునుఁ జేరును. అట్లన్యదేశపదములాంధ్రమునఁ జేర్చుట దోష మెంతమాత్రమును కాదు.

క. క్షితిమ్లేచ్ఛభాష శ్రుతిగ | ర్హితమగునట్లైన నీ ధరిత్రిని దానిన్
మతిరోసి విడువఁగూడదు | సతతము వ్యవహారహాని సంధిలుకతనన్.

అని యప్పకవి చెప్పియేయున్నాఁడు. భాషావృద్ధి నాపుట కెవరికిని శక్యముకాదు. ఆంధ్రభాషావృక్షము పెరుగుచు నొక్కొక్కశాఖ వెడలినకొలదిని ఆయాశాఖలను నరికివేయఁ దలపెట్టుటవలన మూలవృక్షమునకు హానిఁ గలుగఁజేయుదుమేగాని వృద్ధిఁ గలుగఁజేయనేరము. ఆంధ్రభాషావాహిని తన జన్మస్థానమునఁబుట్టి తొలుత స్వదేశమునఁ బ్రవహించి యన్యదేశములఁజేరి తత్తద్దేశముల తన్నుఁ జేరవచ్చిన యన్యదేశవాహినులఁ గొంతవఱకు లోగొనుచుండినది; అట్టి యుపవాహినీజలముల నడ్డగించుటచేఁ బ్రధానవాహినిని శుష్కింపఁజేసి మొదలంటఁగూడ నెండిపోఁ జూతుమేకాని వేరుగాదు. హిందూస్థానీపదము లాంధ్రమునఁ జేరినవనుటకు ననేక లక్ష్యములు గ్రంథములఁ గానుపించుచున్నవి:

"పలపలవేగ నిచ్చలునుఁ 'బౌజులుఁ' దీర్చి యితెండు"

అని ఆముక్తమాల్యదయందును,

‘‘మొలఁబెట్టిజుట్టిన తెలి ‘పైరణీపాగ’ చెవిసందు ‘పాగ’లో చెక్కు ‘కలము’

* * * *

‘‘పదతల్పంబున నెఱ్ఱపాటు ‘పాపోసులు’ టెక్కుగాఁజంక ‘జీటీఖలీతి’

‘‘నడికట్టులో మొలనిడిన ‘కలందాను’ హస్తాగ్రమున వ్రేలు ‘దస్తరంబు’

అని హంసవింశతియందును,

చ. ‘‘జడలుమలంచి చౌళ్లెముగ సన్నపు ‘పాగ’ నడంగఁజుట్టి’’

‘‘రాణ సొప్పారు ‘పైరాణంబు’ సింగిణి.........’’

‘‘మిహిపసిండి ‘పరుజు’ మోహదా కెలకుల ‘రాపు’ గుజ్జరివన్నె కేవడంబు’’

అని మనుచరిత్రమునందును,

‘‘అప్పరిలోనబొజుంగు మిన్నలెప్పుడు దినాంతవేళల ‘హొూయత్యె’ అయక్ విహరింతురు.’’

సోయగపుమేని ‘హొబారంగు’ తుఱంగలింపఁగా’’

నని రసికజనమనోభిరామమునందును,

క. ‘‘ఆకోలాహలమరుదని, । యాకర్ణించుచు విభుండు హయముడిగి ‘హుసా
రై’ తైజా చేసిమహా । నోకహతలమున నిలిచి కనుంగొనుచుండన్.’’

అని చంద్రాంగద చరిత్రమునందును, నింక ననేకగ్రంథములయందును హిందూస్థానీ పదము లాంధ్రమునఁ జేరెననుట కనేక నిదర్శనములు కలవు.

ద్రావిడపదము లాంధ్రమునఁ జేరెననుటకు —

‘‘కన్నబిడ్డలతేవ గాందినీకులఁబ్రోవ బంగారు ‘తాయి’ మారంగశాయి’’

అని పాంచాలీపరిణయమునందును,

‘‘క. ‘తిరు’కొలను నూయిలోటయు’’

నని హంసవింశతియందును,

‘ధవళోర్ధ్వపుండ్రములయందుఁ గడున్ ‘దిరుచూర్ణ’ మొప్ప’’

‘‘క. జననాయకుఁ డంతటనతి । వినయతఁ ‘దిరుమాళిగలకు వేంచేసెదరో’’

అని పరమయోగివిలాసమందును,

‘‘తెప్పతిరునాళ్లరా’’ అని ఆముక్తమాల్యదయందును,

‘‘ఒకచంకఁ ‘దిరుపగూడ’ అని పాంచాలీపరిణయమునందును నింక ననేకగ్రంథములయందును ననేక నిదర్శనములు కలవు.

మఱియుఁ గన్నడపదము లాంధ్రమునఁ బ్రయోగింపఁబడినందులకు,

‘‘ఈబిడారు మృగీమదశ్రీ ‘బిడారు’ అని విజయవిలాసమునందును,

"బిజమాడుదేవర నిజకృపామహిమఁ జెన్నారు నాయిల్లు 'బిడారు' నీకు"

"ఒడయచిత్తేశ నాయునికి మజ్జనమాడు శివార్చన 'మాడబేకు'

అని కాళహస్తిమాహాత్మ్యమునందున,

"ద్వి. *మది 'బిడియం' బు వదలి' అని ద్విపద సారంగధర చరిత్రమునందునుఁ గొన్ని లక్ష్యములుగలవు. ఇంకను ననేకములగు నన్యదేశ్యపదములు తెలుగునఁ జేరినవి. జనుల వాడుకలోఁజేరిన యన్యదేశ్యపదములు గ్రంథమునందుఁ బ్రయోగింపఁబడిన వానికంటె నెక్కువగానున్నవి.

మఱియు బులాకీనత్తు, బాజుబందు, తురాయి, కుళాయి, పాంజేబు లేక పాజేబు, పావడ, రాగిడీ, బావిలి, పోచీలు, జల్తారు, మొదలగు నాభరణ విశేషముల పేళ్లను; పాందాను, కుర్చీ, తివాసి, దీపపుసెమ్మె, హౌదా, టోపి, మొదలగు కొన్ని గృహోపకరణముల పేళ్లను; హజారము, వజీరు, రోజు, మజిలీ, షోకు, మామూలు, మొస్తరు, వసూలు, హుటాహుటి మొదలగు నితరపదములును ననేక మాంధ్రమున హిందూస్థానీ భాషనుండి చేరినవి.

విశిష్టాద్వైతము వ్యాప్తమగుటచే వైష్ణవ సాంప్రదాయమునఁ గొన్నియు, దేశ భాషా సంపర్కమువల్లఁ గొన్నియు తిరువారాధనము, తిరుగూడ, ఉళిగె, పొంగలి, తిరుమణి, బాడుగ మొదలగు ననేక ద్రావిడపదములు మనభాషయందుఁ జేరినవి. కన్నడపదములుఁగూడ ననేకము మనభాషయందుఁ జేరినవి. ఇట్టి అన్యదేశపదములు గ్రంథములయందుఁ గొన్నిమాత్రమే యున్నను జనుల వాడుకలోమాత్ర మనేకము గానుపించుచున్నవి.

దేశ్యపదములలో నాంధ్రదేశ్యపదము లెవ్వియో యన్యదేశ్యపదము లెవ్వియో నిరూపించుట కష్టసాధ్యముగాఁ దోఁచుచున్నది ద్రావిడము, కర్ణాటకము, తెలుగు, మొదలగు దక్షిణ హిందూస్థానమున వాడఁబడు దేశభాషలన్నియు, నొక్కగణము లోని వగుటచే నందేభాషయం దితరభాషలనుండి యెన్నెన్నిపదము లెట్లెట్లు రూపభేదము నొంది చేరినవో నిశ్చయముగాఁ జెప్ప నేరము. తెలుగునందుఁ జేరిన హిందూస్థానీపదములుమాత్రము స్పష్టముగాఁ దెలియుచున్నవి. ఆంధ్రమునందలి 'పొన్ను' 'పొన్ను,' అను పదములు శుద్ధాంధ్రదేశ్య పదములో లేక ద్రావిడ, కర్ణాటకభాషల నుండి చేరిన పదములో నిశ్చయింపఁజాలము. 'పొయిలు,' 'పొరంగు,' 'వజీరు.' 'హజారు' మొదలగు పదములుమాత్రము హిందూస్థానీపదములని విస్పష్టముగా దెలియుచున్నవి. గ్రంథములయందుఁజేరిన యన్యదేశ్యపదములకంటె జనులవాడుకలో నెక్కువగాఁ గానుపించుచున్నవని పైన నే చెప్పియున్నాను.

విజ్ఞానేశ్వరము

ఆచారకాండము.

శా. శ్రీవాణీగిరిజేశదంతిముఖరాజీవాక్షులం గొల్చి వా
గ్దేవిం జిత్తములోన నిల్పుకొని శక్తిన్ భక్తిఁ గీర్తించి నా
నావిద్వత్ప్రభులం దలంచి పటుసూక్తప్రౌఢకావ్యక్రియా
ప్రావీణ్యంబున నుల్లసిల్లు కవులం బ్రార్థించి ధన్యుండనై. ౧.

క. వివిధకళా నిపుణుఁడ నభి । నవదండియనంగ బుధజనంబులచేతన్
భువిఁ బేరుగొన్నవాఁడను । గవిజనమిత్రుండ మూల ఘటికాన్వయుఁడన్. ౨.

క. ప్రహానయకను గంగమకును । సూనుఁడ మిత సత్యహితవచో నిపుణుఁడ వి
జ్ఞానానూన మనస్కుఁడ । నానాశాస్త్రజ్ఞుఁడను వినయ భూషణుఁడన్. ౩.

క. ఖ్యాత శుభచరితుఁడను వృష । కేతన పాదద్వయానికేతనుఁడ నాగిం
గేతనయన సత్కవియన । భూతలమున నతిశయంబుఁ బొందినవాఁడన్. ౪.

క. మును సకలశాస్త్రధర్మము । విని విజ్ఞానేశ్వరుండు వివిధప్రౌఢిన్
జనులకుఁ దెలిపినదానిం । దెనుఁగునఁ జెప్పెద సమస్త దేశీయులకున్. ౫.

క. మునివరుఁడు యాజ్ఞవల్క్యుఁడు । మునులడిగిన నఖిలధర్మములు చెప్పనెడన్
మును విప్రుల యాచారము । లనువుగ నేర్పఱిచి చెప్పె నదియెట్లనినన్. ౬.

క. శాఖ దిగవిడిచి తాఁ బర । శాఖ వర్తించెనేని సద్విజుఁడైనన్
శాఖారణ్యుఁడు వాఁడే । శాఖను బాహ్యుఁడనియండ్రు సన్మునులెల్లన్. ౭.

క. ఆచారపరుఁడె యుత్తముఁ । డాచారము లేనివాఁడె యధముండని పూ
ర్వాచార్యులానతిచ్చి కు । లాచార క్రమముఁ దెలిపి రదియెట్లన్నన్. ౮.

క. కులదేశాచారంబులు । తలకొని చేయఁగవలయుఁ దమ కులదేశం
బులనెందుఁ జెల్లుఁ గావున । నలయక యది విహితధర్మమనిరాచార్యుల్. ౯.

క. తత విజ్ఞానేశమతము । చతురంబుగఁ జెప్పచోఁ బ్రసంగమువరుసన్
గతములు చెప్పితినేనిన్ । స్మృతికర్తల చొప్పు తప్పఁ జెప్పితిననరే. ౧౦.

వ. గర్భాధానంబాదిగాఁ బదాఱుకర్మంబులు బ్రహ్మక్షత్రియవైశ్యజాతులకుఁ గ్రమంబునఁ
జేయవలయుఁ గావునఁ బ్రథమంబున గర్భాధానంబు చెప్పెద. ౧౧.

క. ఆదట గర్భాధానం । బాదిగ సంస్కారములు పదాఱును వరుసన్
భూదేవవంశజులు స । మ్మోదముతో మంత్రపూతముగఁ జేయఁదగున్, ౧౨.

గీ. చారుతరలీలనై ఋతుస్నాతయైన । పొలఁతి కెంతయు వేడుకఁ బురుషుఁడొంద
నందు సమతిథి నుదయించునందనుండు । విషమ దినసంబునందును వెలఁదిపుట్టు.

గీ. పొలఁతికిని గర్భమేర్పడఁ బుంసవనము । మాసుగా నాఱునెలల సీమంతవిధియుఁ
జేయఁదగుఁ దప్పెనేనిఁ దచ్ఛిశువుతల్లి । యేనిఁ జేయంగవలయు విహితఫణితిని.

చ. సుతుఁ డుదయించునప్డు పరిశుద్ధసమంచిత శీతలోదక
ప్లుత సకలాంగుఁడై శిశువుబొడ్డటు కోయకమున్న భక్తితోఁ
బితరుల కామవస్తువులు ప్రీతిగ దానముచేసి శ్రాద్ధముల్
వితతముగాఁగఁ జేయఁదగు వేడుక నన్నముదక్క నన్నియున్. ౧౫.

క. సూతకము బొడ్డుఁగోయఁగ । నాతతముగఁ బొందుఁగాని యంతకమును సరి
జాతుఁడగు సుతునికతమున । సూతకమును లేదు ద్రవ్య శుద్ధియుఁ గల్గున్. ౧౬.

గీ. నెలలునాలుగింట నిష్క్రమణము చేసి । యాఱునెలలు చన్న నన్నరసము
ముట్టునట్లుచేసి మూడవయేఁటఁ జౌ । లమ్ము సేయవలయు నెమ్మితోడ. ౧౭.

సీ. గర్భాష్టమాదిగాఁగను షోడశాబ్దాంత మపనయనము బ్రాహ్మణోత్తములకుఁ
బదునొకండాది యిర్వదిరెండు తుదగాఁగ నుపనయనము క్షత్రియులకు నెల్లఁ
బండ్రెండు మొదలు నిర్వదినాల్గు తుదగాఁగ వడుగుచేయఁగఁదగు వైశ్యులకును
నంతలో వడుగుచేయక తక్కెనేనియుఁ బతితుఁడౌనటమీఁద బ్రాహ్మణుండు
అష్టమైకాదశ ద్వాదశాబ్దములకు । నుపనయనములుచేయుట యుత్తమంబు
చేయఁ జొప్పడకుండెనే నెప్పెనేండ్ల । మానుగాఁ జేయుటదికొంత మధ్యమంబు.

సీ ద్విజులు భిక్షాచర్య నిజముగాఁ జేయుచో భవతి భిక్షాందేహి బ్రాహ్మణునకు
భిక్షాంభవతిదేహి నా క్షత్రియునకు భిక్షాందేహిభవతి వైశ్యజునకును
నిత్తెఱంగున భిక్ష యుత్తమద్విజుల మందిరముల భిక్షించి తెచ్చియొప్ప
గురుసమ్మతంబునఁ బరఁగనాపోశన పూర్వకంబుగ నన్నమునకు మ్రొక్కి
యెట్టియన్నమైన నిదినాకుఁ జవిగల్గ । దనక ప్రీతిఁ గుడిచి యనుదినంబు
బ్రహ్మచారి గురులపాలవసించి వే । దమ్ము చదువవలయు ధర్మనియతి. ౧౯.

క. దండాజిన కౌపీనక । మండలు యజ్ఞోపవీత మౌంజీపరిధా
నుండై వేదముచదువుచు । నుండుట సద్బ్రహ్మచారి కుచితంబెందున్. ౨౦.

క. మూరెడు మోడుగు విప్రుఁడు । భూరమణుఁడు వటముఖదిరమును వైశ్యుఁడు పెం
పారఁగ రావియుమేడియు । గౌరవమున దండములుగఁ గైకొనవలయున్. ౨౧.

క. చిక్కనిచక్కని నున్నని । ప్రుక్కనితొఱ్ఱలూడ్వఁబడని ఛల్లి సైగలచే
నొక్కఁబడని దండంబులు । తక్కక యుపనయనవేళఁ దాల్పఁగవలయున్. ౨౨.

క. తల నుదురు ముక్కుతుదయగు । కొలఁదిం గాళ్ళకునునిల్పి కొల్చినదండం
బులు విప్రరాజవైశ్యులు । తలకొని వర్ణాశ్రమమున ధరియింపఁదగున్. ౨౩.
క. జన్నిదముశిఖయు వెలిగా । నెన్నే సుకర్మములుచేసె నేనియు విప్రుం
డున్నతి కెక్కఁడు గావున । జన్నిదముల తెఱఁగు వినుఁడు సవిశేషముగన్. ౨౪.
సీ. గోష్ఠంబు నదియునుగుడియును నాదిగా శుచియైన దేశంబుచూచి యచట
వలచేతవరుసతోఁ బదియాఱుమాఱులు చుట్టినసూత్రంబు సొంపుగతోడ
గాయత్రిచదువుచుఁ గడఁగి మున్నూలొడ్డి వలచేయియొక్కంగ వలను దాల్చి
ముమ్మడుంగెగఁదాల్చి క్రమ్మఱదిగఁదాల్చి ప్రేక్కులుపుచ్చి ముచ్చుట్లుచుట్టి
ముడిచిమంత్రపూర్వముగ వడుగొకటి స । న్యాసియొకటి మఱిగృహస్థురెండుఁ
దాల్పవలయు జన్నిదంబులు ప్రీతితో । నెన్నిదాల్చి రేని నెగ్గుగాదు. ౨౫.
క. చివికిన యజినముదండముఁ । జివికిన జన్నిదముఁదీసి శీఘ్రమ క్రొత్తల్
సవరించిపెట్టుకొని యా । చివికిన యవి జలముపాలు చేయఁగవలయున్. ౨౬.
క. వడుగునకు శ్రాద్ధభోజన । మొడఁబడఁదగు నడిగికొనిన నాఁడఁబడె నేనిన్
గుడుచు నెడ మధువుమాంసం । బుడిగి కుడువవలయునందు రుత్తములెల్లన్. ౨౭.
క. వడుగున నుద్వాహక్రియ । నాడయండును సోమయాజియుం బలుమాఱున్
గుడిచినఁ జను నొక్కఁడుగాఁ । గుడిచినఁ దగు దీననెగ్గుగాన రెవ్వారున్. ౨౮.
క. ఓంకారమగ్ని శశిపితృ । పంకజభవవాయు పద్మబాంధవ దివిజుల్
సంకలన మెసఁగునుపవీ । తాంకమున నె సూత్రమునకు నధిదైవంబుల్. ౨౯.
క. నెఱిగల విప్రుండయినను । గుఱుకొని యజ్ఞోపవీత గురుదేవతఁ దా
నెఱిఁగి ధరియించుటుచితం । బెఱుఁగక ధరియించెనేని నిలఁదగ దెందున్. ౩౦.
గీ. అనుపనీతుతోడ నాలితోఁ బొత్తునఁ । గుడువఁజెల్లుఁ బ్రాఁచి కుడువఁజెల్లు
మేనమామకూఁతు మేనత్తకూఁతు ను । ద్వాహమగుట చెల్లు దక్షిణమున. ౩౧.
గీ. అశ్వముల గోర్వడంబుల నమ్ముకొనుట । రొడఁ దానెక్కి బేహారమాడుకొనుట
- యొనర మధుమాంససేవయు నుత్తరమున । నెందుఁ జెక్కంద్రుచేయుట నెగ్గులేదు.
క. దేశాంతరమరిగియు నిజ । దేశాచారంబెకాని ధృతిహీనుండై
దేశాంతర వర్తనమున । గాశపడం జనదు నింద్యుఁడగున్ బ్లైనన్. ౩౩.
క. వలచెవి జన్నిదమిడి● వ । ములసంధ్యల నుత్తరాభిముఖుఁడై తారా
ప్రములదక్షిణాభిముఖుఁడై । మలమూత్రోత్సర్జనంబు మఱిచేయఁదగున్. ౩౪.
సీ. పండిన చేనిలోపల దానిచేరువ రాజమార్గంబుల రచ్చలందుఁ
బుట్టలో వేదిపైబొక్కలో బూదిపై మసనంబులో నాలమందలోన

జీవరాసులమీఁద దేవాలయము పొంతఁ జౌటబాటలఁ దరుచ్ఛాయలందు
నడుచుచు నిలుచుండి నరులేగు తెరువున మలము విడుచుచుఁ బలికి పంక్తి
యాగశాలనుగట్టిన యట్టియెడల । ననల విప్రానిలంబుల కభిముఖముగ
ముసుఁగుపెట్టక చేముక్కు మూసికొనక । మలమువిడుచుట శిష్టధర్మంబుగాదు.

సీ. గనులలోపలఁ దటాకములలో గట్టుపైఁ గోటకెలంకులఁ గాలిమిగూఁటఁ
బరిఘులోపలఁ జలిపందిళ్లలోపలఁ బాంతఅలో గాదిపట్టునందు
సత్తరువులలోనఁ జాకిరేవుల సరోవర సమీపంబుల వాపితటులఁ
గూపంబు దరిఁ దోఁటలోపలఁ దోఁపులమురముల పొంత గోమయమున్నొద్దఁ
బలుదెఱఁగులజనులు పనులాచరించుచోఁ । గరితురంగవితతిఁ గరముచేడ్క
యొసఁగ భూతలేశులెక్కి వినోదించు । నచట మలమువిడుచు టనుచితంబు. ౩౬.

క. డాచే లింగముఁగైకొని । లేచి మృదంబువుల గంధలేపములఁదగన్
శౌచముచేసి పిదపఁదన । యాచారము లెల్ల నియతుఁడై చేయఁదగున్. ౩౭.

గీ. చౌటినేలమన్ను శౌచశేషపుమన్నుఁ । బుట్టమన్ను నెలుకబొక్కమన్నుఁ
దక్కనొండుచోటఁ దామన్నుగొని శౌచ । మాచరింపవలయు నంచ్రుబుధులు. ౩౮.

గీ. గుదమునందేనుమాఱులుఁ గోలనొక్క । మాఱు దాపలిచేఁ బదిమార్లురెండు
చేతులను నేడు మాఱులుఁ బ్రీతిమన్ను । చమరి శౌచంబుచేయుట చదురుఁదనము. ౩౯.

క. తనమనములోన నెంతట । ననుమానము తీఱ శుద్ధియగు నందాఁకన్
మనుశౌచము చేయుటతగు । నెనికయుఁ గొలఁదియును వెదక రెన్నఁడుఁ బెద్దల్. ౪౦.

క. కాలములు మూడుఁదప్పక । పోలఁగ సత్కర్మవిధులు భూసురులెప్పుడుం
జాలిచనఁ దీర్పవలయును । జాలక దిగవిడిచెనేని సద్ద్విజుఁడగునే. ౪౧.

గీ. నెనడు మెదడు మలము నెత్తురు శుక్లంబు । మూత్రమనెడు నివియు మొదలుగాఁగ
గుబిలి చెమటపుసులు గోరు శ్లేష్మంబశ్రు । జలములివి శరీరమలములయ్యె. ౪౨.

క. మొదలిటియాఱును సోఁకిన । మృదుదకములఁ గడుగ శుద్ధిమీఁదటియాఱుం
గదిసిన నీరునఁ గడిగిన । విదితంబుగ శుద్ధియండ్రు విద్వజ్జనముల్. ౪౩.

క. పాలొండె ముండులొండెన్ । జాలఁగలిగి తోలుగలుగు సరసపుఁ బుడకన్
శీలోత్కృష్టుఁడు ప్రాతః । కాలమున న్వలయు దంతకాష్ఠము చేయన్. ౪౪.

క. పంచపర్వంబులందును బాడ్యములను । జన్మదినముల వ్యతీపాతషష్ఠినవమి
శ్రాద్ధకాలంబులను వ్రతచర్యలందు । దంతకాష్ఠంబు కొఱుకుట తగవుగాదు. ౪౫.

క. తానోపవాసియై సంధ్యో । పాసన జపహోమవహ్ని పరిచర్యాదుల్
భూసురుఁడు దర్భవెలిగాఁ । జేసిన ఫలమల్పమైన సిద్ధింపదిలన్. ౪౬.

గీ. వజ్రచక్ర త్రిశూలముల్ వాసహచ్య । తేశ్వరులకెట్టులట్లు మహీసురులకు
దర్భ సర్వార్థ సిద్ధిప్రదంబు గాన । బ్రాహ్మణుఁడు దర్భ విడుచుట పాడిగాదు. ౪౭.

క. దర్భ యవశ్యము వలయును । దర్భ చతుర్గుణము భూతిదానదివలయుఙ్
దర్భయు భూతియు వెలిగా । నిర్భాగ్యుఁడు చేయు నియతి నిష్ఫలమొందుఙ్. ౪౮.

క. తొమ్మిదిచిల్లులబొందిఙ్ । గ్రమ్మెడు మలములును గీడుకంపులుఁ జెడుఁ బు
ణ్యమ్ముగలుగుఁ బ్రాతస్స్నా । నమ్మెప్పుడుఁ జేయు బుధజనంబులకెల్లఙ్. ౪౯.

సీ. పోఁతనీళులకంటె భూమిష్ఠములు మేలు వానికంటెను గూపవారి మేలు
కొలనిజలంబు తజ్జలమునకంటె మే లేటినీళులు వానికెల్ల మేలు
పుణ్యతీర్థోదకంబులు వానికిని మేలు గంగాజలము లధికముగ మేలు
తొలివానఁగల్గిన జలముల నదులలో ముట్టునీళులయట్లు ముట్టఁజనదు
గంగనీరదెంత కలఁకనుబడసినఁ । బ్రాఁచిపడిన కడవఁబట్టియున్న
స్నానయోగ్య మన్యనదుల జలంబుల । కంటెనంద్రు ధర్మకర్మవిదులు. ౫౦

సీ. తెలియఁ బ్రజాపతితీర్థంబు చిటికెనవ్రేలిమొదలు జుట్టువ్రేలిమొదలు
పితృతీర్థమనఁ జెల్లుఁ బెనువ్రేలిమొదలితీర్థంబు నా బ్రహ్మతీర్థమనఁబరఁగు
నన్నివ్రేళులకును నగ్రంబు దేవతాతీర్థంబనంగ వర్తిలుచునుండు
నయ్యయివారలకయ్యయి తీర్థంబులందిచ్చు జలములయందుఁ దృప్తి
బ్రహ్మతీర్థజలంబులు బ్రాహ్మణుండు । వెలయ ముచ్చోటు చలుచుట విహితవృత్తి
తొడలు చేతులు మోకాళ్ల నడుమనుండ । నొనరఁగూర్చుండి వార్చుటయుత్తమంబు.

సీ. పూర్వాభిముఖమొండెఁ బోలనుత్తరమొండె నొనరఁగూర్చుండి శుద్ధోదకముల
వరుస బ్రహ్మక్షత్రవైశ్యులు హృత్కంఠతాలు దేశంబుల నొలినిలిపి
ముమ్మారు ప్రాశించి మూతియద్దుము నిమ్మ నొకమాటు మమ్మాటు నొనరఁదుడిచి
నాసికాపుటములు నయనముల్ శ్రోత్రముల్ బొడ్డును వక్షంబు భుజములందు
వలపలాదిగాఁగ జలములఁ దడియఁగ । ముట్టి వార్వవలయు ముదముతోడ
నీవ్విధమున వార్చి యెల్లకృత్యములును । మఱియొనర్చుటుచితమార్గమంద్రు. ౫౨.

గీ. శ్రీతిమంచంబుపైనుండి పీఁటనుండి । చెప్పుపావలుదొడి తలచీరచుట్టి
నవ్వుచును మాటలాడుచు నడిచినడిచి । వంగి శయనించి నిలుచుండి వార్వఁజనదు.

గీ. అనుపనీత ద్విజుండును నాఁడదియును । శూద్రుఁడును నీళులొకమాటు సోఁకఁబెదవి
యంటునప్పుడె శుద్ధాత్ములగుట నిక్క । మనిరి ధర్మజ్ఞులైన మహాత్ములెల్ల. ౫౪.

గీ. శ్రాద్ధయాగగ్రహణ సంక్రాంతి మృతజాత । సూతకములనంత్య జాతిముట్టి
నపుడు పుణ్యనదులయందునుదకంబుగా । స్నానముష్ణవారిఁ జనదొనర్ప. ౫౫.

గీ. అంటరానివారి నంటిరేనియును నే । కాసనమున నునికి యట్లయపుడ
స్నానమాచరింప సంశుద్ధియగుఁగాన । ముట్టననుచు నునికి మూర్ఖతనము. ౫౬.
గీ. కుక్కనక్కఁబందిఁ గోడిగాడిదె వాయ । సంబు నంటెనేని శౌచమునకు
జలము లేనియెడల మలమూత్రములు సేయు । నేని ద్విజుఁడువలయు నీటమునుఁగ.
గీ. చాకిబోయవాఁడు జలగరి గొడగరి । కుక్కసూనగాఁడు కోడిపంది
బొడ్డుక్రిందియంగములు విప్రుసోఁకిన । నచటు గడుగవలయునంద్రుబుధులు ౫౮.
క. పీనుఁగుమాలనిసూతకి । సూనరి బ్రహ్మంతకారి సోఁకసచేల
స్నానము సగ్నిస్పర్శయు । మౌనముననుజేసిఘృతము మఱినాకఁదగుఁ౯. ౫౯.
క. సూతకిఁ బీనుఁగుమాలను । నాతతముగ నంటునతని నంటునతఁడు సు
స్నాతుఁడగు నేని శుద్ధుం । డాతని నంటుటయు శుద్ధియగు ముచ్చట్లఁ౯. ౬౦.
క. స్నానమున భోజనంబున । దానమునఁ బ్రతిగ్రహమున దైవత పితృపూ
జా నియమంబులయందును । దా నినుమడివార్వవలయుఁ దగవిప్రుఁడెట్లఁ౯. ౬౧.
సీ భూమ్యాది సత్యాంతముగ వ్యాహృతులతోడ సావిత్రి ముమ్మాటు చదువుటయును
నదియ ప్రాణాయామ మర్థ్యాత్మలకు నెల్ల నోంకారమాదియై యుండవలయు
నిట్టు ప్రాణాయామమెల్ల కృత్యములకు మొదలఁగావించుట ముఖ్యమగుట
ముచ్చోట్లుచదిచి తాముక్కువ్రేళ్లనుబట్టి యర్థిఁ బ్రాణాయామ మలవరించి
వరనదితటాకముల చేరువనువసింప । సంభవించినచో శుచిస్నానవిధులు
సలిపియచ్చట మంత్రమార్జనముచేసి। సూర్యునకుమ్రొక్కి విప్రుఁడు శుద్ధిఁబొందు.
సీ అరుణోదయమున శౌచాదులన్నియుఁదీర్చి వరుసఁ రేపటిసంధ్య వార్వవలయు
నాదిత్యుఁడరగ్రుంకు నప్పుడుమాపటి సంధ్యావిధానంబు సలుపవలయు
రేపు సూర్యుండును మాపు చుక్కలుఁదోఁచు నంతదాఁకను జపమాచరించి
యటుమీఁదనాత్మ గృహ్యానురూపంబుగా విధివంతముగనగ్ని వేల్వవలయు
వేల్చి గురులకుమ్రొక్కి తా వేదమర్థిఁ । జదివి వినయంబుతోఁ బరిచర్యఁజేసి
విప్రగృహముల భిక్షంబు వేడ్కఁదెచ్చి। వడుగు గురునను మతమునఁ గుడువవలయు.
క. పెక్కిండ్ల భిక్షఁగుడుచుట । చక్కనిధర్మంబు బ్రహ్మచారికి నది దా
నొక్కంటి యన్నమైనను । నక్కఱపడి కుడువఁజెల్లదని రాచార్యుల్. ౬౪.
క అంగనసంగతి గురువుల । యెంగిలి మధుమాంససేవ యేరిఁబలుకులఁ౯
భంగముపలుచుట తములము । శృంగారము వడువునకు నిషిద్ధములు మహిఁ౯.
క. నలుమూలయు ముమ్మూలయు । వలయముఁ బ్రోక్షణముచేసి వర్తులమైన యా
నలువురకుఁ గుడుపుచోట్లం । జెలువొందగమున్నె శుద్ధిచేయఁగవలయుఁ౯. ౬౬.

గీ. చరణములు కేలుగడిగి మున్చట్లు చేఱచి । పీఠమునను౦డి కాళ్లు దాఁ బృథివి మోపి
యర్థి నాపోశనమును బ్రాణాహుతులును । గొని గృహస్థుండు మౌనియై కుడువవలయు.

గీ. మీఁదియన్నంబులోఁ గొన్ని మెతుకులెత్తి । ధర్మరాజాయ చిత్రగుప్తాయ యనుచు
భూమిపైనిల్పి పిదప నాపోశనంబు । గొనుట ధర్మంబు విప్రుండు గుడుచునపుడు.

క. ప్రాణాహుతులు గొనినత్రుటి । మౌనము దాల్పంగవలయు మానినహుంకా
రానన యయినఁ జెడుఁగావున । మౌనవ్రతము నడఁదగదు మతిమంతులకున్. ౧౯.

క. అతిథుల కభ్యాగతులకుఁ । బితరులకును వేల్పులకును బెట్టినశేషం
బతి శుద్ధమట్టియన్నము । సతతముఁ గుడుచుట గృహస్థ సద్ధర్మమిలన్. ౨౦.

క. ఇనుమును బొదిగినపీఁటను । మునుగాలిన యట్టిపీఁట మోదుగుపీఁటన్
జెనఁటిగఁ బగిలినపీఁటను । గొనకొని విప్రుండుగుడువఁ గూర్చుండఁడిలన్. ౨౧.

క. ఇనుపతెలెన్నంటి తెలెన్ । బెనుచేతుల నాకు పెణకఁ బీఁటపయిన్ భో
జన మొనరించుటతగదని । మునుచెప్పిరి జనులకాది మునివరులెల్లన్. ౨౨.

క. పెక్కండ్రు చూచుచుండఁగ । నొక్కఁడుఁ దాఁగుడువఁగఁజన దొకరుఁడు చూడన్
బెక్కండ్రు గుడువఁజనదని । తక్కక చెప్పుదురు ధర్మతత్త్వవిధిజ్ఞుల్. ౨౩.

క. నెలనాళ్లు సునియతుండై । పలాశపత్రముల పులియఁబాయక ద్విజుఁ డి
మ్ముల భోజనంబుచేసిన । ఫలమిలఁ జాంద్రాయణంబు ఫలముంగలుగున్. ౨౪.

క. ఒకఁ డుదకంబులుద్రావఁగ । నొకరుని కంచంబులోని యుచ్ఛిష్టపుఁ జిం
దుకణంబొలికిన నాపా । త్రికయన్న మభోజ్యమండ్రు ద్విజవరులెల్లన్. ౨౫.

క. పూని తనపాత్రయన్నము । ప్రాణాహుతి గొనినపిదపఁ బాత్రిక యుచ్ఛ
స్థానమున నునిచికుడుచుట । తానుత్తమసరణియండ్రు ధర్మవిధిజ్ఞుల్. ౨౬.

క. మెండియపు వ్రేల వెండియు । మెండీనికిఁ బొరుగువ్రేల మేలిమిపసిఁడిం
గొండొకవ్రేలజలంబును । నుండంగావలయు బ్రాహ్మణోత్తముచేతన్. ౨౭.

క. వడ్డింపఁగ నెంగిలిచోడిఁ । బడ్డ వెసలవంటకంబు పాయనిడఁదగున్
వడ్డించు నతనిసోఁకిన । వడ్డింపకడించివాచ్చి వడ్డింపఁదగున్. ౨౮.

క. కూటి ముడిమోచునాతఁడు । పాటించక వేసెనేని ప్రస్థానంబా
కూటిముడియుడించకము । చ్చాటులు చఱవంగవలయు సద్ధర్మగతిన్. ౨౯.

క. కుడిచిన తుదిగొట్టముగొని । పుడిసెటిలో సగమునీళ్లు భూతలముపయిన్
విడిచినఁ బాతాళంబున । నుడఁగూడిన నారకులకు నుత్సవమందున్. ౩౦.

క. కుడిచిన నెంగిలిచేతను । దడయక గొట్టంబుగొనుట తగు నెంగిలివోఁ
గడిగిన తుదిఁ[illegible]వేనియుఁ । గడునల్గు సమస్తదేవగణ పితృగణముల్. ౩౧.

క. బడబాగ్న్యనలాగస్త్యులు । కుడిచిన కుడుపఋగఁజేసి కుశలప్రము ల
య్యెడు మాకుననుచువలచేఁ । గడుపునిమిరి చదువఁగట్టి కండ్లుంగమరున్. ౮౨.
క. ప్రాణాపాన వ్యానో । దాన సమానములు తృప్తిఁదలకొని మద్దే
హానందంబిడుఁగాకని । జానుగఁ దనకడుపు నిమిరి·చదువఁగవలయున్. ౮౩.
సీ. గర్భాది సంస్కారకర్తయై యధ్యయనంబు చేయించిన నరుఁడుగురుఁడు
ఉపనీతుఁజేసి సాంగోపాంగవేదముల్ చదివించినాతఁ డాచార్యుఁడయ్యె
అన్యుచే నుపనీతుఁడైన విద్యయుఁ గొంత తగఁజెప్పి నతఁ డుపాధ్యాయుఁడయ్యె
యాగక్రియకును దోడయి మంత్ర తంత్రము తెలమిఁ జెప్పినవాఁడు ఋత్విజుండు
వీరుపూజ్యులు క్రమమున వీరికంటె । జనని పూజింపఁదగినది జనులకెల్ల
సర్వవంద్యుఁడు సన్న్యాసి జననికెరఁగి । పూజ్యుఁడగుఁ దల్లిగుణములు పొగడ,నేల.
గీ. వర్ణములు బ్రాహ్మణ క్షత్ర వైశ్య శూద్రు । లిందు మొదలి ముప్వరు ద్విజులెట్టులనినఁ
దల్లివలన నాచార్యమతమ్ము వలన । జన్మములు రెండుగలిమి నిశ్చయముగాన ౮౪.
క. తనయాగమునకుశూద్రుని । ధనమడిగి యొనర్చెనేని తత్ఫలమా శూ
ద్రునిఁ జేరు నట్టియాగము । చనఁజేసిన యతఁడుచచ్చి చండాలుఁడగున్. ౮౫.
క యాగార్థమడిగినర్థము । యాగమునకుఁ బెట్టవలయు నడియానైయైతా
భోగార్థము గాదాఁచిన । యాగమబాహ్యుండు కాకియై జన్మించున్. ౮౬.
క. ధనముగలిగి యాగమునకు । మును దొడఁగుట తనకుటుంబమునకుఁ ద్రివర్షా
శనమునకు మిగులఁగల్గిన । ననుమానము లేకచేయునది సాంగముగన్. ౮౭.
క మానిత విద్యాతపములు । లేని జనులకిచ్చు ఫలములేదు ఘృతంబున్
దేనియయుఁ బచ్చికడవల । నేనాటంబోయు బుద్ధిహీనులుగలరే. ౮౮.
క. గురుపూజచేసి వీడ్కొని । యరిగి సమావర్తనార్హుఁడై స్నానంబున్
బొరినొనరిచి వేల్చిన య । ప్పురుషుఁడు దాస్నాతకాఖ్య పూనిచరించున్. ౯౦.
క. కులమున నధికుండొండెను । గులమున సరిపురుషుఁడొండె గుణయుతలగు క
న్యలఁ బెండ్లియాడు టుచితము । కులహీనుఁడు కులజఁజేసికొనఁ జనదెందున్.
క. కులమొక్కటియై గోత్రము । కలయక శుభలక్షణములు గలిగి ప్రియంబున్
గలకన్నియలను విప్రులు । వలయు సమంత్రకముగా వివాహంబాడన్. ౯౨.
ఉ. శూద్రియ శూద్రభార్యయగు శూద్రియు వైశ్యయు వైశ్యభార్యలా
శూద్రియు వైశ్యయున్నృపతి సూతియు రాజతనూజభార్యలా
శూద్రియు వైశ్యయున్నృపతి సూతియు విశ్రుత విప్రకన్యయుం
భద్రగుణ ప్రసిద్ధుఁడగు బ్రాహ్మణుభార్య లనుక్రమంబుగన్. ౯౩.

చిట్టకవి - నారాయణకవి. (రంగరాయచరిత్రము)

ఇతఁడాఱువేల నియోగిబ్రాహ్మణుఁడు, కాశ్యపగోత్రుఁడు; పాపరాజకవి పుత్రుఁడు. ఇతఁడు రంగారాయ చరిత్రమను ప్రబంధమునుజేసి దానిని కృష్ణామండలములోని నర్సారావుపేట జమీందారగు మల్రాజు రామారాయనింగారి కంకితము చేసెను. ఈగ్రంథము ౧౭౯౦ వ సంవత్సర ప్రాంతములయందు రచియింపఁబడినట్లు తెలియవచ్చుచున్నది. ఈ పుస్తకమున ౧౭౫౭ వ సంవత్సరమున బొబ్బిలికోటవద్ద శ్రీరావు రంగారాయఁడుగారికిని ఫ్రెంచి సేనానాయకుఁడగు బుస్సీగారితో నచ్చటికేగిన పూసపాటి విజయరామరాజుగారికిని జరగిన యుద్ధము భారతయుద్ధమువలె వర్ణింపఁబడినది. బొబ్బిలికోటవద్ద జరగిన యుద్ధక్రమమును బొబ్బిలిసంస్థాన చరిత్రమును కథాసందర్భమున నిందు కొంత వివరించుచున్నాను.

బొబ్బిలి సంస్థాన స్థాపకుఁడయిన పెద్దారాయనింగారును విజయనగర రాజ్య సంస్థాపకుఁడయిన పూసపాటి తమ్మిరాజుగారివలెనే ౧౬౫౨ వ సంవత్సరమునందు శ్రీకాకుళపు సర్కారు ఫౌఁజుదారగు షెర్ మహమ్మదుఖాను యొక్క ప్రాపుచేత నక్కడకువచ్చెను. పెద్దారాయనింగారు మహాశూరుఁడయి రంగవాఁక యనుచోట జరగిన యుద్ధములో శత్రువుల సంహరించి షెర్ మహమ్మదుఖాను యొక్క పుత్రుని ప్రాణములు రక్షించినందున, షెర్ మహమ్మదాయనకు రాజాముహుండాకవులునకిచ్చి రంగరావని బిరుదునిచ్చెను. రంగరావను బిరుదనామమునొందిన యీ పెద్దారాయనింగారు పద్మనాయక వంశజులయిన వెలమదొరలలోనివాఁడు. ఈయనయు వెంకటగిరి సంస్థాన ప్రభువులును పిఠాపుర సంస్థానప్రభువులును నేకవంశములోనివారే. రాజామునుకౌలునకుఁ బుచ్చుకొన్నతరువాత పెద్దారాయనింగారు క్రొత్తగా నొకపేటను కోటను గట్టి దానికి తన యుపకర్తపేరిట బెబ్బులియని నామకరణము చేసెను. షెర్ మహమ్మదులోని "షెర్" అను పదమునకు బెబ్బులియని యర్థము. బెబ్బులి యనునదే కొంతకాలమునకు బొబ్బిలిగా మాఱినదఁట! అప్పటినుండియు క్షత్రియులయిన విజయనగరమువారికిని వెలమవారయిన బొబ్బిలివారికిని వైర మారంభమయ్యెనని చెప్పుదురు.

మన ప్రస్తుత చరిత్రారంభకాలమున ౧౭౫౬ వ సంవత్సరమునం దుత్తర సర్కారులు ఫ్రెంచివారి కియ్యఁబడఁగానే ఫ్రెంచి సేనాధ్యక్షుఁడగు బుస్సీదొరగారు రాజమహేంద్ర శ్రీకాకుళ సర్కారులను విజయనగర సంస్థానాధిపతులగు విజయరామరాజుగారికి కౌలునకిచ్చుట కంగీకరించెను. అట్లు జరగెడుపక్షమునఁ దన స్థితికి భంగము కలుగునని దూరాలోచనచేతఁ దెలిసికొన్నవాఁడయి యప్పటి బొబ్బిలి

ప్రభువుగారగు రంగారావుగారు రాజ్యము క్రొంచివారి యధీనము కాకుండఁ జేయుటకయి యితర సంస్థానాధిపతులతోఁ జేరి కృషి చేసెను. ఈ కృషికి శ్రీకాకుళపు నవాబగు జాఫరల్లీఖాన్ యొక్క ప్రోత్సాహము సహితము విశేషముగానుండెను. తిరుగఁబడిన జమీదారుల నదిమి కప్పములు గొనుటకయి బుస్సీగారు ౧౭౫౬ వ సంవత్సరము నవంబరు నెల ౧౬ వ తేదిని ౫౦౦ యూరపియనులతోను ౪౦౦౦ సిపాయీలతోను హైదరాబాదునుండి బైలుదేఱి డిసెంబరు నెల ౧౯ వ తేదికి రాజమహేంద్రవరము వచ్చి చేరెను. విజయరామరాజుగారు పదివేల స్వసేనతోను, ఇతర రాజులతోను, వచ్చి యచ్చట బుస్సీని చేరెను. తమ దేశములోనుండి విజయనగర రాజ్యములోనికిఁ బాఱెడు కొండ కాలువలను మళ్లించి బొబ్బిలి రంగరావుగారి కాపులు తమ భూములకుఁ బెట్టుకొన్నందునను, దేశస్వభావమునుబట్టి బొబ్బిలివారిని సాధించుట సుసాధ్యము కాకపోయినందునను, విజయరామరాజుగారు మనస్సులో బొబ్బిలి రంగారావుగారిపై ద్వేషము వహించి యాయనను శిక్షించుటకయి బుస్సీని తన యావచ్ఛక్తిని వినియోగించి బహువిధముల ప్రోత్సాహపఱిచి పురికొలిపెను. అందుమీఁద బుస్సీగారు బొబ్బిలిరాజ్యమును విడువవలసినదనియు, దానికి బదులుగా నధిక వైశాల్యమును మూల్యమునుగల దేశమియ్యఁబడునని యు, రంగారావుగారికి వ్రాసిరి. రంగారావుగారు పితృపితామహాగతమయిన బొబ్బిలిరాజ్యమును విడుచుట కంగీకరింపక పోవుటయే కాక తక్కిన సంస్థానాధిపతులతోడిపాటుగా రాజమహేంద్రవరమునకు వచ్చి యాతనిని సందర్శింపక పోయెను. రాజమహేంద్రవరమున బుస్సీని దర్శించుటకయి విజయరామరాజుగారు మొదలగు సమస్త రాజులును వచ్చినప్పుడు రంగరావుగారు రాకుండుట లోనుగాఁగల కథను గవి యిట్లు చెప్పినాఁడు—

ఉ. రాజమహేంద్రపట్టణ విరాజదదూరతలంబున న్సము
త్తేజితమైన గౌతమనదీతటసీమను గోటిలింగ వి
భ్రాజితమైన యొక్క నవపాదపమంజుల నిష్కుటస్థలిన్
రాజితలీలఁ జేరి శిబిరంబువడి న్విడియించె వేడుకన్.

ఉ. కారుణికత్వమేర్పడ సికాకుళపున్సరకారులో జమీ
దారుల రామరాజ వసుధావలయేశ్వర ముఖ్యులన్మద
బారఁగఁ బిల్వఁబంపుమని హైదరుజంగున కానతీయఁ ద
చ్చారువచః క్రమంబునకు సత్వరుఁడై పిలిపించెవారలన్.

ఉ. పాయనివేడ్క విద్విషదపాయకరాయత బాహు శౌర్యలా
పాయకరాయఁడుం గిమిడిపట్టణపుం బృథివీశ్వరుండు నా

రాయణదేవు(డున్ నరసరాజు మఱింగొలుగొండ మన్నెపుల్
రాయ(డు నాదిగా(గల ధరావరులందఱువచ్చి రత్తఱిన్.

గీ. ఉద్ధతులిమఱల్కు సందర్శనోత్సుకత్వ । మాత్మ(జిట్టూడ నాడాడనలరుమన్నె
దొ(లువచ్చిరమానుషదోఃప్రసంగ।కలితుడగురంగరాయ(డొక్క(రు(డుదక్క

సీ. నిజభుజాదండ నిర్నిద్రకోదండంబు గాండీవకార్ముక క్రమము(జూప(
జరమభాగస్ఫుట చ్ఛటులతూణీరముల్ కవదొనసొంపు సంఘటిల(జేయ
నాసీరముఖరనానాశంఖికధ్వనుల్ దేవదత్తరవావ్యాప్తి(దెలుప
సూ(రెల(బరతెంచు జులుమతీతేజీలు ధవళాశ్వములనుస్తు ప్రస్తరింప(
గలియగార్జును(డౌర యీఘను(డటంచు(। దనుజగర్జనమెన్న నుద్ధతులుముల్లు
వీక్షణాపేక్ష నేతెంచె విజయరామ । రాజరాజన్యలోక మార్తాండమూర్తి.

* * * *

చ. నలువదివేలకాల్బలము నాలుగువేల తురంగమంబులున్
నలువది యే(బదేను(గు లనంతములైన శతఘ్నికాచయం
బులు నొకవేయి ల్గొట్టియ లపూర్వవిభావిభవంబు(దెల్పుచున్
గొలువఫరాసుజేని(గను(గొ(జనుదెంచెను రాజతిత్వరన్.

ఇట్లీకావ్యమునందు విజయరామరాజుగారు నలువదివేల కాల్బలముతో వచ్చినట్లు చెప్ప(బడినను, ఆయనవెంట నిజముగావచ్చినసేన పదివేలని చరిత్రకారు(డైన యార్మ దొరగారు వ్రాసియున్నారు. ఇట్లుండ(గా రంగారావుగారి యనుమతిమీ(దనే బుస్సీ డొరగారు కొందఱు సిపాయీలను బొబ్బిలిరాజ్యముమీ(దుగా నఱియొకచోటికి(బోవుటకు(బంపిరి. విజయరామరాజుగారి తంత్రమువలననో రంగారావుగారి బుద్ధి పూర్వకమయిన యేర్పాటువలననో పంప(బడిన సిపాయీలు త్రోవలో బొబ్బిలి భటులచే నెదిరింప(బడి ముప్పదిప్రాణములను గోలుపోయి మరలి రావలసినవారైరి. ఈ యవమానము విజయరామరాజుగారి ప్రోత్సాహమునకు తోడుపడ(గా, బుస్సీగారు రంగారావుగారిని శిక్షించి వారిని కుటుంబసహితముగా బొబ్బిలినుండి వెడల(దోలుటకు నిశ్చయించుకొనెను. ఇన్నూటయే(బండ్రు గుఱ్ఱపు రౌతులును నాలుగు ఫిరంగులును గల ౭౫౦ యూరపియనులతోను, విజయరామరాజుగారి భటులును సిపాయీలును గలిసిన ౧౧౦౦౦ స్వదేశీయపదాతి బలముతోను బుస్సీగారు బొబ్బిలికోటమీ(దికిదండు వెడలిరి. బొబ్బిలికోట యిన్నూరుగజముల పైశాల్యముగలిగి నలుచదరముగానుండెను. నాలుగుమూలలను నాలుగు గుండ్రని బురుజులుండెను. వెలుపలిగోడలయెత్తు నిరువది రెండడుగులయినను, లోపలిబురుజులయెత్తు పండ్రెండడుగులే యుండెను. పయిని

గోడలవెడల్పును పండ్రెండడుగులుండెను. ఇట్టి మట్టికోటయొద్దకుఁ బోయి బుస్సీగారు తన సేనలను నాలుగుభాగములుచేసి యొక్కొక్క భాగమున కొక్కొక్క పిరంగినిచ్చి నాలుగుభాగములను నాలుగు బురుజులను సాధింప నియమించెను. ౧౭౫౭ వ సంవత్సరము జనేవరునెల ౨౪ వ తేదిని ప్రాతఃకాలముననే యుద్ధ మారంభమయినది. శత్రువులు కోట బురుజులమీఁద ఫిరంగులు కాల్పనారంభింపఁగానే, కోట లోపలి వారగ్నిభయముచేత బురుజులమీఁది కప్పుతీసివేసిరి. ఉదయమున జాము ప్రొద్దెక్కు వఱకు బురుజులగోడలలో విశేషభాగము కంతలుపడినవి. అప్పుడు శత్రువులయొక్క నాలుగుభాగములు నొక్కసారిగానిచ్చెనలు వైకొని లగ్గలు పట్టుటకయి కోటగోడను సమీపించి గంటవఱకును బ్రయత్నించిరిగాని కోటను రక్షించుచున్న భటులయొక్క శౌర్యమువలన నొక్కఁడయినను కోటగోడమీఁది కెక్కలేకపోయిరి. కోటలోపలి వారు స్త్రీలతోఁగూడ వేయింటికి లోపుగానే యుండిరఁట. కోటగోడల కెగఁబ్రాఁక ప్రయత్నించినవారనేకులు గాయములతోఁ గ్రిందఁబడిరి. ఈయంశమును కవి యిట్లు వర్ణించుచున్నాఁడు—

ఉ. తగ్గపరాసుమండల ముదగ్రతసైఁ బిరుదుల్వహించుచుఁ
లగ్గలకెక్కఁ రా బురుజులందగు మన్నె కుమారసైన్యముల్
వెగ్గలమైన కోపమున వెన్కొనుచున్నరునూఁడు వీఁకచే
నగ్గలికందుపాకులఁ గిలార్చుచు నేయుచు రోయుచున్నడిఁక.

సీ. పొంగులురాఁగాఁగి పొరలునూనియముంచి గరగలవంచి యక్కఱగఁజల్లి
జిగురుటుంబలి వేఁడి దిగుపాఱజాఱఁగాఁ గుండలకొలఁదిగాఁ గ్రుమ్మరించి
వసియార్చుదాను యంత్రసముత్కరంబులు మేనులుచ్చిచనంగ మీటివైచి
యొండొంటిఁదోడుగా గుండియలౌడల లులిచేసి త్రుంపఁగా గుండ్లుదోలపి
బిరుసులఁ దెరల్చి క్రొంబొగల్పురియునినుపగొట్టములదాల్చి మొద్దిలెగములఁ గ్రుచ్చి
చిచ్చుబుడ్లనగల్చి నిస్త్రింశతతులఁ బొడిచి పడఁద్రోచిరా సేనఁ గడిమితోడఁగ.

లగ్గలెక్కి కోటపట్టుటకు శక్యముకాకపోఁగా నంతట నాప్రయత్నమునుమాని శత్రువులు వెనుకకుమరలి మరల కోటమీఁద ఫిరంగులను గాల్వనారంభించిరి. అట్లు ప్రయోగింపఁబడిన ఫిరంగిగుండ్ల నాకచోటఁ గవి యీవిధముగా వర్ణించెను—

సీ. తట్టి కోటయగల్చి దారుణోష్మలుగ్రమ్మ వంకదారుకుడాసి వ్రాలునవియు
నినుపతల్పులఘణిల్లునఁ దాఁకి పిటీఁదికిరవళిమైవచ్చి బిట్టువియునవియు
ద్వారబంధప్రఁగమ్మి దూఱియవ్వలికంట డుస్సిపాఱఁగనోడి డొల్లునవియు
గుఱతప్పి పఱతెంచి కోటమొంగలిహస్తి నఖపుదుమ్ములరేఁచి నక్కునవియు

నగుచునాఁడెడనెడ యూఁకయంటితూఁగి। బంతులాడిన పగిది గుభాల్గుభాలు
నినదభయదాగ్నిభటుల శతఘ్నిప్రయుక్త। తాళఫలసన్నిభాయసగోళతతులు.

ఈఫిరంగిడ్రేట్లచేత కోటగోడ మఱింత పడిపోయి శత్రువులకెక్కువ యానుకూల్యమును కలిగించినది. అయినను కోటగోడలు పగులుటచేత కోట కావలివారి ధైర్యకంచుకము పగులక వారిని మఱింత తెంపరులనుగాఁ జేసినది. కోటకావలిభటులు తమ ప్రాణముల కాసపడక తమగుహలను కాపాడుకొను బెబ్బులులవలెఁ బోరాడిరి. ఫిరంగిగుండ్లు చిత్తజల్లుగాఁ గురియుచున్నను వెనుకతీయక వీరభటులు శత్రువులు కోటగోడలకెగఁబ్రాఁకఁగానే యీఁటెలతోఁ గ్రుమ్మి క్రిందఁబడఁద్రోయవలెనన్న నిశ్చయముతో నిశ్చలులై కాలు గదల్పక బురుజులమీఁద నిలువఁబడిరి. ఆగ్నేయాస్త్రముల నపహసించెడు శతఘ్నికాప్రయోగములముందఱ కేవల భుజవీర్యమేమి పనికివచ్చును? క్రిందనున్న సైనికులు గుఱిచూచి తుపాకులుకాల్చి బురుజులమీఁద నున్నవారి ననేకులను రూపుమాపిరి. స్వదేశ సైనికులయం దిదివఱ కెన్నఁడు నేయుద్ధములోను గనియుండని యిటువంటి యసమాన ధైర్యసాహసముల కద్భుతపడి శత్రువులు సహితము పలుమాఱు వారి కభయప్రదానము చేసిరిగాని యా వీరభటులు శత్రువుల వాక్యములను తిరస్కారపూర్వకముగా నిరాకరించి తమదేహములలోఁ బ్రాణములుండఁగాఁ దమతావు విడువమని యక్కడనే సుస్థిరులై పర్వతములవలె నిలువఁబడిరి. అప్పటికి మధ్యాహ్నము రెండుగంటలయినను శత్రువులలో నొక్కరును కోటగోడ నెక్కలేకపోయిరి. అందుచేత శత్రువులు కొంతసేపు యుద్ధము నిలుపవలసినవారైరి. అప్పుడు రంగారావుగారు శత్రువులతోఁ బోరాడి గెలువఁగల నన్నయాశ వదలుకొని తనవారిని బిలిచి యాలోచించి యంతఃపురస్త్రీలు శత్రువులచేతులలోఁబడి మానము గోలుపోకుండ కాపాడవలెనని నిశ్చయించి శిశుసహితముగా వారినందఱిని సంహరించుటకయి కొందఱిని నియమించెను. వారప్పుడే చేతులలో బాకులతోను బల్లెములతోను గదలిపోయి యంతఃపురము వాకిట గడ్డిరించి గృహముల కగ్నితగిలించి యా సంఘాతమరణమునుండి తప్పించుకొని ప్రాణములఁ దక్కించుకొనఁ బాఱుతెంచిన శిశువులను సహితము పుత్రులనక దయాపాత్రులనక క్రూరులై పొడిచి చంపిరి. ఈదారుణకృత్యము సుకవి యిట్లు చెప్పియున్నాఁడు—

క. చెలికానివంశసంభవు। నలఘుతరస్థైర్యు ననిచె నవరోధవధూ
కులకంఠనాళకృంతన। కలనాదారుణ విధాన కఠినత నెఱపన్.

తే. అతఁడు నభిమాన రక్షణార్థప్రచార। దారుణాకార సాహసౌద్ధత్యమమర
నంతిపురికేఁగ మొరసె దిగంతరములు। ధరణి వడవడవడఁకె భూతలము బెగడె.

తే. రాయమన్నిరాణి తనకుమారాగ్రయాయి । నపుడకొండొకదానికి నప్పగించెఁ
గోటవెడలించి బ్రతికించు కొమ్మటంచు । నట్లుకావించె నాదాయియడలువోడక.

❊ ❊ ❊ ❊

క. ఘననిశిత ఖడ్గధారఁ । మొనకొని చెలికానివంశమూర్ధన్యుఁడు పెం
పున వడివడి నంతఃపుర । వనితా జనతాతిచిత్ర వధవిధినడిపెన్.

తే. తక్కుఁగల యట్టి యభిమాన ధనులు వెలమ । లొక్కరూతిండ్లవారనలోగ్రశస్త్ర
నిహతులైరంగనా శిశుసహితులగుచుఁ । దవ్విదారణ మెంతని తలఁపవచ్చు.

దురభిమాన జనితమైన వధూశిశుసంహార క్రూరకార్యము ముగియఁగానే ప్రాణముల్లకు తెగించి వారందఱును మరల యుద్ధోత్సాహముతో వచ్చి తమ స్థానముల నిలిచిరి. నాలుగు భాగములలో నొకభాగమునకు నాయకుఁడైన లాదొరగారు దూరమునుండి యగ్నిదాహమునుజూచి లోపలి కావలిసేనలు పలచనగుట కనిపెట్టి యీలోపల లగ్గలుపట్టుటకయి మరలవచ్చెను. నిచ్చెనలతోపయి కెక్కఁ బ్రయత్నించినవారనేకులు నిహతులయి క్రిందఁగూలుచు వచ్చినను గొందఱు శూరులొక్క బురుజుపై నెక్కి నిలువఁగలిగిరి. వారివెంబడినె మఱికొందఱును కోటగోడల కెగఁబ్రాఁకి బురుజుచేరిరి. రంగారావుగారు శత్రువులను బాఱఁద్రోలి యాబురుజు రక్షింపవలెనన్న యాశతో హతశేషులైన భటులతో వచ్చుచు నొక గుండుదెబ్బతో నేలఁగూలి వీరశయనము నొందెను. ఆయనపాటువలనఁ గలిగిన సక్రోధశోకోద్రేకముతో లోపలనున్న వీరభట బంధువర్గమంతయు పగదీర్చుకోవలెనన్న దృఢనిశ్చయముతో తక్కిన బురుజులనువిడిచి యక్కడకు వచ్చిచేరెను. అంతట తక్కిన శత్రుసేనాభాగములు మూడును వరుసగా నాయా బురుజులనుజేరి యరక్షితములయియున్న యా మూడుబురుజుల ననాయాసముగా సాధించి లోపలఁ బ్రవేశించెను. ఇట్లు లెక్కకు మిక్కిలిగా శత్రుసేనలు నానాముఖములవచ్చి చుట్టు ముట్టినను లోపలనుండి కోటను సంరక్షించుచున్న వీరభటులలో నొక్కఁడైనను బాఱిపోవుటకుఁగాని శత్రువులకులోఁబడి శరణుచొచ్చుటకుఁగాని ప్రయత్నింపలేదు. ప్రతిభటుఁడును వీరరసము మూర్తీభవించినట్లాయుధపాణియై శత్రునకభిముఖముగా నడిచి శత్రువును పొడిచి తాను పడిపోవుచువచ్చెను; గాయపడి భూమిమీఁద నొరగినతరువాత సహితము ప్రాణములు బొందిలోనుండి వెడలువఱకును దనచేతిలోని ఖడ్గముతో దాపునకువచ్చిన శత్రువును నఱకవలెనన్న ప్రయత్నమును మానలేదు. ఇది కావ్యమునందుఁ గవి చేసిన వర్ణనము గాక యింగ్లీషు చరిత్రకారుఁడు వ్రాసిన సత్యాంశమగుటచేత బొబ్బిలికోటలోని రణశూరులు చూపిన విచిత్రపౌరుష మత్యంత శ్లాఘాపాత్రమయిన దనుటకు సందేహములేదు. ఇట్టి వీరవధ

కొంతసేపటికెల్లనుసంపూర్ణమయిపోయెను. కోటలోజరగిన ప్రాణనాశనమునకుఁగలిన హృదయములయిన శత్రువులుసహితము జాలిపడుచు విచారించుచున్న యీసమయమునందు గుంపులోనుండి వృద్ధుఁ డొకఁ డొకబాలుని జంకఁబెట్టుకొని తిన్నఁగా లాదొర యున్నచోటికివచ్చి "ఈశిశువు రంగారావు కుమారుఁడు. తండ్రి యభీష్టమునకు విరోధముగా నేనీబాలకుని ప్రాణములను గాపాడితిని" అని పలుకుచు, ఆసేనానాయకునకు బాలునొప్పగించెను. లాదొర యప్పుడే యాబాలకుని బుస్సీదొర యొద్దకుఁ బంపఁగా, అతఁడా శిశువును వృద్ధుని తన సేనానివేశమునందుంచి యాదరించి యా శిశువుయొక్క సంరక్షణభారమును తాను వహించి శత్రుభయమువలన శిశువును గాపాడుటకయి తగిన కావలివారిని నియమించి యప్పుడే యాశిశువును బొబ్బిలి రాజ్యమునకభిషిక్తునిజేయుచు లేఖ్యములు వ్రాయించెను.

నాఁటిరాత్రియు మఱుసటిదినములు రెండును గాయములుతగిలిన భటుల యొక్క చికిత్సలు మొదలయినపనులతో గడచెను. మూడవనాఁ డర్ధరాత్రమునందు విజయరామరాజుగారుండిన పటమందిరములో గొప్ప సంక్షోభమొకటి పుట్టెను. రంగారావుగారు నిహతులయిన దినమునం దాయననమ్మిన వీరభటులు నలుగురు కోటలో నేమూలనో దాఁగియుండి చీఁకటిపడినతరువాత కోటదాటిపోయి విజయరామరాజుగారి శిబిరముల వెనుకనున్న యడవిఁజొచ్చి చేరువపొదలలోదాఁగియుండిరి. సమయము నిరీక్షించుచువారక్కడ రెండుదినములుండి మూడవనాఁటిరాత్రి స్కంధావారము సద్దడఁగినతరువాత నిశీథసమయమునందు వారిలో నిద్దఱు పొదలలోనుండి వెడలివచ్చి కావలివాండ్రను మోసపుచ్చి గూఢముగా విజయరామరాజుగారు నిద్రించుచుండిన పటకుటీరములో వెనుకవైపునుండి ప్రవేశించి యిద్దఱు నొక్కసారిగా తమ బాకులతో పొడిచి విజయరామరాజుగారి వక్షస్స్థలమును గంతులుచేసిరి. మొదటి పోటుతో మేలుకొని విజయరామరాజుగారు మూల్గఁగానే వెలుపలినుండి కావలి భటుఁడువచ్చి తుపాకితో కాల్చెనుగాని గుఱితప్పిపోయెను. ఇంతలో నితరభటులును వచ్చి వెంటనే యాహంతకులనుజంపి ముక్కముక్కలుగానఱికివేసిరిగాని యీలోపలనే వారు విజయరామరాజుగారిని ముప్పదిరెండుచోట్లఁ బొడిచిరి. ఇట్లు విజయరామరాజుగారిని జంపి నతఁడు తాండ్ర పాపయ్య యని కవి యిట్లు చెప్పియున్నాఁడు—

గీ. కదిసి పైఁబడి యొకకేల నదిమిపట్టి। వాఁడివాలున వక్షఃకవాటపాట
నంబుఁగావించె నతనియూనాభికుహర। విదళితాంత్ర వ్రజంబులు వెలికినుఱక.

* * * *

మ. అపుడా తాంధ్ర కులాభిమాన నిధియాహా రాజదేవేంద్ర నీ
విపులప్రాభవశక్తి నీనిఖిల పృథ్వీభార ధౌరేయతా
నిపుణత్వంబును భాగ్యముక్ వృథచనక్ నీచేయుమశ్చేష్ట ని
ట్లీముపభోగింపంగనయ్యె నిట్టి వెతయంచు ద్వ్యాత్తి వర్తిల్లఁగక్.

గీ. తాంధ్రపాపయ్యసలుపుధౌర్త్యంబువలన। క్షత్రవర్యుండు పులివాత కండయయ్యె
న నెడు రౌదపుట్టె నంతనయ్యావనినాథు। బలములార్తరవంబునఁ గలయఁబర్వె.

సీ. తనచావు సర్వసిద్ధంబుగా మదిఁగోరి సాహసకృతికినై చన్నవానిఁ
దనయేలికవిరోధి దర్పంబుమాపుట పరమార్థమనియేలుపలచువానిఁ
దనపడినట్టి బన్నములకికార్యంబు ఫలరూపమనియాత్మఁ దలఁచువానిఁ
దనకులస్వాములందఱు మెచ్చుకొననోర్చి పగదీర్చుకొన్న సంభ్రమమువానిఁ
దాంధ్రకులజుని బొదివిరి దారుణముగ। ఘోరయుద్ధంబుసలిపి యశ్వీరవర్యుఁ
జిదిమివైచిరి కఠిననిస్త్రింశతతుల। నతని సహచరయుగళ సంగతముగాఁగ.

ఇట్లు మొదటవచ్చిన యిద్దఱును దమ పూన్కిని సాధింపలేకపోయిన పక్షమున, పొదలలో దాఁగియుండిన తక్కిన యిద్దఱునువచ్చి విజయరామరాజుగారి ప్రాణములుగొని తమస్వామి ఋణము తీర్చుకొనుటకు శపథము చేసికొనిరఁట! విజయరామరాజుగారు భృత్యుల కైదండగొనక నడువలేనంత స్థూలకాయులని చరిత్రకారుఁడు వ్రాయుచున్నాఁడు. యుద్ధములోఁ బ్రాణములు దక్కించుకొన్న రంగారావుగారితమ్ముఁడు వెంగళ్రావుగారు భద్రాచలమునకు పాఱిపోయి, ఆనందరాజుగారు బందరు వెళ్ళియున్నప్పుడు ౧౭౫౯ వ సంవత్సరమున మరలివచ్చి తనకుటుంబమునెడల విశ్వాసముగల తొంటిసేనను గూర్చుకొని రాజాము కోటను స్వాధీనము చేసికొనెను. వెంగళ్రావుగారు మూడుసంవత్సరములు ప్రభుత్వముచేసి మృతినొందఁగా, ఇంతకుముందొక వృద్ధునిచే ప్రాణరక్షణము చేయఁబడినట్లు చెప్పఁబడిన గోపాలవేంకటరావుగారను చిన్న రంగారావుగారు రాజ్యమునకువచ్చి నాలుగుసంవత్సరములు పాలనముచేసిన తరువాత ౧౭౬౬ వ సంవత్సరమున సీతారామరాజుగారాయనను చెఱసాలలోఁ బెట్టించిరి. ఆయన ౧౭౯౦ వ సంవత్సరమునందందుండి తప్పించుకొని నిజాము రాజ్యమునకు పాఱిపోఁగా, ౧౭౯౪ వ సంవత్సరమునం దింగ్లీషువారాయనను పిలిపించి పూర్వుల బొబ్బిలిరాజ్యమంతయు మరల నిచ్చిరి.

ఈ నారాయణకవియొక్క కవిత్వమునందు లక్షణదోషములు కొన్ని యందందుఁ గానఁబడుచున్నను కవనము రసవంతమయినది. ఈప్రబంధమునందు వీరరస మించుమించుగా భారతమునఁ దిక్కన సోమయాజిచే వర్ణింపఁబడినట్లు వర్ణింపఁబడినది.

ఆంధ్రభాషాచరిత్రసంగ్రహము.

"శ్లో॥ పురాణమిత్యేవనసాధుసర్వం నచాపికావ్యం నవమిత్యవద్యం
సంతఃపరీక్ష్యాన్యతరద్భజన్తే మూఢః పరప్రత్యయనేయబుద్ధిః."

మాళవికాగ్నిమిత్రము.

౧. ఆంధ్రభాషోత్పత్తికథనము.

ఆంధ్రభాషోత్పత్తిఁ గూర్చి యాంధ్రవ్యాకరణకర్తలయభిప్రాయము.

(ఈ వ్యాసము "ఆంధ్రభాషాభివర్ధనీ సమాజమున ౧౯౧౪, ఆగస్టు ౨౯ వ తేదిని చదువఁబడెను)

సభ్యులారా!

ఆంగ్లేయభాషా చరిత్రముఁ జదువ నారంభించినదిమొదలు తెనుఁగు భాషను గుఱించి యట్టిచరిత్ర లేదుగదా యని మనసులో నెపుడును గొఱఁతగా నెంచుచుంటిని. ఈకొఱఁత వారింపఁగలవాఁడఁ గాకున్నను నాఁటనుండియు నీవిషయమునఁ బాటుపడుచున్నవాఁడ. ఈ "యాంధ్రభాషాభివర్ధనీ" సమాజమునఁ గాలువెట్టినదిమొదలు మునుపటికంటె వేయిరెట్లధికముగా నీవిషయమును శోధించుచు, కొందఱు సభికుల ప్రోత్సాహముచే నాకుఁ దెలిసినంతవఱకుఁ, దప్పో యొప్పో, యొక గ్రంథము "నాంధ్రభాషాచరిత్ర సంగ్రహ" మనుపేర వ్రాసినాఁడ. ఈ గ్రంథము "ఆంధ్రభాషోత్పత్తికథనము" "ఆంధ్రభాషాభివృద్ధికథనము" అను రెండు భాగములు గలదియై యాఱేసి ప్రతిభాగమందు నైదధ్యాయములు గలవు.

ఈ చరిత్ర సంగ్రహమును ముద్రింపింప నాకును నామిత్రులకును చాల నభిలాషగ నున్నయది. ఇట్టి చరిత్రవ్రాయుట కిదియప్రథమ ప్రయత్నమగుటను, విషయము వివాదాంశమగుటను, సభికుల సంస్కారముఁ బొంది ముద్రింప నా యుద్యమము. పుస్తకరూపముననున్న యా చరిత్ర మొకపట్టున నే సభవారు విన వీలుండదు కాన, నిపుడాగ్రంథమునుండి కొండొక వివాదాంశముల నెత్తి, వేర్వేఱువ్యాసములుగా వ్రాసి చదువఁ బ్రయత్నించుచున్నాను. ఆయావిషయములఁ జక్కఁగఁ జర్చించి దోషములఁ గనఁ బఱుప సభికులు ప్రార్థితులు.

"ఆంధ్రభాషోత్పత్తిఁ గూర్చి యాంధ్రవైయాకరణుల యభిప్రాయమేమి? వీరి మతమునఁ దెనుఁగునకు నిజముగ సంస్కృత ప్రాకృతములు ప్రకృతులా? తెలుఁగు పుట్టుకచేఁ బ్రాకృతభేదమా?" యను నీవిషయములం జర్చించుట నేఁటికిఁ గర్తవ్యమని సభికులు నిష్కర్షించిరి.

తెనుఁగున ననేక సంస్కృతజన్యపదము లుండుటచేతనో, సంస్కృత మాది భాషయనియు నెల్లభాషలకుఁదల్లియనియు నార్యులకున్న యభిమానాభిప్రాయముచేతనో, నన్నయాది వైయాకరణుల సిద్ధాంతమనియో, యాంధ్ర వ్యాకరణములు తొలుత, సంస్కృతమున వ్రాయఁబడి యుండుటచేతనో, సంస్కృతమువలనఁ దెనుఁగు పుట్టినదని విద్యార్థులుగూడ నెన్నుచున్నారు. ఒకభాషయందు విస్తారముగ నన్యభాషా పదములున్నమాత్రాన నది తదన్యభాషాజన్య మనఁదగునా? ఇపుడు, అధికముగ "ల్యాటిను" పదములఁగలదియయ్యు నాంగ్లేయభాష ల్యాటిను జన్యముగాక, 'లోజర్మను' భాషాజన్యమని చదువమా? ఉటీపిమిటికునిది యను భాషాసముదాయములార్యభాషా జన్యములు గావని యెఱుఁగమా? ఇఁక వ్యాకరణకర్తల యభిప్రాయముఁ దెలిసికొనుటకు మనకు లభ్యములగు వ్యాకరణములను గొంతవఱకుఁ బరిశోధింతము. ప్రథమమున నాంధ్రవ్యాకరణములఁ గూర్చి కొంత ముచ్చటింతము.

ముందు చెప్పఁబడురీతి నార్యు లాంధ్రదేశము నాక్రమించుకొని, యాంధ్రరాయని కాలమున తెనుఁగును సంస్కరించినట్లును, ఆంధ్రరాయని యాజ్ఞచేఁ గణ్వమహాముని యొక వ్యాకరణము వ్రాసినట్టును "కణ్వస్తు యథాహ॥ ఆంధ్రవిష్ణోరనుజ్ఞా కృతస్య మద్వ్యాకరణస్య ద్రోహీ గురుద్రోహీతి." యను నాంధ్రకౌముది కారకుని వాక్యముచేఁ దెలియుచున్నది అట్లైనఁ గణ్వుఁ డాంధ్రమున ప్రథమ వ్యాకరణకర్త, ప్రథమాచార్యుఁడు. అథర్వణ వ్యాకరణమున 'హరేర్మతే' యని పలుమాఱు చెప్పఁబడుటచేతను, జనుల వాడుకచేతను హరికారిక యను వ్యాకరణమొకటి యథర్వణుని కాలమున వ్యాప్తిలోనున్నట్లు తోఁచెడిని. కణ్వవ్యాకరణమును హరికారికయును నామావశిష్టములైయున్నవి ఇవియు, వీని తరువాతను, నన్నయభట్టీయమునకుఁబూర్వమును, వ్రాయఁబడిన వ్యాకరణము లాంధ్రభాషకు రాజరాజనరేంద్రుని కాలమునఁ గలిగిన గొప్పమార్పు (Reformation) చేఁ గాని, నన్నయస్వభావ దౌష్ట్యముచేఁ గాని, తరువాత వెలువడిన యాంధ్రశబ్దచింతామణి మొదలగు వ్యాకరణముల ప్రభచేఁ గాని, ముద్రాయంత్రాది లోపములచేఁగాని, మహమ్మదీయులు కలుగఁజేసిన దేశక్షోభచేఁ గాని, నశించియుండును. నన్నయభట్టీయమువంటి యుత్కృష్ట వ్యాకరణము బయలువెడలుటకుఁ బూర్వ మెన్నియో చిల్లరవ్యాకరణము లుండవలెను. కావున, నహోబిలపండితాదులు వాడుకొనునట్లు నన్నయభట్టీయ మాదివ్యాకరణముగాదు.

"శ్లో. శాస్త్రమపౌరుషమాద్యం ప్రాయిక నిత్యప్రయోగలక్ష్మైతత్
దృశ్యమతిస్థవిరం యద్జ్ఞాత్వా శబ్దః ప్రయుక్తఆర్షసమః."

అనుశ్లోకము ప్రక్షిప్తమైనఁ గావలె, లేదా తన వ్యాకరణమునకుఁ బూర్వమునను న్న

హంతఁగాఁ బ్రయోజనకారులుగాను, శాస్త్రము లనఁదగినంతయుత్కృష్టములుగాను నుండని హేతువుననో, వానిని నణఁచివేసిన కారణముననో, యట్లు నన్నయ తన వ్యాకరణ మాద్యశాస్త్రమని వ్రాసికొనియుండవలెను. అహోబలపండితుఁ డాధునికుఁ డగుటచేఁ గణ్వాహరుల నెఱుంగమి "ఇతిక్వచిత్ప్రసక్తేన సరస్వతీతి కవికరలిఖిత ఏవ శబ్దశాసన ప్రణీతత్వేన ఆద్యంస్థితమ్" అని బ్రహ్మ (శబ్దశాసనుని) చేఁ జెప్పఁబడి సరస్వతి (బాలసరస్వతి) చే వ్రాయఁబడినదగుటచే నిది ఆద్యమని శ్లేషించుచున్నాఁడు. నన్నయభట్టీయము ప్రథమవ్యాకరణశాస్త్రము గావచ్చునుగాని ప్రథమ వ్యాకరణము గాదు. అయిన నేకారణముననో నియమముఁదప్పి, ౧౧ వ శా॥ శతాబ్దమున చాల హీనదశకు వచ్చియున్న భాష నపభ్రంశముగాకుండ తిరుగ సంస్కరించి నియమ మేర్పఱచిన కారణమున నన్నయకు శబ్దశాసనుఁడని పేరువచ్చినది. ఎట్లైనను మనకున్న వ్యాకరణములలోఁ బ్రాచీనములు నన్నయభట్టీయము, నథర్వణ వ్యాకరణమును, అది కారణమున నన్నయార్యుని ప్రథమాచార్యునిగాను నథర్వణాచార్యుని ద్వితీయాచార్యునిగాను నెన్నుచున్నారు. 'ఆంధ్రశబ్దచింతామణి'కి 'వికృతి వివేకము' కారికయ. అయిన నిందు మొదటిదానియందు లేని యనేకాంశములుగలవు.

తరువాత తాతంభట్టారక వ్యాకరణమును, అభినవదండి 'యాంధ్రభాషా భూషణము'ను వ్రాసినట్టు అప్పకవీయమువలనఁ దెలియుచున్నది. ఇవి నాకు లభ్యములుగాలేదు.

నన్నయభట్టీయమునకు మొదట నలకూచి బాలసరస్వతి మహోపాధ్యాయుఁడు తెనుఁగుటీక వ్రాసె. దాని నాధారముగఁ బెట్టుకొని, యప్పకవి నన్నయసూత్రములకు తెనుఁగు వ్యాఖ్యానము వ్రాయుచు, నితరగ్రంథములనుండియుఁ బ్రయోగములనుండియు విశేషాంశముల గ్రహించియు, దన వ్యాకరణమును వ్రాసెను. ఇటీవల, అప్పయదీక్షితుఁడు 'కవిశిరోభూషణ' మను సంస్కృత వ్యాఖ్యానము వ్రాసెను. ఈయన యహోబలపండితుఁడగుటచే నీ వ్యాఖ్యానమునకు 'నహోబలపండితీయము' పేరును గలదు.

మఱియు రాజకీయ ప్రాగ్దేశపుస్తక భాండాగారమున (Oriental Library) నాంధ్రకౌముదియను వ్యాకరణమొకటి గలదు. తిరుపతి కొండమీద నొక బ్రాహ్మణ గృహస్థునింటఁ గొన్ని తెనుఁగు గ్రంథములు షుమారు వేయి రాగిపటముల వ్రాయఁబడి యున్నవనియు నందొకటి వ్యాకరణమనియుఁ దాని ప్రతి తీయఁబడెననియు ౧౮౧౬ వ సం॥ ముద్రింపఁబడిన తన వ్యాకరణమున కేంబలుదొర వ్రాసె. అదియేదొకో?

ఆధునికులలో నన్నయభట్టీయమునఁగాని, యథర్వణ కారికావళియందుఁగాని, యప్పకవీయమునందుఁగాని, లేని విశేషాంశములఁ 'బ్రయోగము' ననుసరించి వ్యాకరణ

మున వ్రాసినది చిన్నయసూరియు, సీతారామాచారియు. బాలవ్యాకరణమే యాంధ్రమున వచనరూపమున వ్రాయఁబడిన ప్రథమవ్యాకరణము. బాలవ్యాకరణములో లేని విశేషాంశములు ప్రౌఢవ్యాకరణమనఁదగిన 'త్రిలింగలక్షణశేషము' నఁ దెలియనగు. ఇదిగాక బాలురకుపయుక్తముగ బ్ర॥ వెంకయ్య, శేషయ్య, వీరేశలింగముగార్లు చిన్న వ్యాకరణములవ్రాసిరి. నాకు లభించినవానిలో వ్యాసాంశమును బోధించు నన్నయభట్టీయము, అథర్వణకారిక, బాలసరస్వతీయము, అప్పకవీయము, ఆంధ్రకౌముది, అహోబలపండితీయము, బాలవ్యాకరణము, వెంకయ వ్యాకరణము, సంగ్రహవ్యాకరణములుమాత్ర మిపుడు శోధింపఁబడును. కాన, నాకు లభింపనివానిలో నీవిషయమునుఁ గూర్చిన యంశములను, లభించినవానిలోనే శోధింపనివిషయములను, నాతప్పులతోఁ బాటు, నాకుఁ దెలియఁజేయ సభికులఁ బ్రార్థించుచున్నాను.

ఇంతదనుక వ్యాసాంశమునువిడిచి వ్యాకరణములఁగూర్చి వ్రాసి కాలయాపనమునేసినందుకుక్షమింపవేడుచుఁదోడన వ్యాసాంశమును చర్చింపఁబ్రారంభించుచున్నాను.

"శ్లో. ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే త్వేషాతయోర్భవే ద్వికృతిః
కేవలతయాను సర్వత్యుభేచ యేయం యథా తథాభాషా.

అని యాంధ్రశబ్దచింతామణియందును, దాని ననుసరించి,

"తే. గీ. క్రమమునను సంస్కృత ప్రాకృతములు రెండుఁ
బరగు నాద్యప్రకృతియును బ్రకృతియనఁగ
వెలయు నీరెంటికిని దెనుఁగువికృతియనఁగ
నందగోపాంగనాపుత్ర నలినసేత్ర."

అని యప్పకవీయమందును "సంస్కృతం బాద్యప్రకృతి, ప్రాకృతంబు ద్వితీయప్రకృతి, ఆంధ్రభాషవికృతి" అని వెంకయ్యవ్యాకరణమునందును వ్రాయఁబడియుండుటచేఁ దెనుగంతయు సంస్కృతమువలనఁ బుట్టినదని కొందఱనుకొనవచ్చును. అది నన్నయ యభిప్రాయముగాదు. "ఆద్యప్రకృతిః" యనుటచే సంస్కృత మెల్లభాషలకుఁ బ్రకృతి యని యర్థమగుచున్నది. అద్దాననే సంస్కృతము నాంధ్రమునకుఁగూడఁ బ్రకృతియగు. కనుకనే యథర్వణుఁడు "ఆద్యామహాభాషాసామూలం సర్వస్యేతినిగద్యతే" అనియు నహోబలపండితుఁడు "ఆద్యప్రకృతిరితి, సర్వభాషామూలకత్వేన, ఆంధ్రభాషాహేతుత్వేనా", అనియు వ్రాసిరి. సంస్కృత సంబంధ మేమియులేని సిదియను షిమిటెకు బాష లనేకములున్నవి. ఏకమాతృకలయ్యు సంస్కృతముతోఁ దుల్యములైన ల్యాటినుగ్రీకు మొదలగుభాష లనేకములున్నవి. అది కారణమున సంస్కృత మెల్లభాషలకుఁ దల్లియను పలుకభిమాన ప్రేరితాతిశయోక్తిగా భావింపఁదగు.

శిలాశాసనము.

బళ్లారిజిల్లా, హాస్పేటతాలూకా, తుంగభద్రా తీరమునందు హంపియను గ్రామమున శ్రీ విరూపాక్షస్వామివారి యాలయమున్నది. అందు దేవుని సన్నిధానమునం దొక రంగమండపముగలదు. ఆమండపమునకుఁజేరువఁ దూరుపుప్రక్క నొక పలకరాయి నాటఁబడియున్నది. అందిరుప్రక్కల నీక్రింద వివరింపఁబడు శాసనము కన్నడలిపితో వ్రాయఁబడియున్నది. ఆశాసనమున నక్కడక్కడఁ గొన్ని యక్షరములు స్పష్టములు గావు. అట్లు సందిగ్ధములగువాని నిప్పగిది ( )c గుండలీకరణమున వ్రాసియున్నాఁడను. కొన్నిచోటుల నాపలకయందుఁ జెక్కలు చీల్పఁబడియుండుటచే నక్షరములు పొత్తిగాఁ గనఁబడవు. అట్టిచోటుల * * నిమ్మాడ్కి నక్షత్రపు గుఱుతులుంచి యున్నవాఁడను. ఈశాసనమువలనఁ గృష్ణదేవరాయలు పట్టాభిషిక్తుఁడైన కాలమును దత్పూర్వుల చరిత్రమును దెలియవచ్చెడిని. N. KUPPUSWAMAYYA, B. A.

శాసనము.

శ్రీ కృష్ణదేవరాయశ్రీ —

శుభమస్తు। నమస్తుంగ శిరశ్చుంబి చంద్రచామరచారవే। త్రైలోక్య నగరారంభ మూలస్తంభాయ శంభవే ॥ కల్యాణాయాస్తు తద్ధామ ప్రత్యూహతిమిరాపహం। యద్గజోప్య గజోద్భూతం హరిణాపిచపూజ్యతే॥ అస్తిక్షీర మయాద్దేవై ర్మథ్యమానాన్మహాంబుధేః। నవనీత మివోద్భూత మపనీత తమోమహః॥ తస్యాసీత్తనయస్తపో భిరతులైరన్వర్థనామాబుధః। పుణ్యైరస్య పురూరవా భుజబలై రాయుర్ద్విషాన్నిఘ్నతః। తస్యాయుర్నహుషోస్య తస్యపరుషో యుద్ధేయయాతిః క్షితౌ। ఖ్యాతస్తస్యతుదుర్వసుర్వసునిభః శ్రీ దేవయానీపతేః ॥ తద్వంశే దేవకీజాని (దిదేపే?) గ్దిదిపి తిమ్మభూపతిః। యశస్వీతుళువేంద్రేషు యదోః కృష్ణ ఇవాన్వయే ॥ తతోభూద్బుక్కభూజాని రీశ్వర క్షితిపాలకః। అత్రాసమగుణాభ్రంశం మౌళిరత్నం మహీభుజాం॥ పద్మాక్షోజిజినిజైస్త్రీ। భువనాక్రాంతిక్షమైర్విక్రమైః। శంఖంచక్రమపిశ్రయ న్నిజకరే శ్రీ దేవకీనందనః భూత్వాప్యద్భుత మీశ్వరోయమితియో భూయస్తరాంపప్రథే। భూతించాఖిలపూజ్యతామతిభృశంభూభృత్సుతామాశ్రితః॥ భూపానైక పరోపరోరవిరివ ప్రాప్తోదయోహర్నిశం। యోమందేహరిపూనహాన్ కవిబుధోప్తీతోరపీతోరణాత్ । ఆపూర్వాపరవారిరాశి నితరామాసేతు హేమాచలం। విఖ్యాతో విహసంశ్చయో వితరణైర్వ్యద్యోతతద్యోతరూన్॥ సరసాదుదభూత్తస్మా న్నరసావనిపాలకః। దేవకీ నందనాత్ కామో దేవకీనందనాదివ॥ కావేరీ మాశుబద్ధ్వాబహుళ జలరయాంతాం విలంఘ్యైవశత్రుం। జీవగ్రాహంగృహీత్వా సమితి భుజబలాత్తంచరాజ్యం తదీయం। కృత్వాశ్రీరంగపూర్వం

తదపి నిజవశేపట్టణం యోబభాసి । కీర్తిస్తంభస్త్రిభాయత్రి భువన భవనస్థాయమానా
పదానః ॥ చేరంచోళంచ పాండ్యం తమపిచ మధురావల్లభం మానభూషం । వీరోద్య
ద్వగ్రం తురుష్కం గజపతి నృపతించాపి జిత్వాతదన్యాన్ । ఆగంగాతీర లంకాప్రథమ
చరమభూభృత్తటాంతస్నితాంతం। ఖ్యాతః క్షోణీపతీనాం స్రజమివ శిరసాంశాసనం యో
వ్యతానీత్ ॥ వివిధసుకృతోద్దామే రామేశ్వర ప్రముఖే ముహు । ర్ముదితహృదయః
స్థానేస్థానే వ్యధత్తయథావిధి। బుధపరివృతో నానాదానానియో భువిషోడశ। త్రిభువన
జనోద్గీతంస్ఫీతంయశః పునరుక్తయః ॥ * * * దేవ్యోః కౌసల్యాసుమిత్రయోః ।
దేవ్యోరివ నృసింహేంద్రాత్తస్మాత్ * * * * వినయినౌ రామలక్ష్మణావివ
నందనౌ । జాతౌ వీరనృసింహేంద్ర కృష్ణరాయ * * * * ॥ వీర శ్రీనారసింహస్య
విజయనగరే రత్నసింహాసనస్థః । కీర్త్యానిత్యానిరస్యన్నృ * * * మదాన్యాన్ ॥
ఆసీతో రాఘుష్ఠో రోరవనిసురనుతస్స్వైరమాచోదయా * * * * లాంతాదఖిల
హృదయమావర్జ్యరాజ్యంశశాస॥ నానాదానాన్యకార్షీత్ * * దపి * * శ్రీవిరూ
పాక్షదేవ । స్థానే శ్రీకాళహస్తి శితురపినగరే వేంకటాద్రౌచ కాంచ్యాం । శ్రీశైలే
శోణశైలే మహతి హరిహరే హోబలేసంగమేచ । శ్రీరంగే కుంభఘోణేహత తమసి
మహానందితీర్థే నివృత్తౌ । గోకర్ణే రామసేతౌ జగతి తదితరేష్వప్యశేషపుణ్య, స్థానేష్వా
(చ్య) నానావిధబహుళ మహాదానవారిప్రవాహైః । యస్యోదంచత్తురంగ ప్రకరఖుర
రజశ్శుష్యదంభోధిభంగ ॥ త్క్ష్మాభృత్పక్షచ్ఛిదోత్తర కులిశధరోత్కుంఠితాకుంఠితాభూత్ ॥
బ్రహ్మాండం విశ్వచక్రం * * ముదిత మహాభూత * రత్నధేనుం । సప్తాంభోధించ
కల్పక్షితిరుహలతి(కీ) కాంచనీం కామధేనుం । స్వర్ణక్ష్మాం యో హిరణ్యాశ్వరథమపితు
* * * రుషం గోసహస్రం । హేమాశ్వం హేమగర్భంకనక కరిరథం వంచలాం
గల్యతానీత్॥ * * * * * *
వీర్య శ్రీకృష్ణరాయమహీపతిః । బిభర్తి మణికేయూర * * *

(పలకతాయియొక్క వెనుకప్రక్క.)

భాజి శ్రీశైలశోణాచలకనకసభావేంకటాద్రి ప్రముఖ్యేష్వావర్త్యాశ్చర్య సర్వేజిత(సుర)
విధివత్ ఘూయసే శ్రేయసేయః । దేవస్థానేషు తీర్థేష్వపికనకతులా పూరుషాదీని
నానా । దానాన్యేవోపదానైరపి సమమఖిలైరాగమోక్తానితాని ॥ (రోష) కృతగ్రతి
పాదిత (దండ) (శ్చైవ) భుజఃక్షితి * * శౌండః । (భాషిగె) తప్పువరాయరగండ
(స్తోషకృన) * * యోరణచండః ॥ రాజాధిరాజ ఇత్యుక్తో యోరాజ పరమేశ్వరః ।
మూరురాయర గండాంకః పరరాజభయంకరః ॥ హిందూరాయసురత్రాణో దుష్ట
శార్దూలమర్దనః । గజౌఘుగండభేరుండ ఇత్యాది బిరుదాన్వితః॥ ఆలోకయ మహారాజ

జయజీవేతివాదిభిః । అంగవంగ కళింగాద్యై రాజభిస్సేవ్యతే చ యః ॥ స్తుత్యౌదార్య స్సుధీభిస్స విజయనగరే రత్నసింహాసనస్థః। ప్మాపాలో కృష్ణరాయక్షితిపతిరధరీకృత్య నిత్యాన్పృగా(ర్థేః)।ఆపూర్వాద్రే (రహస) క్షితిధరకటకా (దాచ) హేమాచలాంతా। దానీతోరర్థిసార్థ శ్రియమిహబహులీకృత్య కీర్త్యాసమింధే॥ ఇహ కిలజగతి నిఖిలకవికులాభి నంద్యమానౌదార్య ధైర్యశౌర్యజనితయశః పూరకర్పూర పూరితబ్రహ్మాండకరండేన। ఘమరచండేన। విహసితనృగునళనహుషనాభాగదుందుమారమాంధాతృ భరతభగీరథ దశరధరామాదిచరితేన। *కృతఘూసురత్రాణేన। పరిభూత సురత్రాణేన। గజపతి గజమాట(హారణేన)। విదితనానాకలేన। వదనవిజితాంభోజేన॥ భోజేనాపరేణ। కావ్య నాటకాలంకార మర్మజ్ఞేన। కర్మజ్ఞేన। ప్రతివర్షప్రవర్తిత కనకవర్షితమహీతలేన। †(సదేవ) కృతార్థిత విప్రసార్థేన। సాద్ధేన॥ నిఖిలనృపతిమూర్ధన్యేన। ధన్యేన। నాగాంబికా నరసనృపనందనేన। నిఖిల హృదయానందనేన। సమరముఖవిజయేన। విజయేనదిశాం। విజయనగరే సింహాసనమారుహ్యాశాసతా సకలాంభువం భుజవిజిత సాంపరాయేణ। కృష్ణదేవమహారాయేణ। భువనభరణ సావధానాయ శ్రీవిరూపాక్షాభి ధానాయవితీర్ణవినతజన హేమకూటాయ హేమకూటాయతనశాలినే శూలినేవ ధుర ఘ(లావూ)పాది హృద్యాయ నైవేద్యాయ సింగినాయకనహాళీతి విఖ్యాతనామా చతు స్సీమాభిరామో గ్రామోదత్తో విత్తోపకారి(ణా) రవితనయానుకారి(ణా) రంగమండ పోపి విరచితస్తస్యైవ దేవస్య తేనైవప్రకటిత నరజనుషా ప్రసూనధనుషా॥ తదిద మవనీవనీపక వినుతధరాయస్య కృష్ణరాయస్య। శాసనమతి బలశాసనతరుకరదానస్య సావధానస్య॥ (ఇక్కడనుండి కన్నడభాషలోనున్నది)

స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహనశక వర్ష ౧౪౩౦ సందుమెలెనడవ శుక్ల సంవత్సరద మాఘ బ ౧౪ లు శ్రీ మన్మహారాజాధిరాజరాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణరాయ మహారాయరుపట్టాభిషేకోత్సవ పుణ్యకాలద(రు)ల్లి శ్రీవిరూపాక్ష దేవిర అమృతపడిన ఇవేద్యక్కె సింగినాయకనహల్లియనూ సమర్పిసి దేవరసంముఖద మహారంగ మంటపవనూ ఆముందణద పురవనూ కట్టిసి ఆముందణహిరియగోపురవనూ జీర్ణోద్ధారవనూ మాడిసి శ్రీ విరూపాక్ష దేవరిగె నవరత్నఖచితవాద సువర్ణకమలవనూ నాగాభరణవనూ సమర్పిసిదరు. దేవరనైవేద్య ఆరోగణమాడువదక్కె సమర్పి (సిద)

---

* అంత్యప్రాస నియమముంబట్టి యిక్కడ నొక చిన్నసమాసము చెక్కడపుఁ బనివారిచే విడువఁబడిబడినదని యూహింపవలసియున్నది. "కరుణాభరితేన" యని యుండునేమో?

† ఇక్కడను నొక్క సమాసము విడువఁబడియుండునని తోఁచుచున్నది.

చిన్నదహరివాణ ౧. ఆరతిహాలగె ౨. బెళ్ళియ ఆరతి ౨౮. ఇష్టన్నూ సమర్పిసిదరు. ఈ ధర్మక్కె తప్పిదవరుగళు గోహత్య బ్రహ్మహత్యాది మహాపాతకగళు మాడిన పాపక్కె హోగలుళ్ళవరు.

KALAHASTI.

జ్ఞాపిక.

గతసంవత్సరపు చింతామణి బహుమానములనుగూర్చి పయిపత్రికయందు ప్రకటింపఁబడును. బహుమతులను బడసిన పుస్తకములను పయినెలనుండియు పత్రికలోఁ బ్రచురింపనారంభించెదము. ఈపత్రికలోఁ బ్రకటింపఁబడుచున్న పద్యకావ్యమగు రామాభ్యుదయము గతసంవత్సరముతో ముగియక యీసంవత్సరమునకుఁగూడఁ గొంతభాగము మిగిలియుండుటచేతను, నెలలకొలఁది నేకపుస్తకమునే చదువుచుండుట చందాదారుల మనస్సులకు విసుగుదలను కలిగించునట్లు కనఁబడుటచేతను, దానికి తోడుగా మఱియొకపుస్తకమును బ్రచురింపఁదలఁచి యీమాసమునందు కేతన కృతమైన విజ్ఞానేశ్వరము నారంభించినారము. తెనుఁగునఁ బద్యకావ్యముగాఁ జేయఁబడిన ధర్మశాస్త్ర మిది యొక్కటియే యయినందునను, కవి కవిత్వముచెప్పి తిక్కనసోమయాజిచే మెప్పొందిన సుప్రసిద్ధుఁడయినందునను, ఈపుస్తకము పలువురకు హృద్యముగానుండకపోదని తలఁచెదను. ఈపుస్తకములు ముగియఁగానే మఱికొన్ని మంచి పద్యకావ్యములను బ్రచురింపఁ బూనుకొనుచున్నాము. మనపూర్వులు చేసిన పుస్తకములు జీర్ణములయి నశింపకుండఁ గాపాడుట కిచ్ఛగలవారు తమయొద్దనెఱ్ఱాప్రగడ కృతమైన నృసింహపురాణము, నారాయణకవికృతమైన పంచతంత్రము, అనంతకవి విరచితమైన భోజరాజీయము, ధర్మయామాత్య ప్రణీతమైన చిత్రభారతము, నాచన సోమనాథకృతమైన యుత్తర హరివంశము, ఉన్నయెడల దయచేసి మాయొద్దకుఁ బంపుదురని నమ్ముచున్నాము. మాపత్రికయందుఁ బ్రచురింపఁబడిన పుస్తకములను సంవత్సరాంతమునఁ బుస్తకములనుగాఁ జేర్చి కుట్టించి యట్టకట్టించునప్పుడు 'చింతామణి' యని పత్రములపయినుండుట తమ కనిష్టముగానున్నట్టు మాచందాదారులొకరు మఱియొకపత్రికకు వ్రాసినందున, ఆయన యభీష్టప్రకారముగా చింతామణి యను శీర్షికనువిడిచి యాయా పుస్తకముల పేర్లుమాత్రమే వేయుచున్నాము. సంవత్సరాంతమునఁ బండ్రెండుసంచికల నొక్కటిఁగాఁజేర్చి పుస్తకముగాఁ గట్టించుకొను వారు సహితము మా చందాదారు లనేకులున్నందున, అడుగుతట్టునఁ బుటలసంఖ్యను విడుచుటకు వీలులేదు. పత్రికలో మొదటి యెనిమిదిపుటలును వివిధవిషయములకయి యుద్దేశింపఁబడినందున, అందుఁ బ్రచురింపఁబడు విషయము లాయాపుటలలోనే ముగియునట్లు చేయుట పొసఁగనేరదు.

బృహస్పతిబింబమును దూరదర్శక యంత్రముతోఁ బరీక్షించునప్పుడు నాడీమండలమునకు మీఁదను క్రిందను సమానాంతరముగల వలయము లనేకములు బింబముమీఁదఁ గానఁబడును. ఈ వలయములలోఁ గొన్ని ప్రకాశమానముగాను గొన్ని ప్రకాశహీనములయి నల్లగాను కనఁబడును. ప్రకాశమానముగా నుండునవి వాతావరణములో నుపరిభాగమునఁ దేలు మేఘపంక్తులనియు నల్లగానుండునవి వాని నడుమనుండి కనఁబడు లోపలిభాగములనియు నూహించుచున్నారు. ఈ వలయములుగాక బింబముమీఁద నల్లనిమచ్చలు సహితము కొన్ని కానవచ్చుచున్నవి. ఈమచ్చలయొక్క చలనమునుబట్టి యనఁగా నొకసారి కనఁబడినమచ్చలు తిరిగితిరిగి యథాస్థానములకు మరలమరల వచ్చుచుండుటచేతనే బృహస్పతిబింబము తన యక్షముమీఁద నొక్కసారి యాత్మప్రదక్షిణముచేయు కాలము దాదాపుగా పదిగంటలసేపని కనిపెట్టఁబడినది. ఈ వలయములయొక్కయు మచ్చలయొక్కయు సంఖ్యయు పరిమాణమును తఱుచుగా మాఱుచుండును. ౧౮౭౯వ సంవత్సరమునందు పుష్యమాసములో వేఱువేఱుగా రెండుదినములు బృహస్పతిబింబము దూరదర్శక యంత్రముతో సంశోధింపఁబడినప్పుడు బింబముమీఁదఁ గనఁబడిన వలయములయొక్కయు మచ్చలయొక్కయు స్వరూపము ఈ క్రిందిపటమునఁ జూపఁబడినవి—



బృహస్పతి బింబముయొక్క యాత్మప్రదక్షిణవేగమునుబట్టి దానిని చుట్టియుండు వాతావరణములో నిట్టి మార్పులు కలుగుచుండును. మన భూమియొక్క యుపరిభాగము నాడీమండల (భూమధ్యరేఖ) సమీపమున నిమిషమునకు ౧౭ మైళ్ళచొప్పునను, బృహస్పతిమండలముయొక్క యుపరిభాగము నాడీమండల సమీపమున నిమిషమునకు ౪౬౭ మైళ్ళచొప్పునను, తిరుగుచుండును. దీనినిబట్టి భూమండలమునకంటె బృహస్పతిమండలము ౨౭ రెట్లధికవేగముతో నాత్మప్రదక్షిణములు చేయుచుండుననుట స్పష్టమే గదా? ఈ వేగమువలన వలయములు మొదలయినవానిలో మార్పులు విశేషముగా

కలుగుచుండుటనుబట్టి బృహస్పతిమండలము సదా మేఘములచేఁ గప్పఁబడియుండు ననియు, నల్లగా కనఁబడెడు వలయములు మేఘముల సందులనుండి కానవచ్చు బింబముయొక్క యుపరిభాగములనియు, అనేకులు చెప్పుచున్నారు. మనకెప్పుడును నిజమైన బింబదర్శనమే కాకపోవచ్చుననియు, నల్లగాఁగనఁబడునవి సూర్యరశ్మిసోఁకని లోపలి మేఘములు కావచ్చుననియు, కొందఱనుచున్నారు. ఈవిషయమింకను నిశ్చయముగాఁ దెలియదు. బృహస్పతిబింబముయొక్క వ్యాసము భూవ్యాసమునకంటె దశగుణము లధికముగానున్నను, బింబము భూమండలమునకంటె ౧౩౦౦ మడుఁగులు పెద్దదిగానున్నను, దాని బరువుమాత్రము భూమికంటె మున్నూఱుమడుఁగులకు హెచ్చులేదు. దీనినిబట్టిచూడఁగా బృహస్పతిమండలములోని ద్రవ్యము సమపరిమాణముగల మన భూమిలోని ద్రవ్యములో నాలవవంతుకంటె నధికభారముగా నుండునట్లు కనఁబడదు.

మన భూమికివలె నొక్కటిగాక బృహస్పతికి మన చంద్రునివంటి యుపగ్రహములు నాలుగున్నవని పైనే చెప్పఁబడెనుగదా? బృహస్పతికి ప్రదక్షిణములు చేయుచుండెడి యీ యుపగ్రహములు నాలుగింటిలోను మొదటిది రెండుదినములలోను, రెండవది మూఁడుదినములలోను, మూఁడవది యేడుదినములలోను, నాలవది దాదాపుగా పదునేడుదినములలోను, తమ కక్ష్యలలో బృహస్పతిమండలము నొక్కసారి చుట్టివచ్చును. ఒక్క కడపటిదానిది తక్క నీయుపగ్రహముల కక్ష్యలన్నియు నించుమించుగా బృహస్పతి కక్ష్యతో సమక్షేత్రమునందే యుండుటచేత, అవి సూర్యునికిని బృహస్పతికిని మధ్యవచ్చునప్పుడెల్లను బృహస్పతి లోకములో నేదోయొక భాగమున సూర్యగ్రహణములు పట్టుచునేయుండును. నాలవదాని కక్ష్యమాత్రము బృహస్పతికక్ష్యతో సమానముగా నుండక కొంచెము వంగియున్నందున, ఆయొక్క యుపగ్రహమువలననుమాత్రము ప్రతిదర్శనాఁడును సూర్యగ్రహణములు కలుగక పయినుండికాని క్రిందినుండికాని పోవుచో నప్పుడప్పుడు గ్రహణాభావము కలుగుచుండును. ఈ నాలుగు చంద్రులలో మొదటిదానివలన ౮౨ గంటల కొక్కొక్క గ్రహణమును, రెండవదానివలన ౩౪గంటల కొక్కొక్కగ్రహణమును, మూఁడవదానివలన ౧౭౧ గంటల కొక్కొక్క గ్రహణమును కలుగుచుండును. గ్రహణసమయములయం దీ యుపగ్రహముల ఛాయలు మనకు బృహస్పతిబింబముమీఁద నల్లని చుక్కలవలె కనఁబడి యొకప్రక్కనుండి యొకప్రక్కకు జరగుచుండును. రేఖ, పాతికబింబము, అర్ధబింబము, ముప్పాతికబింబము, పూర్ణబింబము మొదలయిన షోడశ కళాభేదములను స్వల్పకాలములోనే పొందుచు నాలుగు చంద్రబింబము లొక్కసారిగా నాకాశమునఁ బ్రకాశించుచుండఁగాఁ జూచెడి

బృహస్పతి లోకములోనివారికి రాత్రులెంతయు మనోహరములుగా నుండుననుటకు సందేహము లేదు. పయివానిలో మొదటి చంద్రుడు రెండు దినముల లోపలనే షోడశ కళాభేదములవలనఁ గలిగెడు వృద్ధిక్షయముల నన్నిటిని బొంది బాలచంద్రునినుండి పూర్ణచంద్రుఁడయి మరల బాలచంద్రదశకు వచ్చును. ఒకప్పుడొక్కప్రక్కనే నాలుగు చంద్రులును, ఇంకొకప్పు డొకప్రక్కను రెండుచంద్రులును రెండవప్రక్కను రెండు చంద్రులును, మఱియొకప్పు డొకప్రక్క నొకచంద్రుఁడును వేఱొకప్రక్కను మూడు చంద్రులును, ఉండి యద్భుతజనకముగా నుండును. ఈచంద్రు లన్నిటిలో మూడవది మిక్కిలిపెద్దది. దాని వ్యాస మించుమించుగా ౩౫౦౦ మైళ్లుండును. ఇది బుధబింబము కంటెఁ గొంచెము పెద్దది. దీనికిని బృహస్పతికిని దాదాపుగా ౬౬౫,౦౦౦ ల మైళ్ళదూర మున్నది. అన్నిటికంటెను బృహస్పతికి చేరువగానున్న మొదటిచంద్రుని వ్యాసము సుమారు ౨౪౦౦ మైళ్లు; దానికిని బృహస్పతికిని గల దూరము సుమారు ౨౬౦,౦౦౦ ల మైళ్ళు. దీనికిపయినున్న రెండవ చంద్రబింబ మన్నిటిలోను చిన్నది; దానివ్యాసము సుమారు ౨౧౦౦ మైళ్లు; అది బృహస్పతికి ౪౪౦,౦౦౦ ల మైళ్లదూరములో నున్నది. కడపటిదైన నాలవ చంద్రబింబ మీ రెంటికంటెను గొప్పది. దాని వ్యాసము ౩౦౦౦ మైళ్ళుండును; అది బృహస్పతినుండి సుమారు ౧౨౦౦,౦౦౦ ల మైళ్ళ దూరములో నున్నది.

మన భూమివలె బృహస్పతి మండలము యొక్క యక్షము వంగియుండకపోవుట చేత, అక్కడ ఋతుభేదములులేక యెప్పుడును వసంతకాలమువలె నుండును. అక్కడి సంవత్సర మొక్కొకటి మన పండ్రెండేసి సంవత్సరములంత దీర్ఘముగా నున్నను, ఎండకాలముగాని చలికాలముగాని లేక యేక వసంతర్తువువలె మనోహరముగా నుండును. అందుచేత నక్కడ సంవత్సర మెప్పుడారంభమగునో యెప్పుడు ముగి యునో తెలిసికొనుటయే దుర్ఘటము. శీతకాలము లేక యెల్లకాలమును వసంతకాలము లాగుననే యుండెడుపక్షమున, అక్కడివారి కెండలు తీక్ష్ణముగా తోఁచి దుస్సహ ములు కావచ్చునని కొందఱు భ్రమపడవచ్చును. అహస్సంతయు నక్కడ నయిదు గంటలకాలమే యగుటచేత, అట్టిబాధ యేమియునుండదు. సూర్యోదయమయిన యైదుగంటలలోపలనె దివాభాగము సమాప్తినొంది రాత్రి వచ్చుచుండుటయేకాక, బృహస్పతిబింబము సూర్యమండలమునకు బహుదూరములో నుండుటచేత నక్కడకు వ్యాపించు సూర్యతేజస్సు మన భూమిమీఁదికి వచ్చుదానిలో నిరువదియైదవపాలేయయి యుష్ణతేజస్సు లంతయధికముగానుండవు. అక్కడనుండి చూచువారికి సూర్యబింబము మన కగపడుదానిలో నాలవవంతుకంటెను జిన్నదిగా కనఁబడును.

శుక్రబింబ మొక్కటిదక్క బృహస్పతిగ్రహముతో సమాన కాంతిగలది యాకాశమున మఱియొకటి కనఁబడదు, కొన్ని సమయముల యందిది శుక్రునికంటెను నధిక కాంతితోఁ బ్రకాశించును. శుక్రబింబ మెన్నఁడును సూర్యబింబమున కేఁబదియంశల దూరమైనను పోనందున, అది కొన్నిమాసములు సాయంకాలము సూర్యాస్తమానమునకుఁ దరువాత కొంతసేపును గొన్ని మాసములు ప్రాతఃకాలమున సూర్యోదయమునకుఁ బూర్వము కొంతసేపునుమాత్ర మేదో యొకప్రక్కను బ్రకాశించునుగాని శీతకాలపు నెలలలో బృహస్పతిబింబము ప్రకాశించున ట్లాకాశ మధ్యభాగమునకెక్కి రాత్రియంతయు నెప్పుడును బ్రకాశింపదు. సూర్యుని కెదుటిప్రక్క నున్నప్పుడు బృహస్పతిబింబ మాకాశమున నడినెత్తికెక్కి రాత్రియంతయుఁ బ్రకాశించును. అందుచేత బృహస్పతిబింబమే కాంతిచేత నధిక దర్శనీయమని చెప్పవచ్చును. గతివిశేషమునుబట్టి పదుమూడు సంవత్సరముల కొకొక్కపర్యాయము బృహస్పతి సూర్యుని కెదుటిప్రక్కకుఁ బోవుచుండును. ఈ బృహస్పతిని మన పౌరాణికు లంగిరస ఋషిపుత్రునిగాను దేవగురువునుగాను జెప్పియున్నారు.

---

౨. శని.

బృహస్పతి మండలమునకుఁ బైని సూర్యమండలమునుండి ౮౭౨౧౦౦౦౦౦ లమైళ్ళదూరములో శనిగ్రహమున్నది దీనికిఁబైని గ్రహములున్నట్టు తెలియనందున, సూర్యునికిఁబ్రదక్షిణములు చేయు గ్రహమండలిలో నెల్లనిదియే కడపటిదని మనపూర్వులు భావించియుండిరి. బృహస్పతికిఁ దరువాత శనిగ్రహమే గ్రహము లన్నిటిలోను మిక్కిలి పెద్దదిగానున్నది. ఇది బుధుఁడు, శుక్రుఁడు, భూమి, అంగారకుఁడు, ఈ నాలుగు గ్రహములును గలిసినదానికంటెను మిక్కిలి పెద్దదయి, మన భూమికంటె ౭౫౦ మడుఁగులు గొప్పదిగానున్నది. పరిమాణమునం దింత పెద్దదయినను, బరువునందు భూమికంటె తొంబదిరెట్లుమాత్రమే హెచ్చుగానున్నది. అందుచేత శనిగ్రహము తనంత పరిమాణముగల కట్టెకంటె నెక్కువబరువుగా నుండదు ఒక గ్రహము సూర్యుని నుండి దూరముగా నుండినకొలఁదిని, అది తిరుగవలసిన కక్ష్య పెద్దదిగానుండునని వెనుకనే చెప్పఁబడెనుగదా? ఈ శనైశ్చరుని కక్ష్య మిక్కిలి దీర్ఘమయినదగుటచేత, శని యొక్కసారి సూర్యుని చుట్టివచ్చుటకు ౧౦౭౫౯ దినములనఁగా దాదాపుగా ముప్పది సంవత్సరముల కాలముపట్టును. స్వకక్ష్యలో సూర్యుని కొక్కసారి ప్రదక్షిణము చేసివచ్చు కాలమే సంవత్సరమయినందున, మనవి ముప్పదిసంవత్సరము లయినఁగాని శని లోకమున నొక్కసంవత్సరము కాదు. మన లోకమున నూఱేండ్లు గడచిన

శతవృద్ధుఁడు శనిలోకములో నాలుగేండ్లప్రాయము దాటనివాఁడుగా పరిగణింపఁబడుట మనకెంతయు వింతగాఁ దోఁచకపోదు. ఈ శనిబింబముయొక్క వ్యాసము ౭౨౦౦౦ మైళ్ళగుటచే మనభూమియొక్క వ్యాసమునకంటె తొమ్మిదిరెట్లు పెద్దదిగానున్నది. ఇంత పెద్దదయిన శనిబింబము పదిగంటల యిరువదితొమ్మిది నిమిషముల కాలములో నొక్కసారి పూర్ణముగా తన యక్షముమీఁద నాత్మ ప్రదక్షిణము చేయుచుండును. బృహస్పతిబింబముమీఁదనున్నట్లే శనిబింబముమీఁదను మచ్చలును వలయములును కనఁబడుచుండుటనుబట్టి, ఒక్కసారి శని తన యక్షముమీఁద తిరుగుకాలము పదిగంటలన్నర యని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు శోధించి కనుఁగొనియున్నారు. అందుచే నిక్కడి యహఃప్రమాణము బృహస్పతిలోకమునకంటెఁ గొంచెము హెచ్చుగా నుండును. శనిలోకములో సూర్యోదయాస్తమయము లన్నియు నయిదుంబావుగంటలలోనే ముగిసి రాత్రి యారంభము కాఁగా మరల నయిదుంబావుగంటలలోఁ దెల్లవాఱి పగలారంభించును. బృహస్పతికి వలెనే శనైశ్చరునకును చుట్టునుగల వాతావరణము మేఘమయమయి, సదా మార్పులనొందుచుండును. ఇట్లెప్పుడును మేఘములావరించియుండుటచేత లోపలిబింబముయొక్క స్వరూప మెప్పుడో కాని తిన్నఁగాఁ గనఁబడదు. శనిబింబములోని ద్రవ్యము బృహస్పతిలోనిదానికంటెను తేలికయయి దానిలో సగము బరువు కలదిగానుండును ఒకగ్రహమునకు సూర్యుఁడు దూరమయినకొలఁదిని సూర్యుని యాకర్షణబలము తగ్గుచుండు స్వభావధర్మమునుబట్టి శనిబింబము తనకక్ష్యలో నిదివఱకు వివరింపఁబడిన గ్రహములన్నిటికంటెను మెల్లగా నడఁగా విలిప్త(సెకను)కయిదుమైళ్ళ వంతున నడుచును. ఈగ్రహము తనకక్ష్యలో నడుచుదూరము మొత్తముమీఁద గంటకు ౨౨౦౦౦ మైళ్ళగును. ఇతర గ్రహసంచారవేగమునుబట్టి యిది మెల్లగా నడుచునట్లు కనఁబడినందుననే మన పూర్వులు దీనికి శనైశ్చరుఁడు (మెల్లఁగా పోవువాఁడు) అని నామకరణము చేసియున్నారు. మన భూమికిని శనిగ్రహమునకును గల దూరము ౮౬౧౦౦౦౦౦౦ల మైళ్లు. ఈ శనిగ్రహము సూర్యునినుండి మిక్కిలి దూరముగానున్నప్పుడు ౧౦౦౮౬౩౨౮౭ మైళ్ళలోను, మిక్కిలి చేరువగా నున్నప్పుడు ౯౦౦౪౪౨౨ మైళ్ళలోను, ఉండును. బృహస్పతికిని శనికిని నడుమనుండుదూరము మన భూమికిని సూర్యునికిని మధ్యగల దూరమునకంటె నయిదురెట్లధికముగా నున్నది. శనియొక్క యక్ష మిరువదిభాగలవఱకును వంగియున్నందున, భూలోకములోవలెనే శనిలోకములోను ఋతుభేదములు కలవు. అయినను మన ఋతువులవలె నక్కడి ఋతువులు మాసములతో ముగియక, యిక్కడ రెండుమాసములతో ముగియు ఋతు వక్కడ నయిదు సంవత్సరములకుఁ గాని ముగియకుండును.

బహువిషయములలో శని బృహస్పతిని బోలియున్నను బృహస్పతిబింబమున కంటె శనిబింబమున నొక్క విశేషము పొడకట్టుచున్నది బింబముమీఁదఁ గానఁబడు నల్లనిమచ్చలును వలయములును గాక శనిబింబమున కుపరిభాగమున నాడీమండలము నకు పయిగాఁ గొంతదూరములో చుట్టును కంకణాకారములయిన యుంగరములు కూడ నున్నవి. అవి వట్టికన్నుల కగపడకపోయినను దూరదర్శక యంత్రముతోఁ జూచునప్పుడు కంటికి స్పష్టముగా కనఁబడును. నిపుణముగాఁ బరిశీలించినచో నీయుంగరము లొకదానికొకటి మీఁదుగా కొంతకొంతదూరమున మూడున్నట్లు కనుఁగొనవచ్చును. ఈ క్రింద ప్రదర్శింపఁబడిన శనిబింబముయొక్క పటమునుబట్టి చుట్టును గల యుంగరములయొక్కయు నడిమిబింబముయొక్కయు స్వరూపమును దెలిసికొనవచ్చును—



వీనిలో వెలుపలియుంగరముయొక్క వ్యాసము ౧౬౮౦౦౦ మైళ్లు. పయి వైపుననున్న రెండుంగరములును తెల్లనయి ప్రకాశమానముగా కనఁబడును. మూడవదియగు లోపలియుంగరము నల్లనయి గొప్ప దూరదర్శకయంత్రముయొక్క తోడ్పాటుతోఁ గాని కనఁబడకుండును. ఈ యుంగరముల వెడల్పు విస్తారముగానున్నను దళసరి మాత్రము ౧౩౫ మైళ్ళకంటె నెక్కువలేదఁట. ఈ యుంగరములు శనిగ్రహము చుట్టును వలయాకారముగాఁ దిరుగుచుండెడి యుపగ్రహముల గుంపులని కొందఱూహించుచున్నారు. శనిగ్రహమునుజుట్టియున్న యుంగరములు మూటిలోను మిక్కిలి సమీపముననున్న లోపలియుంగరము నాడీమండలమున కుపరిభాగమున ౧౦౧౯౦ మైళ్ళ దూరములోనున్నది, ఈ యుంగరము నీలవర్ణముకలదయి కాంతిహీనముగు ౯౧౦౦

మైళ్ళ వెడల్పుకలదిగా నున్నదని చెప్పుచున్నారు. ఇది యద్దమువలె కాంతిభేద్యమయిన దగుటచే దీనిలోనుండి శనిబింబమును జూడవచ్చును. ఈ యుంగరమునకు వెలుపల ౧౬౫౦ మైళ్ళ దూరములో రెండవదియగు నడిమియుంగరమున్నది; ప్రకాశమానమైన యీ యుంగరముయొక్క వెడల్పు ౧౮౫౦౩ మైళ్ళని గణనచేసియున్నారు; దీనియొక్క వ్యాసము వెలుపలియంచులనుండి కొలిచినపక్షమున ౧౪౫౬౨ మైళ్లును, లోపలి యంచులనుండి కొలిచినపక్షమున ౧౮౨౬౫౭ మైళ్లును, ఉండును ఈ నడిమియుంగరమునకును శనిబింబమునకును గల దూరను ౧౮౩౪౮ మైళ్లు. ఈ యుంగరమునకును దీనిపయినున్న మూడవదియగు వెలుపలియుంగరమునకును మధ్యను ౧౬౨౧ మైళ్ళవకాశమున్నది. కడపటిదయి తెల్లగానున్న వెలుపలియుంగరముయొక్క వ్యాసము వెలుపలి యంచులనుండి కొలిచినపక్షమున ౧౯౯౫౨ మైళ్లును, లోపలియంచులనుండి కొలిచిన పక్షమున ౧౪౯౨౦౪ మైళ్లును, ఉండును, ఈ యుంగరముయొక్క వెడల్పు ౧౦౧౮౦ మైళ్ళు. ఇది శనిబింబమునకు నలువదియెనిమిదివేల మైళ్ళకంటె నెక్కువదూరములో నున్నది. ఈ కడపటియుంగరములు రెండును కాంతిభేద్యములుకానివయి సూర్యుని కెదుటిప్రక్కను తమ నీడలను శనిబింబముమీఁదఁ బఱపుచుండును. ప్రకాశాభేద్యము లగుటచేత నివి సూర్యుఁడు ప్రకాశించువైపును కాంతిమంతములుగాను సూర్యప్రకాశములేని వెనకవైపున కాంతిహీనములుగాను, ఉండును. ఈయుంగరములు మూడును స్థిరముగా నిలుచునవిగాక శనిబింబముతోడఁగూడ నంతకంటె నధికవేగముగాఁ దిరుగుచుండును.

ఈ యుంగరములుగాక శనైశ్చరునికిఁ బ్రదక్షిణములు చేయుచుండెడి యుపగ్రహములు మన చంద్రునివంటివి శనికి ప్రత్యేకముగా నెనిమిదియున్నవి. శనైశ్చరునకు నిత్యప్రదక్షిణములు చేయుచుండెడి యీ యెనిమిది చంద్రబింబములలోను మొదటిది యిరువదిమూడుగంటలకాలములోను, రెండవది ముప్పదిమూడుగంటలకాలములోను, మూడవది నలువదియైదు గంటలకాలములోను, నాలవది రెండుదినముల పదునెనిమిది గంటలకాలములోను, అయిదవది నాలుగుదినముల పండ్రెండుగంటలకాలములోను, ఆఱవది పదునైదుదినముల యిరువదిమూడుగంటల కాలములోను, ఏడవది యిరువదియొక్కదినముల యేడుగంటల కాలములోను, ఎనిమిదవది డెబ్బదితొమ్మిది దినముల యెనిమిదిగంటల కాలములోను, తమకక్ష్యలలో శనిబింబము నొక్కసారి చుట్టివచ్చుచుండును. ఈచంద్రులలో శనైశ్చరునినుండి మొదటిది ౧౨౦౭౦౮ మైళ్ళదూరములోను, రెండవది ౧౫౫౦౨౫ మైళ్ళదూరములోను, మూడవది ౧౮౮౪౭ మైళ్ళదూరములోను, నాలవది ౨౪౫౭౬౮ మైళ్ళదూరములోను, అయిదవది ౩౪౩౪౧౪ మైళ్ళదూరములోను,

ఆఱవది ౭౯౬౧౫౪౭ మైళ్ళదూరములోను, ఏడవది ౯౬౩౩౦౦ మైళ్ళదూరములోను, ఎనిమిదవది ౨౩౧౩౮౩౫ మైళ్ళ దూరములోను, ఉన్నవి. ఈ యెనిమిది యుపగ్రహములలోను మిక్కిలి పెద్దదయిన యాఱవదిమాత్రము మన చంద్రునికంటెఁ బెద్దది. దాని వ్యాసము ౩౩౦౦ మైళ్ళని గణింపఁబడినది అన్నిటిలోను గడపటిదైన యెనిమిదవదాని వ్యాసము ౧౮౦౦ మైళ్లు శనిబింబమునకు లోపలి నలుగురు చంద్రులును మనభూమికి మన చంద్రుఁడున్నదానికంటె సమీపముననున్నను, కడపటిచంద్రుఁడు పదిరెట్లెక్కువదూరములో నున్నాఁడు ఈ యెనమండ్రు చంద్రులును గలిసి పూర్ణిమనాఁడు మన చంద్రుఁడు భూమిపైఁ గలిగించు వెలుతురులో పదునాఱవవంతును మాత్రమే శనిమండలముమీఁదఁ గలిగించును. ఎనమండ్రు చంద్రులవలనఁ గలుగుచుండు గ్రహణములు చూచుట కద్భుత జనకములయినను, ఆ చంద్రులు మనకు మిక్కిలి దూరముగా నున్నందున నక్కడి గ్రహణములు మొదలయినవి మనకు స్పష్టముగాఁ గనఁబడవు.

శనిగ్రహము సూర్యమండలమునకు మిక్కిలి దూరముగానున్నందున, అది శుక్రునివలెఁగాని బృహస్పతివలెఁగాని యంగారకునివలెఁగాని యంత ప్రకాశమైనది గాక నక్షత్రమువలె మందకాంతితోఁ గనఁబడును సూర్యునినుండి శనిగ్రహమునకుఁ బోవు వెలుతురుగాని వేఁడిమిగాని మనకు వచ్చుదానిలో తొంబదవపాలుకంటె నధికముగానుండదు. అందుచేతనే సూర్యసిద్ధాంతమునందు శనిగ్రహము సీసపురంగు కలదిగాఁ జెప్పఁబడినది. కాంతిహీనమైన బింబముతో నాకాశమున మెల్లఁగా సంచరించుచు మందుఁడని పేరుపొందిన శనినిజూచి జ్ఞానాధిక్యములేని పూర్వకాలమునందు జనులు భయపడుచువచ్చిరి మన పౌరాణికులు శని సూర్యపుత్రుఁడనియు, కుంటివాఁడనియు, క్రూరదృష్టిగలవాఁడనియు, కొన్నిసమయములయందు మాలకాకినెక్కి తిరుగుచుండుననియు, మెల్లగా నడిచెడు చిత్రవర్ణముగల యెనిమిదిగుఱ్ఱములను గట్టిన రథము కలవాఁడనియు, కల్పనకథలను వ్రాసియున్నారు. మూఢవిశ్వాసముగల మనవారిప్పుడును శని మనుష్యులనుబట్టి బాధించుననియు. శనిబాధను తప్పించుకొనుటకయి జపములు దానములు హోమములు చేయింపవలయుననియు, నమ్మి లేనిపోని భయము తెచ్చిపెట్టుకొని వృథాప్రయాసమునకును వ్యయమునకును లోనగుచున్నారు. అచేతనములయిన పర్వతములు మొదలయినవి దూరమునుండి మనకెంతకీడు కలుగఁజేయఁ గలుగునో యంతకీడునే యచేతనమయి బహుదూరముననున్న శనిగ్రహమును మనకుఁ జేయఁగలుగునుగాని యంతకంటె నెక్కువేమియుఁ జేయనేరదు.

ఖకంబులకును జరిగిన ఘోర సంగ్రామంబునందు గుజ్జులందరు గూలినశించిరి. ఈ కథ ప్రపంచమందలి మహిమలెల్లఁ బ్రస్తుతంబున నేగాని పిమ్మట నిలువవనుటకు తార్కాణమై యున్నది. ఈ గ్రంథము ప్రతివారును జదువఁదగినదై యున్నది. గ్రంథకర్తగారికి రాజమండ్రి వ్రాసినయెడల నొక అణా విలువకు పుస్తకములు దొరకును. **A. S.**

వివాహ నిషేకధర్మ ప్రదీపిక.

ఇది గుత్తిపురమునందుండు బ్రహ్మశ్రీ జంగమకోటి శ్రీనివాసరావుగారిచే రచియింపఁబడి, గ్రంథకర్తగారిచేఁ బ్రీతిపూర్వకముగా మాకుఁ బంపఁబడినది. హిందూ ధర్మశాస్త్రములను, ఇంగ్లీషు పుస్తకములను సంశోధించి గ్రంథకర్తగా రీపుస్తకమును మిక్కిలి కష్టపడి యిన్నూటయిరువది పుటలలో రచియించియున్నారు. ఇందుపయుక్తాంశము లనేకము లున్నందున, ఇది యెల్లవారును జదువఁదగినదని మేము దృఢముగాఁ జెప్పఁగలము. అయినను గొన్ని విషయములలో మేము గ్రంథకర్తగారి యభిప్రాయములతో నేకీభవించుచున్నను గొన్ని విషయములలో నేకీభవింపఁజాలము. మన పూర్వులు సర్వజ్ఞులనియు, వారు చెప్పినదెల్లను యుక్తికిని దేశక్షేమమునకు ననుకూలముగా నుండుననియు, పూర్ణముగా విశ్వసించినవారయి యట్టి సిద్ధాంతమును స్థాపనము చేయు నుద్దేశముతో గ్రంథకర్తగారు శ్రమచేసి తదనుకూలములయిన పురాణభాషా పండితుల యభిప్రాయములను సంగ్రహించి వ్రాసియున్నారు. పురాణభాషాపండితుల వాక్యములకు వారుచేసిన యర్థములను గొన్నిటిని సరియైనవని మే మంగీకరింపఁజాలము. స్థాళీపులాకన్యాయముగా నట్టిదాని నొక్కటిమాత్ర మిందుఁ జేర్కొనుచున్నాము.

శ్రీనివాసరావుగారు తమ గ్రంథములో (౩౭ - ౩౮ పుటలలో) కన్యావరుల వయస్సునుగూర్చి యిట్లు వ్రాయుచున్నారు.— "శ్లో. త్రింశద్వర్షో వహేత్కన్యాం హృద్యాం ద్వాదశవార్షికీమ్। త్ర్యష్టవర్షోష్టవర్షాంవా ధర్మేసీదతితత్వర." అనగా పండ్రెండు సంవత్సరముల కన్యను ముప్పది సంవత్సరముల ప్రాయముగలవాడును, యెనిమిదేండ్ల పిల్లను యిరువదినాలుగేండ్లవాడును, వివాహము జేసికోవచ్చును. ఆవయస్సుమీరిన వారాప్రాయమందుండిన కన్యను వివాహము చేసికొన్నట్లయిన ధర్మమునుండి తొలగినవారగుదురు. ఇందుచే ముప్పదిసంవత్సరములు మీరినవారు పండ్రెండుసంవత్సరముల వయస్సుకు లోపలనుండు కన్యను జేసికొనుట శాస్త్రసమ్మతము కాదని స్పష్టమగుచున్నది. శ్లో. త్రింశద్వర్షో దశాబ్దాంతు భార్యాం విందేత నగ్నికాం। ఏకవింశతి వర్షోవా సప్తవర్షామవాప్నుయాత్. అనగా ముప్పదియేండ్లవాడు పదిసంవత్సరముల కన్యను, యిరువదొక్క సంవత్సరములవాఁడు యేడేండ్లపిల్లను

పెండ్లిచేసికోవచ్చునని బృహస్పతి ప్రమాణవచనముగలదు విష్ణుపురాణమందు 'వర్షై రేక గుణాంభార్యా ముద్వహే త్రిగుణస్స్వయమ్', అనగా కన్యవయసుకంటె వరుని వయసు మూడంత లుండవచ్చునని తాత్పర్యము కాబట్టి. కన్యవయసుకంటె మూడంతలు మీరినవయసుగలవారు అట్టి కన్యను వివాహము జేసికోకూడదని నిశ్చయ మగుచున్న దనుటకు సంశయములేదు"

అనివ్రాసి గ్రంధకర్తగారు తమ యభిప్రాయమున కుపబలముగా అమెరికాదేశ శాస్త్రజ్ఞుఁడగు యస్- ఆర్- వెల్సు అను నాతఁడు వ్రాసిన గ్రంథమునుండి "Nature has indicated with sufficient clearness that there should be a slight difference in age between the male and the female on assuming the marriage relation. As the girl arrives at womanhood two or three years earlier than the boy reaches manhood, we may infer that the husband should be at least as many years older than the wife." అను వాక్యములను గైకొని వానిని "స్వభావ ధర్మవివాహము చేసికొనుట కపేక్షించువారి కిరుపురకును కొంచముగా వయోభేదముండవలెనని చాలినంత విశదముగా దెలియజేయుచున్నది. బాలికలు బాలురకంటె రెండుమూడు సంవత్సరములకు ముందుగానే యౌవనదశ పొందుచున్నారు. కాబట్టి భర్త భార్యకంటె రెండంతలైనా పెద్దవాడుగా నుండవలెను" అని తెనిఁగించి, "పైనుదహరించిన యమెరికాదేశ శాస్త్రజ్ఞుని ప్రమాణముచే కన్య వయస్సుకంటె వరునివయస్సు రెండింతలుండుట స్వభావధర్మమని తెలియుచున్నది గదా మన శాస్త్రకారులును అవ్విధముగానే చెప్పుచు అత్యంత పరిమితి కన్యవయస్సుకంటె రెండింత లధికముగా నుండవలెనని విధించియున్నారు" అని తమ యభిప్రాయమును దెలిపియున్నారు పయిశాస్త్రజ్ఞుఁడు యౌవనదశను బొందుటలో స్వభావముచేతనే స్త్రీపురుషులకు రెండుమూడు సంవత్సరములు వ్యత్యాసమున్నందున భార్యకంటె భర్త రెండుమూడు సంవత్సరము లైనను పెద్దవాఁడుగా నుండవలెనని వ్రాసినట్టు మాకర్థమగుచున్నదిగాని గ్రంధకర్తగారు చెప్పునట్లు వధువు వయస్సునకంటె వరుని వయస్సు ద్విగుణముగా నుండవలెనన్న యర్థ మా వాక్యములలో మాకు గోచరము కాలేదు. వయసు మిఱినతరువాతనే వివాహములు జరగెడి యాదేశమునం దిరువదియైదేండ్ల పడుచే బదియేండ్లవానినో డెబ్బదియైదేండ్లవానినో పెండ్లియాడవలెనని మతిమంతుఁడు చెప్పసాహసించునా? ఈ గ్రంధముయొక్క వెల రు ౧—౮—౦ లు కావలసినవారు గ్రంధకర్తగారికి పేర గుత్తికి వ్రాసి తెప్పించుకోవచ్చును

౨౮ మహిషీ స్యేకా, దారయుక్త్య, । మస్య గ్రామే కృషి స్తథా
రాజయుక్త్యం, భిషగ్యుక్త్యం । పంచకిం ప్రాణఘాతకమ్ చా
భార్యాద్వయం మహిషీ స్యేకా । పధి క్షేత్రం, ద్విథా కృషిః
ప్రతికూల కళత్రంచ । ప్రత్యక్ష నరకంభవేత్.
క్రోశ న్తః శిశవః, స్రవచ్ఛసదనం, ధూమాయమానః శిఖీ
శయ్యామత్కుణినీ, హవిష్యమశనం, దీపశ్చదీప్త్యాజడః
క్షారంవారి, మలీమసంచవసనం, పంథాశ్చపంకావిలో
భార్యాచా ప్రియవాదినీతి సుమహత్పాపస్యచైతత్ఫలమ్
ఋణకర్తా పితాశత్రు । ర్మాతాచ వ్యభిచారిణీ
భార్యా రూపవతీశత్రుః । పుత్రశ్శత్రురపండితః.
౨౯. సులభాః పురుషారాజ । న్సతతం ప్రియవాదినః
అప్రియస్యచ పథ్యస్య । వక్తా శ్రోతాచ దుర్లభః పం.
౩౦ అభ్రచ్ఛాయా, ఖలప్రీతి, । సిద్ధమన్నంచ, యోషితః
ఈషత్కాలోప భోగ్యాని । యావనానిధనానిచ
౩౧ గుణవానపినోపయాతిపూజాం । పురుషస్సత్పురుషైర కథ్యమానః
నహిసౌరమణిస్స్వభావకాంతిం । రవిపాదైర నధిష్ఠితఃకరోతి చా
౩౨ దాతానదాపయతి; దాపయితానదత్తే । తద్దానదాప నపరోమధురంనవక్తి
తద్దానదాపనమృదు ప్రియబాషణాని । త్రీణ్యమూనిఖలు సత్పురుషేవసంతి.
౩౩ సత్పాత్రదానేన భవేద్ధనాఢ్యో । ధనప్రకర్షేణకరోతిపుణ్యమ్
పుణ్యాదవశ్యం త్రిదివంప్రయాతి । పునర్ధనాఢ్యః పునరేవభోగీ.
౩౪ అదత్తదోషేణ భవేద్దరిద్రో । దరిద్రదోషేణకరోతిపాపం
పాపాదవశ్యం నరకంప్రయాతి । పునర్దరిద్రః పునరేవపాపీ.
౩౫ పాత్రాపాత్ర వివేకోస్తి । ధేనుపన్నగయోరివ
తృణాత్సం జాయతేక్షీరం । క్షీరాత్సం జాయతేవిషమ్.
౩౬ ఆదానస్య ప్రదానస్య । కర్తవ్యస్యచకర్మణః
క్షిప్రమ క్రియమాణస్య । కాలః పిబతిసంపదః భో
౩౭ ప్రసాదో నిష్ఫలోయస్య । కోపశ్చాపి నిరర్థకః
నతం రాజానమిచ్ఛంతి । ప్రజాః షండమివస్త్రియః
౩౮ అప్రగల్భస్యయావిద్యా । కృపణస్యచయద్ధనం
యచ్చబాహుబలంభీరో । ర్వ్యర్థమేతత్త్రయంభువి.

౮౯ పండితేచైవ మూర్ఖేచ । ధనవత్యపినిర్ధనే
శూరేసమరభీరౌచ । మృత్యో స్సర్వత్రతుల్యతా

౯౦. మనీషిణస్సంతి నతేహితైషిణో । హితైషిణస్సంతి నతేమనీషిణః
హితశ్చ విద్వాంశ్చ నరోతి దుర్లభో । యథౌషధంస్వాదు హితంచదుర్లభమ్.

౯౧ స్వామ్యర్థేయోనయతతే । సభృత్యో భృత్యపాలకః
తజ్జీవనమపివ్యర్థ । మజాగళకుచావివ

౯౨ సత్యపిచ సుకృతకర్మణి । దుర్నీతిశ్చే చ్ఛ్రియం హరత్యేవ
తైలైస్సదోపయుక్తాం । దీపశిఖాంవిదళయతిహివాతాళిః.

౯౩ నదాతుంనోప భోక్తుంచ । శక్నోతి కృపణఃశ్రియమ్
కింతు స్పృశతి హస్తేన । నపుంసక ఇవస్త్రియమ్

౯౪ లోభఃప్రతిష్ఠా పాపస్య । ప్రసూతిర్లోభ ఏవచ
లోభాత్క్రోధః ప్రభవతి । క్రోధాద్ధింసాంచి కీర్షతి
తస్యా అవశ్యంపతతి । శాస్త్రజ్ఞోపి విచక్షణః

౯౫ ప్రథమవయసిపీతంతోయమల్పం స్మరన్తః
శిరసి నిహితభారా నారికేళావనాంతే
సలిలమమృతకల్పం దద్యురాజీవితాంతం
నహికృతముపకారం సాధవోవిస్మరన్తి

౯౬ క్షమాయది స్తః పితరాగృహావనే । సుతాస్సమాసాద్యచ వైదుషీబలం
ధనంనచిన్వన్తి ఫలద్రమధ్యగాః । ప్రవర్థయంత్యోషధయస్తథాస్పృహామ్.

౯౭ యస్యాస్తిసర్వత్రగతిస్సకస్మా । త్స్వదేశరాగేణహి యాతిఖేదం
తాతస్యకూపోయమితి బ్రువాణాః । క్షారంజలంకే పురుషాః పిబంతి.

౯౮ మాధుర్య పరమసీమా । సారస్వత జలధిమథనసంభూతా
పిబతామనల్ప సుఖదా । వసుధాయాం మమ సుధాకవితా.

బొంబై పుస్తకమున ౧

౯౯ నిర్మాణేయదిమార్మికోసి నితరామత్యంతపాకద్రవ
న్మృద్వీకా మధుమాధురీమదపరీహారోద్ధురాణాంగిరామ్
కావ్యంతర్హిసఖే సుఖేనకథయత్వంసమ్ముఖేమాదృశాం
నోచేద్దుష్కృతమాత్మనా కృతమివస్వాంతాద్బహిర్మాకృథాః

అందెశాంతవిలాసమున ౪౦

౧౦౦ ఆమూలాద్రత్నసానోర్మలయవలయితా, దాచకూలాత్పయోధే
ర్యావంతస్సంతి కావ్యప్రణయనపటవస్తే విశంకంవసంతు
మృద్వీకామధ్య నిర్యన్మసృణరసఝరీ మాధురీభాగ్యభాజాం
వాచామాచార్యతాయాః పదమనుభవితుంకోస్తి ధన్యోమదన్యః ౨ అం ౩౭

౧౦౧ మదుక్తిశ్చే దంతర్మదయతి సుధీ భూయసుధియః
కిమస్యానామస్యా దిలసపురుషానాదరభరైః
యథాయూనస్తద్వత్పరమ రమణీయాపితరుణీ
కుమారాణా మంతఃకరణహరణం నైవకురుతే. కు.

శృంగారవిలాసారంభము

ఆలింగ్యగాఢ ముదరం పితురర్ధజానే
రుత్సంగవర్త్య వతుబాల గజాననోనః
యత్కుంభయోర్గిరిసుతాకుచ పార్శ్వభాజో
స్తన్యంపిపాసతి గుహస్త్రిభిరాననాబ్జైః సాహిత్య రత్నాకరాద్యపద్యము
వందే వాంఛితలాభాయ । కర్మకింతన్నకథ్యతే
కిందంపతిమితి బ్రూయా । ముతాహోదంపతీ ఇతి నీలకంఠచంప్వాదిమంబు.
నమస్తమఃకర్దమ దుర్దమాంబుధి । ప్రణష్టచేష్టాఖిల జంతుసంతతిం
ప్రసార్యమాణైః పటుదీర్ఘరశ్మిభి । ర్జగత్త్రియీ ముద్ధరతే వివస్వతే
నరకాసురవిజయము.

అమరీకబరీభార । భ్రమరీ ముఖరీకృతం
దూరీకరోతు దురితం । గౌరీచరణపంకజమ్. కు ముఖము

ఇందు (కొంచెమునులేదు—౧) మొదలగు పద్యములకు ముంబాపురపు భామినీ విలాస
మున (నమనాగపి—౨) మొదలైన పద్యములు ౧౮౩ వఱకుఁ జూడందగు

౧౮౪ ఇయంసుస్తనీమస్తకన్యస్తకుంభా । కుసుంభారుణంచారుచేలం వసానా
సమస్తస్య లోకస్యచేతః ప్రవృత్తిం । ఘుటేన్యస్యయాస్త్రీవభాతి.

౧౮౫. నయాచేగజాలిం నవావాజిరాజిం । నవిత్తేషుచిత్తం మదీయంకదాచిత్
ఇయంసుస్తనీమస్తకన్యస్తకుంబా । లవంగీకురంగీ దృగంగీకరోతు
పండితరాజచాటుధార

౧౮౬. మాలిన్యమబ్జశశినోర్మధులిట్కళంకౌ । ధత్తోము ఖేతు తవదృక్తిలకాత్మనాభాం
దోషావితః క్వచనమేంనలోగుణత్వం । వక్తుర్గుణౌ హివచనిభ్రమవిభ్రమౌ

౧౮౭ లోకేకళంక మపహాతుమయంమృగాంకో
జాతోముఖంతవ, పునస్తిలకచ్ఛలేన
అత్రాపికల్పయసి కింనుకళంకమేవ
నార్యస్సమాశ్రిత జనంహికళంకయంతి.

౧౮౮ యత్త్వన్నేత్ర సమానకాంతి సలిలేమగ్నంతదిందీవరం,
మేఘైరంతరితః ప్రియే తవ ముఖచ్ఛాయానుకారీశశీ
యేపిత్వద్గమనానుసారి గతయస్తే రాజహంసాగతా,
స్త్వత్సాదృశ్యవినోదమాత్రమపి మేదైవేన నక్షమ్యతే.

౧౮౯ గర్వమసంభావ్య మిమంలోచనయుగళేనకింవహసిభద్రే,
సంతీదృశాని దిశిదిశి సరస్సుననునీలనలినాని.

౧౯౦ జాగర్తిమాతా, జ్వలతిప్రదీపః, । సఖీజనఃపశ్యతి కౌతుకంమే;
ముహూర్తమాత్రం కురునాథ? ధైర్యం బుభుక్షితఃకిం, కరయుగ్మతోఽత్తి. చా

౧౯౧ జాగర్తుమాతా; జ్వలతుప్రదీపః, సఖీజనఃపశ్యతు కౌతుకంతే,
ముహూర్తమాత్రం నకరోమిధైర్యం పిబేత్తృషార్తస్తుకరద్వయేన

౧౯౨ రత్నాప్త ప్రియలాంఛనే కఠినతావాసే రసాలింగితే ప్రహ్లాదైకరసేక్రమాదుప
చితే భూభృద్గురుత్వాపహే । కోకస్పర్థిని భోగభాజి జనితానంగే ఖలీనోన్ముఖే
భాతి శ్రీరమణావతార దశకంబాలే భవత్యాస్తనే కు

౧౯౩ భవిత్రీరంభోరు త్రిదశవదనగ్లానిరధునా;
సమేరామః స్థాతానయుధిపురతో లక్ష్మణసఖః;
ఇయంయాస్యత్యుచ్చైర్విపదమధునావానరచమూ
ర్లఘిష్ఠేదంషష్ఠాక్షర పరవిలోపంపరపునః.

౧౯౪ భిక్షార్థీ సక్వయాతః; । సుతను? బలిమఖే
తాండవంక్వాద్యభద్రే, । మన్యే బృందావనాంతే.
క్వను స మృగశిశు, । ర్నైవజానేవరాహం
బాలే,కచ్చిన్నదృష్టో జరరవృషపతి, । ర్గోప ఏవాస్యవేత్తా
లీలాసల్లాప ఇత్థంజలనిధి హిమవత్కన్యయోస్త్రాయతాంవః.

౧౯౫ దర్పణేచపరిభోగదర్శినీ । పృష్ఠతః ప్రణయినోనిషేదుషః
వీక్ష్యబింబ మనుబింబమాత్మనః । కానికాన్యపిచకార లజ్జయా.

కుమారసంభవము.

'విడుచు' అను అర్థముగల 'విడు' అను ద్రావిడధాతువునకు 'విట్టాన్' అనునది భూతార్థక రూపముగాగా క్రియాసమాప్తినిఁ దెలియఁబఱచుటకు ద్రావిడమునఁగల 'పోయివిట్టాన్', 'అడిత్తివిట్టాన్' అను పదముల ననుసరించి ద్రావిడదేశస్థులగు నాంధ్రులు 'పోయివిడిచెను' 'కొట్టివిడిచెను' అను మాటల నుపయోగించుచున్నారు, గాని యిట్టి గ్రామ్యరూపములఁగూడఁ జేర్చుకొనుట కాంధ్రభాష యొల్లకుండినదని నేను చెప్పఁగలను మఱియు నిప్పుడాంగ్లేయభాషా సంపర్కమున 'కుర్చీ,' 'లాంతరు,' 'రోడ్డు,' 'స్కూలు,' 'కోర్టు' 'స్టాంపు,' 'మాష్టరు,' 'గేజటి,' 'పెన్సలు,' 'కోర్టు' మొదలగు ననేకపదము లాంధ్రమునఁ జేరి జనులచే వాడుకొనఁబడుచున్నవి ఇందుఁ గొన్ని కొంతకాలమునకు గ్రంధములయందుఁ బ్రయోగింపఁబడినను బ్రయోగింపఁబడును. స్వభాషాభిమానమున నన్యదేశ్యపదముల నెంతమాత్రమును వాడ నొల్లనివారు 'కుర్చీ' యను పదమునకుఁ జతుష్పాదపీఠికయనియు 'లాంతరునకు' దీపముపెట్టు అద్దపుపెట్టె యనియు వాడుచో నా పదములవలన సులభముగా ద్యోతకమగు భావమంత విస్పష్టముగా వెల్లడికానేరదు 'లాయరు,' 'మెంబరు,' 'మేష్టరు,' 'క్లబ్బు,' మొదలగు కొన్ని యాంగ్లేయపదములు కొన్ని యాంధ్రమున నాధునికులు చేర్చియున్నారు ఇది యాంధ్రభాషావృద్ధి సూచకమేయని నా దృఢాభిప్రాయము గాని నష్టదాయకమును, ననర్థహేతువును నెంతమాత్రము కాదు.

అన్యదేశభాషా సంపర్కమున నెన్నిమాట లాంధ్రమునఁ జేరినను భాష యించుకయు మాఱక వ్యాకరణమును శబ్దసౌష్ఠవమునుఁ జెడక యొక్కరీతిగానున్నది. ఆంధ్రవ్యాకరణము సంస్కృత వ్యాకరణమునుబట్టియే యమర్పఁబడినది ఇందు లింగభేదముమాత్రము సంస్కృతపదములకుండిన రీతినిలేదు. పూర్వ మాంధ్రమును నాగరికతాహీనులగు దేశీయులవలన మాటలాడుటకుమాత్రమే యుపయోగింపఁబడుట చేతను, నార్యులే యీభాషకుఁ బ్రథమమున లక్షణమేర్పఱచుటచేతను, ఈభాష కేవలప్రయోగ శరణ్యమయినది

అన్యదేశభాషా సంపర్క మెంతమాత్రమునులేక మనదేశమార్యులచే జయింపఁబడక పూర్వ మిందు శుద్ధాంధ్రభాష వాడుకలో నుండెనని నేను దృఢముగా నమ్మెదను. అట్టి శుద్ధాంధ్రపదము లతిస్వల్పముగా నగుపించుచున్నవి ఆర్యులీదేశమును జయింపక పూర్వమీభాష మాటలాడువారిలో నాగరిక తంతగాలేదు. దేవతానామములు సాధారణముగా నన్నియు నార్యులవల్లనే తెలిసికొని తత్సమ, తద్భవములుగాఁ దమ భాషయందుఁ జేర్చుకొనిరి ఇట్టి దేవతానామములగు సంస్కృతనామములోఁ గొన్నిటికి శుద్ధాంధ్రసమాసపదములనుఁ గల్పించిరిగాని 'ఇంద్రుఁడు,' 'శంకరుఁడు' అను

పదములకుమాత్ర మట్టిపదములు గానరావు ఈ శబ్దములకుఁ దద్భవములుగూడ లేవనియే నేను జెప్పఁగలను ఆర్యులీదేశము నాక్రమించుకొనక పూర్వమీదేశస్థులు వ్యవసాయముచేసికొనుట, యుద్ధముచేయుట, గోరక్షణముఁ జేసికొనుట మొదలగు స్వల్పవ్యాపారములయందు మాత్రమే మెలగుచుండిరి బలులిచ్చి 'కొలుపులు' జాతరలు చేసి దేవరలకు మ్రొక్కుటయేకాక వీరు పూజఁజేయుట యెఱుఁగరు. నైష్ఠికము, శ్రౌతము, కర్మకాండము, మతము, వ్రతాదికము, ఆచారము మొదలగునవియు, అలంకారశాస్త్రము, గణితశాస్త్రము, రసవాదశాస్త్రము, వ్యాకరణశాస్త్రము, జ్యోతిషశాస్త్రము, వైద్యశాస్త్రము, సంగీతశాస్త్రము మొదలగు శాస్త్రములును, వీరెఱుఁగక పోవుటఁబట్టియే యీ విషయములఁగూర్చి యభిప్రాయములఁ దెలుపు పదములు శుద్ధాంధ్రమునఁ గానరావు మఱియు ననేకవిషయముల వీరు ఆర్యులవల్లనే నేర్చుకొని వానికి పదములనుఁగూడ వారిభాషనుండియే తమ భాషయందుఁ జేర్చుకొనిరి. ఇప్పటి యాంధ్రమున నెన్ని సంస్కృత ప్రాకృత తత్సమ తద్భవపదములున్నను, ఎన్ని యన్యదేశ్యపదములున్నను, వాక్యములను నువవాక్యములనుఁ గూర్పవలెనన్నచో తెలుఁగు పదములు లేక సమకూర్ప నేరము కావుననే అచ్చికపదము లన్యభాషాపదములకంటె నతి స్వల్పమయినను ఈభాషను ఆంధ్రమనియే యిప్పటివఱకు వాడుచున్నాము

(౧) సంస్కృతభాషయందు మూలపదము విభక్తినిరూపణకయి మార్పుఁ జెందుచున్నదేగాని ఆంధ్రాది దక్షిణదేశభాషయందలి మూలపదము లంతమార్పు నొందకయే విభక్తి ప్రత్యయములవలన విభక్తి నిరూపణముఁ జేయఁబడుచున్నవి

(౨) సంస్కృతభాషయందలి పదముల లింగనిర్ణయము పదముల రూపములఁ బట్టియే తెలిసికొనవలయును గాని యాంధ్రశబ్దముల లింగనిరూపణ కింతప్రయాస మక్కఱలేకయే మహత్తులన్నియుఁ బుల్లింగములుగాను, స్త్రీవాచకములు స్త్రీలింగములు గాను, తదితరములు నపుంసకలింగముగానుఁ బరిష్కరింపఁబడినది

(౩) సర్వనామములలో నుత్తమపురుష బహువచనము మనము, మేము అని రెండురూపములు గలది అందొకటి శ్రోతనుఁ జేర్చియు, రెండవది శ్రోతనుఁ జేర్చకయు భావమిచ్చును. ఈ విశేషము సంస్కృతమునలేదు.

(౪) ఆంధ్రమునందు సంస్కృతమునవలె విశేషములు తమ విశేష్యములతో విశేష్య నిఘ్నము లగుట వచనాదులయందుఁ గానరాదు ఆంధ్రక్రియలలోఁ గూడ నీవిషయమున భేదముకలదు

(౫) ఆంధ్రమున శకటరేఫమున్నదిగాని సంస్కృతమునలేదు

(౬) ఆంధ్రక్రియలు కర్మణిరూపమున మార్పునొందకయే 'పడు' ధాతు సహాయమునఁ గర్త్రార్థకరూపము నొందుచున్నవి

(౭) క్రియలలో స్వార్థక వ్యతిరేకార్థకరూపము లాంధ్రమున నున్నవేగాని సంస్కృతమునఁ బ్రత్యేకరూపములులేవు.

(౮) ఉపసర్గలు సంస్కృతమందు పదములకు వెనుక నిలుచును ఆంధ్రమున నట్టి యుపసర్గలకు బదులుమాటలు ఆంధ్రపదములకుఁ దర్వాత నిలచును

ఈ మొదలగు విశేషములనుబట్టియే ఆంధ్రమునకును సంస్కృతమునకును విశేషభేద మగుపడుచున్నది. ఆంధ్రమునకు సంస్కృత వ్యాకరణము ననుసరించియే లక్ష్యము చేయఁబడినను, ఆంధ్రవ్యాకర్ణమునకును సంస్కృతవ్యాకర్ణమునకును విశేష భేదము కనుపించుచున్నది సంఖ్యావాచకశబ్దములు వెయ్యివఱకును, సర్వనామ శబ్దములును కేవలాంధ్రశబ్దములని యెఱుఁగవలయును ప్రాచీనాంధ్రులకు వెయ్యికిపైన సంఖ్యావాచక శబ్దములతో నావశ్యకము లేకపోయినట్లు నే నూహించెదను కాఁబట్టి ప్రస్తుతమందలి యాంధ్రము, సంస్కృతసమ, కేవలాంధ్ర, అన్యదేశ్యములవలన నేర్పడిన మిశ్రభాషయని తెలిసికొనవలయును.

ఆంధ్రభాష మిగుల మృదుమధురమగుభాష దేశభాషలయందెల్ల నాంధ్రమే మధురమగు భాషయని ఆముక్తమాల్యద మొదలగు గ్రంథములయందలి —

"దేశభాషలయందెల్లఁ దెలుఁగులెస్స"

మొదలుగాఁగల వాక్యము లనేకములు చాటించుచున్నవి స్వభావ మాధుర్యముగల యాంధ్రభాషకు మెరుగిడినట్లు సంపూర్ణమగు సంస్కృతభాషయొక్క చేరికచే నది మఱియు మృదుతరముగాఁ జేయఁబడినది.

కేవలాంధ్రపదములను వ్రాయుటకుసంస్కృతభాషకుండవలసిన వర్ణములన్నియు నావశ్యకము లేకపోయినను సంస్కృతాక్షరములకన్నిటికిని వేఱుసంజ్ఞలనేర్పఱచుకొని తెనుఁగున వాడుకొనుచున్నారు ఈ యంశమునుబట్టిచూడఁగాఁ బ్రాచీనాంధ్రులు తామార్యులచే జయింపఁబడిన తరువాతనే తమభాషకు లిపి నేర్పఱచుకొనిరని తేటపడు చున్నది. ద్రావిడభాషయందు సంస్కృతభాషకుండిన వర్ణములన్నియు లేవు ఆర్యుల సంబంధమువచ్చి తమ భాషయందు సంస్కృత ప్రాకృతసమములు చేరక పూర్వమే ప్రాచీన ద్రావిడులు తమభాషకు వర్ణములఁ గల్పించుకొనిరని నేను నమ్మెదను ఆర్యులతో సంబంధము హెచ్చి తమభాషయందుఁ సంస్కృతప్రాకృత సమములు చేరినతరువాత నట్టి పదములను వ్రాయుటకుఁ గొఱవడిన వర్ణములను తమ వర్ణమాల యందుఁ జేర్చికొ'రని నేనూహించెదను ఆంధ్రభాషయందు మనమిప్పుడు వాడు

వర్ణములన్నియు బిందువునుండి కూర్పఁబడినవి. శకటరేఫమును, అర్ధానుస్వారమును, చ, జ, లును నాంధ్రమున మాత్రమే యున్నవిగాని సంస్కృతమునలేవు. ఈనాలుగు విశేషవర్ణములును శుద్ధాంధ్రపదములను వ్రాయుటయందుమాత్రమే యుపయోగపడు చున్నవి. అలఘురేఫము ద్రావిడాద్యితర దక్షిణభాషలయందుఁగూడ నున్నది చ, జ, లును అర్ధానుస్వారమును నాంధ్రమునమాత్రమే గనఁబడుచున్నవి. సాధారణముగా దక్షిణదేశభాషలన్నిటి వర్ణములయందును శకటరేఫము కానఁబడుచున్నది సంస్కృత మునకును దక్షిణదేశభాషలకునుఁ గల గొప్పభేదము దేశభాషలయందున్న శకటరేఫ మొక్కటిగా స్థూలదృష్టికిఁగూడ నగపడుచున్నది ఆంధ్రాది దక్షిణదేశభాషలయం దెల్లఁ దెలుఁగునమాత్రమే నగపడుచున్న చ, జ, ల మూలమున నాభాషకొకవిధమైన వింతయగు మాధుర్యము గలిగినది ఇందు సిద్ధార్ధానుస్వారము పదములయందుండు టకు నిశ్చయమగు హేతువు కానుపించదు దక్షిణదేశభాషలలో నొకదానితో నొకటికి విశేషసంబంధ మగుపించుచున్నదని పైన నే చెప్పియున్నాను సిద్ధార్ధాను స్వారముండిన తెలుఁగుపదములకును, ఇతర దక్షిణదేశభాషలలోని పదములకునుఁగల సమీపసంబంధమాత్రమునుఁబట్టియే అట్టి తెలుఁగుభాష ద్రావిడమునుండి పుట్టినదనియు, నట్టి పదములయందలి యర్ధానుస్వారము ద్రావిడపదములు తమ రూపముల వికృతినొంది తెలుఁగునఁ జేరునప్పుడు కలిగిన వర్ణలోపముచు సూచించుచున్నదనియుఁ జెప్పుట యెంతవఱకు యుక్తియుక్తమో నేనూహింపఁజాలను ఆంధ్ర, ద్రావిడ, కర్నాటకాది దక్షిణదేశభాషల కన్నింటికిని మాతృభాష యొకటి పూర్వముండి యుండునని నేనూహించెదను. కావుననే యీభాష లన్నిటికిని సమీపసంబంధమున్నది ఈభాష లలో నొకభాషనుండి తక్కినభాషలన్నియుఁ బుట్టినవను యుక్తి యెంతవఱకు విశ్వాస నీయమో మీరే యోచింపుఁడు

దక్షిణదేశభాషలలో నార్యులకు మొదటఁ దెలుఁగుభాషతో సంబంధము వచ్చినది ఆర్యులతో నెంతసంబంధము వృద్ధియయినను నాంధ్రమువలె ద్రావిడము సంస్కృతమునుండి పదములనంతగాఁ జేర్చుకొనలేదు ప్రప్రథమమున నాంధ్రము మాటలాడువారుండిన దేశమునకు ద్రావిడదేశమువలె నంతగా సముద్రముతోడి సంబంధములేదు సింహళద్వీపమునకుఁ బోవుచుండుటచే ద్రావిడులకు సముద్ర యానము తెలిసియుండెను ఆంధ్రులవలె సులభముగా నోడింపఁబడక యార్యులతోఁ జాలకాలము ద్రావిడులు పోరాడిరి. ఆర్యులు దక్షిణ హిందూదేశమునకువచ్చి యుత్తరమునుండి జయించుచురాఁగా వారి నెదుర్కొనలేక నాయాప్రదేశముల యందలి జనులు దక్షిణమునకుఁ బోవుచువచ్చిరి

ఇఁక "నేషాతద్యోర్భవేర్వికృతిః" అను సూత్రభాగమును విమర్శింతము. ఆంధ్రమునకు సంస్కృత ప్రాకృతములు ప్రకృతులని దీనియర్థము ఆంధ్రమున 'కంతకు' సంస్కృత ప్రాకృతములు ప్రకృతులని నన్నయుని యభిప్రాయము గాదని, యాశ్లోకమునకుఁ దరువాతి శ్లోకములవలనఁ దెలియును "తజ్జా, సమాచ, దేశ్యా, గ్రామ్యా చేయం చతుర్విధాభవతి" అని నన్నయభట్టాంధ్రభాషను తద్భవము, తత్సమము, దేశ్యము, గ్రామ్యము, అని నాలుగువిధములుగా విభజించియున్నాఁడు అందు "ప్రకృతిద్వయా జ్జాతజ్జా" అను సూత్రముప్రకారము సంస్కృత ప్రాకృతములవలనఁ బుట్టినది తద్భవము, "తుల్యాతుసమా" అను సూత్రము ప్రకారము సంస్కృత ప్రాకృతభాషా సమము తత్సమము "ప్రవాహినీదేశ్యా" అనుదానిచే నాంధ్రదేశ వ్యవహారసిద్ధంబగు భాషదేశ్యంబు 'అనియమాద్గ్రామ్యంహి యత్స్వాపభ్రంశః' అనుటచేఁ గడపటిదగు గ్రామ్యము శాస్త్రవిరుద్ధముగ మొదటి మూటియొక్క వికారములను గలది దీనిని సరకుచేయకున్న నాంధ్రము త్రివిధము

ఇట్లాంధ్రమును విభజనము చేయుటంబట్టియు, తద్భవ తత్సమములు సంస్కృత ప్రాకృతములవలనఁ బుట్టినవని చెప్పి, అట్లు దేశ్యమునకుఁ జెప్పకుండుటఁబట్టియు, దేశ్యము సంస్కృతమువలనఁ బుట్టనట్టు తెలియుచున్నది. మఱియు దేశ్యమను తన్నామమే యది సంస్కృతమువలనఁ బుట్టినది గాదని సూచించుచున్నది 'దేశేభవం' దేశ్యమను శబ్దము 'దేశజము' 'దేశభాష' (National, indeginous language of the land) అని అర్థమిచ్చుచున్నది మఱియు 'ఏదేశపు మానవులకు నాదేశపుభాషదేశ్యమయ్యె' మొదలుగాఁగల కంద మప్పకవీయమునందును 'త్రిలింగదేశ వ్యవహారసిద్ధంబగు భాషదేశ్యంబు' అని బాలవ్యాకరణమునందును 'లోకవ్యవహారసిద్ధము దేశ్యము' అని వెంకయ్యవ్యాకరణమునందును దేశ్యముఁగూర్చి వ్రాయఁబడియున్నది ఇవన్నియు 'ప్రవాహినీదేశ్య' అను నన్నయభట్టు సూత్రమునకు వ్యాఖ్యానములు.

ఇఁక భాషావిభజనజ్ఞాన సహాయముచే ప్రక్రియా కౌముదినుండి పైనిడిన 'ఆద్యప్రకృతిః' ఇత్యాది శ్లోకమును పునర్విమర్శనము సేయుదము. ఈ శ్లోకములోని 'ఏషా' 'యేయంభాషా' యను శబ్దములు సంస్కృతప్రాకృత జన్యమగు తత్సమ, తద్భవాత్మకమగు నాంధ్రమునకుఁ జెల్లుంగాని దేశ్యమునకుఁ జెల్లదు దేశ్యమునకు వికృతిత్వ వ్యపదేశము దేశ్యముకంటె వికృతులే యధికముగా నుండుటచేతను, ఆంధ్రమునకు సంస్కృత ప్రాకృతముల యపేక్ష యుండుటచేతను ఆంధ్రమంతయు వికృతముగా నెంచఁబడెను 'ఉభయానుసారిత్వేనోభయ విలక్షణత్వేనచ, ఉభయాపేక్షయా వికృతిత్వమ్. వికృతిత్వవ్యపదేశాత్' 'ప్రకృతివద్వికృతి'రితి న్యాయేనానుక్తస్యకార్యస్యా

త్రతాభ్యాం ప్రాప్తిరిత్యాచార్యాశయః' అని నావలెనే యహోబలపండితుఁడును గ్రహించుచున్నాఁడు మఱియు నథర్వణాచార్యుఁడు వికృతమును, 'అజన్యము', 'జన్యము' నని విభజించియున్నాఁడు.

వికృతమున దేశ్యమును నన్నయ సేర్పలేదని మనము చర్చించుచున్న శ్లోకము లోని 'కేవలతయాను సర్వత్సు భేచేయం యథాతథాభాషా' అను సూత్రమే ప్రమాణము ఈ సూత్రమందలి 'కేవలతయా' అనుదానికి 'పార్థక్యేన' యని కవిశిరోభూషణమున నర్థము వ్రాయఁబడియె అనఁగా వేర్వేఱుగానని యర్థము దానికిఁ దఁగు సంస్కృతమునుండియుఁ బ్రాకృతమునుండియు వేర్వేఱురూపములఁ బడయుల గ్రహించుచున్నదని తాత్పర్యము ఆ సూత్రము నప్పకవి,

గీ. ప్రకృతులను వెంట రెండురూపములనమరు| తద్భవములు ప్రత్యేకమాంధ్రంబులగుచుఁ
జంద్రునకుఁ జందురుండని సంస్కృతమునఁ| జందుఁడని ప్రాకృతమున నీచందమునను

అని తెనిఁగించియు దిగువ తద్భవములు 'ప్రత్యేకముగ నొక్కొకదాన నొక్కొకవిధమునఁ బుట్టి రెండురూపములఁ దెలుఁగులలోను గలసియున్నవి' అని వ్రాసియున్నాఁడు

'ఏషా' 'యేయంభాషా' యను పదములకు నప్పకవి యనుకొన్నట్లు తద్భవమే గాక తత్సమముగూడ నర్థము తద్భవములవలెఁ దత్సమములుగూడ కొన్ని సంస్కృతమునుండియు, కొన్ని ప్రాకృతమునుండియు, వేర్వేఱ రెండురూపములఁ దెలుఁగునఁ గలసినట్లు మనకందఱకుఁ దెలిసినవిషయమే 'యేయంభాషా' అనుదానికి 'వికృతిత్వేన ప్రసిద్ధాంధ్రభాషా' యనియు, 'అనుసర్పతి' యనుదానికి 'తత్సమాదిభిః' 'అనువర్తతే' అనియు నహోబలపండితుఁ డర్థము వ్రాసియున్నాఁడు మఱియుఁ బైసూత్రములో 'నుభే' తరువాతనున్న 'చ' దేశ్యవికృతిత్వవ్యపదేశమును బోధించుచున్నది ఇయ్యది యన్వాచయార్థకము కాన దానిచేఁ దెనుఁగు ప్రకృతుల ననుసరించియు ననుసరించకయు నున్నదని తెలియవచ్చుచున్నది అనఁగాఁ దద్భవ తత్సమములచే ననుసరించుచున్నదిగాని దేశ్యముచే ననుసరించుటలేదని తాత్పర్యము బాలసరస్వతులుగూడ నట్లే గ్రహించిరి మనము చర్చించుచున్న సూత్రమునకు 'అనఁగా నీయాంధ్రభాషలోఁ జేరిన తద్భవ తత్సమములు సంస్కృత ప్రాకృతంబులవలనఁ బుట్టినవనుట' యని తాత్పర్యము వ్రాసిరి నేనింతదనుకఁ జేసిన వాదమునుఁబట్టి తద్భవ తత్సమాత్మకమగు వికృతమునకుమాత్రము సంస్కృతప్రాకృతములు ప్రకృతులుగాని దేశ్యమునకుఁ బ్రకృతులుగావనియు నది వికృతముగాదనియు శబ్దశాసనుని యభిప్రాయంబని స్పష్టంబుగ విశదంబుగాదె? ఇంతవఱకుఁ బ్రథమాచార్యుని యభిప్రాయము సాధించితిమి ఇఁక ద్వితీయాచార్యుని యభిప్రాయమేమొ తెలిసికొందము.

"శ్లో॥ ఆద్యామహాఖ్యా సామూలం సర్వస్యేతి నిగద్యతే
తదనుక్తస్య కార్యస్య వక్తా భవతి పాణినిః"

అని వికృతివివేకము, సంజ్ఞాపరిచ్ఛేదము ౧౫ శ్లోకమున సంస్కృతమాదిభాషయనియు, నన్నిభాషలకు మూలమనియుఁ జెప్పుచున్నాఁడు. ఇది యభిమానోక్తియని యిదివఱకే తెలిపితి. మఱియు సంస్కృతమువలనఁ దెనుఁగంతయుఁ బుట్టినదని యథర్వణాచార్యుని మతముగాదు తెనుఁగుననున్న వికృతులకుఁ బ్రకృతియనువాని యభిప్రాయము, తదనుక్తస్యేత్యాది వాక్యమున వికృతమునకుఁ దన వ్యాకరణమునఁ జెప్పని విధులు పాణినీయమువలన దెలియఁదగు ననుటవలన విశదము

మఱియు, "శ్లో॥ సన్మూలవత్వా ద్రూఢత్వా ద్గృహీతత్వాచ్చ సాధుభిః
నాపభ్రంశత్వమేతస్యా నియమాభావతస్తుతత్."

అనునదే పరిచ్ఛేదమందలి ౭ వ శ్లోకమున్నయది నియమముఁ జెడినఁ దప్ప, సద్భాషాజనితములును రూఢములునగు పదములఁగలదియు, (కణ్వాది పెద్దలచే నాదరింపఁబడిన భాషయుఁ గానఁ దెనుఁగపభ్రంశము గానేరదని యీ శ్లోకమునకుఁ దాత్పర్యము 'వ్యుత్పత్తిరహితాః శబ్దారూఢా ఆఖండలాదయః' అను సిద్ధాంత కౌముదీసూత్రము ప్రకారము వ్యుత్పత్తిలేని శబ్దములు రూఢములు గానఁ బై శ్లోకముఁబట్టి తెనుఁగున కొన్ని రూఢపదములున్నవని యథర్వణుఁ డొప్పుకొనుచున్నట్లు తెలియుచున్నది అవి యేవని విమర్శింతము అథర్వణుఁడు నన్నయంబోలె నాంధ్రమును తద్భవ తత్సమదేశ్య గ్రామ్యములుగ విభజించియున్నవాఁడు అయిన నీ యిరువుర విభజనలోఁ గొంత భేదముగలదు నన్నయ చిన్నయలవలె నథర్వణుఁడు 'ప్రాకృతసమము' ను తత్సమముగ నెన్నక తద్భవముగ నెన్నుచున్నట్లు, 'తత్సమం సంస్కృతసమ' మ్మనిమాత్రము నెప్పి ప్రాకృతసమమునుగూర్చి యెక్కడను బ్రశంసింపకుండుటచేఁ దోఁచెడిని ప్రాకృతసమము ప్రాకృతభవమువోలె నంతవికారముఁ జెందకున్నను, సంస్కృతసమమువలెఁ గాక ప్రకృతినుండి యెంతో వికారము నొందుటచే దానిఁగూడఁ దద్భవమనుటయ వ్యవహారమునకు సుఖకరము సంస్కృతసమములఁ బ్రకృతులుగను, ప్రాకృతసమములను సంస్కృతప్రాకృత తద్భవములను వికృతులుగను వాడు నాచారము ప్రబలుచున్నది మఱియు కేవలతయేత్యాది సూత్రమునకు సంస్కృత ప్రాకృతముల నుండి రెండురూపముల తద్భవములుమాత్రము పుట్టుచున్నవని చెప్పటచే, నథర్వణుని వలె నప్పకవియు, ప్రాకృతసమములఁ దద్భవములుగా భావించినట్లు తోఁచెడిని. 'కవి విచారము'లోఁ జెప్పిన తత్సమ పరిచ్ఛేదము, దేశ్యక్రియా పరిచ్ఛేదములువోలె గానరాకుండుటయేగాక 'భాషా పరిచ్ఛేదము' నఁ దద్భవదేశ్యములఁ బ్రశంసించి

యేలకో తత్సమముఁగూర్చి వ్రాయఁడయ్యె?

“శ్లో॥ తత్సమం సంస్కృతసమం, జ్ఞేయం సంస్కృతలక్షణాత్
దేశ్యమార్షంచరూఢత్వా త్స్వతంత్రత్వాచ్చభూయసా
లక్ష్మణాపేక్షతే,తస్య సంప్రదాయోహిబోధకః
ప్రకృతే స్సంస్కృతాత్సాధ్యమానం సిద్ధంచతద్భవం”

అను మొదటిపరిచ్ఛేదములోని ౧౯, ౨౦ శ్లోకములు, తత్సమము సంస్కృతసమమనియు, నది సంస్కృతలక్షణమువలన నెఱుఁగఁదగినదనియు, తద్భవమాదిప్రకృతియైన సంస్కృతమునుండి సిద్ధము సాధ్యము, (అనఁగా, సంస్కృతమునుండిగాని సంస్కృతవికారమగు ప్రాకృతమునుండిగాని పుట్టినది) అనియు, దేశ్యమార్షము (అనగా ‘ఆర్షసమము,’ ‘వైదికశబ్దతుల్యము’ ‘సుప్రసిద్ధము,’ ‘ప్రామాణికము’)రూఢము, స్వతంత్రముగలది, యనియు దానికి సంప్రదాయముఁ దక్క వేఱులక్షణము లేదనియు, బోధించుచున్నవి. దీనిఁబట్టి తద్భవ తత్సమములుమాత్రము సంస్కృతమువలనఁ బుట్టినవిగాని, దేశ్య మెంతమాత్రము పుట్టలేదనియు, నది రూఢమనియు నథర్వణుని యభిప్రాయముగాఁ దెలియనగు మఱియునజంతపరిచ్ఛేదము ౯౭ వ శ్లోకమున ‘అజన్య జన్యభేదేన శబ్దాస్స్యుర్వైకృతౌమతాః’ అని వికృతమును సంస్కృతజన్యమన జన్యమనని విభజించియున్నాఁడు

ఆర్యులాంధ్రదేశమునకురాక పూర్వము దత్పూర్వవాసులైన యనాదులగు నాంధ్రులు బ్రహ్మనిర్మితమైనట్టియు, సంస్కృతసంబంధ మించుకయు లేనట్టియు, సుబంత కృదంత ధాతుమయమైన దేశ్యమును వాడుకొనుచున్నట్లు, నదియె శుద్ధాంధ్రమైనట్టును, స్వాయంభువ మన్వంతరమున నాంధ్రవంశజులలో (Andra dynasty) నొకఁడగు సుచంద్రుఁడు కృష్ణానదీతీరమందలి [శ్రీ]కాకులమున రాజ్యము సేయుచుండెననియు, వాని కొడుకైనట్టియు ‘నాంధ్రరాయఁడు,’ ‘ఆంధ్రవల్లభుఁడు,’ నను నామాంతరములచేఁ బరగినట్టియు, నేటికిని విష్ణుని యవతారముగ కాకులమున నారాధింపఁబడునట్టియు, నాంధ్రవిష్ణుఁడు, శ్రీశైల భీమకాళేశ మహేంద్రగిర్యంతర్దేశమునకు గొప్ప ప్రాకారమును గట్టెననియు, ‘నిశంభు’ మొదలగు యనాదులతో చిరకాలముపోరాడి వారినిజయించి రాజధానిని గోదావరీతీరమునకు మార్చుకొనెననియు, వానికాలీనులగు (Contemporaries) నార్యులు మొదట తత్సమమును మాటాడుచుండిరనియు, కాలక్రమమున నా తత్సమము తద్భవముగ మారఁజొచ్చెననియు, నందు కొన్నాళ్ళకుపాలికపాలును,మఱికొన్నాళ్ళకు సగపాలు తద్భవముగమారెననియుకౌముదినుండి యీదిగువవ్రాయఁబడిన యథర్వణాచార్యుని శ్లోకములవలనఁ దెలియనగుచున్నది.

క. మేలగు విప్రుఁడు శూద్రిని । నాలింగాఁ జేసికొనుట యన్యాయ్యంబా
యాలియుదరమున విప్రుఁడు । పోలంగాఁ దానెపుట్టి పుత్రుండగుటన్. ౯౪.

క. తగువరునిఁ బిలిచి కన్యకఁ । దగిన యలంకారమిచ్చి ధారా పూర్వం
బుగఁ బెండ్లిసేయుటయు నది । వగవఁగ బ్రాహ్మంబనెడి వివాహంబయ్యెన్. ౯౫.

క. క్రతువునకు ఋత్విజుండై । సతతంబును మంత్రవిధులు సల్పినతనికిన్
సుతఁ బెండ్లిసేయుటయునీ । క్షితిదైవ వివాహమనఁగఁ గీర్తితమయ్యెన్. ౯౬.

క. మొదవులు రెండుంకువగా । ముదమారఁగ నిచ్చి గుణసముత్సుకుఁడై యిం
పొదవ్వంగఁ బెండ్లియాడిన । నదియార్షమనెడు వివాహమయ్యె ధరిత్రిన్. ౯౭.

క. అర్థంబుఁగొనక వరునకుఁ । బ్రార్థవతో నిచ్చుటయును బ్రాజాపత్యం
బర్థించిన వరునకుసుత । నర్థముఁగొని యిచ్చుటయును నాసురమయ్యెన్. ౯౮.

క. రమణియు రమణుఁడు నొడఁబడి । తమలోపలఁగూడి తల్లిదండ్రులు వెలిగా
సమయము సైకొనియున్నను । గ్రమమున నా పెండ్లిపేరు గాంధర్వమగున్. ౯౯.

క. నెయ్యమున నడిగిప్పుచ్చుట । యియ్యకొనక యర్థమీక యీర్ష్యాపరుఁడై
కయ్యమున గెలిచి కన్యకఁ । గయ్యంబడి చేసికొనిన రాక్షసమయ్యెన్. ౧౦౦.

క. గురుజను లెఱుఁగకయుండను । వెరవిఁడిగాయె మినుకుగట్టి వెల్లి చనువునన్
వరియింపఁ దగినపురుషుఁడు । పరిణయమగునేని నదియ పైశాచమగున్. ౧౦౧.

క. జనకుఁడు తాతయు భ్రాతయుఁ దన కులజుఁడు తల్లియును యథాక్రమమున నీఁ
జనవరు లగుదురు కన్యకు । మనమున దోషంబులేక మనువారైనన్. ౧౦౨.

క. కన్నియఁదగు వరునకు నీ । కున్నను నది యెన్నిముట్టు లొనరఁగ నగుఁదా
నన్నింట భ్రూణహత్యలు । పన్నగఁ బ్రాపించునంత పాపమువచ్చున్. ౧౦౩.

క. జనకుఁడు మొదలుగ నేవురుఁ । దగు వరునకు నిచ్చువారు దగలేకున్నం
దనకును దగియెడు వరుని । దనయంతన చేసికొనుట తగుఁగన్నియకున్. ౧౦౪.

క. ఇచ్చినకన్యకమగుడం । బుచ్చుకొనుట చాలతప్పు పురుషునకును దాఁ
బుచ్చుకొనునేని నాతఁడు । బ్రాచ్చుక్రియన్ దండ్యుఁ డండ్రు మునివరులెల్లన్.

చ. ఒకనికిఁ గూఁతునిచ్చి తగనుంకువగైకొని పెండ్లిసేయను
త్సుకమతినున్నచోట గుణశోభితుఁ డొక్కఁడు వచ్చెనేనియుం
బ్రకటిత దోషముల్ మొదలి భర్తపయింగలవేని తండ్రి క
న్యక గుణవంతుఁడైన పతికిచ్చుగ నిచ్చుట ధర్మమెమ్మెయిన్. ౧౦౬.

సీ. ఒక్కకన్నియకును నుంకువెల్లనుబెట్టి పడిమూడుముళ్లను బడకమున్నె
యంతకాలయమునకరిగిన నాతనితమ్ముని నక్కన్యఁ దగవుదోఁప

వరియింపనీదగు వానికిఁబ్రాయంబు చాలదేనియుఁ దగనాలిఁగాఁగఁ
జెలియలినీదగుఁ జెలియలిఁ బెండ్లాడ నతనికి నిచ్చ లేదయ్యేనేని
పెద్ద లెఱిఁగియున్న పెట్టినయుంకువ। యొనయఁ గ్రమ్మఱంగనీగిపాడి
యంద్రప సన్మునీంద్రు లరయంగ నయ్యాజ్ఞ। వల్క్యయోగి యట్లు పలికియుంట.

క. చెప్పక చూపక కలిగిన। యొప్పనిదోషములు కన్య యొడలఁ గలుగఁగాఁ
జెప్పకయిచ్చుట జనకుని। తప్పుత్తమ సాహసంబు దండుగ దగులుఁన్. ౧౦౭.

క. దోషరహిత కన్యకపై। దోషంబులు గట్టి రిత్త దూషించినయా
దూషకుని నూఱుపడుఁగులు। దోషానుగుణముగ భూపతులు గొనవలయున్.

క. పరపూర్వలయినకాంతల। వరియింపఁగఁ దగదు దానఁబాపముదగులుం
బరపూర్వ రెండుదెఱఁగులఁ। జరియించుఁ బునర్భువనఁగ స్వైరిణియనఁగన్.

క. మగఁడిల్లఁ గన్యపెండిలి। యగునేనియునది పునర్భువగు స్వైరిణి నాఁ
దగు మగనివిడిచి వేఱొక। మగనిఁ దగిలి లజ్జ లేక మనియెడునేనిన్. ౧౧౦.

చ. వెడలఁగనీకగొంది నిడి వేయువిధంబుల భంగపెట్టుచుం
జడకలుగట్టనిచ్చి నిజసంపదకుం జొరనీక నిచ్చలుం
గడియెఁడు కూడుపెట్టుచును గాసియొనర్చుచు నేలతెంకిపై
నిడుగడసేయఁగావలయు నీలువుమాలిన అంకుటాఁద్రకున్. ౧౧౧.

క. ఉత్తమసతి శూద్రులతోఁ। జిత్తజసుఖకేలి వాంఛఁ జేసినఁ బ్రాయ
శ్చిత్తమున శుద్ధిఁబొందును। గత్తరిపురుషునకుఁబాయు గర్భంబైనన్. ౧౧౨.

మ. సురసేవించిన వాతివాఁడి యయినన్ సొమ్ముల్లఁ బోనాడినం
బురుషద్వేషిణియైన గొడ్డయిన నెప్డుం గూఁతులంగన్న పైఁ
బరపౌరోగములున్న ధూర్తయయినన్ భార్యంబెడంబాసి య
ప్పురుషుం డొండొక పెండ్లియాడినను నొప్పం దప్పలేదేమియున్. ౧౧౩.

క. పంచిన పనివెరవునఁ గా। వించుట సత్పుత్రుఁగనుట వినయముతో భా
షించుట గలిగినసతి వ। ర్జించి పయిం బెండ్లియాడఁ జెల్లదుపతికిన్. ౧౧౪.

క. పతియున్నను బతిచచ్చిన। నితరులఁ దాఁ బొందకున్న యీలువుటాలి
క్షితిఁగీర్తియుఁ బిమ్మటఁ బా। గ్వతితోడ సఖిత్వమును ధ్రువంబుగఁ బడయున్.

క. పతిపంచినంతసేయుట। పతిపతితుండైనఁబాసి ప్రాయశ్చిత్తం
బతఁ డొనరించినఁ గ్రమ్మఱఁ। బతిఁగూడుట ధర్మమంద్రు పత్నులకెల్లన్. ౧౧౫.

క. చాలం బుత్రులుగల్గిన। యాలిపయిం బెండ్లియాడు నప్పుడుదాఁ బె
ద్దాలికిని ధనము మూడవ। పాలిచ్చుట ధర్మమంద్రు భర్తలకెల్లన్. ౧౧౬.

క. మున్ను వివాహముసేయని । కన్నియ యొరుఁ గలిసెనేని క్షతయగు మగపొం
దెన్నఁడు లేక విధవయగు । కన్నియ యక్షతసమాఖ్య గలిగిచరించున్. ౧౧౮.

క. సారపు నిజవంశంబునఁ । జేరి వివాహంబు తనకుఁ జేసినపతియం
దారఁగఁ బుట్టినపుత్రుం । డౌరసుఁ డనఁబరఁగు నాతఁడధికుండెందున్. ౧౧౯.

ఉ. పుత్రులు లేరు నాకు నిది పుత్రిక దీని నలంకరించి నీ
క్షేత్రము గాఁగనిచ్చెద నకిల్బిషమానస నీకు దీనికిం
బుత్రుఁడుపుట్టఁగా నతఁడు పుత్రుఁడునాకని పల్కికొన్నయా
పుత్రుఁడు నౌరసుండు సరిపుత్రులకెల్లను బెద్దలిద్దఱున్. ౧౨౦.

క. తనగోత్రము నతఁడొందెను । దనవంశము నాతఁడొందెఁ దగనియతుండై
తనపత్నికిఁ బుట్టించిన । తనయుఁడు క్షేత్రజుఁడనంగ ధరణింబరఁగున్. ౧౨౧

క. ధనముగలరు పుత్రులు లే । రని యాసుజాపియొరుని యాత్మజుఁ దానే
ర్పన వెద్దవెట్టి తగఁజే । కొనెనేనియుఁ గృత్రిమంపుఁ గొడుకాతనికిన్. ౧౨౨.

క. కానీనుండగుఁ గన్యా । సూనుఁడు మాతామహునకు సుతుఁడం ద్రతనిన్
వానిజనని యొరునకున్నా । లైనను వాఁడతని పుత్రుఁడగు నిక్కముగన్. ౧౨౩.

క. మగని దిగవిడిచియుండెను । మగఁడీల్గిన నొండె వేఱు మగనికినాలై
తగఁ గనినసుతుఁడు రెండవ । మగనికిఁ బౌనర్భవాఖ్య మహిఁబుత్రుఁడగున్.

క. పుత్రార్థముగా నడిగినఁ । బుత్రులుగలయాతఁడాత్మ పుత్రునిఁదనకుం
బుత్రునిఁగా నిచ్చినయా । పుత్రుఁడు దనకెంను దత్తపుత్రుండయ్యెన్. ౧౨౫.

క. జననియు జనకుఁడు తనకును । ధనమొడఁబడి యడిగికొనిన తనయుఁడుకొన్నా
తనికిఁ గృతకృత్యుఁడనియెడు । తనయుండగునంద్రు ధర్మతత్వజ్ఞులిలన్. ౧౨౬.

క. నాకొరు లేరును లేరే । నీకొడుకై యుండువాఁడ నిజముగనన్నుం
జేకొనుమని చనఁజొచ్చిన । యాకొడుకాతనికిఁ దా స్వయందత్తుఁడగున్. ౧౨౭.

క. తనపుట్టింపమి యెఱుఁగును । జనకునిఁ దెలియండు గూఢసంగతిఁగులాం
గనకును జన్మించిన యా । తనయుఁడు గూఢజుఁడు ధర్మతత్వం బరయన్.

క. చూలై యుండఁగ నాకరుం । డాలింగా వేలుకొనిన యాగర్భమునం
బాలలన గన్నపుత్రుఁడు । పోలంగసహోఢనామ పుత్రుండయ్యెన్. ౧౨౯.

క. తల్లియుఁదండ్రియుఁ బుత్రుని । నొల్లకపుత్తెంచుటయును నుచితస్థితిమై
నల్లంబలరఁగఁ జొచ్చినఁ । దెల్లంబపవిద్ధ నామధేయసుతుఁడగున్. ౧౩౦.

క. క్షేత్రజుఁ డాదిగఁ గలిగిన । పుత్రులు గ్రహములనుబోలెఁ బొనుపడుదురు స్వ
క్షేత్రమున నౌరసుండను । పుత్రుఁడు గ్రహరాజుఁబోలెఁ బొడచూపుటయున్.

క. గోమేధము సేయుటయును । రానూజనములకు దేవరన్యాయంబుల్
భామకు రెండవపెండ్లియు । నీమహిలోఁ గలియుగమున నెగ్గనిరార్యుల్. ౧౩౨.
క. ఒకతల్లిగన్న సుతులం । దొకనికి సుతుఁ డుదయమైన నోలినిమఱివా
రికి నెల్లవాఁడె సుతుఁడని । యకుటిలుఁడగునల మునీంద్రుఁ డానతియిచ్చెన్
క. మనువిప్రునకును క్షత్రియ । వనితకు నుదయించి నతఁడు వైశ్యుఁడు వైశ్యాం
గనకును విప్రోత్తమునకు । ననుకూలతఁబుట్టు నాతఁ డంబష్ఠుఁడగున్. ౧౩౪.
క. భూదేవుఁడు శూద్రస్త్రీ । నాదరమునఁ బెండ్లియాడి యాసతియందు
త్పాదించిన పుత్రుండు ని । షాదుండనఁ బరఁగుచుండు సమ్మదలీలన్. ౧౩౫.
క. రాజన్యువలన వైశ్య । స్త్రీజుఁడు మాహిష్యుఁ డనఁగఁజెల్లును శూద్ర
స్త్రీజాతుఁ డుగ్రుఁడనఁ జను । ధీజననుతకీర్తి పూరధీరవిచారా. ౧౩౬.
క. కోమటికి శూద్రభామిని । కామినియై కన్నసుతుఁడు కరణుండనునీ
నామమునఁ బరఁగునని మును । ధీమంతులు తేటపడఁగఁ దెలిపిరి జగతిన్ ౧౩౭.
క. రాజిత విప్రాంగనకును । రాజునకుం బుట్టినతఁడు రథసూతుఁడు వి
భ్రాజిత విప్రాంగనకును । వైజాతికిఁ బుట్టినతఁడు వ్యవహారియగున్. ౧౩౮.
క. గొల్లకై బ్రాహ్మణకన్యక । దొల్లసిన శూద్రుండుఁ బ్రీతితో నాకృతియై
వెలవక పుట్టించినయా । జలభికిఁ బుట్టిన యతండు చండాలుఁడగున్. ౧౩౯.
క. కోమటికిని శూద్రునకును । భూమీశ్వర పుత్రియందుఁ బుట్టుదురోలిం
దామాగధుండునాద్య । గ్రామాధ్యక్షుండునైన క్షత్తయనఁగన్. ౧౪౦.
క. ప్రతిలోమజాతుఁ డధముఁడు । సతతము ననులోమజుండు సజ్జనుఁడని వి
శ్రుత ధర్మవిదులు చెప్పిరి । నుతశతవందిత గుణాఢ్య నూతనదండీ ※ ౧౪౧.

※ ఈపద్య మొకపత్రికలోఁ గనఁబడుచున్నది—

ఉ భూసురసంగయైన నృపపుత్రికిఁ బుట్టినపుత్రి క్రమ్మఱన్
భూసురసంగమంబున వె పుత్రినిగాంచిన దానికావలన్
భూసురునొద్ద గర్భమయి పుట్టినయేనవసారిపుత్రి యా
భూసురవంశమంగలియుఁ బుణ్యచరిత్రము తప్పకుండఁగన్.

ప్రాయశ్చిత్తకాండము.

క. దేవబ్రాహ్మణబాధలు । గావించిన యతఁ డనేకకాలము యమలో
కావాసుఁ డగుచునుండును । గావున నీమార్గమిట్లు గాదనిరిమునుల్. ౧.

క. ఇదితప్పగు నీతప్పున । కిది దండంబనుచు బుద్ధి నెఱుఁగక కడుఁబెం
పొదవఁగ బ్రతికిన బ్రతుకది । తుదిదాఁకం జనదు మీఁద దుర్గతిగలుగున్. ౨.

క. స్త్రీలును గోవులు విప్రులు । బాలురుఁ దక్కంగఁ దక్కు పాపపువధ్యుల్
పోలవధకర్తలైనను । నోలిన పరికించిచేయు టుచితంబరయన్. ౩.

క. **ఎనుము**నకు బందెపాతిక । గొననగు మొదవునకుఁబరక గొఱియకుపీసం
బొనర, నారుచేను మేసిన । నినుమడిగొనవలయు నొడయఁ డెఱిఁగివిడిచినన్. ౪.

క. లోఁట్టేనుఁగంతపొడవున । దట్టముగా వెలుగువెట్టఁగగు నూఁగులకుం
జుట్టును దిరుగఁగఁజేలకు । నట్టిపొలము మేసెనేని నగుబందెగొనన్. ౫.

క. ఊరి మునుమందత్రోవల । చేరువలను వెలుగులేని చేలకుఁ బసు లిం
పారఁగఁ గవిసినబందెలు । భూరమణులు గొనరు పసికి బుద్ధులు లేమిన్ ౬.

క. తాన తన పసులనాగ్డుల । చేనుచెడ న్మేపి నతనిచేతను బలిమిన్
చేనఁగలసేగియొడయఁడు । భూనాధుఁడు తగినదండమును గొనవలయున్. ౭.

గీ. ఎండుమాడలోని యెనిమిదియవపాలు । పణమనంగ జగతిఁ బరఁగుచుండు
నానరఁబణములోన నెనిమిదియవపాలు। మాషమండ్రు బుద్ధిమంతులెల్ల. ౮.

గీ. పదియు నరగుంజమాషంబు పదియునాఱు। మాషములుగూడఁ గర్షమ్ము మహినినాల్గు
కర్షములు పలసంజ్ఞయై ఘనతకెక్కుఁ। బలశతంబులు తులమయి పరఁగుచుండు. ౯.

ఉ. రేపటిపూఁట నెన్నికొని ద్రేఁడు పసింగొనిపోయి మేపి తా
మాపటిపూఁట నెన్నిన క్రమంబున నీఁదగుఁ జచ్చెనేనియుం
గోపరిపాలకుండు చెవిఁగొమ్ము నిజంబుగఁ జూపి శుద్ధుఁడౌఁ
జేపడి త్రుంచుకొన్నయెడఁ జెచ్చెరఁ జెప్పకయున్నఁ దప్పగున్. ౧౦.

క. కావఁగొనిపోయి యేమఱి । గోవుల్ దాఁ జెఱచెనేని గొల్లఁడు పతికిన్
గోవులవెల యరువందగు । భూవరునకుఁ గొంతదండువును బెట్టఁదగున్. ౧౧.

క. తానేమఱి గొల్లండొక । చేనుచెడ న్మేపెనేని చిక్కనడిచియా
చేనఁగల సేగియంతయు । వానిన యొప్పించుటొప్ప వసుధేశునకున్. ౧౨.

క. పురిటిమొదవులాఁబోతులు । సురతమునకు విడిచి తొలఁగుచొచ్చినయవియుం
బరిచిచ్చున బెదరినయవి । సరిమేసిన బందెగొనుట చనదధిపతికిన్. ౧౩.

క. ఎనిమిదవపాలు పాలును । మనుకొని నూటాలకొక్క మొదవునుగోపా
లునకును జీతమ్మిచ్చుట । కనుఁగొన ధర్మంబుప్పసులఁగల యాతనికిన్. ౧౪.

క. కౌలనుగ నాఁగినపొలమును । నెలయుఁగరిసనముగల్గు నేలయుసరి యా
కౌలనుసార నడిచిమేపుట । నతిమితిఁగరిసనము మేపినట్లుతలంపన్. ౧౫.

ఉ. ప్రేఁకనిబండివానికిని విప్రునికిం బతికిన్ వివాదికిన్
ప్రేఁకనిమోపువానికిని వృద్ధునకుం గడుఁజిన్నబిడ్డకున్
ప్రేఁకటియాఁడుమానిసికి వేఁదుఱువానికిఁ దెవ్వగొంటుకుం
దేఁకువతోఁ దొలంగునది తెల్లముగా నెదురేగు దెంచినన్. ౧౬.

క వెలుగునఁ బిడికెఁడుకట్టెలు । పొలమునఁ బూరియును దేవపూజకుఁ బుష్పం
బులుగొనియెనేని విప్రుని । వలదన వలదనుచు యాజ్ఞవల్క్యుఁడు చెప్పెన్. ౧౭.

క. ఊరికిఁజేనికి నడుమెడ । యారయఁగా నూఱువిండ్ల యంతవలయు సం
చారార్థముఖర్వటమున । కారెట్టియుఁ బట్టణమున కాయినుమడియున్. ౧౮.

క. తనధనముగానిదానిం । దనధనమని యమ్మినతని దండువుగొని యా
ధనమొడయనికిప్పించుట । జనపతులకు ధర్మమండ్రు శాస్త్రవిధిజ్ఞుల్. ౧౯.

క. వీనిధనంబిదిగాదని । తానెఱిఁగియు నారునిధనము ధనలోభమునన్
మానుగవిలుచుట తప్పగు । వానిపయిన్ దొంగతన మవశ్యము గలుగున్. ౨౦.

క. తనధనముకానిదానిన్ । దనధనమని యమ్మినతఁడు తాఁజచ్చిన నా
ధనముగలవాఁడు విలిచిన । ధనమునఁదగ సగముఁబెట్టి తాఁగొనవలయున్. ౨౧.

క. తనధన మొక్కనిచేతన్ । గని వానింబూనిపట్టఁగాఁ దగు వాఁడ
మ్మినవానిఁజూప శుద్ధుఁడ । తనిఁ జూపఁగనొల్లఁడేని తా దండ్యుఁడగున్. ౨౨.

చ. చెడినధనంబు ముచ్చులకుఁ జేపడిపోయిన సొమ్ము నున్నచో
నొడయఁడు నాధనంబనిన నొండొకఁ డమ్మినవాఁడు గల్గినన్
దడయకపల్కి శుద్ధుఁడగు దాఁచినఁగూరిచి రాజదండ మా
యొడయని సొమ్మునుంగొనుట యుత్తమధర్మము నిక్కమారయన్. ౨౩.

గీ. పొందుగానిపొందు పొసఁగదెక్కువయేల । యేకతమున నెవ్వఁడేనియొరుల
ధనముకానిదానిఁ దానవిల్చుటయది । మెచ్చుగాదువాఁడు ముచ్చుగాని. ౨౪.

క. చెడినధనము తనధనముగఁ । బడయుటయును గుదుచుటయును బలునేరంబా
పడసినవాఁ డేనవపా । ల్పడమి విభునకరుపవలయు బొంకక సరిగన్. ౨౫.

క. వేఱొకనిసొమ్ము ముచ్చిలి । దూరము పోవుటయుఁ గన్నతుది నన్యుఁడు తాఁ
జూఱగొనునేనిఁ దాఁ బది । యూఱు పణముల్గాసఁగు దండువవనీపతికిన్. ౨౬.

క. అలికిఁ బుత్రులకీఁదగ । దోలిని ఖరధనముఁగొంచు నుచితస్థితితో
మేలగు కుటుంబరక్షకుఁ । జాలిన ధనమిచ్చి యాగి సద్ధర్మమిలన్. ౨౭.
క. వెలగూడిమెచ్చి నెయ్యము । దలఁచి వివాహంబుకొఱకు ధర్మార్థము పెం
పలవడఁగా నుపకారికిఁ । దలకొని యిచ్చినధనంబుఁ దగదుమరల్పన్. ౨౮.
సీ. వెఱచినవానిచే వెరవఱువానిచే మత్తుచేతను మదోన్మత్తుచేత
బాలునిచే శోకపరవశుచే రోగవిహ్వలుచేఁ గ్రోధవివశుచేతఁ
గొన్నధనంబును గుటిలధర్మంబులఁ గుటిలవిద్యలవెంటఁ గొన్నధనము
మఱపునఁగొన్నసొమ్ముఁగొన్న లంచంబు తగనివాఁడిచ్చిన నగవుటీగి
మచ్చరమ్మునకై యొరుఁడిచ్చుధనము । చేయఁబూనినకార్యంబు చేయకొరుని
చేతఁగొన్నధనంబును బ్రీతితోడ । మగుడనీకుంట యింతయుఁ దగవుకాదు. ౨౯.
సీ. అరయకవిల్చిన సరకుమెచ్చకయున్న నాఁడ క్రమ్మఱనీగి న్యాయపథము
పరదినంబుననైనఁ బలికినవెలలోన వెలయఁ ద్రింశాంశంబు విడువవలయు
సరకుమూడవనాఁడు మరలనీఁదలఁచిన వెలపదేడవపాలు విడువవలయుఁ
బదినాళ్ళబీజముల్ పదియేనుదినముల బట్టల నెలనాళ్ళ బానిసయును
నేనుదివసములందు నెద్దును దురగంబు । మూఁడుదినములందు మొదవు నేనును
నేడునాళ్ళరత్నమిను మొకనాఁటను । మరలనీగి ధర్మమార్గ మంద్రు. ౩౦.
క. పనివాని నూటనైదును । నెనిమిదియును రెండు నేను నెత్తుతఱుఁగుఁ గం
చునఁ దగరమ్మున వెండిని । నినుమునఁబనిచేసి పిదప నెత్తెడుచోటన్. ౩౧.
క. తూలెడు తనప్రాణమ్ములఁ । దాలిమితోఁ గాచెనేని దాసునిదాస్యం
బేలినపతి విడువకతనిఁ । బోలన్ రక్షింపవలయుఁ బుత్రునిసంగన్. ౩౨.
క. మనువువరించిన భ్రష్టుఁ । దనతనయుని యట్లయున్నతని దాసునిఁగా
జనపతిబలిమిం గైకొని । పనిగొనఁదగు వానిప్రాణపర్యంతంబున్. ౩౩.
క. పలికినకంటెను వెనుకను । గొలిచినభటుఁ డరుగునేనిఁ గొన్నధనం బీ
వలయును బతిదానసిపినఁ । గొలిచినదినములకుఁ బెట్టి కొలువుడుపఁదగున్. ౩౪.
క. గురునకు శిష్యుఁడు నిచ్చలు । పరిచర్యయొనర్చి భక్తిపరుఁడై విద్యల్
గఱవఁదగుఁ గఱచి దడమగ । గురుదక్షిణ యిచ్చి వీడుకొనఁగావలయున్. ౩౫.
క. దాసుఁడు భృత్యుఁడు నొంతయు । వాసిగఁ బనిసేయువారు వారలలోనం
దాసుఁడు విలిచినభటుఁ డు । ద్భాసిత భృత్యుండు కూలిపనివాఁడెందున్. ౩౬.
క. పసగా జీతము పెట్టక । పసచేత నుపాయమునను బనిగొనుబంటున్
విసికింపక తగులబ్ధము । పొసఁగఁగ దశమాంశమిచ్చిపుచ్చఁగవలయున్. ౩౭.

క. పెక్కండ్రు గూడి సమయం । బొక్కటి గల్పించి నడుపుచుండుదు రేనిన్
నిక్కముగా నా సమయము । దక్కని చెల్లించుటయును ధర్మము పతికిన్. ౩౮.
క. జూదపువారల పొందులు । కాదనిరాగి ధర్మశాస్త్రకర్తలు మఱియున్
జూదంబాడెడు పగతురఁ । గాదన రం దర్థసిద్ధి గలదొల్లనినన్. ౩౯.
క. ప్రముచ్చులు తెక్కలికాండ్రం । జొచ్చిలి యొప్పింతు రెప్పుడు జూదపుసభలం
దచ్చోటు వారల నెఱుఁగఁగ । వచ్చున్ లాభంబె కాదె వసుధేశునకున్. ౪౦.
సీ. ఇల్లుగట్టించి యండెల్ల జూదప్రజట్టు కరమర్థిఁ గూరిచి కడఁకఁ బెట్టి
కితవుల గుణములు కీర్తించి తోడ్తెచ్చి వేడుకతో జూదమాడఁ జొనిపి
దొరచేతి నమ్మిగఁ దులువచే రోగొని యాడించి గెలిచిన యతనిచేత
భాగంబు గెలుపునఁ బదియగు పాలుదాఁ గొని యందు నృపతికిఁ గొంత యిచ్చి
బలియు చేతిధనంబులు బలిమిఁ గొనుచు । వేగపడకున్కి బొంకమి వెరవు పఱియుఁ
గల్ల జూదరి మెడఁ బాసికలు దగిల్చి । కుక్కయచ్చిడి దండుగఁ గొనుటనీతి. ౪౧.
ఉ. అంగవిహీనుఁడైన వికలాంగుని నైనఁ బ్రసిద్ధరోగ దు
ష్టాంగునినైనఁ జూచి చెడనాడుట యొప్పని వానిఁ జూచి సా
మ్యాంగుఁ డితండు నీ నికెనయన్యులు లేరని గేలిగొంట త
ప్పంగట మూడు రూకలును నడ్డుగ దండుగ వానిపైఁ బడున్. ౪౨.
క. గురుఁ దల్లిని దండ్రిని సో । దరుని నకారణము ప్రల్లదముఁ బల్కిన ము
ష్కరుచేత నూఱు పణములు । ధరణీశుఁడు గొనుట నీతి దండువు పేరన్. ౪౩.
గీ. వానితల్లితోఁ బుట్టుగు వాని యాలు । వానిలంజెలు వారికిఁ దాను మగఁడ
ననుచు నీక్రియ బూతాటమాడి తిట్టు । నతనిఁ గొనఁదగుఁ బంచవింశతి పణములు. ౪౪.
క. తనకంటె నధికుఁ బరసతి । నెనిక మిగులఁ దిట్టెనేని నేఁ బది పణముల్
తనకంటె హీనుఁ దిట్టినఁ । దనరఁగఁ బండ్రెండు నరయ దండువుగలుగున్. ౪౫.
క. క్రమమతి శూద్రుఁడు విప్రో । త్తము పైనిందపు లేక తాగర్వితుఁడై
యుమిసినఁ బెదవులు గోయుట । యుమికొలఁది నిపించు టుచితము ర్వీశులకున్. ౪౬.
క. ఏయంగముఁ గొని శూద్రుఁడు । పాయక విప్రునకుఁ దాను బాధకుఁడగు వాఁ
డాయంగము కోఁతపడక । పోయెడ ననరాయతనకు భూపతిచేతన్. ౪౭.
క. ప్రీతిఁ గుల శ్రేష్ఠుని పై । నాతతముగ లేని బ్రహ్మహత్యాది మహా
పాతకము పెట్టి తిట్టిన । యాతం డేనూట నాలుగచ్చుఁ బణంబుల్. ౪౮.
క. భూవల్లభు వేదవిదుని । దైవతమును దిట్టినతఁడు దండువు పేరం
వేవణముల నెనిమిది టిని । వేవేగమె యరువవలయు విధివంతముగన్. ౪౯.

క. మించినపనులకు నేరము । లెంచంబనిలేదు సీతనెక్కటి నటులన్
గొంచున్వడ్డలంబడి యే । తెంచితిగా చాల సుస్థితిన్నిలుమింకన్.

క. ఘోరాహవసంక్రీడన । భారము నామీఁదఁబడియెఁ బడినంబడనీ
వారా నేగర్జించిన । వీరాచారంబు నెఱపి వీనియెదువారల్.

శా. కేళీలోలుఁడనై భుజాంగదముగాఁ గీలింతునో కాకడా
కాలంబెట్టుదునో నిజాంకకటకాకారంబునన్ గ్రాలఁగా
వ్రేలంద్రిప్పుదునో యెఱుంగఁబడ నవ్వేడెంపు గట్టెత్తెదన్
గోలాంగూల బలంబువచ్చి ననుఁ దాఁకుంగాకవారింపఁగన్.

ఉ. ఆఁకొనినాఁడ నేఁదనిసినప్పుడుగా యితరత్రచింతలీ
కాఁకకుఁ బద్మజాండ ఘటగర్భగతాఖిల భూతసర్గముం
జీఁకటిచిక్కుమ్రింగి మరిచీరెదఁ బేరెలుఁగెత్తిపోరికిం
దోఁకలమూఁకలెవ్వగలఁ దోఁచునె చూచెదనప్పుడంతయున్

క. భవదురుతవపురదాహ । శ్రవణంబున నంటివచ్చి బ్రహ్మాండఘటం
బవియించిన పెంచున నీ । భువనముతో నుడుకఁబెట్టి పొరపెదఁ గపులన్.

వ. అనినవిని విభీషణుండు దుర్నిమిత్తంబులు ప్రసక్తంబులై తోఁచుచున్నయవి యిప్ప
టికిఁ జేటువాటిల్లక పోవునేయనునంతలోన నింద్రజిదాది కుమారవర్గంబును బ్రహ
స్తాది సచివనిచయంబును మఱియునుం బంక్తికంధరుం బరివేష్టించియున్న చుట్టంబు
లును వీరభటులు నతనింజూచి

ఉ. శాకునికప్రసంగమిది సాహసికాదరణీయమౌనె చీ
కాకయి యూరకే యెగదిగం దలపోయుచునున్నవారికిన్
గాకసదామనోజయముగల్గిన ధీరులకున్ భయంబులే
దేకొఱగాములైన మఱి నింత యెఱుంగక మించివచ్చునే

క. అల్పములకేమి కృతస్నం । కల్పులమై యడఁగఁద్రొక్కఁగలమో లేమో
పొల్పడిరమ్మనుమా యల । కల్పాంతమునాఁటి యేడుగాడ్పుల నిటకున్

వ. అనిన విభీషణుం డిట్లనియె

క. అకటకటా యిట్లందురె । యొకసప్తానిలములకువె యూహించిన మీ
సకలప్రాణానిలముల । నొకమాటున నడఁగఁద్రొక్కు నున్నారింకన్

వ. అని దనుజరాజు నవలోకించి.

సీ. తెగి లేనిబీరంబుఁ దెచ్చిపెట్టికులంబుఁ గ్రుంగఁద్రొక్కెడువాఁడు కొడుకుగాఁడు
చెవికిచ్చకపుమాట చవిచూపి కార్యంబు మఱుఁగుపెట్టెడువాఁడు మంత్రిగాఁడు

నేర్పు లేకచెడంగ నిండవేవురునుండి యని నూడువారు నెయ్యురులుగారు
తినిక్రొవ్వి పైచేటు తెలియకకలహంబు బలియఁజెప్పెదువారు భటులుగారు
గాన నీకు హితులుగారు వీరందఱు । నిన్నుఁజంపి చావనున్నవారు
వలదు సీతనిచ్చి నలినాప్తకులనాథు । కొలువువట్టి యిల్లు నిలుపుకొనుము

క పరుషోక్తిబాధచూడకు । పరిణామసుఖంబుచూడు బ్రతికెద వసురే
శ్వర మందుచేఁదు చూడకు । పెరిగిన తేవులడఁగఁజూడు పెద్దతనానన్.

ఉ దాఁటకమానరిక్కడలి దాశరథుల్ తమ దండిమూఁకతో
దాఁటినదాఁకఁ జూడకకదా కని కావుమటంటివేని నా
పూఁటయ కాచుఁ గాంచుటకుఁ బొమ్మిదిమంచిది పోనినాటికిన్
నాటకపోవు నీయురమునన్ రఘువీర కఠోరబాణముల్.

క ఊమ్మనకు వచ్చియానిన । యమ్మనకుం దప్పఁదలఁగ కదినాటంగా
నిమ్మని కదియందాఁకిన । పిమ్మటఁ బ్రాణములతోడఁ బెకలింపఁబడున్

వ అనిన నుగ్రాకారుండై దశగ్రీవుండు.

గీ. వీఁడు కొడుకుగాఁడు వాఁ డమాత్యుఁడుగాఁడు । వీరువారు నెందు వారుగారు
ఇటుశపించువాఁడ వీవెనాతమ్ముండ । వనుచుఁదన్ని వెడలుమననతండు

వ ఆస్థానవేదిడిగ్గి దశముఖున కభిముఖుండై నిలిచి యన్నా నిన్ను నాలంబున స్వగా
లంబులపాలం బొమ్మనంజాలక యేల కలహంబు వలదువలదనిపలికిన ఫలంబుగలిగెం
గదా యది యట్లుండె నాకు నింక వేఱొక్కరుం డెవ్వండు శరణ్యుండు.

మానిని శ్రీరఘువీరునుదారుని భవ్యునిసేవ్యుని మాదృగనన్యగత
క్రూరదశాపహృతి వ్రతధారుని ఘోరవనాటనచీరజటా
ధారునిధీరుని గారణజన్ముని భావనమన్ముని భూనుతునిన్
ద్వారసమాగతు నన్నతిఁగొల్చెద ధన్యతనిల్చెద నిత్యుఁడనై

వ అని తన మంత్రులంగూడుకొని యచ్చోటువాసిచని నిజజననిచేత ననుజ్ఞాతుండై
సీతామనోహరుని శరణంబు వేఁడుకొనుటకయి నభోమార్గంబునంబోయి తదీయ
సేనావానరవీరులం గనుంగొని గగనంబుననిల్చి యిట్లనియె

పంచచామరము. విపన్నుఁడం బ్రసన్నులార విశ్వవంద్యుఁడైనమీ
నృపాలుపాలఁ బెట్టరయ్య నీతిచెప్పఁబోయినన్
నెపంబుపన్నియన్న తన్నె నే విభీషణాఖ్యుఁడన్
విపక్షుసోదరుండఁగాన వీరులార భీతుఁడన్

క. అనవిని సుగ్రీవాదులు । చని విభునకు నతని నమ్మఁజనదనఁగాఁ బా
వని యితఁడనఘుండెఱుఁగుదు । మనపనఁగా నుభయవచనములువిని విభుఁడున్.

ఉ. ఎచ్చటనున్న వాఁడభయమిచ్చితి నేలితిరమ్మనుండు పొం
డచ్చపుదాయయైన శరణార్థిఁజుమీయని యొక్కమాటు వా
క్రుచ్చినపిమ్మటం గలుపుకోలుతనంబునఁ గాతు వాని లో
మచ్చరమెంచరాదు మఱి మారఘువంశపు రాచవారికిన్.

వ. అనినం దలయూఁచి యనతనయుండు రఘువరు నసాధారణంబగు శరణాగత
రక్షాపరాయణత్వంబునకు నచ్చెరువందుచుంజనితోతెంచిన

క. శ్రీరామచంద్రు లవణా । ర్ణోరాశితటి న్విభీషణుఁడు సేవించెన్
మారుత సుతధృతమగు నుప । కారము సుగ్రీవ పురుషకారముఁ గలుగన్

గీ. ఇట్లు సేవించి యంజలియెత్తియతఁడు । సకలసులభదయానిక్త వికచనయన
తపములెన్నిచేసితినొకొ తావకీన । పరికరములోనివాఁడనై బ్రతుకఁగంటి

ఉ. గంధిలపౌరుష ప్రకటగౌరవ రాఘవ త్వచ్ఛరీర సం
బంధులవాఁడఁగానయ్యితి మామకమౌళికిఁ దావకాంఘ్రి సం
బంధముగల్గె నిప్పరమభాగ్యము నేఁడిటఁ గొల్లగొంటి నీ
గంధవహాత్మజాది కృతకార్యులలో నొకపాలివాఁడనై

క. నావుడు దినరాజాన్వయ । దేవుఁడు మీయన్నలావు దిక్కులఁబొగడం
గా వినియు విభీషణ నీ । చే వినఁగా వేఁడుకయ్యెఁ జెపుమానాకున్.

వ. అనిన నతండవ్విభున కిట్లనియె.

తరళ. కదనకర్కశబాహు వింశతిఁ గాలకంఠుని కొండలల్
చిదిమిపెట్టినబంటు వింటనజేయుఁ డద్దశకంధరుం
డదయహస్తచపేట లబ్ధదిగంతదంతిజయోదయుం
దదనుజన్మునిఁ గుంభకర్ణునిఁదాఁకి నిల్వఁగవచ్చునే

క. శక్రజిదాదికుమారులు । విక్రమ దుస్సహులు దనదుపేఁకకురాఁగా
వక్రించునతఁడు దర్పో । పక్రమమున దిగధిపాధిపత్యంబులకున్.

వ. దేవరకుఁదక్కఁ దక్కినవారికి నతండు దుర్వారుండు.

క. అని దశముఖు నతిశయమున్ । దనచెప్పిన నయముఁ దన్నుఁదాఁకినభయమున్
వినిపించిన వెఱవకుమీ । నిను లంకారాజ్యపదవి నేనేలింతున్.

వ. అజ్జగద్ద్రోహిం ద్రుంతునని పలికి యవ్విభుండు తమ్మునింజూచి.

శా. రా సౌమిత్రిపవిత్రతోయముల నీరక్షఃకులాధ్యక్షు లం
కాసామ్రాజ్యవిభూతి కిప్పుడభిషేకంబు గావింపుమా
నాసామర్థ్యము చూచుఁగాని జగమున్నన్ దేవతాదుందుభుల్
మ్రోసెన్ జేసెనతండు సన్నుతముపున్ మోదంబు రెట్టింపఁగన్.

వ. అనంతరంబ లంకాయాత్రకుం బ్రారంభించి రాముం డప్పయోనిధిం బ్రార్థింపక సాగదని నిశ్చయించి.

క. నియమనిమీలితనయనుం । డయి కోమలదర్భశయనుఁడై యొకసికతా
మయమగు వేలాతటమునఁ । బయోధిఁ బ్రార్థించుకొనుచుఁ బవళించుటయున్

సీ. క్షీరవారాశివీచికమాలు దక్షిణక్షార పారావారతీరభూమి
ఫణిసార్వభౌమతల్పము మాలి ధవళాయతంబైన మృదుసైకతస్థలంబు
తొలువల్కు కలవరింతలమాలు తత్తపశ్చరణోచిత స్తవోచ్చారణములు
యోగనిద్రా భోగభాగధేయము మాలు చక్షుర్నిమీల నాచారదీక్ష
గలిగెఁబో పూర్వపరిచితి దలఁపు సేయ । మనకుఁ గామానవుండైన మాధవునకు
ననుచుఁ దద్వత్సలత కప్పు డఖిలసురలు । పిచ్చలించిరి వినువీధిఁ బిండుగట్టి.

గీ. రాముఁ డీచందమునఁ ద్రిరాత్రవ్రతంబు । సలిపి ఫలియింపమిని లేచి జలధి మీఁది
యలుకఁ జిఱునవ్వు మొలకయై సెలవి నొలయ । బ్రోలనున్నట్టి సౌమిత్రి మోముఁ జూచి.

క. ఎటువంటి తగవు చేసెం । గటకటకం డీపయోధి గర్వము వినుమా
యిటువంటిది సౌమిత్రీ । కుటిలాత్ముల చందమెంత గుటిగాఁగన్నన్

సీ. అక్కటా తనయింటి కభ్యాగతుండైన వృషభవాహనునకు విషము వెట్టె
మేఱమీఱనియట్ల మెలఁగి నమ్మించి యువ్విశ్వమంతయు మ్రింగె విల్లయవేళఁ
గడుపుగందినయట్టి కొడుకు నొక్కని గాంచి పాంథులఁ జఱపఁగఁ జాలునట్టెఁ
బ్రత్యక్షమిపుడు నా పగరకు లోనిచ్చి తెరువాఁగి వాకిలి తెఱవఁడయ్యె
ద్రోహి యనుమాత్రమే నీనిత్రుళ్ళడంతు । విల్లు దేతెమ్ము లక్ష్మణ విశిఖముఖభ
యారసాతలవలమాన భూరిగిరుల । వలనఁ దిరుగుఁడు మడుగు గావలయుఁ జూడ

క. నాయమ్ములు తనపుడిసెఁడు । తోయమ్ములు గ్రోలనడుగు దుమ్ములగచర
వ్యాయామమ్ముల రేఁగి వి । హాయసనది కెగయఁ జూడుమా నిమిషమునన్

చ. అనికినుకన్నిజానుజ భుజాగ్రవిలంబి శరాసనంబు పై
కొని వెసనెక్కు వెట్టి గుణఘోషము చేఁ దదుదన్వదూర్మిని
స్వనమడగంగఁ గొట్టి శతశస్తత రోగ్రనిశాత శస్త్రసం
జనితనితాంతవహ్ని జలజంతు వితానము నేర్చె నుద్ధతిన్.

సీ. ఫ్లావత్సడిండీర శైవాలములరీతి గురుగురుజ్యోత్స్నతోఁ గొన్నిపొగలు
ద్రుతపలాయితసవిద్రుమవీచికలమాడ్కిఁ గొదమకీలలతోడఁ గొన్నిపొగలు
నారటన్నిర్ఝర దంభఃకరులభాతి గుణనినాదముతోడఁ గొన్నిపొగలు
మత్పతన్మశిభృన్మహోరగంబులభంగిఁ గ్రొమ్మిణుంగుఱులతోఁ గొన్నిపొగలు
నిగిడినీరంధ్రముగఁ బర్వ నిఖిలదిశల । దాశరథిచేత వారాశినాశపిశున
నిశితముఖనిస్సరద్వహ్ని నిబిడనిష్ఠు । రాస్త్రశస్త్రప్రకాండంబు లడరునపుడు.

చ. పొడిమిరియంబుగా వెడలిపోయెడు కొండల నుగ్గుచేసి యె
క్కుడు జలజంతులం బొలసుకూరలువండి వెడందచిప్పలం
దుడుకఁగఁబెట్టి ముత్తియపుటోగిరముల్ కడుఁగ్రుమ్మరించె న
య్యెడ రఘువీరసాయకము లెక్కడనేర్చెను వారపుంబనుల్.

ఉ. క్రీడమెయిన్ వెడల్చి వెసఁ గ్రిందికి మీఁదికి నైచి కందుకం
బాడఁదొడంగె సింధు శరణాగతశైల శతంబులం గర
హ్లాదఁగనీక్షమంథనగమాడిన నాఁటి పరిభ్రమక్రమా
మ్రేడితవేగవాసనలు మేకొలిపెన్ బళిరే తదస్త్రముల్

క. జలమానియెగయుసచపల । జలదము లను లెత్తిదాఁటి జలధిభటులనం
బొలిచితెగె రామశరముల । నిలజడసంగతి సమాప్తిహేతువుగాదే.

గీ. విషకృశానులడర వీచికానిక్షిప్త । మగుచు నెగయుదెంచె నహికులంబు
వింటఁగడలియేయు విశిఖవ్రజమువోలె । నెదిరితెగియె విభుని ప్రదరములను.

వ. వెండియు రఘుపుంగవుండు కుండలిత కోదండుండై యేయుచుండంగొండలుండు గొందులు వెదకివెదకి వెంటవెంటంబడి వేఁటలాడు నైంద్రబాణమ్ములునుఁ దెరలెత్తి మొత్తంబులై హత్తునుత్తుంగతరంగ పాథఃపూరంబు చమురుగాఁగ్రోలి మండు నుద్దండసాహస స్వాహానాయక సాయకంబులును నారసాతలంబుగా జడధిపాయవడనడఁచి తిమితిమింగిలగ్రాహ కాకోదర కమఠకర్కటకాది జలగ్రహ నివహంబుల విహాయసంబునకెత్తి త్రిప్పుకొల్పు నురకరువలి తూపులును మంథాన మహీధర ప్రవరప్రపితామహ సహస్రంబులను బుద్ధినుద్ధరించు ధరణీధర పరంపరలం బుట్టింపుచు బిట్టుగా నిరంతర గుభులుగుభులుద్వానంబు లుప్పతిల్ల గుప్పిగుప్పి చుట్టు నడుగుగానంబడ నతి గంభీరారంభంబున నష్టదిక్కులం జెదరి మూల జంబాలంబులంబరంబున కెగయంజేయు నద్రిదేవతాకశరంబులును గ్రమ్ముకొని యింక నెక్కడికడలి భాగీరథి బట్టబయిటం బడియెఁగదా గౌతమికి గతియెయ్యది

కాళిందియెందుఁజేరుఁ దక్కఁ బెక్కునదులకు దిక్కెక్కడనొకో యనిపించె
నయ్యవసరంబున

క. వేతనివిసనకచేత ని । శాత బ్రహ్మాస్త్ర మంది సంధించుతఱిన్
సీతాపతిఁజేరి సుమి । త్రా తనయుఁడహో మహాత్మ్య తాళంగదవే

ఉ. నీకడకంటి సత్కరుణ నేఁడటు జానకిఁజూడఁబోయెనో
కాక శమింపకింత యలుగందగునే యొకయుప్పుకాల్వపై
లోకము తల్లడిల్లు నిఁక లోఁగొనవే రఘువీరనాకుఁ గా
నీకడలిన్నినుంగొలువ నిప్పుడ వచ్చునటంచుఁ బల్కఁగన్

క. ఆతోయధి తనయామ్మన । నాతలికీతలికి వెడలినమ్ములతో గం
గా తుంగభద్రలపయిం । జేతులు వైచుకొని రాముఁ జేరఁగవచ్చెన్.

గీ. వచ్చి శ్రీరాము నడుగులవ్రాలెనబ్ధి । కేలుగవపట్టి నిజసతుల్ వ్రాలవంప
నవని నురమాన వీపున నమ్ములెక్కు । బాళుకుబాళుకునఁ గ్రొన్నెత్తు రొలుకనపుడు

వ. ఇత్తెఱంగునఁ బ్రణామంబాచరించి యెట్టకేలకు నెక్కు వెరవునలేచి సాంజలియై
యిట్లనియె

ఉ. ఓదయమానపౌరుష రఘూత్తమ నే నపరాధినైన నీ
పాదమునన్ జనింపఁ దొలుబాములనోములు పెక్కునోచు గం
గాదిమహానదుల్ త్రిభువనైక పవిత్రలు వారికైన ము
న్నైదువపోఁడుముల్ వలయు నల్గకు నేదయ కర్హుడంగదే

చ. తరణికులావతీర్ణ పరతత్త్వమ నాయిలువేల్పు నన్నయో
కరుణఁ గనుంగొనంగఁదగుఁగాక తెగందగునయ్య నాగుణం
బరసినయప్పుడే పలచనయ్యెదఁ దప్పులుపట్ట నేటికిన్
నరవర యెంతయైనఁ దగునా తెగనాజ్ఞకు నాశ్రితుండిలన్

గీ. తప్పుఁజూడఁదగునె ముప్పునకయ్యెద । వనుచు నాదికాలమునను నమ్మి
నిన్ను నింటనిలిపి నేనీకు నాబిడ్డఁ । బెండ్లిచేసినాఁడఁ బెద్దవాఁడ.

మ. నలునింబంచి నగంబులం బరపుగా నామీఁదఁ గట్టించవే
వెలయన్ సేతువు లంకకాతెరువునన్ వేంచేయవే నీ విరో
ధులు నాబంధువులే జగత్త్రయహితా త్రుంపంగదే రావణున్
వలదన్నన్ మఱినాపయింగినియవే వారింపవే కోపమున్

గీ. తొడిగినట్టితూపు దొనలోనవైచిన । దనుకడించుపడదు మనసునాకు
నటులకానినాఁటి కనఘ నాలోనున్న । మరుకిరాతకోటి మడియనేయు.

వ. -అనవుడు నా రామభద్రుండు సముద్రుండు విన్నవించిన తెఱం గాచరించి యతని నెప్పటియట్ల యుండుమనియనిచి నలుంబిలిచి నీవు వానరవీరులుదెచ్చి యందిచ్చు గట్టిగుట్టలం గట్టగట్టిన వనధికట్టువడుం బ్రారంభించుమని నియమించి దండెల్లం గొండలు పెకలించితెచ్చునదియని చాటించెనంత

క హరివీరు లఖిలదిశలకుఁ । బరమోత్సాహముల నరిగి పరువులుఁ బంతా
లురు గర్జలునై శిఖరో । పరిపరిరంభణ విభక్తపర్వతులగుచున్.

శా. ఆక్రాంతాచలమత్తఁగా నురునురుండాసింప కుత్పాటనో
ప్రక్రాంతింగొనదాఁకఁ దోఁకనడుమన్ బంధించియుం గూట ఘో
ణిక్రీడన్ మొదలంటఁ ద్రవ్వియును బూన్కిం గౌఁగిటం బెట్టియున్
సక్రూర గ్రహణంబుగా ఝురులఁ గ్రిందంజింద బిట్టూఁచుచున్.

క వదిగాదివాల్లుచుట్టుం । బదఘాతంబులును నసువుపఱిచియు లావుల్
ముదలించి బంధసంధులు । వదిలించి పెకల్చిరపుడు వానరులద్రుల్.

ఉ కొండలుద్రవ్వినట్టి పెనుగుంటలవెంటనె నిర్గమించి మా
ర్తాండమరీచులందఱిఁ దాఁకినమాత్రమె కాదురయ్యా త
న్మండలముం గరాగ్రగిరి మండలిచేఁ గపులాంచి దాఁచ నీ
రెండలుగాచెఁ బైకొని ఫణీశఫణామణిదీప్తలిమ్మహిన్

సీ కూలుసైరిభములు కొలపగల్తలపోనీ రవిరథ్యములుపొట్టలవియఁదన్నఁ
గలిగెఁబో గట్టి వర్గములంచునరుణుండు పణకులదిగజాలు ఫణులఁబట్టఁ
దప్పునేభవితవ్య మెప్పాటననదిశాకరులపై వడిఁదాఁకి హరులుపడఁగ
మగుడంగ టెక్కులు చిగిరెంచెనోయంచు జంభారిదంభోళి సంభరింప
గగనభాగమెంత గలదంతటనగంబు । లాడఁజొచ్చెఁ దెచ్చునపుడు గపులు
వరుసకెగర నెగరవైవఁగాఁగలగలఁ । గటకకాననములు గ్రక్కదలఁగ.

ఉ ఈగతిఁ దెచ్చితెచ్చి కపులెల్లరునుబ్బునఁ దారతార ద
త్సాగరమధ్యవీధి రభసంబునవైవఁదొడంగిరగ్గిరుల్
సాగిలనెత్తిఁ బెట్టియును సందిటఁబట్టియుఁ దోఁకఁజుట్టియున్
వేగమెనేలఁద్రొక్కియును వెన్కకునిక్కియు నింగికెక్కియున్

క. హెచ్చినరామునిశరముల । నొచ్చిన తరువాత గిరులు నూటార్లువడం
వచ్చునె జలచరములపై । వచ్చుం బైపైన చెడ్డవారికిఁ జేటుల్.

క ఇదియొకటె చాలుఁ దుదయున్ । మొదలున్ వేలానువేలముల మిగులఁగ నీ
యుదధిపయిఁబఱచి యవలికిఁ । గదలుటకని తెచ్చినవియ కలగిరులెల్లన్.

క. కపులిందఱనియు నెుక్కొక । కపి తెచ్చినకొండ లిన్నిగలవనియుం గ్లు
ప్తిపఱచరాదని మునిఁగెం । గపటకిటిస్వామి గౌరిజఁగాఁడినబోటియన్.

ఉ కచ్ఛపరాజు వెన్నెముకఖంగునఁదాఁకని గిట్టులేదుగా
తచ్ఛరధింబ్లవంగ సముదాయమువైచినదాన నీదృశ
స్వేచ్ఛలవైవ నెుండు మలయేనియుఁ దేలుట దక్కె నెుక్కదం
తచ్ఛదదంశమన్నలుఁడు దాకొని కట్టినఁ దేలెనన్నియున్.

గీ కపులు కాపేయముడిగి కైంకర్యమునకుఁ । జాలుటయు నీటిలో రాలు దేలుటయును
జాలదే రావణాదినాశప్రశంసి । దుర్నిమిత్తంబు లేక నేమి దోఁచవలయు

వ అనంతరంబ కౌసల్యానందనుండు పరమానందభరితుండై సుగ్రీవ విభీషణులం బిలిపించి యేమీకదలుదమేయని యానతిచ్చిన మోడ్పుఁగేలెత్తి దేవా మహానుభావ సిద్ధసంకల్ప వేంచేయుము శత్రుక్షయంబుచేయుము నావుడు విభుండు సుగ్రీవుని ముందఱ సేనల నడిపించుమనియు విభీషణుని వెంటఁబాయక రమ్మనియు నియోగించిన వారు నట్లన యాచరించరి తానుం దమ్ముండును హనుమంతుని నంగదుని వాహనంబులు గావించుకొని వనరాశితరంగభవాభంగురధ్వానంబులు మంగళతూర్యనినాదంబులుగా నంగీకరించి నలనిబద్ధసేతుమార్గంబున విజయంచేసి రయ్యవసరంబున

క చల్లని కమ్మదనంబులఁ । జల్లెడు ననుకూలపవన సంతతులెసఁగన్
మొల్లమిగని యష్టమ ది । గ్వల్లభునాఁబోతుఱంకెవై చెన్నింటన్

గీ మునుపు తారువైన మునిఁగినకొండల । నెమకి తేరఁ బన్నిదములువైచి
జలధి నఱికియుఱికి గెలిచిన కపులెల్ల । వచ్చి మ్రొక్కనగుచు వల్లభుండు

వ ఇత్తెఱంగునఁ బ్లవంగబలంబుల చేష్టలు గనుంగొనం గనుంగొనుచుం జనుదెంచి

ఉ సాలతమాలపాటల రసాలపలాశపటీర భూరుహో
త్తాలము మారుతోల్లలదతాంత నితాంతవాసనా
ఖేలదలీనజాలము శుకీకలకంఠ నవీననాద వా
చాలముఁ గాంచె నంత రఘుచంద్రుఁడు వేల సువేలశైలమున్

వ కాంచి యయ్యఖిలదిక్కూలంకషోదగ్రగ్రావాగ్రణి విశాలోన్నతగుణ మాహాత్మ్యంబునకు నచ్చెరువడి రఘువీరుండు మరుత్కుమారుం గనుంగొని తత్ప్రకారంబు తెలియ నడిగిన నయ్యచలంబు దనచేతం బూర్వపరిచితంబుగావున నగ్గిరీంద్రగౌరవం బెఱింగింపఁబోడంగె నిత్తెఱంగున.

౩ ఊరనస్

౧౭౮౧ వ సంవత్సరము వఱకును శనిగ్రహమునకు పైని మఱియొక గ్రహమున్నదని యెవ్వరును తలఁచియుండలేదు ఆసంవత్సరము మార్చి నెల ౧౩ వ తేది రాత్రి హర్షల్ అను పేరుగల జ్యోతిశ్శాస్త్ర పండితుఁడు మిథునరాశిలోని యల్పనక్షత్రములను దూరదర్శకయంత్రముతోఁ బరీక్షించుచుండఁగా, వానిలో నొకటి నక్షత్రమువలె కేవల తేజోబిందువుగాక చిన్నబింబము కలదానివలె కనఁబడెను అతఁడు దాని రూపమున కద్భుతపడి ద్విగుణబలముగల భూతదర్పణముతో మరలఁ బరిశీలింపఁగా, తక్కిన నక్షత్రములన్నియు మార్పులేక యథాపూర్వముగా తేజోబిందువులుగానే యున్నను దీని బింబముమాత్రము మఱింత పెద్దదయ్యెను అతఁ డంతటితో తృప్తి నొందక యంతకంటె నధికశక్తిగల యద్దములతో సంశోధించిచూచి, బలాధిక్యముగల భూతదర్పణముల నుపయోగించినకొలఁదిని దానిబింబము పెద్దదగుచువచ్చి కొలువఁదగి యుండుట కనిపెట్టి, అది నక్షత్రముకాదని నిశ్చయించి మఱియుఁ గొన్నిరాత్రులు పరీక్షించి యది మెల్లమెల్లఁగా నడుచుచున్నట్టు తెలిసికొని, అది సూర్యునిచుట్టును దిరిగెడు తోఁకలేని ధూమకేతువని మొట్టమొదట ననుకొనెను అయినను దాని కక్ష్య సూర్యునికిఁ బ్రదక్షిణములుచేసెడు ధూమకేతువుల కక్ష్యలవలె కోలగానుండక గ్రహకక్ష్యలవలె గుండ్రముగా నున్నందున తుదకది శనిగ్రహమునకు వెలుపలనున్న మఱియొక గ్రహమని తెలిసికోఁబడినది. శనిగ్రహమునకుఁ బైని సహితము లక్షలకొలఁది యోజనములదూరములో నొక గ్రహముండి సూర్యునిచే నాకర్షింపఁబడుచు స్వకక్ష్యలో మెల్లఁగాఁ దిరుగుచున్నదని విన్నప్పుడు లోకమునకుఁ గలిగిన యాశ్చర్యము మేరమీఱినదయ్యెను. చిరకాలమునుండి నమ్ముచుండినదానికి విరుద్ధముగానున్న నూతన సత్యమును నమ్ముట బుద్ధిమంతులకు సహితము సుకరము కానందున, ఆకాలమునందలి బుద్ధిమంతు లనేకులు యుక్త్యాభాసములను గల్పించి యింకొక క్రొత్తగ్రహమున్నదనుట విశ్వాసార్హముకాదని దానిని గనిపెట్టినవారిని గేలిచేయఁజూచిరిగాని యల్పకాలములోనే వారి యాక్షేపములు పూర్వపక్షమయి సత్యసంస్థాపనమయినది.

ఊరనస్ కొన్ని సమయములయందు దూరదర్శక యంత్రసాహాయ్య మక్కఱలేకయే మనకంటి కాఱవతరగతి నక్షత్రమువలె స్పష్టముగాఁ గానఁబడును శుక్రాది గ్రహములవలెనే యూరనస్సును కళలలో వృద్ధిక్షయములను బొందునదియే యయినను, అత్యధికదూరమునం దుండుటనుబట్టి దానికళాభేదములు మనకుఁ దెలియరావు. అంతేకాక దాని ప్రకాశమానమైన వైపే సదా మనవైపునకుండి కనఁబడుచుండును. ఊరనస్ సెకనుకు నాలుగుమైళ్ళచొప్పున స్వకక్ష్యలో తిరుగుచున్నది. అది యొక్క

సారి పూర్ణముగా స్వకక్ష్యలోఁ దిరిగివచ్చుటకు ౩౦౬౮౭ దినముల, ౧౯ గంటల, ౧౨ నిమిషములకాల మనఁగా నెనుబదినాలుగు సంవత్సరములు పట్టును అందుచేత మన కెనుబదినాలుగుసంవత్సరము లగునప్పటికిఁగాని యూరనస్సులో నొక్క సంవత్సరముకాదు తక్కిన గ్రహకక్ష్యలవలెనే దీనికక్ష్యయు త్రినాభిచక్రమువలెనుండును సూర్యునిమండి యూరనస్సుకుఁగల దూరము ౧౭౮౩౦౦౦౦౦౦ మైళ్ళకును ౧౯౧౩౦౦౦౦౦౦ మైళ్ళకును మధ్యగానుండును భూమికది మిక్కిలి చేరువగా నున్నప్పుడు ౧౬౩౩౦౦౦౦౦౦ మైళ్ళలోను, మిక్కిలి దూరముగా నున్నప్పుడు ౧౯౨౩౦౦౦౦౦౦ మైళ్ళలోను, ఉండును ఊరనస్ యొక్క కక్ష్య శనికక్ష్యకావల ౯౦౦౦౦౦౦౦౦ మైళ్ళ దూరములో నున్నది ఈ క్రొత్తగ్రహము భూమికంటె డెబ్బదినాలుగురెట్లు పెద్దది అయినను మన భూమికంటె నది పదునైదురెట్లెక్కువ బరువుకలదిగామాత్రమేయున్నది. అందుచేత సమప్రమాణముగల భూద్రవ్య మూరనస్ లోని దానికంటె నయిదురెట్లెక్కువభారము కలదిగానున్నది ఇట్లింత తేలికగానున్నను నీళ్ల తూనికతో సమానమయి దీనిలోని ద్రవ్యము శుక్రుఁడు మొదలగు గ్రహములలోని ద్రవ్యమునకంటె నధిక సాంద్రత కలదిగానున్నది

ఈ గ్రహము తన యక్షముమీఁద నెంతకాలములో తిరుగునో తెలియదు ఊరనస్ మండలముయొక్క వ్యాసము ౩౨౦౦ మైళ్లు. మనకున్న చంద్రునివంటి యుపగ్రహము లూరనస్సునకు నాలుగుకలవు. కొంతకాల మెనిమిది యుపగ్రహము లున్నట్లు భావించిరిగాని తక్కిన నాలుగును పరిశోధించిచూడఁగా కానరానందున నవి భ్రమైకమూలకములని తరువాత నిశ్చయింపఁబడినది. ఇదివఱకుఁ దెలియఁబడని యుపగ్రహము లింకను గొన్ని యుండిన నుండవచ్చును ఇప్పుడు తెలిసిన యుపగ్రహములు నాలుగింటిలో మిక్కిలి చేరువగా నున్నది ౧౨౭౦౦౦ మైళ్లలోను, మిక్కిలి దూరముగానున్నది ౩౯౨౦౦౦ మైళ్లలోను, ఉన్నవి. చేరువగానున్నది రెండుదినముల లోను, దూరముగానున్నది పదుమూఁడుదినములలోను, ఊరనస్సు నొక్కసారి చుట్టి వచ్చును సూర్యునినుండి యూరనస్సుకుఁ బోవు వెలుతురును వేఁడిమియు మనకు వచ్చుదానిలో ౩౯౦ వ పాలుకంటె నధికముగా నుండదు అక్కడనుండి సూర్యబింబము మన కిక్కడినుండి కనఁబడుదానికంటె ౩౯౦ రెట్లు చిన్నదిగా కనఁబడును ఊరనస్ యొక్క యహఃప్రమాణమునుగూర్చిగాని యందుఁ గలిగెడు ఋతుభేదము లనుగూర్చిగాని మన కిప్పుడేమియుఁ దెలియదు

౮. నెప్ట్యూన్.

సూర్యునిచుట్టును ప్రదక్షిణములుచేసెడు గ్రహములలో నెల్లను కట్టకడపటిది

యూరనస్సని యెల్లవారిచేతను తరువాత మఱి యఱువదియైదు సంవత్సరములవఱకు నవిచ్ఛిన్నముగా భావింపఁబడినను, సృష్టిలోని వింతలకు పరిమితిలేనందున వింతపై వింతగా ౧౮౪౬ వ సంవత్సరము సెప్టెంబరునెల ౨౩ వ తేదిని దానికావల సహితము బహుదూరములో మఱియొకగ్రహము సూర్యునిచే నాకర్షింపఁబడుచు తన కక్ష్యలో మెల్లఁగా నడుచుచున్నట్టు కనుఁగొనఁబడి లోకమును మఱింత యద్భుతరసములో ముంచివేసినది ఈ క్రొత్తగ్రహమునకు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు నెప్ట్యూనని నామకరణము చేసియున్నారు.

గ్రహములయొక్క గతులన్నియు జ్యోతిష్కులకుఁ జక్కఁగాఁ దెలిసియున్నందున, ఇప్పుడేగ్రహ మేస్థానమునందున్నదో చెప్పుటయే కాక ముందెప్పుడెప్పుడేయేగ్రహము లేయేస్థానములకువచ్చునో వందలకొలఁది సంవత్సరములకు ముందుగానే సరిగాఁ జెప్పఁగలరు ప్రతిగ్రహమును దనకు నియతమయియున్న కక్ష్యను గలదయి యణుమాత్రమును మేరమీఱక యా కక్ష్యలోనే సూర్యునిచుట్టును తిరుగుచుండును. ఇట్లు స్వకక్ష్యలోఁ దిరుగునప్పుడు గ్రహమునకు సూర్యునినుండి గలదూర మెప్పుడు నేకరీతిగానుండక హెచ్చుతగ్గులు కలదిగానుండును. ఇట్లు మాఱుచుండు దూరవిశేషమునుబట్టియు, ముందుగాని వెనుకఁగాని ప్రక్కనుగాని దాపునకువచ్చి తమవంక కీడ్చుకొనెడి యితరగ్రహములయొక్క యాకర్షణబలమును బట్టియు, గ్రహగతి తఱుచుగా మందగతినుండి శీఘ్రగతికిని, శీఘ్రగతినుండి మందగతికిని, ఋజుగతినుండి వక్రగతికిని, మాఱుచుండును గ్రహకక్ష్య లేవియు సూర్యుఁడు కేంద్రముగాఁగల కేవల వలయాకారములుగానుండక త్రినాభిచక్రములుగా నున్నందున, ప్రతిగ్రహమును సూర్యునికొకప్పుడు చేరువనుండుటయు నొకప్పుడు దూరముననుండుటయు తటస్థించుచుండును. ఇట్లొక్కొక్కగ్రహమునకు సంభవించుచుండు గతిభేదములన్నియు నిప్పుడు వివరముగా జ్యోతిశ్శాస్త్రవేత్తలకుఁ దెలియును

ఈ గతిభేదములు నియతములయిన ధర్మముల ననుసరించియే కలుగుచుండును గాని యిందొక్కటియు నిరాధారముగాఁ గలుగునదిలేదు ప్రతిగ్రహముయొక్కయు గతిభేదములను నిర్ధారణము చేయుటకయి సూర్యునినుండి గ్రహమునకుఁగల దూరమును, ఆదూరమునుండి సూర్యునికుండెడి యాకర్షణబలమును, గ్రహముయొక్క స్వాభావిక వేగమును, సమీపమునకువచ్చెడి యితరగ్రహములయొక్క దూరభారములను, ఆలోచింపవలెను ఈవిషయముల నన్నిటిని విచారించి నిర్ధారణముచేసి, ఉరనస్ సూర్యునికింతదూరమున నిట్టి కక్ష్యయందుండి యిట్లు సంచారముచేయుననియు, ఇప్పుడిప్పుడింతింతవేగముగా సంచరించుననియు, నిర్ణయించి విధులేర్పఱిచిరి. ఈ విధులను సామా

స్యముగా నతిక్రమింపకపోయినను, ఊరనస్ కొన్నిసమయములయందు మెల్లఁగా నడవవలసినప్పుడు వేగముగాను, వడిగాఁబోవలసినప్పుడు మెల్లఁగాను, జ్యోతిష్కు-లనుకొన్నకక్ష్యమీఱి యొకానొకప్పుడు కొంచెము వక్రగతితోను, నడుచుచువచ్చెను. ఆసమయములయందదివఱకుఁదెలిసినగ్రహములలో నేవియుసమీపమునదానినట్లాకర్షించుటకుఁదగినస్థానములో లేనందున, ఇట్లు జరగుచుండుటకుఁగారణమేమియు జ్యోతిశ్శాస్త్రజ్ఞుల మనస్సులకు పొడకట్టలేదు వారేర్పఱుచుకొన్న విధులు తక్కిన సమస్త గ్రహముల విషయమునను పిసమువాసియు హెచ్చుతగ్గులులేక సరిగా సరిపోవుచుండుటచేత, అవి యబద్ధములను కొనుటకును ఆధారము లేవియు కనఁబడలేదు అందుచేత వారు కొంతకాలమేమియు పాలుపోనివారయి విచారించుచుండఁగా, కొందఱి మనస్సులలో దానికావలనుగూడ మఱియొకగ్రహముండి యిట్టి వికారముఁను గలిగించుచున్నదేమోయను సందేహ ముద్భవించెను ఉన్నదేమోయన్న సందేహమంకురించినతరువాతఁ బైకిఁబోక బుద్ధి యొకచోటనే నిలుచునదికానందున, అట్టి గ్రహమొకటి నిజముగానే దూరమున నుండి యొకసమయమునందు ముందుకువచ్చిలాగి శీఘ్రగతిని గల్పించుచు, ఒకసమయమునందు వెనుకకుఁబోయి యీడ్చి మందగతిని గల్పించుచు, ఒకసమయమునందు ప్రక్కకువచ్చి తనవంకకాకర్షించి సూర్యునినుండి దూరపఱిచి వక్రగతిని గల్పించుచు, ఊరనస్సు నేల చిక్కుపఱచుచుండరాదని కొందఱూహచేసిరి అట్టి యూహ సరియైనదే కావచ్చినను, ఏదో కనఁబడనిగ్రహ మీస్థానమునం దున్నదని నిర్ధారణముచేసి స్థాపింపఁగల సమర్థు లెవ్వరుందురు? అట్టి దుస్సాధ్యమయిన పనిని సాధించుటకుఁ గృతనిశ్చయులయి యిద్దఱు బుద్ధిమంతులును శీఘ్రకాలములోనే బైలుదేఱిరి. అందొకఁ డింగ్లీషువాఁడు; రెండవవాఁడు ఫ్రెంచివాఁడు ఈ యిద్దఱును స్వతంత్రముగా శోధించి, తనవంకకాకర్షించుటకుఁ బయిని మఱియొక గ్రహ మేదియు లేకపోయినపక్షమున ఊరనస్ కక్ష్య యెట్లుండవలెనో, ఇప్పుడూరనస్సున కెంతవఱకు వక్రగతి కలుగుచున్నదో, దానిని కలిగించుటకు పైనుండి యెంత బలముగల యాకర్షణము కావలెనో, ఆలోచించి గణనచేసి మఱియొకగ్రహ మాకాశమున నింతదూరమున నీవైపున నుండవలెనని యించుమించుగా సరియైనస్థానము నూహించి యంత్రశాస్త్రజ్ఞులకుఁ దెలిపిరి ఇంగ్లాండునందును జర్మనీదేశమునందును జ్యోతిశ్శాస్త్రజ్ఞులు వారుతెలిపిన స్థానమును దూరదర్శక యంత్రములతోఁ బరిశోధించి యక్కడ ప్రత్యక్షముగా నెప్ట్యూన్ గ్రహమును కనుఁగొనిరి

ఈనూతనగ్రహము ఊరనస్ నుండి ౯౦౦౦౦౦౦౦౦౦ మైళ్లదూరములోనున్నది. అది సెకనుకు రెండుమైళ్లచొప్పున నడుచుచుఁ దన కక్ష్యలో మన ౬౦౧౨౬ దినము

ఱలోనఁగా దాదాపుగా నూటయఱువదియైదు సంవత్సరముల కాలములో నొక్కసారి సూర్యుని చుట్టివచ్చును. కాఁబట్టి మనకు ౧౬౫ సంవత్సరము లయినఁగాని యక్కడ నొక్క సంవత్సరము కాదు. ఈ కడపటిగ్రహ మూరనస్‌కంటెను గొప్పదయి మనభూమికంటె నూటయైదురెట్లు పెద్దదిగానున్నది. ఇందలి ద్రవ్యము భూమిలోని దానివలె నంత సాంద్రము కాకపోయినను బృహస్పతిలోనిదానికంటెను శనిలోనిదానికంటెను నధిక సాంద్రమయినదిగానున్నది. ఇది సూర్యునినుండి ౨౭౫౩౮౨౦౦౦౦ మైళ్ళదూరములో నున్నందున, మనభూమికివచ్చెడు వెలుతురును వేఁడిమియు కంటె నక్కడకుఁబోవు వెలుతురును వేఁడిమియు పదుమూడువందల రెట్లు తక్కువగానుండును. అందుచేత విశేషదూరములోనున్న నెప్ట్యూన్‌లో రాత్రికిని పగటికిని భేదమంతగా కనఁబడదు. అక్కడ మనుష్యులున్నపక్షమున, అక్కడనుండి చూచువారికి సూర్యబింబము మనకు కనఁబడుదానికంటె ౯౦౦ రెట్లు చిన్నదయి విశేషకాంతిగల గొప్ప నక్షత్రమువలెఁ గనఁబడును. వెలుతురు మిక్కిలి తక్కువగుటచేత నక్కడ రేయింబగళ్లు నక్షత్రములన్నియు మనోహరముగా కానవచ్చుచుండును. నెప్ట్యూన్ తన యక్షముమీఁద నెంతకాలములో నాత్మ ప్రదక్షిణములు చేయుచుండునో తెలియదు. దాని వ్యాసము ౩౩౬౧౦ మైళ్లు. ఇప్పటివఱకు నెప్ట్యూన్ చుట్టును తిరిగెడి యుపగ్రహ మొక్కటిమాత్రమే కనిపెట్టఁబడినది. అది గ్రహబింబమునుండి ౨౩౨౦౦౦ మైళ్ళదూరములోనుండి, అయిదుదినముల యిరువదిగంటల కాలములో నొక్కసారి దానిని చుట్టివచ్చును. ఇదిగాక మఱి యెన్ని యుపగ్రహములున్నవో తెలియదు.

ఎనిమిదవ ప్రకరణము.

ధూమకేతువులు, ఉల్కలు

పయిప్రకరణములలో వివరింపఁబడిన గ్రహములుగాక సూర్యునిచుట్టును ప్రదక్షిణములు చేయుచుండు తేజోమయపదార్థము లింకొకతెగవికూడ నున్నవి. వీనిని ధూమకేతువులనియు, తోఁకచుక్కలనియు, మనవారు పిలుతురు. ఇవి సామాన్యముగా తోఁకచుక్కలని వ్యవహరింపఁబడుచున్నను, వీనిలో తోఁకలులేనివి సహితము కొన్ని గలవు. ఇవి కాంతియందును రూపమునందును భేదపడినవై యొకదాని నొకొకటి యేరెండును పోలకయుండును. కొన్ని సమయములయందివి నక్షత్రములవలెఁ బ్రకాశమానములైన నడిమి బింబమునుగలవయి చుట్టును మకుటమనఁబడెడు పొగవంటి

యావరణముతోఁగూడి బింబమునుండి లక్షలకొలఁది యోజనములవఱకును వ్యాపించియుండు తోఁకను గలవయియుండును, మఱికొన్నిసమయములయందివి మధ్యచుక్కను గలిగి తోఁకలేక చుట్టును పొగవంటి యావరణముతో మాత్రము కూడియుండును వీఁరూపములు మేఘరూపములవలెనే తఱచుగా మాఱుచుండును ఇవి తమకాంతిని ముఖ్యముగా సూర్యునినుండియే పొందుచున్నను వీనికి స్వతస్సిద్ధమయిన తేజస్సు సహితము కొంతకలదు. ఈ ధూమకేతువులలో ననేకములు దూరదర్శక యంత్ర సాహాయ్యము లేక కంటికగపడవు

మన సూర్యగ్రహమండలిలోనివిగాక వెలుపలినుండివచ్చెడు తోఁక చుక్కలలో ననేకములు సూర్యునివంక నాకర్షింపఁబడి సూర్యుని సమీపమునకువచ్చి యక్కడనుండి మరల దూరముగా తొలఁగి సూర్యగ్రహమండలిని దాఁటిపోవును. సూర్యుఁడును సూర్యునిచుట్టును దిరిగెడు గ్రహములును జేరి సూర్యగ్రహమండలి యనిగాని బ్రహ్మాండపటలమనికాని చెప్పఁబడును మన సూర్యగ్రహమండలిలోనే యుండెడు తోఁకచుక్కలు గ్రహములవలెనే సూర్యునిచుట్టును ప్రదక్షిణములు చేయుచుండునుగాని గ్రహములవలె నించుమించుగా వలయాకారములుగానున్న కక్ష్యలలో సంచారముచేయక పాలకాయలవలె మిక్కిలి కోలగానుండు దీర్ఘవృత్తములయిన కక్ష్యలలో సంచరించుచు నొకప్పుడు సూర్యునిదాపునకువచ్చి యక్కడనుండి మిక్కిలి దూరమునకుఁ బోవుచుండును. గ్రహకక్ష్యలెట్లుండునో ధూమకేతుకక్ష్యలెట్లుండునో యీ క్రిందిపటమువలనఁ దెలిసికోవచ్చును—



ఇందు నడుమను నక్షత్రాకారముగా నున్నది (S) సూర్యబింబము, దానిచుట్టును

గుండ్రముగానున్న వలయము గ్రహకక్ష్య, సూర్యబింబము దగ్గఱనుండి బహుదూరము వఱకును వ్యాపించి కోలగానున్న మండలరేఖలు ధూమకేతుకక్ష్యలు

తోకచుక్కలు తమకక్ష్యలలో సూర్యుని సమీపించుకొలఁదిని అధికకాంతి కలవగుచుండును ఇవి తిరుగునప్పుడు క్రిందిపటములోఁ జూపఁబడినప్రకారముగా తోక యెప్పుడును సూర్యుని కెదుటివైపునకు తిరిగియుండును—



ధూమకేతువులు సంచరించు కక్ష్యలనేకము లిప్పుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞులకు చక్కఁగా తెలియును ఒక్కటితప్ప ధూమకేతువులలో నేవియు నయిదుసంవత్సరములకు లోపల సూర్యప్రదక్షిణము పూర్తిచేయునవిలేవు ఆయొక్కటిమాత్రము ౧౨౧౦ దినములలో ననఁగా మూఁడుసంవత్సరముల కొన్నిమాసములలో సూర్యుని నొక్కసారి చుట్టివచ్చును తక్కినవానిలో నొక్కటి యైదుసంవత్సరములలోను, ఇంకొకటి పదుమూఁడు సంవత్సరములలోను, వేఱొకటి ముప్పదిమూఁడు సంవత్సరములలోను, మఱియొకటి డెబ్బదియాఱు సంవత్సరములలోను, ఇట్లు నానావిధకాలపరిమితులలో సూర్యునిచుట్టును నొక్కసారి ప్రదక్షిణము ముగించుచుండును ఈ ధూమకేతువులు సామాన్యముగా గ్రహములు సంచరించువైపున కనఁగా పడమటినుండి తూర్పునకు నడవక వాని కెదురుగా ననఁగా తూర్పునుండి పడమటకు నడుచుచు తమకక్ష్యలలో సూర్యునికి ప్రదక్షిణములు చేయుచుండును ఇంచుమించుగా సమక్షేత్రమునందుండి ద్వాదశరాసులలోనుండి పోవు గ్రహకక్ష్యలవలెఁగాక యీ ధూమకేతుకక్ష్యలు విషమక్షేత్రమునందుండి ద్వాదశరాసులను విడిచి నానాముఖముల వ్యాపించియున్నవి ఇట్టి విషమకక్ష్యలలో సంచరించు ధూమకేతువులవలన భూమి కెంతప్రమాదమయినను భారముత్యల్పమయినదిగా నుండును

ఈ క్రిందఁ జూపఁబడిన తోఁకచుక్కయొక్క తోఁక లక్షలకొలఁది యోజనముల పొడవు కలదిగానున్నను, పలచనిమేఘము పట్టినప్పుడును పొగ క్రమ్మినప్పుడును కనఁబడని నక్షత్రములను సహితము దానిలోనుండి చూడవచ్చును—



ఈ తోఁకచుక్క ౧౮౫౮ వ సంవత్సరములో కనఁబడి, ఆశ్వయుజమాసములో తులారాశిలోని స్వాతినక్షత్రమువద్దనుండి నడిచినది అక్టోబరునెల ౫ వ తేదిని ధూమకేతువుయొక్క బింబమునకు సమీపముననే తోఁకయొక్క దట్టమయినభాగములో నుండి యావలనున్న స్వాతినక్షత్రము స్పష్టముగా కానఁబడినది ఇటువంటి చుక్కల తోఁకలు లక్షలకొలఁది యోజనములు పొడుగుగానున్నను, పొగవలెనుండెడి యీ తోఁకయంతయు మడఁచి యొక్క మనుష్యుఁడు బుజముమీఁదపెట్టుకొని మోయఁ గలిగినంత తేలికగానుండునని శాస్త్రజ్ఞులు వ్రాసియున్నారు ఈ తోఁకచుక్క మొట్ట మొదట కనఁబ నప్పుడు తక్కిన యన్ని పెద్ద తోఁకచుక్కలవలెనే చుక్కకు చుట్టును ప్రకాశమానమైన యొక మకుటమును గలిగియుండెను కొంతకాలమయిన తరువాత నొక్క మకుటమును మూఁడు మకుటములయి తోఁకదగ్గఱనుండి మఱియొక చిన్నతోఁక మొలచెను. మఱికొన్నాళ్ళ కతిసూక్ష్మమయిన యింకొక క్రొత్తతోఁక సహితము బైలుదేఱెను

త్రివిక్రమవిలాసము.

మొదటి ప్రకరణము.

ఆంధ్రదేశంబున నిఖిలసంపదల కాకరంబగు రాజమహేంద్రవర పురవరంబున వెంకటేశ్వరుండను నొక గొప్పపండితుండు గలఁడు. ఆయన సుమారు రెండువందల యేండ్లనాఁటివాఁడు. ఆయన కడుభాగ్యవంతుఁడైనను సంతానహీనుండగుటచే "అపుత్రస్య గతిర్నాస్తి" అను వచనము నెఱిఁగినవాఁడుగాన, కంటికిఁ గడవెడుగా నేడ్చుచు నెట్లు పున్నామనరకంబు దాటుదునని చింతించుచుండును. ఆయనభార్య లక్ష్మీదేవమ్మ రూప యౌవనసంపన్నురాలైనను విద్యాగంధ మెఱుంగనిదగుటచేఁ దన మగనిమనంబు శాంతించునటుల నుపశమన వచనంబులు వలుకక నిజావివేకంబు బయల్పడ, భర్తకంటెఁ బదిరెట్లెక్కువగా నేడ్చుచునుంటచే, నొండొరులు సౌఖ్యము నొందుటకు మాఱుగా నష్టకష్టంబుల ననుభవింపుచుందురు. మనదేశములో భాగ్యవంతులకు సంతానము లేకుండుట యొక యబ్బురము కాదు. కూర్చుండియున్న ప్రదేశము నుండి లేచుట యొక బరువుగా నెంచుచు, నెన్నఁడైనఁగాని యడుగుదీసి యడుగు పెట్టని సోమరులకు సంతానము లభించునా? అట్లు వెంకటేశ్వరుఁడును, లక్ష్మీదేవమ్మయు, సంతానహీనులై మనంబుల ననయంబు నయుంబుమాని కుందుచు, నెఱుకల వారికిని, సోదెవారికిని నెన్నియేని రూప్యంబులు వెచ్చపెట్టి, సొమ్ము నష్టపెట్టి కార్యంబుగానక కుందుచుండిరి. కాని వారిరువురలోఁ దగిన పరిశ్రమము దీసికొని యభీష్టసిద్ధికై పనిచేసినవారొక్కరును లేరు. ఇట్లుండ నొక్కనాఁ డొక సన్యాసి వైద్యశాస్త్ర విశారదుఁ డాయెడ కరుదెంచి వారిసంగతి నెఱుంగనెంచి వారితో నిట్లనియె

సన్యాసి— అయ్యా, తమపేరెవ్వరు?

వెంకటేశ్వరుఁడు— మాది రాజమహేంద్రవరము కాపురస్థలము. మాయింటి పేరు విస్సావారు. నాపేరు వెంకటేశ్వరుఁడండి. మేము వైదికులము. వేదము మొదలగునవి చదివినాను. కాని యెంతచదివితే— (అని తలవంచుచున్నాఁడు)

సన్యాసి— అయ్యా! దుఃఖించకండి. మీరు ఏదో మనస్తాపముచేత నిట్లు దుఃఖించుచున్నారు ఎల్లప్పుడు సుఖమేరాదు. మనుష్యుఁడు కష్టసుఖములకోర్చి యుండవలెనుగాని కష్టమువచ్చినప్పుడు దుఃఖించుచు సుఖమువచ్చినప్పుడు సంతోషించుచు నందరివలెనేయున్న నేమిలాభము. మీరెంత వేదవిదులైనను నీముక్క నే

గ్రహించలేకపోయినారు. వట్టిచదువువలన నేమిలాభము? శరీరములు నిత్యములు గావు "అనిత్యానిశరీరాణి" అనుదానిని మీరెఱుఁగరా? కావున విచారింపకుఁడు. ఎంతమంది చావరు ఎంతమంది పుట్టరు. ఏమైననేమి "పుట్టుట గిట్టుటకొఱకే" యని తెలిసినవారేగదా పండితులు. అనుభవములేనివారు పండితులా? వారు వేదాంతులనఁబడఁదగుదురా? "సర్వంమిథ్య" అను లోకోక్తి నెఱుఁగుఁడు.

వెంకటేశ్వరుఁడు— శివ, శివ, ఎంతమాటవింటిని. సంతానముకొరకై నేను దుఃఖించుచుండఁగా నీయన నన్ను చనిపోయినవారి బంధువులవలె పరామర్శచేయుచున్నాఁడు.

లక్ష్మీదేవమ్మ— అయ్యో వారు త్రికాలజ్ఞులు. సన్యాసులండి. వారు వేదాంతోపదేశము చేస్తూంటే వారిని దూషిస్తారేమి?

సన్యాసి— అమ్మా! మనుష్యుఁడయినతరువాత కామక్రోధాది శత్రువులను జయించుటకఠినం. కాఁబట్టి నాయనగారలా సెలవిచ్చినారు. వారు సంతానంకోసం పరితపిస్తూవుండడంచేత వారికి మతి స్థిమితంలేదు. ఆసంగతులన్నీ మాకు 'చండికాదేవి' వలన తెలిసినవి.

లక్ష్మి— ఎన్నినోములు వ్రతములుచేసినా మాకు సంతానప్రాప్తిలేదు. తమవంటి మహానుభావులు మాకు సంతానము కలిగేటట్లు అనుగ్రహించవలెను. లేకపోతే మాకు పుట్టగతులుండవు. అవతల శాస్త్రమూ మఱియొకటా?

వెంకటే— ఇదివఱకు యిటువంటి సాదులనుగీదులను పెక్కుసారు లడిగి పీక్లు చేసే టక్కులు కనుక్కున్నానే. మనచేతనే సంగతులన్నీ చెప్పించుకొని ఆముక్కలు వాళ్ళంటారు. ఇప్పుడు నేను సంతానం లేదనుకుంటే దాన్నిపట్టుకొని 'సంతానం మీకు లేద'ని ఈ జోగి నీతో ననలేదూ? ఇక వీటిని పట్టుకుని పాకులాడక భగవంతుని నమ్మివుండడం మనకు ముఖ్యమైనపని.

సన్యాసి—అయ్యా! తమరు నామాటలను పిచ్చిమాటలనుగా నెంచుచున్నారు. నాప్రతాపము చూడండి.— ఇదిగో మీరు సంతానముకొరకు ఎన్ని నోములో ఎన్ని వ్రతములో చేసినారు. ఎంతమందినో సోములు గీదులు అడిగినారు కాని దానివలన నిసుమంతయు లాభముకాలేదు. మీకు సంతానప్రాప్తి కాలేదు. చూచితిరా! నామహాత్మ్యము.

వెంకటేశ్వ— అవును నేను చెప్పినమాటలను మీరు మరల చెప్పటలో గడుఁ దేరినవారుకదా మీరు.

లక్ష్మి— మహాత్ములు మీరు వారితో నేమీ అనరాదు. అటువంటివారివద్దనుంచి

మనపనులు జరుగుటకు సూత్రములు నేర్చికొనవలెను గాని వారితో వ్యర్థప్రసంగ మెందుకు.

సన్యాసి— అమ్మా! నేను తమవద్ద వెనుక జరిగినవన్నిఁటినిఁ జెప్పినాను. మీకు సంతానముగలుగు సూత్రము నాలోచించుచున్నాను. అయినను నీవింక గొడ్రాలు గానే యుండవలసినట్లు తెలియుచున్నది. నీభర్త దురహంకారి. (ఆలోచించి) అమ్మా! దాహమునకుఁ గొంచెము మంచితీర్థమిండు. (లక్ష్మీదేవమ్మ లోపలనుండి తెచ్చియిచ్చుచున్నది.)

సన్యాసి— (త్రాగి బట్ట ముసుఁగువేసికొని యొక కొంతసేపు మంత్రోచ్చారణముచేసి ముసుఁగుఁదీసి) అయ్యా చూడండి! నన్ను మీరు పరిహాసముచేసినారు. మీరక్తము పానముచేసే మాశక్తి ప్రభావముచూడండి. జాగ్రత్త అలలలలల పచాత్ మహాంకాళీ, అవ్, సర్వమంగళీ, మద్విరోధిరక్తంత్రాగు. (అని యుమియఁగా నెత్తిగా రక్తముపడెను.)

దానినిచూచి వెంకటేశ్వరుఁడును, లక్ష్మీదేవమ్మయు భయభ్రాంతులై చేతులు జోడించి “స్వామీ ఈ మాయపరాధమును సైపుఁడు, ఇదె దుష్టులమై మేమిట్లొనర్చితిమి. మమ్ముఁ గాపాడి సంతానప్రాప్తులంజేయ మీయదియప్రాపు” అని దీనాలాపంబులాడు దంపతులంజూచి యా కైతవుండగు సన్యాసి కన్నులెఱ్ఱఁజేసి భర్తతోనిట్లనియె.

“ఓరీ దుష్టపిశాచమా! నీపలుకులంబు నేఁడు నేను మెక్కకపోవిడుతునా. పరమశాంతస్వరూపుండగు నా శిష్యుని, మద్భక్తుని నీవాడిన దురాలాపంబులు నాకుగ్రదాపంబుఁ గలుగఁజేయవే. చూడు మిది నేను పానముచేసిన నీరక్తంబుఁ గ్రక్కెద. కాసికొమ్ము. నీదేవతలఁ దలఁచికొమ్ము. భగవన్నామస్మరణ చేసికొమ్ము. ఇంతలో నినుఁబిల్చి పిప్పిఁజేసెద' నని యంత నా సన్యాసిరక్తంబుఁ గ్రక్కె.

దానింజూచి మనంబునఁ గడునడలి యా భూసురవరేణ్యుంపు, డస్సినట్లును, నిజముగా రక్తముకక్కినవానివలె బలహీనుండై యా సన్యాసి దేవతాప్రసాదఁబునకు స్వాంతంబున సంతసించినను నాదేవి తన్ను భక్షించునని భయపడి, కాళ్లు తడఁబడ, గుండెలవియ, పెదవులెండ, చెవులు ఘూంపిల్ల, జట్టువిడ, నోడలెఱుంగనివానియట్లును, మరలఁ దెలివిఁదెచ్చుకొని యా సన్యాసిపాదంబులపైఁబడి పేరెలుంగున నేడ్చుచు, దీనాలాపంబుల జాలిదోప శరణంబువేడిన నాతండు మందస్మితవదనారవిందుండై “ఓయీ భూసురకులవర్యా! మాదేవి కడుసంతసించి నీకుంబుత్రుని నొక యుపాయంబుఁ దెల్పినది. నిన్నుఁ గరుణించినది నన్నుఁ బదియైదు దినంబులు నీయింటనుండ నిచ్చిన, నీకు దాని నుపదేశింతు” నని సాదరంబుగఁ బలుక నా పుడమివేల్పగు వెంక

టేశ్వరుండు సంతసించి యాతని నుచిత సత్కారంబులఁ గారవించుచుఁ దనయింట నునిచె.

ఆ సన్యాసియుఁ బదునైదు దినంబు లబ్రాహ్మణుని గృహంబుననుండి యతనితోఁ బరిచయముచేసికొని యాతని గుట్టుమట్టంతయుఁ బాగుగా నెఱింగినవాఁడై, వలలలో వేసి యీతనిధనము లాగవచ్చునని యూహించి యాతనికిఁ దనయందు నమ్మకము తోఁపించి మెల్లమెల్లగా దినముకై దారురూప్యంబులచొప్పున నాతనివలన గ్రహించుచు నుండి పదియేనవ దివసంబున సాయంకాలము సుమారేడుగంటలవేళ నా దంపతులతో నిట్లనియె.

“మీరు నన్నిన్నాళ్లు మీగృహంబున నునిచి యుచిత సత్కారంబులు జేసినందులకుఁ గడు సంతసించితి. మీ కుపయోగించుననియు లాభకారియనియు మాదేవి చెప్పినది వినుఁడు. ప్రతిదినము ప్రాతఃకాలమున లేచి స్నానముచేసి ఈయూరి వెంకటేశ్వరుని కోవెలకు వెంటనే నూటయెనిమిది ప్రదక్షిణములుచేయుఁడు. ఇట్లు ఎంత చేసిన నంత మంచిది. గర్భిణితో నున్నప్పుడుమాత్ర మామెను ప్రదక్షిణము చేయించరాదు” అని పలికెను.

ఆమాటలు వినినతోడనే యా దంపతు లిరువురును పులకితగాత్రులై యా సన్యాసిని వేవిధంబులఁ గొనియాడి, తమకార్యము కొనసాగినదిగా నూహించి పుత్రోత్సవమైనట్టులుగనే సంతసించిరి. ఆ సన్యాసియుఁ దత్తదుచితాలాపంబులవారి భక్తిని హెచ్చించి నమ్మించి వారినిమాత్రము ప్రదక్షిణములు మానకుండుఁడని బోధించి పుత్రజన్మమయినవెంటనే వచ్చెదనని చెప్పి సెలవుఁ దీసికొనెను. ఆ దంపతులును నా సన్యాసికి పెక్కు బహుమతులిచ్చి, యెల్లప్పుడుఁ దమపైఁ గ్రీఁగంటి చూపొలయఁ జేయుఁడని ప్రార్థించి, వారి మహత్వంబు శ్లాఘించి పంపించిరి. ఆ సన్యాసియు మెల్లగాఁ జనియెను. కాని మరల వత్తునని మాత్రము వారి నాశపెట్టుటమానఁడయ్యెను.

రెండవ ప్రకరణము.

ఈప్రపంచమునందు నమ్మకముతో సాటియైన దొక్కటిలేదు. దానివలన చరముల నచరములఁగానైనఁ జేయవచ్చును. ఎట్టి యసందర్భపుకార్యమునైన నెఱవేర్పవచ్చును. చిత్తమునందొకకార్య మగునని దృఢమైననమ్మకము గలిగెనా మనుజుఁ డాకార్యమును దప్పక నెఱవేర్చినవాఁడే. నమ్మకము లేకపోయినచో నేకార్యమును గానేరదు. రోగికి తన కౌషధమునిచ్చిన వైద్యుని శక్తిసామర్థ్యములయందు నమ్మక

మున్నచో, వానిరోగము మూఁడువంతులు కుదిరినదే. నమ్మికలేనివాఁడు కొఱమాలిన వాఁడు. వానికి సౌఖ్య మిసుమంతయు నుండదు. పనికెడ తెఱపియుండదు. ఏకార్యము నయినను నమ్మకము లేకుండఁ జేసితిమా, యది పండగుట దుస్తరము.

క. నమ్మకము కార్యలాభము । నెమ్మోయిఁ గలిగించు, జగతి నేనికి లేదీ
నమ్మక మా మనుజునిపని । నమ్ముఁడి కష్టములకిరవు; నరులార గడుఁన్.

ఇట్లు లక్ష్మీదేవమ్మయు, వెంకటేశ్వర్లుఁడును నా సన్యాసిమాటలకుబ్బి, యతని శక్తిసామర్థ్యముల కోడినవారై, యతని పలుకుల దృఢవిశ్వాసముగలవారై, యా దేవుని ధ్యానించుచు, ననుదినమును నరుణోదయమున శీతలోదకస్నానము చేసి, యక్కడకు సుమా. రొకమైలుదూరముననున్న యా వెంకటేశ్వరాలయంబున కతిత్వరితగతినరిగి, యచ్చో నా యోగివరుండు చెప్పినట్లు నూటయెనిమిది ప్రదక్షిణంబులఁ జేయుచు, నంతటితోఁ దనివిసనక, నా దేవుని కన్ని సాష్టాంగంబులఁగూడఁ జేయుచు, నెప్పుడి భగవంతుండు స్వప్నంబున సంతానముఁగూర్చి చెప్పునాయని, తదేకధ్యానముతో రాత్రి పవళించుచు, మునుపటిసౌఖ్యంబులరోసి, తగినంత పాటుపడుచుండిరి.

పాటుపడుట సకలరోగనివారణ కౌషధంబు బలమును వర్ధిల్లఁజేయునది. అది సంతానహీనునికి సంతానంబుఁ గలిగించును. ధనకామునికి ధనమిచ్చును. యశమును గోరువానికి యశమునిచ్చును. విద్యను గోరువానికి విద్యనిచ్చును. పాటుపడనివాని కంటె తక్కువవాఁడును, పాటుపడువానికంటె గొప్పవాఁడును లేడు. మంచికైనయే పాటుపడినయెడల వానికి నరకము లేదు. ఇదియొక గొప్ప వ్రతమువంటిది. ఈ కాయకష్టవ్రతము నానర్చువారి కభీష్టసిద్ధిగలుగును. ఈవ్రతమును వెనుక నెందరో యాచరించి కామ్యసిద్ధినొందిరి. మనమింటివద్దచేయు నోములును వ్రతములును వ్రతములుగావు. ఈ యొక్కటియే యుత్తమమగు వ్రతము. ఇది ఇహపరముల రెంటి యందుఁగూడఁ బనికివచ్చును. “వ్రతానాముత్తమంవ్రతం” అని దీనినిఁ బిలువనగు. ఇప్పుడా సన్యాసి చెప్పినచొప్పున వీడాచరించుచున్నది కాయకష్టవ్రతము. దానికిని తంతుగలదు. ఉదయమున నాలేచి కాలోచితకృత్యంబుల నిర్వర్తించి కొంతసేపు కసరతు చేయవలెను. ఆవెనుక చెమ్మటయూరినదాఁక నొకచో నాగి, యావెనుక నింక సూర్యోదయము గాకపూర్వమే శుభ్రశీతల జలంబులఁ జక్కఁగా నొడలెఱ్ఱపడునట్లు తోముకొని, స్నానమాచరింపవలెను. ఆవెనుక భగవదారాధనము గావించి, మడుగు పుట్టంబులఁ గట్టికొని, కొంతసేపుండి, యావెనుక భోజనము చేయవలెను. భోజనము సేయునెడ వంకాయ, తోటకూర మొదలగు ననారోగ్యవస్తువులపై వ్రేలువేయరాదు. ఎల్లప్పుడును చిరుతిండి పనికిరాదు. పగలు నిద్రపోఁగూడదు. యథాకాలమునందే

భోజనము సేయవలెను భోజనమెక్కువగాఁగాని, విశేషము తక్కువగాని సేయరాదు. రాత్రులయందు విశేషము మేలుకోరాదు. వేళపట్టున నిద్రపోవలెను. చెడుసాంగత్యము, త్రాగుడు, మొదలగునవి పనికిరావు. దేశక్షేమము నెల్లప్పుడు గోరుచుండవలెను. ఇంక నిట్టి నియమము లనేకములీవ్రతమునకున్నవి. ఈ వ్రతాచరణము మొట్టమొదట లక్ష్మీదేవమ్మ కతికష్టముగానుండెను. ఎన్నడును చలినీళ్ళనెఱుఁగని యీమె, యుదయముననే చలినీళ్ళస్నానమాచరింపవలసివచ్చెను. ఎన్నఁడును నడుగుదీసి యడుగుపెట్టని యీయబల దినదినమును గొంతదూరము నడిచి ప్రదక్షిణములు చేసి, గుంజీలుతీసి, యెక్కుడలేని ప్రయాసమును పడవలసివచ్చెను. ఎల్లప్పుడును చిఱుతిండ్లుతిను నీమెకు నిష్ఠ జరుపవలసివచ్చుటచే, నా మెతుకులే చిఱుతిండ్లాయెను. ఇట్లు నానాకష్టముల పడిపడి, యెల్లప్పుడు భగవత్సేవానిష్ఠయుఁగలిగి, యీ లలనామణి సగమై, చూచు వారల కానవాలుపట్ట నశక్యముగానుండు స్థితిలోనిప్పుడుండెను. ఇఁక నీమె భర్తమాట చెప్ప నక్కరయే లేదు. ఆయన మొదలే సన్ననివాఁడు. దానికిఁ దోడు యీపాటు గూడఁ గలుగుట మఱింత సన్నమై యుప్పన నెగరఁగొట్టుకొనిపోవు వానివలెనుండెను. చూచితిరా? ఈ కాయకష్ట వ్రతమాహాత్మ్యము. వాతశరీరముల నా రెంటిని నీవ్రతమే బాగుచేసినది. ఉదయముననలేచి పడినపాటువలన లోని కల్మషములన్నియుఁ జెమ్మట రూపంబున బయటికివచ్చుచుండుటచేత, నంతకంతకులోని యపరిశుద్ధతలు రూపుమాసె. అన్నమునందు హితంబును, తోడనె యది వంటబట్టుటయు, వారిదేహమునకు మంచి మేలును కలుగఁజేసెను. వారియొడళ్లు వజ్రసమానములయ్యెను. వారి ముఖముల కాంతిహెచ్చి, వారిబలంబులు దినదినప్రవర్ధమానములయ్యె. వారిదేహంబులు పరిశుద్ధంబులయ్యె వారి మనంబులు భగవదారాధనా పరతంజెందె. వారలు పూర్వప్రచండంబులఁబాసి క్రొత్తమనుష్యులైరి. ఈవిధంబున వారలు వరుసదప్పక పాటుపడుటచేతను, వారి పాటునకు ఫలంబెనుట గోచరమగుచుంటను, వారు సన్యాసివచనంబును మదిం దలపోసి, మఱింత శ్రద్ధతో నాప్రదక్షిణాదుల నొనర్చుచుండిరి. వీరిదియంతయు నా వెంకటేశ్వర మాహాత్మ్యంబని యెన్నిరిగాని, నిజమగు కారణంబు రవ్వంతయైన నెఱుంగరైరి. ఇట్లు తొమ్మిదిమాసంబులు ప్రదక్షిణంబు లొనరింప, నంత నాతనిపత్ని గర్భంబుఁ దాల్చెను. అప్పుడా దంపతులిరువురు నొందిన సంతోషమునకు మితిలేదు. దానిని వర్ణింపఁ దరముగాదు. అట్లు గర్భవతియైన యీలలనాశిరోమణికి తోడనె వేవిళ్లు పొడమె. పెక్కుదినములవెనుకనే నీళ్లువదలుకొనిన చిఱుతిండ్లపై మరల మనసుపుట్టె. దినదినమునుచేయు ప్రదక్షిణాదులను మానినవెనుక నామె లేచి కూర్చుండుట మిగుల కష్టమయినపనిగాఁ గానుపించెను. భగవంతునియందుఁ గుదురుకొనియున్న యామె

మనస్సు, తన కే సంతానము గలుగునాయని యాలోచించుటయందు చొచ్చెను ముఖము వెల్లబాఱెను. ఒడలు చిక్కెను. ఓకిలింతలు హెచ్చెను. ఇట్లు గర్భవతియైన యామెకు గర్భములోని బిడ్డను చూచుట కధికోల్లాసము గలిగియుంట గడియ నొక యుగముగాఁ జూచుచు నామె దీర్ఘనిశలను, నంతకంటె దీర్ఘములగు పవళ్ళను దూషించని నిమిషము లేదు. ఇట్లు నవమాసంబులు నిండినవెనుక నొక్కనాఁడా సాక్షాల్లక్ష్మియగు లక్ష్మిదేవమ్మ తనగర్భములోని యర్భకునికిఁ దనకుఁ గడు వేదనము చేసిన వైరమును దూఱుచు "ఓకిరాతా, నీవేమో నాకు మేలు సేతువని నిన్నారాధించి కాళ్ళుపడ, చలిలో వడవడ వణకుచు నేఁజేసిన ప్రదక్షిణముల కింతయేని దయలేక, పైగ నన్నిట్లు వ్యర్థవ్యాకులితం జేసెదవా? నీవు దైవమవా? కా. 'రాజీవాక్షులనేచు పాతకి' వని నిన్ననంజెల్లదో' యని దేవదూషణ మొనర్చుచుండ నంత నామెకు నొప్పులువచ్చి సుఖముగా శుభలగ్నంబున "యత్నతనయేందు జయంత వసంతకంతులం జక్కదనంబునం గెలువఁజాలిన" యొక కుమారుంగనియె. ఆబాలుండు కలిగినతోడనే తమకుఁ గలిగిన సంతోషము బయల్పడ నా వెంకటేశ్వరుం డుబ్బున గంతులువైచుచు నొక ప్రసిద్ధుఁడగు సిద్ధాంతిం బిలిపించి బాలునికి జాతకము వ్రాయించి, సమయోచిత కృత్యంబుల నిర్వర్తించి, బంధుబృందము రావించి, దశదినంబులు గడచినవెనుక నాబాలునికిఁ ద్రివిక్రముండని నామకరణము సేయించెను.

ఇట్లు తనయోదయమగుటయు, నా వెంకటేశ్వరుండు మరల వెంకటేశ్వరు నుద్దేశించి, యాతని దివ్యమాహాత్మ్యంబునకుఁ గడు వెఱఁగుపడి, మునుపటికంటె నెక్కుడు భక్తితో సంతానాశపాశాబద్ధుఁడై, యాదేవునికిఁ బ్రదక్షిణములు చేయుచుండెను. ఈ తనయోదయమయినతరువాత వెనుకటిసన్యాసి యొకటి రెండుసారు లరుదెంచి, సత్కరింపఁబడి, విశేషము బహుమతులందియే చనెను.

పిమ్మట నాలక్ష్మిదేవమ్మయు భగవదనుగ్రహమువలన నొకకూఁతు సీతమ్మయను దానిని, నొకసుతు రామారావునుగనెను. త్రివిక్రమునికంటె సీతమ్మ మూఁడేండ్లు చిన్న. ఆమెకంటె రామారావు మూఁడేండ్లు చిన్న. త్రివిక్రమునికిఁ బంచవర్షములు రాఁగానే వెంకటేశ్వరుఁడు నా గారాబపు ముద్దుపట్టికి విశేష వైభవముతోఁ జౌలోపనయ నాదులఁ జేయించి, యక్షరాభ్యాసము చేసెను. బిడ్డలకై పాట్లు పెక్కులుపడి పడియున్నవాఁడు గాన, నాయనకీ యుత్సవములు జరిగించుటయందు విశేషము గొప్ప చూపించుట యావశ్యకమని తోఁచినందున, కర్చునకు వెనుకతీయలేదు. త్రివిక్రముఁడును బుద్ధిగలిగి చదువుచు మూఁడేండ్లలో రఘువంశమును, కుమారసంభవమును, నమరమున రెండు కాండములును చదివెను. అంతటితో వెంకటేశ్వరుఁడు తన కుమారుని సంపూర్ణ

పాండిత్య గరిమఁగలవానిగా నెంచి, ఇక వానికిఁ జదువు చెప్పించు టనవశ్యకమనితలంచి వానికి వైదికవృత్తి నేర్పఁ బ్రయత్నించెను, కాని యింకను విశేషము విద్య నభ్యసించి ఖ్యాతిగాంచ నెంచిన యా త్రివిక్రముఁడు ఆ పలుకుల కంగీకరింపలేదు.

వెంక— చిన్ననాటినుంచి పెంచి పెద్దవానినిజేసిన నన్ను నీవప్పుడె యెదిరించుటకు ప్రయత్నించుచున్నావా? తొందరపడకు. ఇంకనునుంచు పెండ్లి మొదలయినవి కావలసియున్నవి. అవి యగువరకు కొంచెమోపికపట్టు, వైదికము నేర్చుకొనక, పెద్దల మర్యాదపాడుచేసి, నీవెందుకు గాడిదలుగాయనా?

త్రివిక్ర—నాయనగారూ! కోపము పడకండి. నాకింకను కాలము ముదరలేదు. ఇప్పుడే పంచకావ్యాలు, నాటకాలంకారాలు, చదివితే తరువాత వైదికం నేర్చుకోవచ్చును. ఇంతలోకే మనం తొందరపడరాదు. ముందుగుండా అర్థం తెలియకుండా వైదికపుమంత్రాలు యేకరువుపెడితే యేమిలాభం. వైదికంలో ప్రవేశించినవెనుక నాకు పంచకావ్యాలు చదవడం పడదు. ఆకారణంచేత మంత్రాలను ఊరికే రోకలిపాటగా పాడడమేగాని అర్థంరాదు. అర్థంరానిబ్రతుకు నిరర్థకం.

వెంక— (కోపముతో) ఏమిటేమిటీ! ఇప్పుడు కూసినకూతలు మళ్ళాకుయ్యి. గుంటవెధవవు వ్రేలెడున్నావో లేవో నాకు వాసిన్నాలెట్టబోతున్నావూ? చాలు. ఇక సంపూర్ణ ప్రయోజకుఁడ వయినావు. ఇక రెణ్ణాళ్లు చదివితే ఇక మరీ పెచ్చుమీటిపోతావు. 'చదువు చదువవేల సన్న్యాసిగానేల' అని శాస్త్రకారకుఁ డూరికే అన్నాడూ? చవట పెద్దమ్మవు బయలుదేరినావు.

త్రివి— (శాంతముతో) నాయనగారూ! కోపముపడకండి. తమకోపానికి నేనెంతవాణ్ని? దయచేసి నామాటవినండి. నేను చెప్పినదానిలో నేమైనను తప్పున్నట్టయితే నాకు తప్పుచూపవలెను కాని కోపంపడితే యేమిలాభం.

వెంక—తప్పుచూపవలెనుకాదూ! ఇలారా చూపుతాను (అని యొకటివేసెను) ఇక చూడు.

అని యొక పెద్ద మొద్దుకట్టెతో కొట్టఁబోవుచుండఁగా లోపలనుండి సీతమ్మ ప్రవేశించి,

సీత— నాన్నా! వీరభద్రం అన్నయ్య వచ్చాడు అత్త మనిషిని పంపింది.

వెంక—(కోపముమాని)ఇకలోపలికిపో. ఏడీ అన్నయ్యా, సీతమ్మా ఆమనిషినిరమ్మను.

సీత— అలాగే (అని పోవుచున్నది)

వెంక— నాకు సమయానికి వీళ్లువచ్చారు. లేకపోతే యీపాటి వీడికి బుద్ధి చెప్పి యెన్నటికి నామాట మీరకుండా చేతును.

మాలతీరాఘవీయము.

మొదటి ప్రకరణము.

పూర్వము దక్షిణ హిందూస్థానమందలి రాజ్యములలో విశాలమై ప్రసిద్ధమై యొప్పునది చోళమండలము. దీనికి రాజధాని కాంచీపురము. ఈపట్టణము శివకంచి విష్ణుకంచి యని రెండుభాగములుగా నుండును ఆ రెండుభాగములకు నడుమ చోళ రాజులు నివసించెడి కోటగలదు. ఆకోటయొక్క సింహద్వారము మొదలుకొని పూర్వ పశ్చిమములకు విశాలమైన యొక రాజవీధిగలదు. ఆవీధియొక్క యుత్తరశ్రేణియందలి మొదటియిల్లు వీరనమంత్రి గారిది ఈతఁడు మిగుల విద్వాంసుఁడును లౌకికకార్య ప్రవీణుఁడునగు నియోగిబ్రాహ్మణుఁడు. చోళరాజుగారికి రెండవమంత్రి. ఉత్తరశ్రేణి యందలి మొదటియిల్లు రామరాజుగారిది ఈతఁడు రాజపుత్రవంశములలోఁ బ్రసిద్ధ మగు నాంధ్రవంశమునఁ బుట్టినవాఁడు. అల్లామష్ అను ఢిల్లీచక్రవర్తి మాళవరాజ్య మును జయించినప్పుడీతనితండ్రి మహమ్మదీయులు చేయు నిడుమలఁ దప్పించుకొనుటకై యుజ్జయని విడిచి తన భార్యతోడను సేవకులతోడను బయలుదేరి దక్షిణదేశమునకు వచ్చి కాంచీపురంబునం గాపురంబుండి చోళరాజుగారి నాశ్రయించుకొనెను గొప్ప వంశములోనివాఁడగుటచే నా రాజుగారును దగిన గౌరవముతోనే యాదరించిరి. మరి కొంతకాలమున కాయన గర్భవాసమున నీ రామరాజుగారు జనించి క్రమక్రమ ముగా సకలవిద్యలు నేర్చి యా రాజ్యమునం దొక గొప్ప యుద్యోగము సంపాదించి నానాఁటఁ దన తెలివితేటలచే రాజును మెప్పించి తుదకుఁ బ్రధానమంత్రి యయ్యెను. ఈతనికిం గొంతకాలమువరకు సంతతి లేక లేక యొక్క కుమారుఁడు గలిగెను. ఆచిన్న వానిపేరు రాఘవరాజు. ఈతఁడు మిగులస్ఫురద్రూపియై శుక్లపక్ష చంద్రునివలె దినదిన ప్రవర్ధమానుఁడగుచుఁ దల్లిదండ్రులకును, అదివరకు సంతానములేని యా పుడమిఱేనికిని, రామరాజుగారి పరమమిత్రుఁడగు వీరనమంత్రికిని ముద్దులుగురియుచు నపరిమితానందముం గలిగించుచుండెను. చోళరాజుగారీచిన్నవానియందు మిక్కిలి ప్రేమగలవారై తన కుమారునివలె గారవించుచు సకలవిద్యలు నేర్పించుచుండిరి. సాధారణముగా లోకములోని చిన్నపిల్లలు తమకొకవస్తువు కావలెనని కోర్కి యున్నప్పుడు తమ తల్లిదండ్రులవద్ద జేరి యేడ్చియో యల్లరిజేసియో సాధింతురు. ఈ రాఘవుఁ డట్లుకాఁడు. తన కేమి కావలసియున్నను ముందు రాజుగారినే యల్లరి

పెట్టుట కారంభించును. రాజును అట్లు మన్నించును. ఇంత యననేల? రాజు మరి కొంతకాలమునకుఁ దనకొక కుమారుఁడు గలుగకపోయినచోఁ దన రాజ్యము నీచిన్న, వాని కీయవలసినవాఁడే.

ప్రధానియు వీరనమంత్రియు సమానములైన సామర్థ్యము, విద్య, వివేకము, బలము, పరాక్రమమును గలవారై యెప్పుడు నెడతెగని యన్యోన్య మైత్రిగలిగి ప్రవర్తించుచుందురు అది యట్టిదేకదా. భగవంతుఁ డెట్టివానికట్టి జట్టుగట్టఁజెట్టుచుండును. ఐనను, ఈశ్వరసృష్టిలో సమానగుణవంతులైన యిద్దరు మనుష్యులుండుట దుర్లభము ఈమంత్రు లిద్దరికిని గుణములయందలి తారతమ్యము కొంచెముండకపోలేదు లౌకికాధికారముమాత్రము గల ప్రధానమంత్రి యనేక వైదికగ్రంథములును జదివి యుక్తాయుక్త విచక్షణత గలిగియున్నవాఁడేయైనను గొన్ని కొన్ని సమయముల యందుఁ దమ గురువులకు లోఁబడియుండుటచేఁ దన మనస్సాక్షికిఁ బ్రతికూలముగా విధిలేక నడచుకొనుచుండును. రెండవమంత్రియన్ననో, గురువులు తనకియ్యనివైదికాధికారమును తానే బలవంతముగా వహించి, తత్తద్గ్రంథములను, పూర్వాచారములను జక్కఁగా బరిశీలించి, యా యాచారకారణములను విచారించి, యుక్తాయుక్తములను నిష్పాక్షికబుద్ధితో యోచించి, స్వలాభైకాసక్తులచేతను, తాత్కాలిక సుఖైకాసక్తుల చేతను నవీన కల్పితములైన యేర్పాటులను నాచారములను నిరాకరించి, మనస్సాక్షి చెప్పినదానినే భగవదాజ్ఞగా నంగీకరించి, గురువులు పెట్టిన తన మనసుకు రాని కట్టుబాట్లు నల్లంఘించి ప్రవర్తించుచు, ననేకులకుఁ గంఠశోష గల్గించుచుండెను పూర్వకాలమునందును మతాచార సంస్కరణముం జేయుట కప్పుడప్పుడు వీరన మంత్రి వంటివారు కొందరు ప్రయత్నింపకపోలేదు. అదియెల్లను దేశాభివృద్ధికంటె స్వలాభాభివృద్ధియే ముఖ్యముగాఁ జూచుకొనెడు పరమ ఛాందసుల యడ్డంకులచేతనను, వారి యాజ్ఞలేనిది క్రొత్తగా స్వభార్యాసంగమము చేయుటకైనను తుదకు శత్రు రాజులు తన కోటను ముట్టడించి నప్పుడు సైతము వారితో యుద్ధమారంభించుట కైనను అధికారములేని రాజులు నిరాకరించుటచేతనను, నిరర్థకమగుచువచ్చెను. ముఖ్యముగా బ్రాహ్మణులుచేయు వివాహములవిషయమై ఈ వీరనమంత్రికిని రాజపురో హితునికిని తరుచుగా వాదము జరుగుచుండును. గ్రంథబాహుళ్య భీతిచేత నావాదము లిచ్చట వివరింపఁబడలేదు. ఒకనాఁడురాత్రి జరిగినవాదముమాత్ర మీకథతో సందర్భించిన దగుటచే రెండవప్రకరణమునందు సంగ్రహముగా వివరింపఁబడును. రాజ పురోహితునిపేరు నారాయణ సోమయాజులు. ఈతనికి యజ్ఞముచేయవలయునని యొక కోర్కి యున్నదో లేదోకాని యజ్ఞముపేరుపెట్టి యేటేట రాజుగారి యొద్దను

దక్షిణ సామంతులయొద్దను విస్తారద్రవ్యము నాకర్షించుచుండును. అంతకష్టపడి యార్జించిన యావిత్తమంతయు నైదారుదినములలో వ్యయముఁ జేయవలసివచ్చును గదాయని యజ్ఞమును మఱుచటి సంవత్సరమునకై నిలుపుచేయుచుండును. ఘనాపాఠి యను పట్టమును బొందుటకై మాత్రము వేదమును ఘనాంతముగా వల్లెవేసెను. అందలి యొక్కపదమునకైన నర్థముచేయ లేకపోయినను ధర్మశాస్త్రమునందలి మంగళశ్లోకములనైనఁ జదువకున్నను జ్యోతిషమునందలి ముహూర్తజాతక భాగములుమాత్రము గట్టిగా వల్లించి అది యాధారము జేసికొని విప్రాచారములను విధించెడి పెద్ద యయ్యెను.

రెండవ ప్రకరణము.

మంత్రులిద్దరకును రాత్రులయందు మారువేషములు ధరించి తమ పట్టణమందును, ఒక్కొక్కప్పుడు నాలుగైదురోజులవరకుఁ దమ రాజ్యమునందును, దిరుగుచు నక్కడక్కడ జరిగెడు నక్రమములను గనిపెట్టి, నేర్పుతో నివారింపఁజేయుచుండు వాడుక గలదు. ఒకనాటిరాత్రి వీ రిరువురును నిరుపేదలగు బ్రాహ్మణవేషములను ధరించి యా పట్టణమునం దిమ్మరుచు „ నేడొక్క విశేషమును గానము" అని చెప్పుకొనుచు వచ్చివచ్చి యొకబ్రాహ్మణునియింటఁ గొంచెము సందడియుండుటజూచి వారి వీధి యరుగుమీదను గూర్చుండి గవాక్షములదారిని గొంచెము లోపలికి తొంగిచూచిరి ఆయింటియందు నలువదియైదు సంవత్సరములు వయస్సుగల యొక పురుషుఁడును, ఏబది సంవత్సరములు వయస్సుగల యొక స్త్రీయును, ఏమో కార్యాలోచనఁ జేయుచున్నట్లు కనిపెట్టి, వారనుకొను వాక్యములు వినుచుండిరి. అప్పుడు వారికిట్టి సంభాషణ జరుగుచుండెను.

స్త్రీ— తమ్ముడు! నామాటువిను. పదేండ్లపిల్ల, దానికంటె కొంచెము శీఘ్రకాలములో నెదిగివచ్చును. దీనినే పెండ్లియాడు.

పురుషుఁడు—అక్కా! నీకు తెలియదు. నీవు చెప్పినవాళ్ళ కేమియున్నదమ్మా? పేదముండకొడుకులు. ఏమి వరదక్షిణయివ్వగలరు? ఇంతకు నాకు నలువదియేండ్లు దాటినవి. అయిదపపది సగమైపోయినది. ఎప్పుడు ఎదిగివస్తే నాకేమి? నాకామసుఖమంత అక్కరలేదు. ఇదిగో యజ్ఞము చేయవలసియున్నదికదా అనిన్ని రాజదర్శనమునకు నిరాక్షేపణగా బోవచ్చునుగదా అనిన్ని వివాహమునకు మళ్లి సిద్ధపడ్డాను. ఈ వెంకటశాస్త్రి నిండా భాగ్యవంతుఁడు. రాజసమ్ముఖమునప్రవేశించుటకైనాదయ

సంపాదించవలసినవాఁడు. గనుక వరదక్షిణ విశేషముగా ఇచ్చును. పిల్ల నాలుగేండ్ల దైతేనేమి? ప్రస్తుతలాభ మేల విడువవలెను. శీఘ్రారకుండుము.

స్త్రీ— తమ్ముఁడు! నీవన్ని యిలాగంటె యాలోచనలే. నీసంబంధం ఏలా గున్నదో నీకూతురి సంబంధం ఆలాగేయున్నది నారాయణ. నారాయణ. నాలుగేండ్ల పెండ్లికూతురు నీకేమిటి? ఐదేండ్లకూతురికి యేబదేండ్ల పెండ్లికొడుకేమిటి? అయ్యో నా యెమికెలా! నా యెమికెలా!

పు— (కొంచెము కోపముతో) నీకు మూర్ఖమున్నది. మన అమ్మాయి కెంత అలంకారంపెట్ట నిశ్చయించినారో తెలుసునా? అదిగాక మరియొకసంగతియున్నది. వానికి వేలకొలది ఆస్తియున్నది. రెండవదిక్కెవ్వరు లేరు. అది అంతా మన అమ్మాయికి చెందవలసినదేనా? అందువల్ల యెంతలాభం ఉన్నదో బాగా ఆలోచించు.

స్త్రీ—నేనేమిచెప్పినను కొట్టిపుచ్చినట్లు మాటాడుతావు. ఏడేండ్ల నీకొడుక్కి పెండ్లియెందుకు? ఈ మూడుకార్యాలుకూడా నామనసురావు.

పు— ఏడేండ్లు. అయిదేండ్లు. అని యేండ్లు లెక్కపెట్టడమేకాని ప్రస్తుత లాభము నీకేమి తెలియదు. వాడికి వరదక్షణ యేమియిస్తామనుచున్నారో నీకేమైనా తెలుసునా? ఆ కంపైనా యెరుగుదువా? ఈపాటి యూరకుండు. ఇప్పుడు చచ్చిన భార్యకు రుగ్మత ప్రవేశించినదిమొదలు ధనవ్యయమున కారంభమైనది. ఔషధ మిప్పించకపోతినా గోచికట్టనేరని నాగమ్మకూడ ఆక్షేపణకారంభించును. సరి. అది చచ్చినది. దినవారాలకై నేటివరకు హద్దులేని దుడ్డు సెలవైపోయినది. ఇట్టిసమయ ములో భగవంతు డీసంబంధములు కూర్చినాఁడు. మూడు సంబంధములవల్లనుకూడా మనకేలాభిస్తూవున్నది. శుభస్యశీఘ్రం. అని మూడుకార్యాలుకూడా ఒక్కమారే సాధ్యమైనంత శీఘ్రములో చేసివేయవలయును.

అంతట మరి నలుగురు బంధువులు వెనుకటింటినుండివచ్చిప్రవేశింపగా నాయింటి యజమానుఁడు వారి నాగదిప్రక్కనున్న చావడిమీఁదికిఁ దీసికొనిపోయెను. అక్కడ నందరును గూర్చుండిరి. అప్పుడు వీరనమంత్రి ప్రధానికి మెల్లన నిట్లనెను.

వీరనమంత్రి — ఈ యింటియాయన యెవరో తమకు తెలుసునా? మన పురోహితుఁడు. నారాయణ సోమయాజులుగారే.

ప్రధాని— ఓహో! ఆలాగునా! ఏమి సౌభాగ్యమయ్యా! ఈతనికి—

వీ— సౌభాగ్యమునకేమి, ఎంత అక్రమములైన వివాహములకు తలపెట్టెనో చూడుఁడు. మనమిది యెట్లైన తప్పించవలెను.

ప్ర— పోనిండు. మనము గురువులను నిందించరాదు. పోదము రండు.

వీ— అదికాదు. ఇప్పుడొకయుక్తి చేసెదను చూడుడు.

అని యాయనను సమ్మతిపరచి వీధితలుపువద్దకుఁబోయి "అయ్యా! అయ్యా!" అని పిలుచుచు తలుపుతట్టెను "ఎవరువారు" అని లోపలినుండి యొకరడిగిరి. "మేము గోదావరీతీరమునుండి వచ్చిన బ్రాహ్మణులము. రామేశ్వరయాత్రకై పోవుచున్నాము. ఈరాత్రి యిచ్చట పండుకొనుటకు దయచేసి కొంచెము స్థల మిప్పించవలయును మహారాజా" అని వీరనమంత్రి చెప్పెను. నారాయణ సోమయాజులు తలుపుతీయకయే "మీరు భోజనముచేసినారా?" అని యడిగి "చేసినాము" అని ప్రత్యుత్తరము వడసెన తరువాత తలుపుతీసి "అదిగో చావడిమీద నొక చాపపడియున్నది. అక్కడ మీరు పండుకొనవచ్చును" అనెను. మంత్రులిద్దరు నట్లు పండుకొని వారాడుచున్న పెండ్లి మాటలు వినుచుండిరి. రాజగురువునకు భార్య పోయినదను విచారము లేదుగాని ధన వ్యయమైనదను దుఃఖముమాత్రము గట్టిగా పీడించుచుండెను. ఆ నష్టమును మరల పూర్తి చేసికొనవలెనను చింతయే కాని వివాహవిషయమైన యుక్తాయుక్త వివేచన ఆయనకు లేదు. ఇక నా బంధువులకో, ఎన్నిపాట్లు పడియైనను సోమయాజులుగారితో బంధుత్వము చేసి, యాత్మనిమూలముగా నాస్థానమునఁ బ్రవేశించి, ధనమార్జింపవలెనని యే కాని, తమ పిల్లలకేమి కష్టము సంభవించునో యను నంత యాలోచనయు లేదు. కాబట్టియే యీ మహానుభావుల నందరను భగవంతుడొక్కచోటికి జేర్చెను.

వివాహములు నిశ్చయములయ్యెను. సోమయాజికి వరదక్షిణగా [illegible]లును, కుమారునికి వరదక్షిణ రెండువేలును, కొమార్తెకు అలంకారముగా నైదు బంగారును ఇచ్చుటకును, సోమయాజి తనయల్లున కియ్యవలసిన వరదక్షిణయు, కుమారుకును, కోడలికి నియ్యవలసిన యలంకారమును వివాహసమయమందు పేరునకు మాత్రముఁ తరువాత రహస్యముగఁ దానే రాబట్టుకొనునట్లును, తన యల్లుని, వియ్యంకుల శీఘ్రకాలములోనే యాస్థానమునఁ బ్రవేశపెట్టుటకును, ఏర్పాట్లు జరిగెను. ఇం వలనఁ దమతమ మనోరథములు ఫలించినవని యందరును సంతోషించిరి. అట్టి సమ మున వీరనమంత్రి లేచి కూర్చుండి సోమయాజిని బిలిచి బ్రాహ్మణులలో సామాన ముగా వివాహవిషయమైన యక్రమములవలన, అనగా ౧ అతిబాల్యవివాహ ౨ స్త్రీలకు విద్యనేర్పించకపోవుట, ౩ ఈడుగాని వివాహములు (భార్యకం యైదారుమాసములుగాని యిరువది ముప్పది సంవత్సరములుగాని పెద్దవా నుండుట), ౪ పుత్రునికి ఏడేండ్లు కాకమునుపే విద్యాభ్యాసమునకు మాలుగ మునకై ప్రయాసపడుట, ౫ పెండ్లియందు ప్రస్తుతమే తీరుననో తమకు విశేష మైనఁ జాలునని యూహించుట, ౬ వివాహములందపరిమిత వ్యయములు ని

జేయుట మొదలైనవానివలన దేశము మిక్కిలి క్షీణదశకు వచ్చుచున్నదనియు, వధూవరుల విద్యాబుద్ధులును అన్యోన్యానురాగమును మాత్రమైనను ముఖ్యముగా విచారింపక పెండ్లిచేయరాదనియు, ఈ మొదలైన విషయములను బహువిస్తారము తేటగా నుపన్యసించెను. కాని యా ముంగోపులైన పరమ ఛాందసులు క్రమముగా నుపన్యాసమును ముగియనీయక, నడుమనడుమ పెద్దకేకలువేయుచు, కసరికొట్టుచు, వెక్కిలు విక్కిలు వెట్టుచు, తుదకు "ఈ వదరుపోతుకు కొంచెము దేహశుద్ధి చేయవలయును" అని యొండొరులతో గుసగుసలకారంభించిరి. నూరు కాకులలో నొకకోకిల యేమిచేయగలదు! ఐనను వీరనమంత్రి "ఈ తిండిపోతులందరు నాకొక్కచేతిలోనికి లేరు" అని యెంచి ధైర్యమవలంబించి తన చేయు ప్రసంగవశమున "ఈ వివాహములకంటె వితంతు వివాహములైనను పరమయోగ్యములు" అని యందుకుదగిన శాస్త్రవిచారము చేయుట కారంభించెను. అంతటితో నక్కడివారు తమకోపములను భరింపజాలక "ఛీ! కులభ్రష్టా! నీవెక్కడి బ్రాహ్మణుఁడవురా" అని కొందరును, "నీకు తీర్థయాత్ర లేలరా ద్రోహి!" అని మఱికొందరును, "రేపీ ఛండాలునికి అన్నము పుట్టకుండ చేయవలెను" అని యింక కొందరును, అరచుచు మంత్రులమీదఁబడి కొట్టుటకై పట్టుకొనఁబోయిరి. అప్పుడు మంత్రు లిద్దరును నేరుపుతో తొలగించుకొని బయటికి వచ్చిరి. వచ్చుచున్నప్పుడు వీరనమంత్రి "భార్య చచ్చి పండ్రెండు రోజులు నిండ కాలేదు. ఆ దుఃఖము చూచైన లేక తల్లి లేనిపిల్లలగతియైన విచారింపక శుభకార్యము నుపెట్టి యిట్టి క్రూరకృత్యముల కొడిగట్టినట్టి నీయట్టి కట్టడియింట నిలుచుటయే ..." అని సూత్రము చెప్పి మరివచ్చెను. తరువాత వీరనమంత్రి యీ వివాహములు జరుగకుండునట్లు చేతనైనంత ప్రయత్నము చేసెనుగాని ప్రధానియు రాజుగారును బ్రాహ్మణులకు భయపడి యూరక తటస్థులై యుండుటచే నాతని ప్రయత్నమంతయు నిష్ఫలమయ్యెను. కొన్నిరోజులలోనే వివాహములు జరిగెను.

మూఁడవ ప్రకరణము.

మరి కొంతకాలమునకుఁ బ్రధానమంత్రి తన కుమారునికి యుక్తవయస్సువచ్చిన రాజులకుఁ గావలసిన సకల విద్యలయందును సామర్థ్యము కలిగినదనియు గినకన్యను వెదకి వివాహము చేసి తన మంత్రిపదమాతనికిచ్చి తాను స్వేచ్ఛగా యందుఁ దన తక్కిన జీవితకాలమును గడపవలెననియు యోచనచేసెను.

మనలో గురువుయొక్క వంశమునందుఁ బుట్టినవాఁడు నిరక్షరకుక్షియైనను

ఎట్లు గురుపదమున కర్హుఁడై పూజ్యుఁడగుచున్నాఁడో అట్లే పూర్వపురాజులకాలమందు రాజకీయోద్యోగస్థుల తదనంతరము వారిపుత్రులు ఎట్టివారైన నర్హులగుచుందురు. అట్లు ప్రధాని తన యభిప్రాయమును చోళరాజుగారి కెఱిఁగించెను. అందుకు రాజుగారును సమ్మతించి వీరనమంత్రితో నిట్లనిరి. "పంతులు! మన రాఘవుని వివాహప్రభారమంతయు నీమీఁద వేసితిమి. అందుకుఁ దగినవాఁడవు నీవే. ఎట్టికన్యను వెదకి తెచ్చెదవో నీయిష్టము" అని చెప్పగానే వీరనామాత్యుఁడు "చిత్తము" అని వెంటనే చిత్రకారులను రావించి, రాఘవుని రూపమునకు లేశమైన భేదము లేకుండునట్లు కొన్ని పటములు వ్రాయించి, బ్రాహ్మణులను గొందరిని బిలిపించి, వారికందఱ కన్నిపటములిప్పించి వారితో నిట్లనియె "బ్రాహ్మణులారా! మీరందరు నన్నిదేశములకుఁ బోయి, తగిన రాజగృహములందు విచారించి, మన రాఘవరాజుగారికిఁ దగిన కన్యను జూచి, వారి కులగోత్రాములరసి, యా కన్యకయొక్క పటము నొకటిని సంపాదించి, యామె విద్యాబుద్ధుల విషయమైన సంగతులను సంపూర్ణముగాఁ దెలిసికొనిరండు. అట్లు తగిన సంబంధము మాటలాడివచ్చిన వారికి గొప్ప బహుమాన మీయఁబడును. మీకు దోవబత్తెములకై ప్రస్తుత మీద్రవ్యమును బుచ్చుకొనుఁడు" అని కొంత ధనమిచ్చి పంచెను. వారందరు నట్లుపోయి యొక్కొక్కఁడుగా మరి కొంతకాలమునకుఁ దిరిగివచ్చి తాము మాటలాడిన సంబంధము విషయమై చెప్పుచు, కన్యకయొక్క రూపమును పటమునందుఁ జూపుచువచ్చిరి. రాఘవరాజు ప్రతికన్యకయందు నేదో యొక లోపము నెంచి యది యక్కఱలేదని చెప్పుచుండును.

రాఘవరాజును సోమయాజులుగారి కుమారుఁడు వాసుదేవుఁడు నించుమించుగా నొక్క యీడువారే. రాఘవరాజున కింకను బెండ్లిమాటలే నిశ్చయపడలేదు. వాసుదేవుని కదివరకే భార్య యెదిగివచ్చెను. గర్భవతియు నయ్యెను. ఈవిషయమై వాసుదేవుఁడు కొంచెము గర్వపడుచువచ్చెను గాని పాపము! మరి కొద్ది కాలములోనే ఆగర్వమంతయు పరితాపముగా మారెను. అందుకు హేతువులు గృహచ్ఛిద్రములే కాని మఱియొకటి కాదు. సోమయాజులుగారి ద్వితీయ కళత్రమును కాపురమునకు వచ్చెను. ఆమె పేరు మీనాక్షి. కోడలిపేరు మహాలక్ష్మి. కూతులు అమ్మాయి యనియే పేరు. ఈమె మాత్రము అత్తవారింటికి పోవుటకుఁ దగిననోము నోచినది కాదు. ఆమె భర్తకు క్షయరోగముండుట తండ్రి యెఱిఁగియుండియు "ఎందరు రోగులయినను చిరకాలమున్న వారు కారు? అశ్వత్థామకు భారతయుద్ధమందు శరీరమంతయు జల్లెడతూట్లవలె తూట్లుపడినను ఆయువు పూర్ణముగా నుండుటచే నిదివరకును సజీవుఁడై యుండలేదా? ఎందరు నిరోగులైనను మంచి వయఃకాలమందే

గతించలేదు? విధికృతమెట్లో అట్లు జరుగక తప్పదు." అను వేదాంతభావముచేతను, "కానిమ్ము మరియొకటి నైపోయినను అల్లుండు భాగ్యవంతుండు అతనికివేరు దిక్కులేదు. ఆ దనమంతయు మనదేయగును." అని మరియొక యుద్దేశముతోడను గార్యము చేసెను. పాపము! ఆయన రెండవ యుద్దేశమే ఫలించినది. సోమయాజులు గారి విధవ తోబుట్టువుకు జబ్బుచేసి మంచము పట్టినప్పుడామెకు సంరక్ష నడుపుటలో మీనాక్షియు, అమ్మాయియు మహాలక్ష్మియు కలహమున కుపక్రమించిరి. ముగ్గురును సమానములైన మూర్ఖత్వము, దురభిమానము, క్రోధము, గర్వమును గలవారు. ముగ్గురికిని విద్యాగంధమేలేదు, వివేకము సున్న. శాంతత బండికల్లు. కోడలు గర్భవతి యగుటచే విశేష శ్రమపడి యింటిపనులు చేయుటయందు సమర్థు రాలు కాకయుండెను. తక్కిన యిద్దరును ఓర్వలేమిచే నామెకు పనులు వంతుపెట్టు చుండురు. పగలు పడినబాములెల్ల రాత్రి కోడలు తన భర్తతోం జెప్పకొనుచుండును. ఆయన మరునాడుదయమున సవతి తల్లిని తోబుట్టువును తిట్టుచుండును వారు మరల తిట్టుటకు రెండేసిమూడేసి తిట్లు ఏకరువు పెట్టుచుందురు ఇదియంతయు జూచి ముసలాయన వణకుచులేచి యొకకఱ్ఱ చేతబట్టి యందఱిని గొట్టవచ్చుచుండును. ఒకరు తిరుగంబడినచో మరలం జతికిలబడుచుండును. ఏకారణముచేతనో కూతురును సవతి తల్లియుమాత్ర మన్యోన్యమైత్రిగా నుందురు కాని తక్కిన ఆయింటనుండెడు వారందరును పరస్పర శత్రువులైరి. వాసుదేవుండు తన భార్యమాటలు విని యింట నున్నవారిని గొట్టుచుండునని సోమయాజులుగారికి కోపము. తండ్రి తనభార్యను వారింపడని వాసుదేవునికి కోపము. ఇట్లు తండ్రి కొడుకుల విరోధము దినదిన ప్రవర్ధమానమయ్యెను. సోమయాజులుగారికిని భార్యకును విరోధము సహజమే యయ్యెను. మీనాక్షి మిక్కిలి గయ్యాళి యగుటచే నామెయం దింటివారికేకాక ఆ వీధివారి కందరికి ననిష్టమే. కూతురెప్పుడు నామెపక్షముగనే యుండుటచే నీమెయందు నందరికిని ఆతని భార్యకును సైతము విరోధముండకపోలేదు. మహాలక్ష్మి తనభర్త రాజగృహము నందు సంపాదించి తెచ్చినది వేరుగాం దనచేతి కీయడనియును, "ఇంటియిందలి పోరు పడలేను. వేరుందము" అని యెంత బోధించినను వినడనియును కోపగించుకొని భర్తతో కలహించుచుండును భార్యచెప్పిన యుపాయము వాసుదేవునకు సమ్మతమే కాని వేరున్నచో తండ్రి యొక్కదమ్మిడీనైన నియ్యడనియు, కుటుంబమును పోషించుటకు స్వార్జనయే యాధారమనియు, నట్టి యార్జనకుం దగినంత శక్తి తనయందు లేదనియు భయపడి యూరకొనుచుండును. సాధారణముగా యుద్ధములయందు వేనవేలుకూడినను, అందరును రెండుకక్షలుగ నేర్పడి యుద్ధముచేయుదురుగదా.

బహుపరీక్షలఁ దేరి ప్రజ్ఞాఢ్యులగు మీకు రవ్వంతయేని ధైర్యంబులేదు
మితిలేని తమ చెడ్డగతినెల్లఁ దగ విన్నవింపఁగ రయితుకు విద్యలేదు
తెలుఁగు తెలియంగ దొరలకుఁ దెలివిలేదు। దీనదశఁ బాపఁగలయట్టి దిక్కులేదు
కటకటా యెట్టులున్నదో కాపులదశ। సుగుణ ధనులార జనులార చూడరయ్య

సీ. నేలదున్నెదమన్నఁ జాలతరము పన్ను నీరుగావలెనన్న నీటిపన్ను
వాణిజ్య మొనరింప వచ్చుబడికిఁ బన్ను సరుకులమ్మెదమన్నఁ సంతపన్ను
కట్టెలమ్మెదమన్నఁ గలపకింకొకపన్ను పట్టణంబుల మున్సిపాలుపన్ను
పారిపోవుదమన్నఁ బండిహాసీల్ పన్ను కొంపమ్ముకొన్నచో స్టాంపుపన్ను
ఉన్నమట్టుకు తినకుండ నుప్పుపన్ను। ననెడుపన్నులెదిగదీసె జనులనెల్ల
కటకటా యెట్టులున్నదో కాపులదశ। సుగుణ ధనులార జనులార జూడరయ్య

సీ. అధికారిభూతంబు లడుగు లంచములిచ్చి పరపరివిధములౌ పన్నులిచ్చి
మునసబు కరణాల ముడుపు లన్నియునిచ్చి కోసినూర్చినవారి కూలినిచ్చి
కచ్చేరిఖంత్రాతుగముల కీనామిచ్చి పాలేళ్లకునుఁ గొంత పంటనిచ్చి
యజమానునకు పరట నర్థభాగంబిచ్చి పైకమిచ్చినవాని వడ్డినిచ్చి
గడ్డిమాత్రమె మిగిలించుఁ గాపువాఁడు। సేద్యమునఁ దానుబసులు భక్షించుకొఱకు
కటకటా యెట్టులున్నదో కాపులదశ। సుగుణ ధనులార జనులార చూడరయ్య

సీ. గృహములయందు దరిద్రదేవత నిల్చె గొప్పసంసారముల్ గుల్లలయ్యె
చక్కనిభూములు సారహీనములయ్యె వివిధవస్తు ధరలు వృద్ధిబొందె
మానుపటిపనులెల్ల మొదలంట నడుగంటె మానాభిమానము మాయమయ్యె
లక్షాధిపతులెల్ల భిక్షాధిపతులైరి గనుపించు నేఁటేటఁ గాటకములు
అంతకంతకు ఋణబాధ లధికమయ్యె। దొరలకు బ్రజలమీదను గరుణదప్పె
కటకటా యెట్టులున్నదో కాపులదశ। సుగుణ ధనులార జనులార చూడరయ్య.

సీ. అధికారులకు దైన్యమంత స్పష్టపఱచు దేశస్థులకు మైత్రి దిట్టపఱచు
నఖిలజాతుల వారి కైకమత్యముఁ గొల్పు రాజ్యాంగ విషయవార్తలనుఁ దెల్పు
జనులలోనుండు నజ్ఞానమంతయుఁ బాపు వినయాది గుణముల విధముఁ జూపు
ప్రభువులపై గల్గు భక్తినిఁ బ్రకటించు సాహస ధైర్యముల్ సంఘటించు
గౌతమీమండలసభ నిక్కముగ మనకుఁ। గాన జనులార యుక్తమౌ కాలమందె
ధరణి నిమ్మహాజనసభ స్థిరముగాఁగ। పాటుపడరయ్య వినరయ్య పలుకరయ్య

సీ. వ్యవసాయ మొనరించి వివిధకష్టములొంది కడగండ్లఁ బడుపంట కాపులార
త్రాణలేకున్నను వాణిజ్యమొనరించి పన్నులిచ్చుకొనునో వైశ్యులార

యభిమాన ధనులంచు నఖిలదేశములందుఁ బ్రఖ్యాతిగన్న యో రాజులార
విద్యలన్నియు నేర్చి యుద్యోగములులేక విసికి వేసారు నో విప్రులార
ప్రాతపగలున్న నవిమాని భక్తిఁ బూని । తగుధనములిచ్చి సభలకందఱునువచ్చి
పాటుపడరయ్య వినరయ్య పలుకరయ్య । శ్రద్ధగొనరయ్య సభలను జరుపరయ్య
మొగమోటఁ యనుమాటఁ దెగఁగోసి దొరలతో జనులకై వాదించుసాహసుండ
యతిమనోబలముచే నలగవర్నరుచేత మెప్పుగైకొన్న యమేయగుణుఁడ
కార్యవాదమె గాని ఖడ్గవాదములేక సఫలకార్యుఁడవైన శాంతధనుడ
ప్రజలకష్టము నెల్ల బాపినం గాని నిద్రయినబోవని యో దయార్ద్రహృదయ
చెలిమిని సభదొరలకుఁ దెలుపవయ్య । కినుకలేకుండఁ గరుణ గల్గింపవయ్య
యో సభాగ్రాసనాధీశ యో సుశీల । సుగుణసముదాయ న్యాపతి సుబ్బరాయ

సీ. చలువపందిళ్లఁ గౌశలముతో నిర్మించి భోజన సదుపాయములనొనర్చి
రవిరశ్మిసొరనట్టి రమ్యహర్మ్యములిచ్చి సభయెంతొ రీవితో జరుగఁజేయు
విబుధుడౌ బాదము వేంకటరత్నాఖ్యు తద్బంధుగణముల స్తవమొనర్చి
వరమండల సభాప్రపంచనిర్మాత కారణులౌచు బహుజన ప్రణుతులగుచు
ప్రబలుగంజాము వేంకటరత్న విభునిఁ బ్రవిమలుని శేషగిరిరావుఁ బద్మనాభు
పేర రాజముఖ్యులనెల్ల వినుతిజేసి । వందనంబులఁజేతు మీకందఱకును

ఉ. భూజనవందితంబుఁ బరిపూర్ణ మనోరథ దాయకంబునై
రాజిలు నిమ్మహాసభ కరంబనుకూలతఁ గాకినాడ నీ
యోజను మన్మథాబ్దమున నొప్పెఁగదాయిఁక సభ్యులార మా
రాజమహేంద్రపట్టణము రండుముదంబున ముందునాటికిన్.

తే. గౌతమీమండల సభకు ఖ్యాతిమెఱయ । పూర్ణభక్తి సమర్పించెఁ బుష్పమాల
వసుధవీరవాసరపురవాసియైన । "చిలకమర్తి లక్ష్మీనరసింహమూర్తి"

ఆంధ్రభాషా

ఉత్తరమున నాంధ్రదేశ మార్యులచే నాక్రమిఁ
దేశము వా రాక్రమించుకొన వచ్చినప్పు డందలి ద్రావి
పోవుటకు సముద్ర మడ్డమగుటచేతను ఉత్తరమున నాంధ్ర
లచే నిండియుండుటచేతను వీలుపడక తమ సామర్థ్యముకొల
బరాజితులయిరి. ఆర్యులకును ద్రావిడులకునుఁ గల పోరాటము
నంతగా ప్రథమమున సంస్కృతపదములు చేరకుండినవని నేను భావిఁ

ఆంధ్రభాషకుఁ బూర్వ ముపయోగించు లిపికిని ప్రస్తుత ముపయో
విశేషభేదముగలదు అట్టి లిపిపూర్వశాసనములయందుఁగనుపించుచున్నది ఇప్ప
లిపికిని కన్నడ లిపికిని సమీప సంబంధ మగుపించును అచ్చులనియు హల్లుల
దక్షిణ భాషలయందువలెనే యాంధ్రమునను ర నక్షరములలో భేదముకలదు ఇ
హల్లులకు వ్యంజనములనియు నచ్చులకు ప్రాణులనియు నామాంతరము గలదు ప్రాణ
మనగా వాయువు దంతములు, నాసిక మొదలగువానిచే నుచ్చరింపఁబడునప్పు డడ్డగింప
బడక వాయువును విడుచుటవలనఁ గలిగిన యక్షరములే ప్రాణులు. స్వరపేటికనుండి
పుట్టిన ధ్వని నడ్డగింపకుచ్చరింపఁబడు స్వరములు అచ్చులు. వ్యంజనమనగా నడ్డగింపఁ
బడినదనిభావము. స్వరపేటికయం దుదయించినధ్వనిని నాలుక, మూర్ధము, దంతములు,
నాసిక మొదలగు నవయవము లడ్డగించుటవలనఁ గలిగిన స్వరములే హల్లులు అట్లు
స్వరపేటికనుండి వచ్చు వాయువు నడ్డగించుటయం దుపయోగించు అవయవములఁ
బట్టియే వీనిలో కంఠములనియు, మూర్ధములనియు, అను నాసికములనియు, దంతము
లనియు, తాలువులనియు భేదములుకలవు.

తెలుఁగు కేవలముఁ బ్రయోగ శరణ్యమగు భాషయని యప్పకవి మొదలగు
లాక్షణికులు చెప్పియున్నారు ఆంధ్రమున గ్రంథరచనము మాత్రము లేకపోయినను
నది చిరకాలమునుండి దేశభాషగా మాటలాడఁబడుచుండినదని చెప్పుట కెవరు సంశ
యింతురు? ప్రాకృతము, ఆంధ్రము మొదలగు షడ్భాషలు మొదటఁ ద్రివిక్రమసూత్ర
ములచేతను, వాల్మీకి మూలసూత్రములచేతను, సోమచంద్రసూరి రచిత భాష్యముల
చేతను నుద్భవమొందినట్లు కాకునూర్యప్పకవి మొదలగు లాక్షణికులు వ్రాసియున్నారు.
మఱియు నాంధ్రకౌముదియందు సోమచంద్రుఁడు, కణ్వుఁడు, భృగుముని, పుష్ప
దంతుఁడు, సోముఁడు, విష్ణువు, చంద్రుఁడు మొదలగువా రాంధ్రభాషోత్పత్తికిఁ
గారణమని చెప్పఁబడియున్నది కణ్వుఁడు ఆంధ్ర మహావిష్ణుని యాస్థానమునందుండిన
వాఁడనియు నాతని యాజ్ఞానుసారముగా నాంధ్రమున కతఁడు లక్షణ మేర్పఱచె
ననియుఁ గొందఱు చెప్పెదరు తమ యేలికయగు నాంధ్రమహావిష్ణునిచే గౌరవింపఁ

భాషాభివృద్ధి.

ంవారు గురుద్రోహులును, పాపులును నగుదురని థకౌముదియందు వ్రాయఁబడియున్నది అథర్వణుఁడు, నాంధ్రమునకుఁ బ్రథమలాక్షణికులని కొందఱనుచున్నారు ఖ, బార్హస్పతిసూత్రములను మాత్రమే మన మెఱుఁగుదుము. రికలయందు "హరేర్మతి" యని చెప్పుటచే హరియనువాఁడొకఁడు నకు లక్షణము వ్రాసెనని తెలియవచ్చుచున్నది

ణాచార్యుఁడు నన్నయభట్టుతో సమకాలీను డనియు, నతనికి ద్వితీ ఁడను నామాంతరముండినదనియుఁ బ్రసిద్ధియొకటికలదు. నన్నయభట్టు ము ౧౧ వ శతాబ్దాదియందు రాజరాజ నరేంద్రుని యాస్థానమున నుండెను ం భారతమునుఁ దెనిగింప నారంభించి యందుఁ గొంతవఱకుమాత్రమే తెనిగించి ర్వాత మృతినొందెను. భారతమునకుఁ బూర్వ మాంధ్రమున వ్రాయఁబడిన గ్రంథము లేవియు నిప్పుడు కానుపించవు కావున భారతమే నాంధ్రమున బ్రథమగ్రంథమని చెప్ప నొప్పును నన్నయభట్టు ఆంధ్రశబ్దచింతామణి యను తెనుగు వ్యాకరణమును రచియించి తర్వాత భారతమునుఁ దెనిగింప నారంభించెనని కొందఱు చెప్పుచున్నారు ఇది యెంతవఱకు నిజమో నేనుఁ జెప్పనేరను. ఆంధ్రశబ్దచింతామణి బాలసరస్వతి చేతనే రచియింపఁబడి నన్నయభట్టుచే రచియింపఁబడకపోయిన పక్షమున నిప్పుడున్న గ్రంథములలో "వికృతివివేకము" నథర్వణకారికావళియే తెలుగునకుఁ బ్రథమలక్షణ ంని చెప్పవలయును ఆంధ్రకవీశ్వరులును, లాక్షణికులును భారతమాంధ్రమునకుఁ ప్రథమగ్రంథమని యొప్పుకొని, దానినిఁ బ్రధాన లక్ష్యగ్రంథముగా నంగీకరించి, యందలి ప్రయోగముల నన్నిటిని సాధువులుగా గ్రహించుచున్నారు కవిత్వమందును, ప్రౌఢత్వ మందును భారతమును మించినట్టిగాని సరియగునట్టిగాని గ్రంథము మఱియొకటాంధ్ర మునఁ గనుపించదు. సర్వవిధములచేతనుఁ బ్రాశస్త్యమయి దోషరహితమును, నిర్దుష్ట మునునై ప్రధానలక్ష్యగ్రంథముగా నెన్నఁబడు భారతము అంతకుఁ బూర్వమాంధ్ర మున గ్రంథము లెవ్వియు లేకయే ప్రప్రథమమున నంత యుత్తమశైలిని వ్రాయఁబడిన దను టంత యుక్తి యుక్తముగాఁ గానుపించదు. భారతము రచియింపఁబడుటకుఁ బూర్వమే ఆంధ్రకవిత్వము పరిపక్వమయినట్లా గ్రంథకవిత్వధోరణినిఁబట్టియే తెలియును భారతమునకుఁ బూర్వ మాంధ్ర గ్రంథరచనమే యుండినయెడల నన్నయభట్టుగాని తత్కాలీనులగు నితరులుగాని యట్టి గ్రంథములనుగూర్చి తమ గ్రంథములయెందెచ్చట ను వ్రాయకుండుటయను సందియము తోచుచున్నది భారత రచనకుఁ బూర్వ మాంధ్రకవిత్వ మున్నను గ్రంథరచనకుమాత్ర మెవ్వరును బూనుకొనకుండిరని

నేనూహించెదను భారతము రచియింపఁబడుటకుఁ బూర్వము కవిరాక్షసుఁడను నొక యుద్దండకవి యుండినట్లుఁ గొందఱు లాక్షణికులు చెప్పియున్నారు ఆకాలమున నాంధ్రమునఁ బ్రజ్ఞావంతులగువారు సాధారణముగా సంస్కృతమున గొప్పపండితులుగా నుండుటచేతను, సంస్కృతమున నప్పటికే యనేకగ్రంథము లుండుటచేతను, ఆంధ్ర గ్రంథరచన మప్పు డంత గౌరవముగా నెంచఁబడకుండుటచేతను, దత్కాలపు పండితు లాంధ్రమున నెంత దొడ్డవారయ్యును, తెలుగున గ్రంథరచనచేయుట కంతగా శ్రద్ధవహింపరైరని నే నూహించెదను ఆంధ్రమున గ్రంథరచనఁ జేయఁదలచిన వారు కొంచెముగ్గనె, గొప్పగను సంస్కృతమునఁ బాండిత్యము లేనివారు కాకపోవుట చేతనే నేఁ ప్రథమమున రచియింపఁబడిన ఆంధ్రవ్యాకరణములన్నియు సంస్కృతముననే వ్రాయఁబడినవి. మఱియు సాధారణముగాఁ బూర్వకాలమున గొప్పరాజుల యాదరణయుఁ బ్రోత్సాహమునులేక గ్రంథములు రచియింపఁబడకపోవుటచేతను, అప్పటి కాలమున నాంధ్రగ్రంథములకుఁ గృతినాయకుఁడుగా నుండుటకంటె సంస్కృత గ్రంథములకుఁ గృతిపతిగానుండుట యెక్కువగా భావింపఁబడుటచేతను, నాంధ్ర గ్రంథరచనమునఁ కప్పు డంతగా ప్రోత్సాహము కలుగకపోయినదని నేను తలంచెదను.

నన్నయభట్టకాలము మొదలుకొని యాంధ్రకవితా పితామహుఁడగు నల్లసాని పెద్దనకాలము వఱకును మహాకావ్యముల కాలమని చెప్పవచ్చును క్రీస్తుశకము ౧౧ వ శతాబ్దాది మొదలుకొని ౧౫ వ శతాబ్ది మధ్యమువఱకు నుండిన యీ మహాకావ్యముల కాలమునందు రచియింపఁబడిన గ్రంథములన్నియు సంస్కృతమునుండి భాషాంతరీకరింపఁబడిన మహాకావ్యములు; కావుననే యీకాలమునకు మహాకావ్యముల కాలమని నేను పేరుపెట్టుచున్నాఁడను. కవిత్రయమని సాధారణముగాఁ జెప్పఁబడు నన్నయభట్టు తిక్కన సోమయాజి ఎఱ్ఱాప్రగ్గడలచే నాంధ్రీకరింపఁబడిన భారతమును, తిక్కనచే రచియింపఁబడిన నిర్వచనోత్తర రామాయణమును, ఎఱ్ఱాప్రగ్గడచే నాంధ్రీకరింపఁబడిన హరివంశమును, అథర్వణాచార్యుని చే విరచింపఁబడిన భారతమందలి కొంత భాగమును, ఆంధ్రవ్యాకరణమును, రంగనాథునిచేఁ జేయఁబడిన ద్విపదాంధ్ర రామాయణమును, భాస్కరాదులచే రచియింపఁబడిన రామాయణమును, నాచన సోమనాథ కృతమగు హరివంశము వసంతవిలాసము మొదలగు గ్రంథములును, బమ్మెర పోతనామాత్యునిచే రచియింపఁబడిన భాగవతమును, మారనచే నాంధ్రీకరింపఁబడిన మార్కండేయ పురాణమును, పిల్లలమఱ్ఱి వీరభద్రకవిచే నాంధ్రీకరింపఁబడిన జైమినిభారతమందలి యశ్వమేధపర్వమును, కేతనచే రచియింపఁబడిన ఆంధ్రదశకుమార చరిత్రమును, ఆంధ్రభాషా భూషణమను నాంధ్రవ్యాకరణమును, విన్నకోట పెద్దనామాత్యునిచే

రచింపఁబడిన కావ్యాలంకార చూడామణి యను నలంకార శాస్త్రమును, శ్రీనాథుని చే నాంధ్రీకరింపఁబడిన కొన్ని పురాణములున్ను, నైషధకావ్యమును నింక ననేక పురాణములును నితరగ్రంథములును ఈకాలమున వెలువడినవి.

ఈకాలమున రచియింపఁబడిన యాంధ్రగ్రంథములలో నొకటి రెండు తక్క తక్కినవన్నియు సంస్కృత మూలగ్రంథములనుండి భాషాంతరీకరింపఁబడినవి. ఇప్పటి కవిత్వము మిక్కిలి నిర్దుష్టమయి, రసవంతమయి, మృదుమధురతనుఁ, బ్రౌఢత్వమునుఁ గలదిగానున్నది. ఈకాలమునందలి గ్రంథకర్తలందఱును సంస్కృతమునం దసమాన పాండిత్యముఁగలవారుగా నగపడుచున్నారు. వీరిలో సాధారణముగా నందఱును బ్రాహ్మణులుగానే కనుపించుచున్నారు. అందు రంగనాథుఁడుమాత్రము క్షత్రియుఁడని కొందఱు చెప్పెదరుగాని యిందు కాధారములు కానరావు. మఱికొంద ఱాతఁడు బ్రాహ్మణుఁడే యనుచున్నారు. భారతమునుఁ దెనిగించిన కవులలో నాంధ్రపదములను విస్తారముగా నుపయోగించిన కవి తిక్కనమాత్రమే యని నేనూహించెదను.

నన్నయభట్టు నూటికి ౫౮ తెలుగు పదములును, తిక్కన సోమయాజి నూటికి ౭౨ తెనుగుమాటలను, ఎఱ్ఱన నూటికి ౪౮ తెలుగుపదములను వాడియున్నారు. ఈకాలపు కవీశ్వరులలో మనమిప్పు డెఱిగియుండినంతవఱకు నెక్కు వాంధ్రపదముల నుపయోగించినవాఁడు తిక్కన యొక్కఁడే యని చెప్పవలసియుండును. సంస్కృతమందలి పురాణములన్నియు నీకాలమున నాంధ్రీకరింపఁబడినవి. నన్నయభట్టాదులచే నాంధ్రీకరింపఁబడిన భారతము మూలగ్రంథమున కంతగా సరిగానుండదు. అందుఁ గృష్ణార్జున సంవాదమగు భీష్మపర్వమందలి భగవద్గీతలనుఁ దిక్కన యాంధ్రీకరింపనే లేదు. మతగ్రంథమును యోగశాస్త్రమునునగు భగవద్గీత నాంధ్రీకరించుట యాగ్రంథమున కగౌరవపఱచుటయని తిక్కన యీపనికిఁ బూనుకొని యుండకపోయెనని నేనూహించెదను. ఈకాలమునందలి జనులు మిక్కిలి దైవభక్తి విశ్వాసములు కలవారుగా గనిపించుచున్నారు. భారతము ప్రధానలక్ష్య గ్రంథముగా నెన్నఁబడుచుండినను, కవిత్వ ధోరణియందును, శైలియందును, బహునిర్దుష్టముగను, ప్రౌఢత్వమునుఁ గల యుత్తమ గ్రంథముగా నున్నను నన్వయ సౌలభ్యముననుఁ, శబ్దాలంకారాది చిత్రములయందును, పదసౌకుమార్యముననుఁ, ననర్గళ కవితాధోరణియందును భాగవతమే యుత్కృష్ట మయిన గ్రంథమని నా తాత్పర్యము. ఆంధ్రభాగవతము మూలగ్రంథమునకు సరిగా నున్నది. బమ్మెర పోతనామాత్యుఁడు మిక్కిలి దైవభక్తిగలవాఁడు గనుక నాతని కవిత్వము భక్తిరసపూరితముగానున్నది. భాషాంతరీకరింపబడిన సంస్కృత పురాణములయం దెల్లభారతమే యుత్తమమైనది.

ఈ శ్లోకము లే కారణముననో బ్రహ్మశ్రీ వీరేశలింగము పంతులుగారు ముద్రింపించిన "కారికావళి" యందును నాయొద్దనున్న యేఁబదియేండ్లనాటి లిఖితప్రతి యందును గానరావు. అయిన వీనిని అప్పకవి యెఱిఁగినట్టు;

"క. శ్రీ క్షితిధర కాళేశ్వర। ద్రాక్షారామంబు లనఁగఁ దనరారెడు నీ
త్రిక్షేత్రంబుల లింగము। లీ క్షితిని ద్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కెన్.
గీ. తత్త్రిలింగ నివాసమై తనరుకతన। నాంధ్రదేశంబు దాఁద్రిలింగాఖ్యమయ్యెఁ
దెలుఁగగుచుఁదద్భవము దానివలనఁబొడమె। వెనుకఁగొందఱు దానినె తెనుఁగునండ్రు
తే. గీ. ఆంధ్రదేశ పురస్థాయులైన సకల। జనములకును మఱుంగు లేశంబులేక
తేటతెల్లమిగాఁ బల్కుమాటలెల్ల। నవని శుద్ధాంధ్రదేశంబు లనఁగఁబడును."

అను పద్యత్రయముచేఁ దేటపడుచున్నది మఱియు మామిడి వెంకయ్యకృతమగు 'నాంధ్రదీపిక' నుండి యీ శ్లోకముల కేంబదొరతన వ్యాకరణమున నుదాహరించియున్నాఁడు

"శ్లో॥ ఆంధ్రనాథో మహావిష్ణుర్నిశంభు దనుజాపహః
పురాస్వాయంభువమనోః కాలే కలియుగేహరిః.
శ్లో॥ కాకులే రాజవర్యస్య సుచంద్రస్య తనూభవః
అభవత్సర్వదేవైశ్చ వేష్టితో లోకపూజితః.
శ్లో॥ శ్రీశైల భీమకాళేశ మహేంద్రగిరిసంయుతం
ప్రాకారంతు మహత్కృత్వా త్రీణిద్వారాణిచాకరోత్.
శ్లో॥ త్రిలోచనో మహేశ స్సత్రిశూలంచకరేవహన్
త్రిలింగరూపీన్యవసత్ త్రిద్వారేషు గణైర్వృతః.
శ్లో॥ ఆంధ్రవిష్ణుస్స్వరయుతో దనుజేననిశంభునా
యుద్ధాత్రయో దశయుగాన్ హత్వాతం రాక్షసోత్తమం.
శ్లో॥ అవసత్తత్ర ఋషిభిర్వృతో గోదావరీతటే
తత్కాలప్రభృతిక్షేత్రం త్రిలింగమితి విశ్రుతం
శ్లో॥. తత్రత్యాస్తత్యమాలాపాస్తత్కాలీనాహరేర్భటాః
కాలేన మహతాసర్వం తత్సమం స్వల్పబుద్ధిభిః.
శ్లో॥ అస్ఫుటోచ్చార్యమాణం సత్తద్భవంచేతి సమ్మతం
వికర్షవ్యత్యయాభ్యాంచ పాదార్థోక్తివిశేషతః.
శ్లో॥ తద్భవాఇతికథ్యంతే కాలేన మహతాసమాః
బ్రహ్మణా నిర్మితావాచః పూర్వమాంధ్రే శితుర్హరేః
అచ్ఛాయితిచకథ్యన్తే సుప్రకృధాతు సమన్వితాః."

ఈ కడపటిశ్లోకము, దేశ్య మాంధ్రవిష్ణునితో నార్యులురాక ముందున్న బ్రహ్మనిర్మితమైన భాషయని బోధించుచున్నది బ్రహ్మచే నిర్మింపఁబడిన దనఁ బూర్వనివాసులగు ననార్యులచే ననాదిగా వాడుకొనఁబడుచున్న (Coeval with the people) యది యని యర్థము కావునఁ బైశ్లోకముచే నాంధ్రులు మొదట వాడుకొనినభాష కేవలదేశ్యమని తెలియుచున్నది అదే శ్లోకముచే ననుబంతములఁ గృదంతముల ధాతువులఁ గల్గియున్నదేశ్యమే 'అచ్చము' 'శుద్ధాంధ్ర' (Pure Telugu) మనిచెప్పఁబడుచున్నదని తెలియుచున్నది ఆ కారణముననే యప్పకవి దేశ్యమును శుద్ధాంధ్రమనియు నన్యదేశజాంధ్రమనియు రెండుదెఱఁగుల విభజించి శుద్ధాంధ్రముల "ఆంధ్రదేశపురస్థాయులైన" అను పై పద్యములోఁ జెప్పినట్లు వర్ణించుచున్నాఁడు ఇందాంధ్రదేశపురస్థాయులనఁగ నాంధ్రదేశమున నార్యుల రాకకుఁ బూర్వమునుండియు నున్న యనాద్యాంధ్రులు (aborigines). అనాద్యాంధ్రులకు సంస్కృతాజన్యమగు తెనుఁగు మఱుఁగు, దేశ్యము దెల్లముగాన దేశ్యమువారి భాషయని యప్పకవియభిప్రాయము అథర్వణాచార్యుఁడు సెప్పినచొప్పున శుద్ధాంధ్రదేశ్యము నచ్చతెనుఁగనఁదగును గాని యప్పకవి,

"క నెలకొను సంస్కృత తత్సమ। ములు దొరలక తజ్జదేశ్యముల మాటను సం
ధిలి కేవలాంధ్రములునా। నలరుకృతుల నచ్చతెనుఁగులంద్రు తెలుఁగునన్."

అని చెప్పినట్లును కవులు వాడుకొనునట్లును తత్సమేతరమగు నాంధ్ర మచ్చతెనుఁగనరాదు కూచిమంచి తిమ్మకవి వీరేశలింగకవి ప్రభృతులు వ్రాసిన యచ్చతెనుఁగు గ్రంథములు నిజముగ మిశ్రకావ్యములే నిజమైన యచ్చతెనుఁగు గ్రంథములు, శక్యమైన, నిఁక వ్రాయవలసియున్నవి అదట్లుండఁ దత్సమేతరమగు సంస్కృతజన్యమూ నచ్చతెనుఁగులోఁ జేర్చి తత్సమముఁ జేర్చకుండుట సంస్కృతమునకుఁ దెనుఁగునకుఁగల వ్యుత్పత్తిభేదమును, తెనుఁగులో సంస్కృతము పూర్ణముగ కలయుటకుఁ బొందవలసిన వికారకారణమును దెలుపుచున్నది.

ఇంతవఱకుఁ దద్భవ తత్సమములుమాత్రము సంస్కృతమునుండియుఁ బ్రాకృతమునుండియుఁ బుట్టినవిగాని దేశ్యము వానినుండి పుట్టలేదనియు దేశ్యమాంధ్రుల మొదటిభాషనియుఁ దరువాత తద్భవ తత్సమములు తెనుఁగునఁ జేరినవనియు వైయాకరణుల యభిప్రాయము తేలినది "శుద్ధాంధ్రమగు దేశ్యమునకు మఱిప్రకృతియేది?" అను ప్రశ్నకు వైయాకరణులు బదులు చెప్పకుండుటేగాక పైపెచ్చు దానికి వ్యుత్పత్తి లేదని చెప్పుచున్నారు అథర్వణాచార్యుఁడు 'రూఢత్వాత్' అని సం॥ ప॥ ౧౯ వ శ్లోకములోను 'దేశ్యమవ్యుత్పత్తి మత్వాత్' అని ౨౧ వ శ్లోకమునందును దేశ్యమునకు వ్యుత్పత్తిలేదని చాటుచున్నాఁడు మఱి క్రియా పరిచ్ఛేదము,

"శ్లో॥ భాషేయ మమితాతత్ర దేశ్యా చిత్రస్వభావయుక్
తచ్చిత్రతాతు ద్రష్టవ్యా పూజ్యపాద సుభాషితైః"
అను ౪౦ వ శ్లోకములో దేశ్యము చిత్రస్వభావము గలదనియు జెప్పుచున్నాఁడు

అథర్వణాచార్యుఁడు దేశ్యముయొక్క వ్యుత్పత్తి నెఱుఁగకుండుటచేతనే సం॥ ప॥ ౨౧ శ్లోకమందు "దేశ్యమ వ్యుత్పత్తి మత్వాత్ప్రకృతేన కథ్యతే" అని దేశ్యమునకు వ్యుత్పత్తిలేకుండుటచేఁ బ్రాకృతభేదముగాఁ జెప్పఁబడునని వ్రాసినాఁడు

అథర్వణాచార్యు ననుసరించి యప్పకవి ౨౬ వ పుటయందు దెలుఁగునకుం బ్రాకృతభాష ప్రకృతియనిపించుకొనును. ఆ ప్రాకృతమునకు సంస్కృతభా ప్రకృతి యనిపించుకొనును" అని వ్రాసియున్నాఁడు సంస్కృత సమభవములు ప్రాకృత సమభవములం బోలె నంత వికారములను బొందకున్నను, బ్రాకృతశబ్దములవలె నవియు చెడిన సంస్కృతమె కాన తత్సమ తద్భవములన్నియుఁ బ్రాకృతభవము లనఁగాన వచ్చును తద్భవములకుమాత్రము ప్రాకృతము ప్రకృతియని యప్పకవి యభిప్రాయము గాని, తెనుఁగునకంతకుఁ బ్రకృతియని కాదు. ఇయ్యది పైనుడిన వాక్యము "తద్భవ స్వరూపము"ను శీర్షిక (heading) క్రింద వ్రాయఁబడియుండుటఁబట్టి తెలియనది మఱియుఁ దెనుఁగున దేశ్యము కన్న ప్రాకృతజన్యమన నొప్పు దేశ్యేతరాంధ్రమె నెన్నో రెట్లధికముగా నుండుటచే, దేశ్యమునకుఁ బ్రాకృతమునకు సంబంధ మించుకయు లేకున్నను దెనుఁగు మొత్తమున మహారాష్ట్రియాది భాషలవలెఁ బ్రాకృతభేదమని వ్యవహరించుకొనిన బాగని యప్పకవిమతము అంతెగాని తెనుఁగు పుట్టుకచేఁ బ్రాకృత భేదమని వాని యభిప్రాయము గాదు. దీనికి అప్పకవీయము ౨౫ వ పుటయందు 'భాషాష్టకోత్పత్తి వివరణము' గుఱించి మాటాడుచు చెప్పిన,

"ప్రాకృతాదులు చెడి తజ్జపదములగుచుఁ। బలుదెఱంగులఁదనలోనఁగలసియుండు
కతన నీయాంధ్రభాషయుఁ గవిమతమ్ము। నందుఁ బ్రాకృతభేదంబెయనఁగ నొప్పు
అను తేటగీతప్రమాణము.

మఱియు లక్ష్మీధరకృతమగు 'షడ్భాషాచంద్రిక' ననుసరించి యథర్వణుఁడు షడ్భాషా వివరమును తన వ్యాకరణమున వ్రాసె వీరిరువురననుసరించి షడ్భాషా వివరమేగాక దానికి సంస్కృతాంధ్రములఁ జేర్చి యష్టభాషావివరము నప్పకవివ్రాసె షడ్భాషాచంద్రిక యందుఁగాని వరరుచికృతమగు 'ప్రాకృతప్రకాశ' మందుఁ గాని మఱియితరప్రాకృతవ్యాకరణములందుఁగాని, నన్నయభట్టీయము నందుఁగాని, యాంధ్రము ప్రాకృతభేదమనిగాని, యాంధ్రదేశ మొక పిశాచదేశమనిగాని, చెప్పఁబడలేదు. కాన నాంధ్రము పుట్టుకచేఁ బ్రాకృతభేదముగాదు సంస్కృత ప్రాకృతపదము లధికముగ

గ్రహించి మహారాష్ట్రియాది ప్రాకృతభేదముల మఱపించియుండుటచేఁ - బ్రాకృతభేదముగ వ్యవహరించుకొనవచ్చునని యథర్వణాప్పకవు లభిప్రాయపడిరి పుట్టుకచేఁ బ్రాకృతభేదమని వారి యభిప్రాయముగాదు

మనము వ్యాకరణములఁ బరిశోధించిన దానిఫలమేమనఁగాఁ, దెనుఁగు మొదట ననాదులగు నాంధ్రులచే వాడుకొనఁబడెననియు, నపుడు కేవలదేశ్యపదములే గాని సంస్కృత జన్యపదములు లేవనియు, దేశ్యమే యచ్చతెనుఁగనియు, నాంధ్రవల్లభుని కాలమున సంస్కృతము తెనుఁగునఁ జొరనారంభించెననియు, నట్లు చొచ్చిన [illegible] వికృతమనియు, నది తత్సమమత తద్భవములను రెండురూపముల మన్న [illegible] ్యము సంస్కృతమువలనఁగాని ప్రాకృతమువలనఁగాని పుట్టలేదనియు, వికృతముగాదనియు, తద్భవ తత్సమములు కలయుటచేఁ దెనుఁగు మహారాష్ట్రియాది భాషలవలెఁ బ్రాకృతభేద మనఁదగియున్నదనియు, నయిన పుట్టుకచే ప్రాకృతభేదము గాదనియు, దేశ్యమునకు నుత్పత్తిలేదనియు, వైయాకరణుల యభిప్రాయము దేటపడినది. నేఁజేసిన సిద్ధాంతమును శంకించెదరేని బ్రహ్మశ్రీ వీరేశలింగము పంతులవారు సంగ్రహవ్యాకరణమున 'సంస్కృతప్రాకృతముల సంబంధ మేమియులేక త్రిలింగ దేశమున వ్యవ్యహరింపఁబడు పదములు దేశ్యములు' అని వ్రాసినదానిఁ జిత్తగింపఁ గోరెద మఱియు చిన్నయ, వెంకయవలె, సంస్కృతం బాద్యప్రకృతి, ప్రాకృతము ద్వితీయ ప్రకృతి, ఆంధ్రభాష వికృతి, యని వ్రాయకుండుటచే, ఆయన మతమునను దేశ్యమునకు సంస్కృతప్రాకృతములు ప్రకృతులుగావనియే యని తలఁచెదను.

మనము విమర్శించిన వ్యాకరణములలో ముఖ్యమైన, నన్నయభట్టీయాథర్వణ కారికలు సంస్కృతమున వ్రాయఁబడియుండుటచే, నవి సంస్కృతమునుండి తెనుఁగు పుట్టినదను వాదమునకు నిదర్శనముగఁ గొందఱు చెప్పెదరు ఇది సరిగాదు. ఆంగ్లేయులకొఱకు కేంబలు, బ్రౌనుదొరలు దెనుఁగు వ్యాకరణముల నాంగ్లేయభాషను వ్రాసినట్టార్యు లాంధ్రదేశమునకువచ్చి, యందలి దేశభాషయగు దెనుఁగును కాలక్రమమున నవలంబింపవలసిన వారలై, తెనుఁగు వ్యాకరణముల వారి స్వభాషయగు సంస్కృతమున మొదట కణ్వాదులు వ్రాసియుందురు. కణ్వాదుల ననుసరించి నన్నయాదులుకూడ వ్రాసియుందురు

తెనుఁగు సంస్కృతమునుండి పుట్టినట్టనేక నిదర్శనములుగలవు మఱియు "దేశ్యమువైయాకరుణులను కొనిన యట్లు రూఢమా? దానికి ప్రకృతియేది? దానికి మఱి యేభాషలతో సంబంధమున్నది?" అను ప్రశ్నలు చర్చింపను, ఈ వ్యాసము యొక్క యుద్దేశముగాదు ఇవన్నియు వ్యాసాంతరములఁ జర్చింపఁబడును

ఈ తోఁకచుక్క కీమార్పులన్నియు సూర్యమండలమున కత్యంతసమీపమునకుఁ బోయి దాని దుర్భరమైన యుష్ణములోఁ బడినప్పుడు కలిగినవి ఆ నెలలో దూరదర్శకయంత్రముతోఁ బరీక్షింపఁబడినప్పుడు తోఁకచుక్కయొక్క బింబము క్రిందివిధముగాఁ గనఁబడినది—

ఒక గొప్పతోఁకచుక్క ౧౮౩౫వ సంవత్సరమునందు కనఁబడినది ఇది ౭౬ సంవత్సరముల కొకొక్కపర్యాయము తనకక్ష్యలో తిరిగివచ్చుచుండుటచేత, మరల ౧౯౧౧వ సంవత్సరమునఁ గానవచ్చును. ఈ తోఁకచుక్క మొట్టమొదట ౧౬౮౨వ సంవత్సరమునందు చూడఁబడి, పేరిడఁబడినది అటుతరువాత డెబ్బదియాఱు సంవత్సరములకు ౧౭౫౮వ సంవత్సరమునందది మరల దర్శనమిచ్చినది ఈ తోఁకచుక్క మన సూర్యగ్రహమండలిలోనిది ఇది సూర్యుని యైదుకోట్లమైళ్లలోనికి వచ్చి యక్కడనుండి మున్నూఱుకోట్లమైళ్లదూరము పోవును అందుచేత నిది సూర్యునికి బుధమండలమునకంటెను సమీపమునకువచ్చి నెప్ట్యూను మండలమునకంటెను దూరముగా తొలఁగిపోవును

౧౮౪౩వ సంవత్సరమున మిక్కిలి ప్రకాశమానమయిన తోఁకచుక్క యొకటి కనఁబడెను దీనివలె సూర్యుని కంతసమీపమునకు వచ్చిన ధూమకేతు విదివఱకు మఱి యేదియుఁ గనఁబడలేదు ఇది యొకపర్యాయము సూర్యునికి ముప్పదివేలమైళ్ల దూరములోనికి వచ్చినది కొన్నిసమయములయందు సూర్యుని జ్వాలలు ఏబదివేలమైళ్ల

వఱకును పైకి వ్యాపించుటనుబట్టి యప్పుడా తోఁకచుక్క యెంతటివేఁడిమి కోర్వవల సినదయ్యెనో బుద్ధిమంతు లూహించుకోవచ్చును దీని తోఁక ౨౦౦౦౦౦౦౦౦ మైళ్ల వఱకును వ్యాపించియుండెను ధూమకేతువుల తోఁకల స్వభావము తెలియనప్పుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞు లిట్టి తోఁకలు తగిలి భూగోళము మొదలయిన గ్రహమండలములు నశింపవచ్చునని భయపడుచువచ్చిరి కాని తత్త్వము తెలిసిన యీకాలమునం దట్టిమాటలు నవ్వులాటమాటలయి వినోదమునకు మాత్రమే వినియోగపడుచున్నవి ౧౭౭౦ వ సంవత్సరమునం దొక తోఁకచుక్కపోయి బృహస్పతియొక్క యుపగ్రహముల (చంద్రుల) నడుమను బ్రవేశించినది. దాని భార మత్యల్పమగుటచేత నది యా యుపగ్రహముల గతులను చిక్కుపఱుపలేక పోవుటయే కాక వానినడుమను తానే చిక్కుపడి బృహస్పతియొక్కయు తదుపగ్రహములయొక్కయు నాకర్షణముచేత స్వగతి విడువ వలసినదయి తుదకెట్లో యందుండి తప్పించుకొని వెలువడి యీవలఁబడి స్వకక్ష్యను విడిచి వేఱొకకక్ష్య నవలంబించి తిరుగుచు నిప్పటికిని దన పూర్వపుకక్ష్యను జేరలేఁ జేరుకొనలేకున్నది. ఇంతకుఁ బూర్వము మఱియొక తోఁకచుక్క సూర్యుని దాపునకుఁ బోయినప్పుడు శిరస్సును తోఁకయు మఱింత పెద్దవి కాఁగా పూర్వరూపము మార్చుకొని యీవలఁబడెను ఇంకొక తోఁకచుక్క సూర్యునిఁ దారసించి యక్కడ నుండి పోవునప్పుడు తోఁక త్రెంచుకొని మఱి పోయినది మన భూమండలముమీఁద మండువేసవికాలములో సూర్యమండలమధ్యమున మిట్టమధ్యాహ్నసమయమునందుండెడి సూర్యుని యుష్ణతేజస్సుకంటె నిరువదియైదువేల మడుఁగుల యుష్ణతేజస్సులు కల చోటికిఁ బోయినప్పుడెట్టి మార్పులు కలిగినను వింతకాదుగదా!

మన సూర్యగ్రహమండలిని దాఁటిపోవు ధూమకేతువుల కక్ష్యలు కొంతవఱకే కాని పూర్ణముగాఁ గానరావు కనఁబడినదానినిబట్టి లెక్కవేసి ౧౭౪౪ వ సంవత్సరమునఁ జూడఁబడిన యొకతోఁకచుక్క ౧౨౨౮౩ వ సంవత్సరములకు లోపల మరల భూమివంకకు రాదని యూహచేయుచున్నారు ఇట్టి తోఁకచుక్కలలోఁ గొన్ని వేలకొలఁది సంవత్సరములలో మరలవచ్చినను, కొన్ని యొకసారి వచ్చినవి యెప్పుడును మరల రానే రావఁట! ఇదివఱకువచ్చిన తోఁకచుక్కలలోనెల్లను ౧౮౧౧ వ సంవత్సరమున కనఁబడినది మిక్కిలి ప్రకాశమానమైనది దాని బింబముయొక్క వ్యాసము ౪౨౮ మైళ్లుండెను, చుక్కకు చుట్టును గల మకుటము ౧౨౦౦౦౦ మైళ్లను, తోఁకయొక్క నిడివి ౧౧౨౦౦౦౦౦౦ మైళ్లను, ఉండెను ఇది మూఁడువేల సంవత్సరములలో మరలవచ్చి మనకు దర్శనమిచ్చునఁట! దీని ప్రతిబింబ మావలివైపుననున్న పటమునఁ జూపఁబడియున్నది—



పెద్ద తోఁకచుక్కలు వట్టికన్నుల కెప్పుడోగాని కనఁబడకపోయినను, దూరదర్శక యంత్రముతోఁ జూచెడుపక్షమున ప్రతిసంవత్సరమును తప్పక రెండో మూడో దృష్టిపథమునఁ బడుచునేయుండును. ఇట్లు కనఁబడిన తోఁకచుక్క లిదివఱకు దాదాపుగా ౧౭౦౦ ల వఱకున్నను, వానిలో గతులు గణింపఁబడినవిప్పు డేఁబది కంటె నెక్కువగాలేవు ఇంకను మనుష్యదృష్టికి గోచరములుకాని ధూమకేతువులు లక్షలకొలఁది యుండవచ్చును మన సూర్యగ్రహమండలిలోఁ జేరిన ధూమకేతువులలోఁ దమ కక్ష్యయం దొక్కసారి పదుమూఁడు సంవత్సరములలో తిరుగునవి శని కక్ష్యను దాఁటిపోవును, ముప్పదిమూఁడు సంవత్సరములలో తిరుగునవి యూరనస్

కక్ష్యను దాటిపోవును, డెబ్బది యెనుబది సంవత్సరములలో తిరుగునవి నెప్ట్యూఁ కక్ష్యను దాటిపోవును. సామాన్యముగా ధూమకేతువుల కొక్కొక్క తోఁకయే యున్నను, రెండుతోఁక లున్నవియు రెంటికంటె నెక్కువతోఁక లున్నవియు గూడ నప్పుడప్పుడు కనఁబడుచుండును. ౧౭౪౪ వ సంవత్సరమునఁ గనఁబడిన యీ క్రింది తోఁకచుక్క కాఱుతోఁకలుండెను—



తోఁకచుక్క లాకస్మికముగా వచ్చి యద్భుతముగా కనఁబడుచుండుటచేత పూర్వకాలమునందు జనులు భయపడి యవి యరిష్టసూచకములని భావించి యెల్ల దేశములలోను రాజమరణము, క్షామము, యుద్ధము, మారి రోగము మొదలయిన

సమస్తానర్థములను వాని కారోపించుచుండిరి. శాస్త్రజ్ఞాన మంతకంతకు వృద్ధియగుచుండుటనుబట్టి నాగరికతగల దేశములలోనెల్ల నిప్పుడివి బుధచంద్రాదులవలె నియమితకాలములలో వచ్చుచుండెడి తేజోమయరూపములని తేటపడినందున వీనివలని భయము బొత్తిగా పోయినది. అయినను మౌఢ్యదేవత యింకను విడిచిపోనందున మనదేశమం దిప్పటికిని తోఁకచుక్కలవలన దేశమునకేదో గొప్ప యుపద్రవము వచ్చునన్న పిచ్చిభయము జనులను బాధించుచునే యున్నది. ఒకానొకప్పుడు తోఁకచుక్క వచ్చినసంవత్సరమున క్షామాదిబాధలలో నేదియైనను రాఁ దటస్థించినను, అది దానివలననే వచ్చినదనుకొను బుద్ధిహీనతను విడిచి మనవారీశ్వరసృష్టి మహిమలను జూచి యద్భుతపడి యానందింప నేర్చుకొందురుగాక!

ఉల్కలు.

ఆకాశమువంక మనము చీఁకటిరాత్రులలోఁ జూచుచుండెడుపక్షమున, అప్పుడప్పుడు నక్షత్రమొకటి పడుచున్నట్టు కనఁబడి కొంతదూరమువఱకును రేఖవలె తేజస్సు వ్యాపించి పిమ్మట నదృశ్యమగుచుండుట మనము కనిపెట్టవచ్చును. ఇట్లు నక్షత్రాకారముగఁ బడునవియే యుల్కలు. ఇవి సామాన్యముగా నడిరేయికి పూర్వమున గంటకు పదేసిచొప్పునను నడిరేయికి పరమునందు గంటకు పదునేడేసిచొప్పునను పడుచుండునని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. ఇవి కంటికి నక్షత్రములవలెఁ గానఁబడినను నిజమయిన నక్షత్రములు కావు. ఈ యుల్కలలోఁ గొన్ని శిలాస్వరూపములు, కొన్ని లోహమయములు. ఇవి ధూమకేతుకక్ష్యలలోనే యర్బుదములకొలఁది గుంపుగుంపులుగా విలిప్తకు పందొమ్మిదిమైళ్లచొప్పున సూర్యునిచుట్టును దిరుగుచు, వానిలోఁ గొన్ని భూమియొక్క యాకర్షణకు లోఁబడి తమతోడి సంఘమును విడిచి యొక్కటొకటిగా భూమివంక వచ్చుచుండును. మనముచూచెడి యుల్క మన దృష్టిపథమునఁ బడుటకుఁ బూర్వ మెంతోసేపటిక్రిందనే తనగుంపును విడిచి మన భూమివంకకు మహావేగమునఁ బడుట కారంభించినను అది మనభూమిని చుట్టుకొనియున్న వాతావరణములోఁ జొచ్చినతరువాతఁగాని మనకు నేత్రగోచరము కాదు. ఒక్కచోటనుండి చూచువారికే గంటకెన్నియుల్కలు కనఁబడుచున్నప్పుడు, వేలువేలు స్థలములనుండి చూచువారి కీలాగుననే క్రొత్తయుల్కలు కనఁబడుచుండవచ్చుననియు వాని నన్నిటిని మొత్తముచేసినచో నవి యనంతములు కావచ్చుననియు బుద్ధిమంతులకూహ పుట్టకపోదుగదా. కంటి కగపడునవియు, అతిసూక్ష్మములగుటచే కంటి కగపడక దూరదర్శక యంత్రసాహాయ్యముననే చూడఁబడునవియు, అయిన యుల్కలన్నియుఁ గలిసి ప్రతిదినమును దాదాపుగా నలువదికోట్లు భూమివంక వచ్చు

చుండుననని కొందఱు శాస్త్రజ్ఞు లూహామీఁద గణనచేసియున్నారు. అయోమయములును శిలామయములునయి, పిరంగిగుండ్లకంటెను పెద్దవయి, పిరంగిగుండ్లకంటెఁ బదిరెట్లధికవేగముతో వచ్చుచుండెడి యుల్కలు ప్రతినిమిషమును వేలకొలఁది రాళ్ల విసరినట్లు భూమిమీఁద పడుచుండుపక్షమున జంతుకోటికి ప్రాణాపాయము కలుగుచుండుటకు సందేహముండదు. ఇది యాలోచించియే జీవదయాపరుఁడగు పరమేశ్వరుఁడు మన సంరక్షణార్థముగా భూమిచుట్టును వాతావరణము నేర్పఱచియున్నాఁడు. భూమిచేత నాకర్షింపఁబడి యుల్కలు మహావేగముతో వచ్చుచు మన వాయుపథము లోఁబడఁగానే యొరపిడిచేత నిప్పుపుట్టు చుండుట కారంభించును. అట్లు మండుట కారంభించినప్పుడే మన ముల్కలను జూడఁగలుగుదుము. వీనిలో చిన్నవి కాలి చూర్ణమయి త్రోవలోనే యడఁగిపోవును, పెద్దవి కాలి కరఁగి చిన్నవయి యప్పుడప్పుడు కొన్నిమాత్రమే భూమిని జేరఁగలుగును. ఈ పెద్దవానిలోఁ గొన్ని చంద్రునితో సమానమయిన కాంతితో కొన్ని సెకనులవఱకును వెలుఁగుచు భూమిమీఁద పడును. ఈ పెద్దవి భూమిని చేరులోపల తఱచుగా ముక్కలగును. ఈ క్రిందిపటమునఁ జూపఁబడిన పెద్ద యుల్క ౧౮౬౧వ సంవత్సరము నవంబరునెల పండ్రెండవ తేదిని బడినది—



చిన్నయుల్కలు సామాన్యముగా భూమికి డెబ్బదిమైళ్లదూరములో నిప్పంటుకొని మండి కంటికి కనఁబడ నారంభించి యేఁబదిమైళ్ళయెత్తునకు వచ్చునప్పటికే కాలిపోయి యదృశ్యము లగుసని చెప్పుచున్నారు. అందుచేత నవి యిరువదిమైళ్లదూరము వఱకు మాత్రమే వెలిఁగి రూపడఁగిపోవును. అటుతరువాత వాని యతిసూక్ష్మమయిన దుమ్ము మాత్రమే వాయువులోఁ గలిసి యెవ్వరికి నేహానియుఁ గలుగకుండ భూమిమీఁదికి వచ్చును ఉల్కలు భూమికి నూఱుమైళ్ల యెత్తునకు లోపలనే కనఁబడును ౧౮౭౩వ సంవత్సరమునందు గణనవేసిన నూటిలో, ౨౨ భూమినుండి యిరువదినాలుగు మొదలుకొని నలువదిమైళ్ళలోపలను, ౩౪ నలువది మొదలుకొని యేఁబది మైళ్లలోపలను, ౧౩ డెబ్బది మొదలుకొని యెనుబది మైళ్లలోపలను, ఉండినవి ౧౮౬౩-౭౧ సంవత్సరములలో శ్రావణమాసమునందు గణ వేసిన ౨౬ యిరువదియాఱును సరాసరిని డెబ్బదియెనిమిది మైళ్ళయెత్తున కనఁబడి యేఁబదిన్నర మైళ్లయెత్తున నదృశ్యములగుచు వచ్చినవి వానియొక్క వేగము మొత్తముమీఁద సెకనుకు ముప్పదినాలుగు మైళ్లచొప్పుననుండెను. వానిలో నేవియు సెకనుకు పండ్రెండుమైళ్ళకంటె తక్కువవేగముతోను నలువది నాలుగు మైళ్లకంటె నెక్కువ వేగముతోను పడినవిలేవు వాని తూనిక తులములో నాలవవంతు మొదలుకొని రెండువీసెలునరవఱకును ఉండెను.

భూమిపైపునకు వచ్చెడి యుల్కలన్నియు నింత చిన్నవికావు. వాయుపథమునఁబడి మహావేగమున వచ్చునప్పు డెంత కాలి యఱిగి చిన్నవయిపోయినను, కొన్ని మనుష్యునికిఁ దగిలినపక్షమున వానిని చంపఁదగినంత పెద్దవిగానే భూమిమీఁద పడుచున్నవి ఇట్లు పడిన యుల్క లనేకములు లండను నగరములోని చిత్రవస్తు ప్రదర్శనశాలలోఁ బెట్టఁబడియున్నవి అందొకటి మున్నూఱుమణుగుల బరువున్నదఁట! పారీసు నగరపు చిత్రవస్తు దర్శనశాలలోనున్న యుల్కయొకటి యిరువదిమణుగులు తూఁగునఁట! అమెరికాఖండమునఁ బడిన యుల్కయొకటి యేడెనిమిదడుగుల పొడుగుగలదియున్నదఁట! గాలితో నొరసి కాలికాలి యఱిగి పొడుమయి భూమిని జేరునప్పటికే యింతపెద్దవిగానున్నవి, మొట్టమొదటఁ దమ గుంపులోఁ గలిసి సూర్యుని చుట్టును ప్రదక్షిణములు చేయుచున్నప్పు డెంతపెద్దవిగా నుండునో! ఇట్టి పెద్దయుల్కలు మండి చంద్రునివలె వెలుఁగుచు భూమిమీఁదికి వచ్చినను, క్రిందపడినతరువాత చాల్లాటి రాళ్లవలె నగును. ఇవి పడునప్పుడు కొన్ని సమయములయందు పిరంగులు కాల్చినట్లు చప్పుడగును ఈ శతాబ్దారంభమున ఫ్రాన్సుదేశములో నొక్క యుల్క పడినప్పుడు పిరంగుల మ్రోఁతవలె గొప్పధ్వని యగుటయేకాక దాని కాలి విఱిగిపోయిన వేలకొలఁది రాతిముక్కలు కొన్నిమైళ్లవఱకును చెదరిపడినవి ఈశ్వరానుగ్రహమువలన

ప్రాణాపాయముమాత్ర మెవ్వరికిని గలుగలేదు

రాత్రులు ప్రతిదినమునను నక్షత్రములు పడుచున్నట్లుగా నుల్కలు మితముగా రాలుచుండుట నేత్రగోచరమగుచున్నను, కొన్నిసమయములయందవి యపరిమితముగా రాలుచు వర్షమువలె కురియును భూమివంక నొక్కదినమునఁబడెడి యుల్కలన్నియు నొక్కవైపునుండి యేక మధ్యభాగమునుండియే వచ్చుచుండుటవలన, అవి యొకొక్క యుల్కారాశినుండి వచ్చుచున్నట్లు స్పష్టమగుచున్నది భూమి తన కక్ష్యలో తిరుగునప్పుడు నూటికంటె నెక్కువసంఖ్యగల యుల్కారాసుల నెదుర్కొనును వానిలోఁ గొన్నిటికి సమీపమునుండియు, మఱికొన్నిటికి సరిగా నడిమినుండియు, భూమి పోవును. మూడవతరగతిదైన యొక యుల్కారాశి నడిమినుండి భూమి పోవుట తటస్థించుచుండుటచేత ముప్పదిమూడు సంవత్సరముల మూఁడేసి మాసములకొకొక్కపర్యాయ మీ యుల్కాపాతములు కార్తికమాసములో లెక్కకు మిక్కిలిగా కలుగుచుండును ౧౭౯౯ వ సంవత్సరమున గ్రీన్లాండు ద్వీపములోను, ౧౮౩౩ వ సంవత్సరమునం దమెరికాఖండములోను, ౧౮౬౬ వ సంవత్సరమున లండన్ నగరములోను, ఉల్కలవానలు కురిసినవి అప్పుడొక్కరాత్రిలోఁ బడిన యుల్కలే వేలకొలఁది యుండినవి ౧౮౬౬ వ సంవత్సరమునఁబడిన యుల్కలు రెండుగంటలపాటు కాలములో గ్రీనిచ్ నక్షత్రశాలనుండి యెనిమిదివేలు లెక్కింపఁ బడినవి. ఈప్రకారము వరుసగా నాలుగుసంవత్సరములు ౧౮౬౬ మొదలు ౧౮౬౯ వఱకును కార్తికమాసములో బహురాత్రులు మితిమీఱిపడినవి ఇట్టి గొప్ప యుల్కాపాతము ౧౮౯౯ వ సంవత్సరము వఱకును మరలఁ గలుగదు దినమునకు ౧౫ లక్షల మైళ్ళచొప్పున భూమి తన కక్ష్యలో నతివేగముగాఁ బోవుచుండునపుడు బహుదినములు వరుసగా వర్షమువలె వచ్చుచుండెడి యుల్కలను గల రాశి యెంత పెద్దదయి యుండునో చెప్పుటకంటె నూహించుకొనుట సులభము ఈ యుల్కారాశి సంఖ్యయం దర్బుదములును నిర్బుదములును గల యుల్కలతో నిండియుండి లక్షల కొలఁది మైళ్లవఱకును వ్యాపించియుండెను నిడివియు వెడల్పు నటుండఁగా దీని సాంద్రతయే యెదులక్షలమైళ్లున్నదఁట! దీనికక్ష్య సూర్యునిసమీపమునుండి యూరనస్ మండలముపైవఱకును వ్యాపించిన దీర్ఘవృత్తముగా నున్నది ఈ రాశిలోని యుల్కలొకదానినొకటియంటక దూరముగానుండి యన్నియుఁ గలిసి తమకక్ష్యలో సూర్యునికి ప్రదక్షిణములు చేయుచున్నవి ముప్పదిమూడు సంవత్సరముల కొక్కపర్యాయ మనంతములయిన యుల్కలను భూమి పాలుచేసి పోవుచున్నను, చూచుటకీరాశియందలి యుల్కలసంఖ్య యెంతమాత్రమును తగ్గుచున్నట్టు కనఁబడదు

క. ఎవ్వరులేనెడ నొక్కఁడు । నొవ్వంగా నడిచెనేని నొప్పికొలఁదియున్
జివ్వకతమ్ము నరయందగు । నవ్విన్ వాఁడెగ్గులాడు నుత్తముఁడైనన్. ౫౦.
క. అడిచెదననియూఁకించుట । యడుచుట మెయి తట్టుగట్ట నడుచుట నెత్తు
ర్వెడలఁగ నడుచుట విఱుగఁగ । నడుచుట యొండొంటికంటె నధికపుఁదప్పుల్.
క. హీనుని నడిచిన నర్ధము । హీనుఁడధికునడిచెనేని నినుమడి సరివాఁ
డైనఁ బదిపణములచ్చుట । తానుచితము తప్పకొలఁదిఁ దగు రెట్టింపన్. ౫౨.
క. మెడచెయ్యికన్నుపాదము । తొడ నాలుక ముక్కుచెవులు తునియలుగాఁదా
నడిచెదనని యొఱఁబరుసము । నాడిన నతఁడు దండుగచ్చు నూఱుపణంబుల్.
క. ఒక్కనిఁ బెక్కండ్రడిచినఁ । దక్కక వేర్వేఱ రెట్టి దండువుగొని తా
నక్కజముగ దండించుట । నిక్కపుధర్మంబు మేదినీనాథునకున్. ౫౪.
క. రెండును నాలుగుపణములు । దండువగున్ క్షుద్రపశువుఁ దగుపశువును ను
ద్దండత నడిచిన నతనికి । దండువుదానెక్కు నొప్పిదశమున నెపుడున్. ౫౫.
గీ. ముఱికినాటివారు మొఱకులు పెనపరు । లఱవవారు ద్విజుల కాసపెద్ద
యనుచు దేశభాషలను గులంబునుదిట్టు । నతఁడు దండువచ్చు శతపణములు. ౫౬.
క. దేవసమూహంబెల్లను । గోవుశరీరంబునందుఁ గొనకొనియుండుం
గావున గోవుమహత్త్వము । భావింపఁగరాదు నిజము బ్రహ్మకునైనన్. ౫౭.
క. రేపకడగోవుపంచిత । మే పురుషుండెవ్వఁడైన నెప్పుడు నియమం
బొప్పి తలఁ జల్లుకొనినం । బాపముచెసఁ బుణ్యలోక ఫలముల్గలుగున్. ౫౮.
క ఏపారగోవుఁజంపిన । పాపాత్మునిఁ బట్టితెచ్చి బఱియలఁ గోపో
ద్దీపితులయి యడిచియతనిఁ । గాపాలము ద్రోసిచంపఁగా ధర్మమగున్.
సీ ఖలులతో నెమ్మెయిఁగలిసిన, విప్రుండు మొఱయిడి నచటికిఁ బఱవకున్న, ౫౯.
రిత్తనై యుత్తముమొత్తినఁ, జండాలునంటిన, భ్రష్టశూద్రాదులకును
బితృదేవభుజ్యముల్ పెట్టినఁ, దల్లితోఁ బుట్టువుపేరఁ దా నొట్టుగొన్న,
వేదాదివిద్య శూద్రాదికిఁజెప్పినఁ, బారిఁబెద్దలిచ్చిన పొత్తుధనముఁ
బాడిచి తానీకకుడిచిన, విడిచితండ్రిఁ । గొడుకు నన్నలఁ దమ్ముల గురునిఁబత్ని
వెలయఁగాఁ దప్పలేకయె విడిచెనేని । యతఁడు తానచ్చు నృపతికి శతపణములు.
క మడివాలాఁడయనిఏస్త్రీయు । తడఁబఱిచిన నమ్మికొనినఁ దారోయిడినం
బడిదియ వెట్టినఁ గట్టిన । నడయఁబణత్రయము దండువరువఁగవలయున్ ౬౧
క. వెల యెనిమిదియగుపాలును । వెలనాలవపాలు నూలి విడువఁగవలయున్
తాలురేవున మలురేవునఁ । జెలువేదఁగఁ జాకి చీర చెఱిచనచోటన్ ౬౨.

క. గరళానల శస్త్రాదులఁ । బరహింస యొనర్చెనేనిఁ బండ్రెండును నై
నరమాడ యరువవలయును । సరిచావఁగవలయు నెదిరిఁ జంపినచోటన్ ౬౩

క. చంపినవానిని సరిగాఁ । జంపుటతగు విప్రుఁడైనఁ జంపక పతిత
త్వంపడఁగొని తలగొఱిగి ప । దంపడి కుక్కచ్చు వ్రాసి దండింపఁదగున్. ౬౪.

క. అచ్చులుఁ ద్రాసులుఁ దూములుఁ । బొచ్చెంబుగఁజేసి కపటమున నమ్మెడి యా
మ్రుచ్చువణిజు లొక్కొక్కఁడ । యచ్చుగఁ బండ్రెండుమాడ లరువఁగవలయున్

క. సతియుం బతియును సుతుఁడును । బితరుఁడు నొండొరులతోడఁ బెనఁగెడుచో సా
క్షిత్వైకొని మాన్పకయు । న్నతఁడు పణత్రయము దండువరువఁగవలయున్ ౬౬

క. నేరని వెజ్జఱికము దా । నేరుతునని రాజపురుషునికి నితరునికిన్
ద్వారాదు లిడిన దుర్జను । నారసికొనవలయు నుత్తమాధమ విధులన్ ౬౭.

క. కొలుచాదిగఁ గలబండముఁ । గొలుచునెడం దూఁచుచోటఁ గుటిలతఁదఱుఁగన్
గొలిచినఁ దూఁచిన బండము । దళమున బేహారిమీఁద దండువుదగులున్. ౬౮

క. మందులఁ గొలుచుల రసముల । యందును గంధములయందు నన్యద్రవ్యం
బొందఁగలిపి యమ్మినతఁడు । దండడి షోడశపణంబు దండువువెట్టున్. ౬౯

గీ. చందనాగురురత్న వస్త్రములపేర । జాతిగాని ద్రవ్యంబును జాతియనుచు
నమ్మెనేనియు నవ్వెల యష్టగుణము । లతఁడు దండువు రాజున కరువవలయు.

క. పెక్కండ్రు సమయమునఁ దా । రొక్కటియై తమకు లాభమొదవుకొఱకు వే
రొక్కగ్గువు గల్పించినఁ । దక్కక యుత్తమవిధంపు దండువు దగులున్ ౭౧

క. పరులఁ గొననీక వణిజులు । పరఁగంగా సరకుగడిపి పదఁపడి కాలాం
తరమునఁ దక్కువ నమ్మిన । ధరణీశుఁడు వారినెల్ల దండింపఁదగున్ ౭౨

క. నెలనెలరాజొకయగ్గువు । నిలిపిన నా యగ్గువునన నిచ్చలు నమ్మ
న్వలయుం దారొకయగ్గువు । నిలుపుట వణిజులకుఁదప్పు నిక్కంబరయన్. ౭౩

క. నెలప్రతికల్పించునెడన్ । విలిచి నతనివ్యయము విడిచి వేయిటికిని నూ
ఱలవడలాభమతనికిం । గలయట్లుగ నగ్గువర్ధిఁ గల్పింపఁదగున్. ౭౪

క. కట్టఁదగని వృషభాదులఁ । గట్టిన మునుగట్టువడిన గజఘోటాదిన్
నెట్టనవిడిచిన నాతం । డిట్టలముగ నచ్చు వేయునైనిమిదిపణముల్. ౭౫.

క. వెలగొని యమ్మినబండము । తలకొని వేఱొకనికమ్మఁ దగదమ్మినఁ దా
వెల యినుమడిమొడయనికిని । వెలయినుమడి రాజునకును విధనరువఁదగున్. ౭౬.

క. వెలగొని యమ్మినబండము । విలిచి నతనికీనివాఁడు వేగమె దానం
గలలాభము దానీఁదగుఁ । గలసేగియు నెఱఁగియరువఁగాదగుఁ బిదపన్. ౭౭.

క. పదియింటికి నొకటియు నిరు । వదియేనిటి కొక్కటియును బరనిజదేశా
స్పదభాండంబులవలనను । విదితపు లాభంబుగలుగు వెలయిడవలయున్ ౭౮.
క. అమ్మినధన మొడయఁడు నై । కొమ్మనఁగా విలిచినతఁడు గొనకుండిన నై
వమ్మున నది చెడెనేనియు । నమ్మినధన మెల్ల విలుచు నాతనిక చెడున్ ౭౯
క. పెక్కండ్రొక్కటియై తా । రొక్క బేహారంబె యాడుచుండఁగ దానం
దక్కువగలిగిన నందఱు । నొక్కటిగా ననుభవించు టుచితంబెందున్ ౮౦.
క. పొత్తులవారెడపడినం । బొత్తులవారొప్పకున్న పొందునఁ జని తా
విత్తము చెఱచినఁ జెఱిచిన । పొత్తుల ధన మపుడె తగులుఁ బోయినతనికిన్ ౮౧
క. జనపతిచే ముచ్చులచే । ధనమునకును హానిపుట్టుతఱి నెవ్వఁడు నే
ర్పునఁ గాచి తెచ్చు నతనికి । ధనమున దశమాంశమీఁగి దగు బేహారుల్ ౮౨.
క. సరకమ్మెడు బేహారులు । నరపతి సుంకరులకెక్క నమ్మికతోడన్
సరకమ్మిన సొమ్మునఁ దా । నిరువదియగు పాలు సుంకమీఁదగుఁ బ్రీతిన్ ౮౩
క. రాజానుభవ్యమగు సరకు । రాజునకును యోగ్యమయిన రత్నావలియున్
రాజెఱుఁగకుండ నమ్మిన । రాజునకుం దక్కు నా సరకు వెలవెలిగాన్ ౮౪
క. సుంకపుటింటులనాగిన । సుంక సరకుఁ దొంటికొలఁదిఁ జూపకయున్నన్
బొంకిన నెనిమిదిమడుఁగులు । సుంకము గొనవలయు భూభుజుఁడు వణిజులచేన్.
గీ. తురగమునకుఁ బణము పురుషునకు రపణ । మూఁడదానికైన నందుసగము
ద్రేఁగుముట్టునందు ద్రేఁగువిడుపునను । నోడకూలిగొనుట యుచితమండ్రు ౮౬
గీ. వేదవిదునిచేత విన్నాణిచేతను । దపసిచేతఁ బిన్నదానిచేత
రాయబారిచేత రాజపురుషుచేతఁ । గూలిపుచ్చుకొనుట చాలఁదప్పు. ౮౭
క. వెలసినవిద్యయు వృత్తముఁ । గలవిప్రుఁడు పొరుపుటింటఁ గలుగఁగఁ దా న
న్యులకుం బెట్టిన యాతం । డలవడ దశపణము దండువరువఁగ వలయున్ ౮౮.
క. ద్విజుఁడవినీతుండై యం । త్యజఁ గలిసినఁ బణ సహస్రదండమును భగ
ధ్వజలాంఛన ఫాలంబును । నిజదేశచ్యుతియుఁ గలుగు నిత్యమతనికిన్ ౮౯
సీ. చెడినసొమ్మెవ్వనిచే నుండువాని నయ్యడుగుచొప్పునఁ బోలికైనవాని
మున్నెల్ల నెఱుఁగంగ ముచ్చైనవానిని నొకయిచ్ఛతో డాఁగియున్నవాని
నూరుఁగులంబును బేరు బొంకెడువాని స్త్రీద్యూతసక్తుఁడై తిరుగువానిఁ
బెద్దయు మిక్కిలి ప్రియముఁ జెప్పెడువానిఁ బరధనములనెందు నరయువాని
నొరులెఱుంగకయుండంగ నుండువాని । నరయు నెడ బెగ్గలంపడునట్టివాని
నారెకులు ముచ్చులని పట్టి యరయవలయు । నివ్విధంబున నరయక యెఱుఁగరాదు.

క. ముచ్చును బట్టినమాత్రన । చెచ్చెర దండింపక తనిచేఁ దెలిగొనివాఁ
డచ్చైన విడుపు నిక్కువు । ముచ్చైనం దగినదండమును గొనవలయున్. ౯౧

సీ. సొమ్ముతోఁ బట్టి ముచ్చులఁ జిత్రవధచేసి దండింపఁదగు బ్రాహ్మణుండు దాను
ముచ్చైన నుదుటఁ గుక్కచ్చిడి సర్వస్వహరణంబుచేసి పోనడుపవలయు
ముచ్చు దాఁచినగ్రామ ముఖ్యుఁడా ధనమొండెఁ జోరుని నొండెను జూపవలయు
నూరఁ జొచ్చినను నాయూరిముఖ్యులు ముచ్చుచొప్పొండె ధనమొండెఁ జూపవలయు
నడరఁ బెక్కుటూళ్ల నడుమఁ దెక్కలిగొన్న । నన్నియూళ్లవారు నడువవలయుఁ
దప్పుకొలఁదియెఱిఁగి దండింపఁ జంపను । వలయుఁ గాన దాని దెలియవినుఁడు

క. నెఱిమాలి బందె వెట్టిన । నఱిముఱిఁ జంపినను గజము నశ్వము ముచ్చై
పఱిగొనిన యట్టివారలఁ । గొఱులదిగిచి చంపుటొప్పుఁ గువలయపతికిన్ ౯౩

క. ముచ్చిమి పొరసినవారలఁ । గ్రచ్చఱ దండించి ధనము గలవారికి రా
జిచ్చుట తగు నీఁడేనిన్ । వచ్చు వతని పాపమెల్ల వసుధేశునకున్ ౯౪.

చ. వెలయఁగ సొమ్ముతోడ ముడివిడ్పులఁ బట్టిన జుట్టువ్రేలితోఁ
గలయఁగఁ బెద్దవ్రేల్నఱికి క్రమ్మఱవీడ్చినఁ గాలుఁ జేయునుం
జలమఱఁదున్ని మూఁడవగుసారి సహింపక యూరెఱుంగఁగాఁ
దలఁదెగవ్రేసి చంపు టుచితంబగు నాయకులైనవారికిన్ ౯౫.

గీ. కాయగూర కట్టె కసవు మంచము పీఁట । యినుము నుప్పు గడవ లివియు మొదలు
చవిలెలోనివెలల సరకు ముచ్చిలినవాఁ । డాఱుపణము దండు వరువవలయు ౯౬.

చ. పొడువను జంపనుం జనుట పోలనెఱింగియుఁ దానువారితో
నెడనెడ మాటలాడినను నిల్లడమిచ్చినఁ గూడువెట్టినం
బొడువఁగఁ గైదువిచ్చినను బుద్ధులుచెప్పిన ద్రోహిగానఁ ద
ప్పడుగక వానిపైఁ దగులు నుత్తమసాహసదండ మెమ్మెయిన్ ౯౭.

క. ఎక్కువవెల ద్రవ్యంబులు । గ్రుక్కక ముచ్చిలినచోటఁ జూఱగొనినచో
నొక్కటికిం బదునొక్కటిఁ । దక్కక వెలచేకొనుటయె తగువారలచేన్. ౯౮.

సీ. ఉత్తమపురుషుని యుత్తమరత్నంబుఁ జనముచ్చిలినవానిఁ జంపవలయు
నన్యులెవ్వరిధనమైనను గొనఁజేయ నెనిమిదిపణములు గొనఁగవలయుఁ
బరసతీహరకుఁ బట్టించి సర్వస్వహరణంబు నృపతిచేయంగవలయుఁ
గన్నియనే చెఱగొన్నట్టి దుర్జనుఁ జిత్రవధంబుగాఁ జేయవలయుఁ
గన్నమిడఁగ రాత్రిఁ గన్నచో ముచ్చులఁ । దోడితెచ్చి కేలు త్రుంచివైచి
వాఁడికొఱులదిగిచి వారిఁ జంపుట రాజ । ధర్మమనుచు నూత్నదండి చెప్పె ౯౯

క. పిడికెడుపిడికెడు ధాన్యము । నడిచి కడుం దప్పిపడిన నరుఁడొక్కొక యం
గడిఁ జరి పుచ్చుకొనందగు । నొడయఁడు వలదనక దాని కొడఁబడవలయున్. ౧౦౦.

క. ఒకనిని జంపను జెఱుపను । బ్రకటితముగఁ బోవనెఱిఁగి బలవంతుఁడు వా
నికి నడ్డపడకయున్నను । మొకమోడక పణసహస్రముం గొనవలయున్. ౧౦౧.

క. కరణమ్ముచ్చిలెనేనియు । గురుబలిసుతుఁ జంపెనేని గోరి పెదవులుం
గరమును ముక్కును జెవులును । సరిదునియఁగ నడిచి సురియఁ జంపఁగవలయున్.

సీ. ఒకని నెవ్వారెఱుంగకుండంగఁ జంపి తాఁ జంపినవాఁడు ప్రచ్ఛన్నుఁడైనఁ
జచ్చిన యాతని నెచ్చెలి భృత్యుని నన్నదమ్ముని బట్టి యరచియైన
నతివల వేర్వేర యడిగి చచ్చినపొంత నెలసెడువారల నెల్ల నరసి
యే యర్థములవెంట నెవ్వారితోడను బెనఁకువ గలిగెనో యనియు నడిగి
చంపుటకుఁ దగినట్టి యాశంక యొరుల । మీఁదఁ దగిలిన వారల నూఁదిపట్టి
యరసి తెలివిని శుద్ధిలేదయ్యెనేని । తగిన దండంబు దండింపఁదగును బతికి. ౧౦౩.

క. పొలమిల్లు తోఁట గ్రామము । కలనః పసులు మేయు కొఱను కాల్చిన నృపకాం
తలతో సంగము చేసినఁ । గలయంబిరి సుట్టి వానిఁ గాల్పఁగవలయున్. ౧౦౪.

సీ. ఇరులున నొంటిఁ బోఁ బరసతి నెట్టుట యది తన్నునంటుట కాసవడుట
నలువురముందఱఁ దలచీరపట్టుట చేరి యేకాసనాసీనుఁడగుట
పువ్వులు పూఁత తమ్ములమర్గిఁ బుచ్చుట ముచ్చటలాడుట మూలయునికి
సరసకళాప్రౌఢి సరిగలరేయెల్ల మగనియాలికి నిచ్చ మాటలాట
యేను దొల్లియిట్ల యీలువు చెఱిచితి । నని యహంకరించి యాలిఁ గొనుట
సజ్జనుండుగాని జనుఁడు చేసినఁ బర । దారగామియట్ల దండ్యుఁడతఁడు. ౧౦౫.

సీ. తల్లితోఁబుట్టువు తండ్రితోఁబుట్టువు తల్లిదండ్రుల సహోదరుల సుతలు
తనతోడఁబుట్టువు తనతోడఁబుట్టినవారల సుతలు భూవరుల సుతలు
తనయుని కాంతయుఁ దనకన్నకూఁతును గోడలు నత్తయు గోత్రజలును
బతిహితవ్రతమైన బ్రాహ్మణభార్యయుఁ జెలికానిసతియును శిష్యుసతియు
గురునిసతి దాదియు ననంగఁ బరగువారిఁ । గవయు కష్టుండు గురుతల్పగామివాఁడు
ఉత్తమబ్రాహ్మణుఁడుగాక యుండెనేని । చంపకాతని కోరును ద్రెంపవలయు. ౧౦౬.

క. ఎక్కువకులం బతనికిని । నిక్కపు టాలైన దాని నీచకులుండుం
కెక్కక బలిమిం గలిసిన । దక్కక నిచంపుటయె రాజధర్మం బెందున్. ౧౦౭.

క. కులమున సరియగు పరసతి । బలిమిఁ గలయు నతఁడు వేయిపణములనచ్చుం
గులహీను పత్నిఁ గులజుం । డెలయించి రమించెనేని నేనూఱచ్చున్. ౧౦౮.

క. రోయిడి యొల్లని భుజగుఁడు । రోయి విడువవలయు లంజెరోఁగొని మరలన్
రోయిడఁదలఁచిన నినుమడి । పాయక యిచ్చుటయు తగిన పాడియరయఁగన్.

క. హీనుం డుత్తమకన్యకఁ । జానుగఁ దాఁ గలిసె నేనిఁ జంపుటతగు న
న్యూనుఁడగు నేనిఁ గన్నియ । వాని వలచు నేనిఁ దగువివాహము సేయన్ ౧౧౧.

క కామాంధ్యముతోఁ బరుసము । తోమదమునఁ గ్రీడసలుప దోషంబు పర
స్త్రీ మిన్నక దూషించుట । దామిక్కిలి దోషమతఁడు దండ్యుండెందున్.

క వెలగొనయెడు వేశ్యాదుల । బలిమిఁగలిసి నాతఁడచ్చుఁ బదిపణములొగిం
బలువురొకర్తుం గలిసిన । నెలమిరి వేర్వేరయచ్చు నిరువదిపణముల్ ౧౧౨.

క. ఒడఁబడని పణ్యకాంతల । యొడలనుసఖువంతఘాత మొనరించినవాఁ
డొడఁబడనిచ్చినరోవెల । కడరఁగ నెనిమిదిపణంబు లరువఁగవలయున్. ౧౧౩

క. అచ్చుగల కులమువారై । విచ్చలవిడిఁ దేలువారు వేశ్యలనోలిన్
సచ్చరితలైనఁ గవయుదు । రిచ్చమెయిన్ సుఖపరాత్ము లిమ్మహిలోనన్. ౧౧౪.

క ఒక్కంతకొలమువారిని । నెక్కువయగు కొలమువారి నెనయుదు రోలిం
దక్కువకులజునిఁగవియన్ । వెక్కుదు రిచ్చలనుగొలఁది వేశ్యలు జగతిన్

సీ బండలుబూతులు పరిహాసకులు నట్టువారాదిగాఁగల వారుదక్కఁ
బెఱవారియాలుతాఁ బ్రియుఁడువారింపంగఁ బరుతోడఁబల్కినఁబణశతంబు
వలదనఁగా నెరువనితతో నొక్కండు దాఁబల్కెనేని శతద్వయంబు
వారించు బెఱిఁగియు వారిద్దఱును మాటలాడిరేనియును ఱంకాడినట్ల
కానఱంకునందుఁ గడుదండువచ్చుట । విహితమంత్రము ధర్మవేదులెల్ల
వారివర్తనములు వారికులంబులు । తెలిసి దండువలువిధింపవలయు. ౧౧౬.

క మానవులెదుర్చం బెనఁకువ । లైనయెడం బరుష భాషణాదులవెంటం
దానొరులచేత నొడఁబడి । మానుగ సైరించునతఁడు మాన్యుండెందున్. ౧౧౭.

క. మునుదాఁదిట్టినదండ్యుఁడ । తనికిఁ బిదపఁదిట్టినతఁడు దండ్యుండైనం
మునుదిట్టినతఁడుదండుగు । ధనమినుమడి యరువవలయు ధరణీశునకున్. ౧౧౮.

క. ఉగ్గులవు పెనఁకువలయం । దిద్దఱు సరిమైనచోట నెవ్వఁడుమైపై
గద్దించి యరుగునాతఁడ । పెద్దయుదండ్యుండు చలము పెక్కువకలిమిన్. ౧౧౯.

క. సరిగా నొండొరువులతోఁ । బరుసపుఁ బెనఁకువలు పెనఁగి పాడికి ధరణీ
శ్వరు సభకువచ్చిరేనియు । సరిసరి దండంబుగొనుట సద్ధర్మముగున్. ౧౨౦.

క. మనసునకు నొప్పి సేయుట । తనువునకును నొప్పి సేఁత దండ్యము పరుసం
దనమది తిట్టుట యేచ్చుట । యనురెంటను బుట్టుజనుల కథినవదండీ. ౧౨౧.

క. తగవరియగు తానెంచినఁ । దగుదండము రాజువానిఁ దండింపఁదగున్
మొగమోడి విడిచెనేనియు । నగుఁబాటగుఁ బాపమొందు నరనాథునకున్. ౧౨౨.

క. ఎక్కువకులజుం డడిచిన । తక్కువదండంబు కులము తక్కువవాఁడా
యెక్కువకులజుని నడిచిన । నెక్కువ దండంబువరుస నెల్లకులములన్. ౧౨౩.

క. మెండీఁడు పాపకర్ముఁడు । చండాలుండాదినీచ జనుఁడుత్తమవం
శుండైనవాని నడిచిన । దండువుడిగిచంపు టుచితధర్మముపతికిన్ ౧౨౪.

క శ్రోయకవిప్రుఁడు మాలెతఁ । గాయజసుఖకేలిఁ గవిసి కష్టాత్ముఁడగున్
ప్రాయశ్చిత్తముఁజేయక । పోయినఁ జండాలజాతిఁబొందు నిజముగన్. ౧౨౫.

క. చండాలితో ద్విజుండొగి । గండాడిన వక్షమున భగముఁవ్రాసితగన్
దండువుగొని దేశంబున । నుండక యుండంగ నడుచు టుచితము పతికిన్.

క పరదారగామిఁ జోరుని । దొరకొన్నను విడిచినతఁడు దుర్జనుఁడై భూ
వరునాజ్ఞదప్పవ్రాసిన । కరణములేన్ మఱుఁగు లరువఁగాఁదగుఁబతికిన్. ౧౨౭.

గీ భక్ష్యభోజ్యలేహ్య పానీయములనెగ్గు । లాడినతఁడు దండువచ్చుఁబణము
లెలమివరుసఁబతికి షేనూఱుమున్నూఱు । నెనుబదియును నూట యిరువదేను.

క అంకుఁగనిగ్రుచ్చు నచ్చని । బొంకినెపంబుననచోపి పుచ్చినతనిచే
అంకున దండువుఁ గొనుక్రియఁ । గొంకక యే[illegible]ఱుదండుగుంగొనవలయున్.

గీ కపటవర్ణరజత రత్నకనకములను । గపటమాంసంబునమ్మెడి కష్టుఁబట్టి
పణసహస్రంబు దండువు గొనఁగవలయు । నాసిక చెవులుఁజేతులు నఱకవలయు.

క తోలఁగుము తొలంగుమనఁగాఁ । దొలఁగనివారెంమఁ బసులు తురగములేనుం
గులు వీనివలన నొచ్చినఁ । దొలఁగుమనిన వాని తలనద్రోహముగలదే ౧౩౧.

గీ. కోఱకొమ్ముగలుగు క్రూరసత్త్వములూరుఁ । గలయఁబొడువఁ దివిరి కవియుచోట
నొడయఁడుడుపఁ జాలియుడుపకయున్నచోఁ । బాడిగలదు మూఁడుమాడలరువ.

క. నెఱిఁబొడిచెడు చండాలుఁడు।కఱచెడిఁ గుక్కలని యొరలఁగా నొడయఁడు దా
నెఱిఁగియు మానుపఁడేనియు । నఱిముఱిఁ బతికాఱుమాడలరువఁగవలయున్.

క. భూపతిఁదిట్టినవానిన్ । భూపతి మంత్రంబు బయలుపుచ్చినవానిన్
జేపడజిహ్వాచ్ఛేదము । నాపోవక చేసిపాఱ నడువఁగవలయున్. ౧౩౪.

గీ ఆయుధంబులుగల బంట్లయాయుధములు। వాద్యములవారి వాద్యయాతోద్యములును
గర్మకారుల కర్మోపకరణములును । గొనరురాజులు ధనములు గొనరయేని ౧౩౫.

క. భూనాథునియందలమును । నేనుఁగుఁదురగంబు నాతఁడెక్కుమనక య
జ్ఞానమున నెక్కినాతఁడు । దానచ్చుం బణసహస్రదండము పతికిన్. ౧౩౬.

గీ. రాజునకుఁ గీడుపుట్టెడు రాజ్యమడఁగు। ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను
గుడుపుకొలకు విప్రాకృతి గొన్నశూద్రుఁ। బణసహస్రదండము గొనఁ బాడిగలదు.

క నలిశూద్రుఁడు విప్రాకృతి। దలకొని పితృభోజనములతఱిఁ జొచ్చినఁ గెం
పలవడఁగాఁగిన యినుమున। సొలవక జన్నిదము నొప్పఁ జూఁడఁగవలయున్.

క. జీవనముకొలకు శూద్రుఁడు। తావిప్రుఁడననుచు వేషధారితనమునన్ .
జీవించెనేని వానిం। గావలమునఁ గన్నయపుడు ఖండింపఁదగున్. ౧౩౯

సీ. అంగదనర్థించినట్టి యభ్యాగతు వృథపుచ్చకొకజాడఁ బ్రీతిఁదనిపి
యిలుగురులకునెల్ల నిష్టంబు పల్కుచు బంధువర్గంబులఁ బరఁగఁ బ్రోచి
వీరువారన కెల్లవారును దనవారుగాఁ జూచి యర్థిఁ జక్కంగఁ బెట్టి
బ్రాహ్మణభక్తుఁడై పరహితార్థము చేసి శుభగుణంబులయందుఁ బ్రభుతగల్గి
సత్యమును శౌచమును ధనసంగ్రహముగ। మహిఁ జెలంగు గృహస్థధర్మంబు గలిగి
యున్న పురుషులుత్తమగతినొందు వార। లనుచుఁ జెప్పిరిల సౌమ్యులైనవారు.

వ్యవహారకాండము.

మ. ధరణీనాథుఁడు క్రోధలోభముల పొంతంబోక సద్ధర్మ త
త్పరుఁడై విశ్రుత విప్రవంశ్యులగు విద్వద్వర్యులుండాను సు
స్థిర ధర్మవ్యవహారనిర్ణయము గిం జేయందగుం జేయఁగాఁ
బరపైదిక్కులనెక్కుఁ గీర్తి వెలయుం భాగ్యంబు నానాటికిన్. ౧

గీ. వినికిగల్గువారి వేదజ్ఞులగువారి। సత్యయుతుల ధర్మశాస్త్రవిదుల
ద్వేషరాగరహిత విప్రుల హితుల స। భ్యులుగఁ జేయవలయు భూవిభుండు. ౨

క. ఆవిప్రులేడ్వురైనను। నేవురు ముగ్వురునునైన నిమ్మహిలోనం
భావిత సభయగుఁగావున। మూవురపశ్యంబువలయు ముఖ్యులు సభకున్. ౩

క. తనకుం గార్యము గలిగినఁ। దనమాఱుగ ధర్మశాస్త్ర తత్వార్థవిధి
జ్ఞునిఁ బ్రాడ్వివాకునుత్తము। జననాథుఁడు పనుపవలయు. సభ్యులకడకున్. ౪

క. జనపతి యన్యాయంబునఁ। జనునెడ వెనుచనుదురేని సభ్యులు పాపం
బున మునుఁగుదురది గావున। నెనపతికిం గార్యతత్వ మెఱిఁగింపనగున్. ౫

క. ప్రియమున ధనలోభంబున। భయమున ధర్మంబుఁ దప్పఁ బలుకుదురేనిన్
రయమున నొక్కొకసభ్యుని। దయ సేయక తప్పఁ బెట్టి దండింపఁదగున్. ౬

ఉ. రావణు సంగరక్షయసురప్రభు నాపదకైన విందు లం
కావిభు జీవగర్భ దశకంఠుని పెన్నిధులున్న టెంకి ర
క్షోవరు రాజ్యలక్ష్మి మనుచోటు సురాంతకు భాగ్యరత్నపుం
గోవ యనం దనర్చిన త్రికూటము సుమ్మిది లక్ష్మణాగ్రజా.

క. మత్తాసురవంశము చెడు । నిత్తతి నిజమని యుపరికరీంద్రధ్వని చే
నుత్తాలబాహువై యిపు । డెత్తునఁ జాటుక్రియఁ దోఁచె నిగ్గిరికంటే.

గీ. కంటివే గైరికస్థానకములు దీని । తటములం గంబు లగుచు నంతటను వెలుఁగఁ
గదిసి యందర్క హయఖురక్షతములారవు। గఱుపు దిక్కాంతలకు నఖక్షతములగుచు.

మ. మృగగర్భంబులు చించితత్రుధిరముల్ మేలైనమద్యంబు ద
గ్రగతిం గ్రోలి మదించి నిర్భరభుజాకండూతివాయన్ శిలల్
వగులం దాఁకుచుఁ బెచ్చు రేఁగి నిజవప్రక్షోభముం జేయు దై
త్యగణంబున్ భరియించు నిగ్గిరికి సామ్యం బెద్దియుం గల్గునే.

క. చెలఁగఁ బెట్టెను దశముఖుఁ డే । త్తెలనిచ్చటఁ జందమామ దేవేరుల సం
దలనన్ గను మిగ్గిరీతన । చలులఁ దగుల్పడిన చుక్కచాలునఁ బోల్పన్.

చ. ఇతరనగంబు లెత్తువడియెం గపివీరులచేత నెన్నఁడున్
ధృతిఁ దను దేవదానవులు దీకొన లేరని యున్న గర్వసం
గతిని గుహాముఖస్ఫటికకాంతిమిషంబున నవ్వుచున్న ద
ప్రతిహతమైన తెంపున నృపా కనుఁగొంటివె యన్నగేంద్రమున్.

క. హిమశిశిరమధుతపాబ్దా । గమశారదసమయసార్వకాలిక భోగ
క్షముఁడై యిగ్గిరికాం । తారములం గ్రీడించుఁ జుమ్ము రావణుఁ డధిపా.

గీ. కదలియావాలమై మించఁగాఁ ద్రికూట। నగము నగమల్లపోలుచు నన్నదుమఁగంటె
వివిధరత్నమరీచి పల్లవితమగుచు । నతుల దిగ్దంతిరదకోరకితము నగుచు.

ఉ. కంజవిరోధియందు లది గాదదికందు దశాస్యుచేతి భీ
తిం జరియింపుచున్ బెదరి దిక్కుమొగంబులువోలె నేతద
ద్రిం జెలఁగున్న దిక్పతిసతీజనపంక్తుల పక్ష్మలాక్షికో
ణాంజనబాష్పపాతములనైన కళంకముగాని రాఘవా

మ. హరిదంతద్విరదేంద్ర దంతకాంతిచ్ఛాయల్ చూప నీయద్రిగ
హ్వరమార్గంబులు చొచ్చి కొంత చని యయ్యర్కాంశుపంక్తుల్ తదం
తర గాఢాంధతమంబు పాయువఁగ గానన్ లేక వీఁగున్ సుదు
స్తరవృత్తిన్ బహిరంధకారమని యడంచం జాలి వీక్షించితే.

క. అని హనుమంతుఁడు దెలిపిన । వినుచున్ గిరిచెంతవిభుఁడు విడెసేన్ దోడ్తో
డనెపరిగా నొకపరిగా । వనచరసైన్యములు మించె వడినన్నగమున్.

వ. అప్పుడు.

చ. పెళపెళనార్చి మల్లడిగఁ బేర్చి జవంబునఁ జెట్టుచెట్టునన్
శిలశిలఁ బ్రాఁకి పూఁబొదలుచించి హళాహళిగా ఫలావళుల్
జలజలరాల్చి వప్రమణి జాలములూడ్చుచు వానరుల్ దిగం
చలములు మ్రోయ రాయిడులు సల్పఁగ మారుతివల్కె రామునిన్.

గీ. దేవసురసిద్ధసాధ్య సాధ్వీజనంబు । చెఱలువిడిపించి పుణ్యంబుఁ జేర్చికొనుట
రాజధర్మంబునకు శేఖరంబటన్న । నలరి విభుఁడట్లు కావింపుమనిన నతఁడు.

చ. చెఱజవరాండ్ర నెల్లఁ గపిసింహమహో విడిపించిపంచినన్
వెఱచి పరిగ్రహింపకలవేల్పులు రావణబాధయెంచి యం
దఱు వినువీథినుండి తమనారుల కువ్విళులూర దైత్యుఁ డి
త్రుఱిఁబడు రాముచే వలదు తద్భయమంచువచింప నయ్యెడన్.

సీ. ఉరిఁబడివెడలి క్రేళ్లుకంగఁ జూచుచు బెదరుచుఁ జనులేటికొదమలనఁగ
భీమజాంగలికపేటీమోచనము గాంచి తలఁకుచుఁ జనుపావ చెలువలనఁగ
సముదీర్ణ పంజరస్థానంబు వెలువడి యళుకుచుఁ జనుముద్దు చిలుకలనఁగ
వలలకుఁజిక్కి వెల్వడిలేచి తెక్కలుఁ జాడించి చనునంచ చానలనఁగఁ
జెఱలవిడివడి రామ జేజేయటంచుఁ । దవిలి మ్రొక్కుచుఁ దమ యథాస్థానములకుఁ
జనిరి తడయక నలుగడల్ గనుచు దివిజ । గరుడ గంధర్వ కిన్నర కంజముఖులు.

వ. తదనంతరంబున హనుమంతుం డవ్వసుంధరాధరాధిత్యకా తటంబులంగల పంక్తి
కంధర విహారస్థల విశేషంబు లెఱింగింపందొడంగె నివ్విధంబున.

సీ. ఇవివేల్పు జవరాండ్ర నీడ్చి మానము దూలఁ బుచ్చు సంకేతంపుఁ బువ్వుటిరవు
లివి గుజ్జుపుమొగంబు చిపురాకుఁబోఁడులఁ దెగి చెట్లఁగట్టిన తెంకిపట్టు
లివిసిద్ధసాధ్యమానవతీ వితానంబుఁగలఁచు కారాగృహత్కందరంబు
లివిచిల్వచెల్వల ప్రేఁభంగ మొనరింపఁజలపట్టు నెలయేటి చఱులజాడ
లివికనుంగొను మెడనెడదపునిఁ గూడి । క్రీడగావించు మందోదరీపురంధ్రి
చరణపంకజలాక్షాంక సానువులైన । నెలచలువ వెన్నెలబయళ్లు నృపవరేణ్య.

క. అని హనుమంతుఁడు రఘురా । మునికగ్గిరిఁగల విశేషములు దెలుపు నెడం
గనఁబడియె వాకకీగతి । నెనరన్ దశకంఠ నాశకోత్పాతంబుల్.

మ. తవిలెన్ రావణ దాహసూచకగతిం దావాగ్ని దిక్పాళి రా
ఘవ బాణార్చులు రాలు నింకనన లంకాగోపురోత్తుంగ శృం
గవిటంకంబులఁ జౌకళించె నవుడుల్కల్ దైత్యవక్షంబు లి
ట్లివిగో వ్రీలుననన్ భిదేళిమములయ్యెం గండపాషాణముల్.

ఉ. అంబరవీథి దార్కొని దశాస్యలయావహ ధూమకేతు భా
వంబునఁ దోఁచి యంతట నవాచి నుదీచిఁ బ్రతీచిఁ బ్రాచి లే
చెం బొగయప్పుడప్పుడమి చెల్వయుఁ గంపము నొందెఁ గూఁతు నీ
తం బొగిలించు పంక్తిముఖుదైత్యు భరింపఁగలేమి నింబలెన్.

వ. తదనంతరంబునం గాకుత్స్థవీరుం డొకమొత్తంబుగా నేర్పఱించి నిఖిలవానరసేనా వ్యూహంబునకుం బార్శ్వంబున ఋషభగంధమాదన నీలాంగద దుర్జయులం దద్వక్షంబున దివసమణితనయుం బశ్చాద్భాగంబున భల్లూకవల్లభ సుషేణ హార్యక్షులం గుక్షిప్రదేశంబున గవయగవాక్ష శరభశతబలిముఖవలీ ముఖాధ్యక్షుల నునిచి యుత్తమాంగంబున దాను నిలిచి పంక్తివదను వృత్తాంతం బరయందగిన గూఢచారులం బనిచియుండు నవసరంబున.

చ. శుకుఁడను దూత పంక్తిముఖచోదితుఁడై చనుదెంచి కీశసై
నికనికరంబు పెంపు ధరణీవరు తెంపును జూడ వాని వా
లకమొక వీరవానరలలాముఁడు గన్గొని పట్టితెచ్చి కా
నకయిడ రాఘవుండు కృపనూల్కొనఁగా విడిపించి పంచినన్.

క. చనివాఁడు కీశవీరులు। వననిధి బంధించి దాఁటి వచ్చుటయును రా
ముని యప్రతీపమహిమయు। వినిపించి నిశాటవిభుని వేండియుఁ బలికెన్.

ఉ. ఒక్కొకవానరుండె విను మొక్కట సప్తసముద్రతోయముల్
పుక్కిటఁబట్ట భానుహుతభుక్కులఁ జిక్కులఁబెట్ట మృత్యువుం
జెక్కిలిగొట్ట నంతకుని జెట్టులఁ గట్టఁగఁజాలు లెక్కకుం
జుక్కలకెక్కుడట్టి బలుజోదుల నేలిన రాము నేమనన్.

క. కావున రాముఁడ జేయుఁడు। రావణపని లేదు మచ్చరంబిఁక సీతా
దేవిని పుడిచ్చి ప్రాణము। గావలసిన శరణమొందఁ గాఁదగు ననియెన్.

వ. అనిన నద్దశకంధరుండు బంధురతర రక్తలోచనుండై భృకుటినటీరంగస్థలాయమాన నిటలభాగుండై కల్పాంతదహన కల్పానల్పరోషంబున నిట్లనియె.

ఉ. అంబుజసంభవుండును బలాంతకుఁడున్ మొదలైన దేవసం
ఘంబులు వచ్చి నాకొలువు గాంచఁగఁ గోరి మొకళ్లొకళ్లు ని

త్యంబును వాకిటంగవియ దండధరుల్ ప్రహరింపఁగాఁ గిరీ
టంబులు డుల్లసందడిఁబడన్ నరవానరులెఁకలక్ష్యమే.

ఉ. కించుదనంబులేక వలకేలనుకించుక యప్పళింతగా
వించినఁ బండ్లు వీడుభయవిహ్వలసిద్ధ వధూకరస్థల
త్క్రాంచనవల్లకీ చయముగా నలబంగరు గట్టునెట్టు ని
స్సంచలనాస్మదీయ భుజచండిమకుం బ్రతిగల్గ నేర్చునే.

క. దనుజకులపుంగవాకృతి । విను ముప్పదిమూఁడుకోట్ల వేల్పులఁదలమో
చినకైలాసమునే చి । వ్వనమూఁపున నెత్తఁ గకుదస్థైతగునాకున్.

గీ. వెండియునునెత్త నామీఁద వెండికొండ। మించి సెలయేటి నీటఁదోఁగించఁదొడఁగు
నపుడువీరాభిషేక వ్రతార్థమొదవు। పూర్ణకుంభంబు పొల్పుఁదెల్పుచుఁజెలంగు.

ఉ. అంకుశభిన్నమై కుపితమై నమఁదాఁకి యురంబుదూర్చి వ
జ్రాంకునిదంతిదంతము లుదగ్రగతిం బెకలింపరాకయా
తంకమునొందఁగా విఱిగి తచ్ఛకలంబులు మోసులెత్తఁ గీ
ర్త్యంకురలీలఁదాల్తునిఁక నవ్వలనాకెదురెవ్వరెయ్యెడన్.

ఉ. ఏమనుశంకడెందమున నించుకయేనియులేక త్రుంతుసు
త్రామమథాంధసింధురమదం బొకసింహము మాడ్కి నింక లం
కామృగయావనాంతరము కండవనుండొక చింతమాని యా
రామమృగంబు సత్వమనురజ్జువునం దుదిఁగట్టివేయనే.

ఉ. చంచలనేత్రసీత విడఁజాలుదునే శుకయేమిగా నిరీ
క్షించితి నన్ను సృష్టియిటఁ జీఁకటిచేసెదఁజూడు మంచు రా
త్రించరపుంగవుండలుక దిక్కులుమ్రోయఁ బ్రయాణభేరీ వ్రే
యించె సమస్తరాక్షసుల కింపొదవన్ బవరంపుతెంపునన్.

క. తద్భేరీభాంకృతివిని । యుద్భటు లవ్వీరవానరోత్తములు సర
స్వద్భంగార్భటియనఁగ హా । రిద్భిత్తులు పగులనార్చిరి రణోన్ముఖులై.

గీ అపుడు రఘువీరుఁ డచలశృంగాగ్రమెక్కి । చూచె గృహరత్నదీప్తిరింభోళిగప్పి
యసురనాశంబు సూచించు నదియపోలె । రూపు గనరాకయున్న లంకాపురంబు.

ఉ. లంక నగాగ్రలగ్న నకలంకమణీమయఁగాంచి యాత్మ ది
క్పంకరుహాక్షు లంజనముపట్టఁగఁ గంచమునిల్పిమీఁద వి
న్యంకువలంకునన్ వెలుఁగఁబెట్టినదీపికగాఁదలంచి ని
శ్శంకుఁడు రాఘవేశ్వరుఁడు సంతసమందఁదొడంగె నయ్యెడన్.

గీ. లంకతోఁగూడ నిజశృంగమింకనిటకుఁ । దెండు వేగమొయని యప్పసిండికొండ
యాత్మజాత్ములనంపెనో యనఁగఁ గాంచ । నాభమూర్తులు గపులెక్కి రన్నగంబు.

గీ. తనదుప్రాణేశ్వరికి మహీతనయకేడ । యావహిల్లానెదురవస్థయనుచుఁగాక
చుఱుకుఁజూపుల రఘుపతి చూచినపుడ । లంకయాహుతిగొనఁడె నిశ్శంకమహిమ.

వ. అయ్యెడ.

చ. ఉదిరి పసిండిచాయగల యొప్పులకుప్పలు వేఁడివేలుపుం
గొదమలు దావపావకుని కుఱ్ఱలు చిచ్చఱకంటినెచ్చెలుల్
తుదజము వేఁడుముల్ పిడుగుతున్కలు వానరవీరులాక్కటన్
బొదివిరి లంకచుట్టునను భూగగనంబులు నిండనార్చుచున్.

వ. అంత దశకంధరుండు.

క. శుకుచేతమున్న రఘునా । యకు మహిమము వినియు మఱియు నాతని సమరాం
తకుఁడని చెంగార్యవిచా । రకృతిన్ సారణుని గూర్చి రణతత్పరుఁడై.

వ. ఇట్లు రావణాదేశంబున శుకసారణు లిరువురు నరుగుదెంచి.

క. రెండవసముద్రముం బలెఁ । జండతరార్భటిఁ బ్లవంగసైన్యంబు సము
ద్దండగతి రామచంద్రు న । ఖండాభ్యుదయమున కలరఁ గాంచిరి మఱియున్.

ఉ. కొందఱు లంకచుట్టియును గొందఱువారిధి కట్టమెట్టియున్
గొందఱు దాఁటివచ్చియుఁ ద్రికూట శిఖాతలశాఖిశాఖలన్
గొందఱు వ్రాలియున్ బ్లవగ కోటులజాండమువీఁచుపిల్లల
ట్లుందఱు భూనభోంతరము నల్లుకొనంగని చారులిర్వురున్.

గీ. అదిరిపడి పొంచిపొంచి యందందయరసి । తిరుగునాదైత్యచారుల తెలఁగెఱింగి
సమ్మదంబున రఘువీరు సమ్ముఖమునఁ । బెట్టెఁగొనిపోయి వేగవిభీషణుండు.

వ. అప్పుడ దనుజచారులం గనుంగొని రఘువీరుండు కరుణాపరుండుగావున నిట్లను విభీషణా మనయపార వీరవానరసేనా వ్యూహసన్నాహంబుగలయం దెలియఁజూపి దశాననుకు నెఱింగింపఁగావలయు విడిచిపుచ్చుమనిన నతండయ్యిరువురకుం బేర్వేర సకలసైన్యంబుల నాయాచమూపతుల యతులసన్నాహసంరంభ సామగ్రియుంజూపి మీయేలికపాలికిం జని బలవద్విరోధంబు వలువదు రాఘవామోఘ శిలీముఖప్రహారంబులం దూలి చనక మునుగలుగ జనకతనయం దెచ్చియిచ్చి యయ్యార్తరక్షాపరాయణుం గని మని తిరుగుమనియనుండు పొండనియనుప ననుపమ ప్రమోదంబున నరిగి నిర్భయంబుగ నాచారద్వయంబు రావణుని కిట్లనియె.

ఉ. దృక్త్రితయంబునం బోలుచు దేవుని కేని నజేయు లవ్విభుల్
వక్త్రియె వాణియుం బొగడ వారలదీప్తి కపీంద్రులం జతు
ర్వక్త్రుఁడు నేర్చునే భుజగవర్యువంశంబె గణింప నింక నీ
వక్త్రిమపూర్వసంచితతపః ఫలమెట్లగునో దశాననా.

ఉ. చూడవు గాని రాకొమరు జోదులఁ బోల్పఁగరాని కయ్యపుం
బ్రోడల భానుకోటి రుచిఁ బొల్చిన బల్విలుకాండ్రఁ జుక్క రా
జోడు మొగంబు వారల యశోధనులన్ బగదాయ చూడ్కికి
న్వేడుక గొల్పరే వినిన వీనులవిందులు గావె తత్కథల్.

క. ఇల నరులం దినెడు మనకుం । గలిగిరిగద యిప్పు డసురఘస్మరు లిఁక వా
రల నరవానరులని మదిఁ । దలఁపకు మొకయప్పుడేని దనుజాధీశా.

క అని శుకసారణు లాడిన । విని విస్మయమంది వారి పేరాకృతులేఁ
గనుఁగొందుఁగాక యనివే । చని రావణుఁ డెక్కె నొక్క సౌధాగ్రమునన్.

గీ. నిలిచి చారుల రావించి యిలయు దివియు । ముంచు కపివీరసేనల మించుగాంచి
వీరిలో ముఖ్యు లెవ్వార లేరి రాముఁ । డతని యనుజన్ముఁ డెట్టివారనుచుఁ బలుక.

సీ. కలితసుగ్రీవమై కడుఁ బ్రశస్తి వహించి కుముదాప్తముఖవికాసమునఁ బొలిచి
ప్రకటరంభోరు వైభవమునఁ బాటిల్లి కేసరిమధ్యమై కీర్తి గాంచి
స్ఫురితలీలాంగద భూషితమై మించి తగు గజగామిని యగుచు నలరి
ఘనచక్ర జఘనవైఖరిజాడ రంజిల్లి కార్ముకభ్రూభంగిఁ గరము మెఱసి
కంటె దశకంఠ యలరు నిక్ష్వాకువంశ । నృపుని ముందర సాక్షాత్కరించు విజయ
లక్ష్మియనుబోలె భువనకూలంకషోగ్ర । విక్రమోదార వానరవీరసేన.

చ గవయుఁడు వాఁడు వానివెనుకన్ గజుఁ డాకడ గంధమాధనుం
డవలనలుండు నీలుఁ డతఁ డాతరువాత సుషేణభల్లుక
ప్రవరులు వారు వారి యిరుపక్కియలన్ శరభాదియోధపుం
గవు లతఁ డంగదుం డఖిలగణ్యుఁడు వాలిసుతుండు రావణా.

క. ప్రతిలేనియట్టి యప్రతి । హతమల్లులఁ జుట్టియున్న యగచరసైన్యం
బతిలోకమపారమద । ద్భుతతర మవాఙ్మానసగోచరము దనుజేంద్రా.

క. ఏవంవిధ కపికోటికి । జీవాతువు సూర్యసుతుఁడు సీతాపతి సే
నావల్లభుఁ డతనిం గుల । పావను సుగ్రీవుఁ జూడు పంక్తిగ్రీవా.

క. అక్షజయశాలి నాహవ । దక్షుని లంకాపురీ దిదక్షాదీక్షా
రూక్షప్రతాపుఁ గంటే । సాక్షాల్లయసమయపవన సఖు సామీరిన్.

ఉ. ఇందుశతంబునేలు మొగ మిత్తు శరాసనకోటిసీను చ
క్రేందనమున్ దనర్చు తొలుకారుమొగుల్ జిగిమేనివాఁడు లం
కం దెరలించుచూడ్కిఁ గినుకందనుజాన్వయ మొక్కఁ గ్రుక్కఁ బ్రిం
గం దమకించు మించు విలుకాఁడలరాముఁడుచూడు రావణా.

మ మునుగాచెం గ్రతువం బ్రసిద్ధమౌశిలఁగంబుగ్రీవఁగావించె శం
భునివిల్ ద్రుంచె వరించె సీత భృగురాముం గెల్చెఁ గూల్చెన్ ఖరున్
ధుని మెన్ మాయమెకంబు నేలె రవిపుత్రున్ వాలిఁ దూలించె న
వ్వనధిం గట్టె విభీషణున్ నిలిపె నైక్ష్వాకుండు సామాన్యుఁడే.

గీ. చిఱుతప్రాయంబువాఁడు పసిండిచాయ । మేనుగలవాఁడు విలుకాండ్రమేటివాఁడు
వీరరస మిట్టిరూపమై వెలయువాఁడు । రాముతమ్ముఁడయావాఁడు రాక్షసేంద్ర.

మ. కనుఁగొన్నంతనె యాదరించి తనులంకారాజ్యపట్టాభిషి
క్తునిగావింపఁగ మాటయిచ్చి కృపఁగాకుత్స్థుండు మన్నింపఁగా
మనునీమర్మము నీరథర్మకుల కర్మంబుల్ నిరూపించునీ
యనుజుం గంటె విభీషణుం దివురునీయాపద్దశల్ గన్గొనన్.

ఉ హస్త్యసురారి సత్కృతవరావధియయ్యెనుకాక వీరె నీ
వస్త్యమువంశమున్ జెఱుపవచ్చినవానరవీరు లేల పౌ
లస్త్య వృథావిరోధ మకళంక నిలాసుతనిచ్చి రాఘవో
పాస్త్యభిలాషపూని నిరపాయ సుఖస్థితినుండఁజెల్లదే.

శా. స్వర్గంటాపథసీమ నిల్చియమరుల్ సంతోషమందన్ మహా
నిర్ఘాతోగ్ర రఘూత్తమాస్త్ర నిహతిన్ నీకేటికిన్ గీడ్వడన్
దీర్ఘక్రోధముమాని మానిని ధరిత్రీపుత్రి నిమ్మా భవ
ద్దోర్ఘోరక్రమ విక్రమంబులు వృథాస్థూలంబులౌఁ జెప్పితిన్.

ఉ. కంటునరాఘవేశుఁడలుగన్ నలుమోములవేల్పునోడు ము
క్కంటికి నింతబంటి ననవైరుపుపోటరిఁ గన్నచుట్టు వా
లంటెన యట్టిమెక్కటియునాతఁడు నొక్కటి యవ్విభుండనిన్
బంటుతనంపుఁదెంపు నెఱపన్ నిలువంగలరే భవాదృశుల్.

వ. అనిన రావణుండు రోషించి.

క. చారులుగాఁ దగుదురె కువి । చారులు మద్రిపు హితప్రచారులు దు
చారులు పతిగర్హితసం । చారులు మీర న్వ్యాపచారులు తలఁపన్

మ. అనియాఘూర్ణితనేత్రుఁడై దశముఖుం డల్కన్ శుకున్ సారణున్
గనివారిన్ గటుకద్వదాభిముఖుఁడై గర్జించి వధ్యుల్ గదా
యని యత్తుంగనగావతీర్ణమగు కాలాభ్రంబు చందంబునన్
దనుజాధీశుఁడు మేడడిగ్గి యతిచింతాక్రాంతచిత్తంబునన్.

క. కుందుచుఁ జారుల మఱియుం । గొందఱవీడ్కొల్పి ధానుకులవీరుల పెం
పుం దెంపును గపివీరుల । చందంబును దెలిసితాల్మిఁ జని యలసుండై.

క. కలఁగుచు విద్యుజ్జిహ్వునిఁ । బిలిచి మహీపుత్రియాత్మ బెగ్గిల మాయా
బలమున రామునివిల్లుం । దలయును నిర్మించి చూపఁదగునని పలికెన్.

వ. వాఁడును దత్ప్రకారంబునం గావించి తెచ్చిన మెచ్చి యశోకవనికిం జేర్చిన.

చ. అతఁడపుడట్లు చేసి జనకాత్మజముందఱఁ దెచ్చివైవ నా
సతియును భీతిగాంచి రఘుచంద్రుని ధన్వధనుశ్శిరంబు లీ
గతి నిటులయ్యెనే యనివగన్ బడి మూర్ఛిలి ద్రావిలియంతలో
దితిజుని మాయయో యనుచుఁ జెప్పిరి ముప్పిరిగొన్నఖిన్నతన్.

చ. బొమగవసోయగంబు శ్రుతిభూషణలీలఁ జెలంగు నజ్జమి
త్రములగు దీర్ఘనేత్రములు లరాళతరాలకజాలకాంతి మం
జిమయును నవ్వుకెంబెదవి చెక్కులఁ జిందములాడుచాకచ
క్యములును జూచి రాఘవముఖంబని సందియమంది యాత్మలోన్.

చ. తలకొని యవ్వశిష్ఠపదతామరసంబులతావి గ్రోలి భూ
తలనుతకీర్తిసంపదకుఁ దాఁ దలకట్టనునైన భానుమ
త్కులమున కెల్లఁ బెద్దతల గోత్రభిదాదుల పూజగాంచి యా
తలమఱిసాటిలేనిదిగదా ధవనీతలయంచు వేమఱున్.

ఉ. అంకతలంబుఁ జేర్చుకొని హాయనుచుం దలవడ్డచో నెకా
ల్లింక సహింతునేయని యొకించుక యూహయొనర్చి యాజనా
తంకము నొందునే దశరథక్షితిపాలుని ముద్దుపట్టి ని
శ్శంక భుజాబలుండు ఖరసంహరుఁడంచుఁ దలంచుచుండఁగన్.

ంటివెమత్ప్రతాపము జగంబులు మువ్వురుసంగలఁతు నేఁ
ొనరించినం దృణముగాదె మనుష్యుఁడు రాముఁడింక లేఁ
ఱుంగుకొంటె యిఁకనైనను వేఱొకచింతమాని చే
న్ మదిం దలఁచుకొమ్మని పంక్తిముఖుండు వల్కినన్.

ఈయుద్ధమునం దట్లుకాదు. ఒక్కొక్క రొక్కొక్కకష్ట! ఇది చిత్రము! ఈబాధ లనుభవించలేక సోమయాజులుగారి సహోదరి దైవానుగ్రహముచే నీలోకమునువిడిచి సుఖముగఁ దన ముందులోకమును జేరుకొనెను అది చచ్చుటకాదు! బ్రతికిపోయినది'' వాసుదేవునకొక కుమారుఁడుపుట్టెను. గాని యా సంతోష మెవ్వారికినిలేదు మీనాక్షికిని అమ్మాయికిని మరింతదుఃఖమే వృద్ధియయ్యెను. ఇక వాసుదేవునికి తండ్రి తన్నింటినుండి వెళ్లఁగొట్టినయెడల, ఈ పురుటాలిని ఈ శిశువును ఎట్లు పోషింతునా ఈశ్వరా అను విచార మెక్కువయయ్యెను. అందుకు తగినట్లే తటస్థించినది. ఒక నాటిరాత్రి యేదో కోపముచే వాసుదేవుఁడు సవతితల్లిని తోఁబుట్టువు నొక్కమారుగా బట్టుకొని తన్నుట కారంభించెను వారి మొర విని సోమయాజి మేల్కాంచి పరుగెత్తివచ్చి 'యేమియిది!' అని యడిగెను కుమారుఁ డాకారణమును దెలియఁ జేయుటకు సంశయించుచుండగా 'ఆ రాక్షసి యేమో మంటలుపెట్టినదమ్మా, నిష్కారణముగా మాకు దెబ్బలైనవమ్మా' యని యిద్దఱు నొక్కపెట్టున నేడ్చిరి అదిచూచి సోమయాజి వీడు తనభార్యచెప్పిన మాటలు విని యింతచేసెనని యూహించి వెంటనే రాత్రియందే వాసుదేవుని (పాపము!) ఆ శిశువును ఆ బాలింతరాలిని నింటినుండి తఱిమివేసెను. కోడలి యలంకారమంతయు నపహరించెను సరిగదా ఆసమయమునందు వారు కట్టుకొనిన బట్టలుతప్ప వేఱు దాహపాత్రమైన నివ్వలేదు. అప్పటి మీనాక్షియు నమ్మాయియుఁ దృప్తినొందిరి. సోమయాజివలని భయముచే వాసుదేవుని కారాత్రి యెవ్వరు నిల్లైన నివ్వరైరి. తుదకు శూద్రవీథిలో నొకయింటఁ బ్రవేశించెను. తరువాత సోమయాజి 'ఇక నింట పోరుగలుగదు సుఖపడితిని. కాని యీ ముండ కొడుకు రాజువద్దఁజేరి తన దుఃఖమంతయు జెప్పుకొనునేమో అందువలన నాయందు రాజానుగ్రహము తప్పును — కానిమ్ము ఇందుకొకయుపాయమున్నది రేపు వానికంటె ముందు నేనే రాజుగారివద్దకుఁబోయి యొక మంటబెట్టెదను' అని చింతించుచుఁ బండుకొని నిద్రపోయెను.

నాలుగవ ప్రకరణము.

ఆ మఱునాఁడుదయమున సోమయాజిలేచి, తన కృత్యములు బిరబిరదీర్చుకొని. తగిన వస్త్రములు ధరించి, అతివేగముగా రాజసభకుఁ బరుగెత్తెను అప్పుడు రాజు సభామందిరమున మంత్రులతోను సామంతులతోడను గూడి పేరోలగంబుండి వివిధ రాజకార్యములు యథాక్రమమున నెరవేర్చుచుండఁగ, నీసోమయాజయు బ్రవేశించి,

తనతావున గూర్చుండి, సమయముచూచి కొన్నిసంగతులు చెప్పవలెనని వేచియుండెను. ఆరోజున నీతనిముఖము వేరురీతిగా నుండెను. అది వీరనామాత్యుఁడు గనిపెట్టి మహా రాజుగారికి సైగజేసెను. రాజు ఆభావమును గ్రహించి వాడుకప్రకారము సభనిలుపు చేసి మొదటి యిద్దరు మంత్రులకుఁ దప్ప తక్కిన మంత్రులను సామంతులు మొదలగు వారి నందరిని అనుజ్ఞయిచ్చి పంపివేసెను. అప్పుడు రాజు, ప్రధాని, వీరనమంత్రి, సింగఁడు అను పేరుగల పరిహాసకుఁడును, మరికొందరు సేవకులుమాత్ర మున్నయెడ—

సోమయాజులు— మహాప్రభూ! (మాటలు తడఁబడగా) నేను తమతో—

రాజు— ఏమి? యేమి? భయపడవద్దు. చెప్పుడు.

సోమ— చిత్తము. మరియేమిలేదు. (అని కొంత తడవూరకుండి) మాచిన్నవాఁ డొకనేరము చేసినాడు.

రాజు— (తత్తరపాటుతో) ఏమినేరము. చెప్పుడు. మేము క్షమించెదము.

(క్షమించెదమను పదము సోమయాజికి వ్యసనకరమే యయ్యెను)

సింగఁడు—ఏమినేరము చేసినాడు? ఇంటనున్నవారినందరినిపట్టుకొనితన్నినాడా?

సోమ— (పెదవులు దడుపుచు) కాదు. కాదు. (మరికొంత తడవ్రాసకు) మహా ప్రభూ! మన రాఘవునికింకను వివాహేచ్ఛ తలపెట్టినారుకారు!

వీరనమంత్రి— ఏమి!: ఆయన యేమిచేసెను? మీవాడేమిచేసెను? స్పష్టముగా చెప్పరాదా?

సోమ— ఏనను వివాహము చిన్నతనములోనే జరిగిపోవలెను. యుక్తవయస్సు వచ్చునప్పటికె పెండ్లాము నెత్తెక్కి కూర్చొనియున్నప్పుడే మగవాఁ డణగిమణగి యుండును.

సింగఁడు— అవును కాలముచెల్లినతరువాతనైతే మా తాతగారి గతియే.

రాజు— (కొంచెము కోపముతో పరియాచకు నూరకుండుమని సైగజేసెను.)

వీరనమంత్రి— వివాహములవిషయమై మీరు నీతులుచెప్ప నక్కరలేదు. జరిగిన పని యేమో చెప్పుఁడు. మీకు రెండవ వివాహ—

సోమ— కాదు. కాదు. ఇప్పుడు చెప్పఁబోవునది నా గృహచ్ఛిద్రముల విష యమై యనుకొన్నారా?

సింగఁడు—అది యేదో చెప్పకండి. మానకండి. ఈప్రకారముగానే తంటాలు పెట్టండి. ఇదిన్ని బాగానేయున్నది.

సోమ— చిన్నతనములో వివాహముచేయని లోపము చిత్తగింపుఁడు. మన రాఘవరాజుగారు దిగువవీధిలో నీలాచలముకూతురికి కన్నెరికము చేసినారు. అందుకు

ముహూర్తనిశ్చయమునకై నన్నడుగుటకు సంశయించి నా కుమారునిచేత ముహూర్తము పెట్టించినారు. మానాగమ్మకూడ సమ్మతించి అందుకు తగినంతప్రోత్సాహము చేసినాడు.

అందుకు రాజమంత్రులు ఆత్యుగ్రులైరి. ఆ రాజ్యమునందు వీరనమంత్రి మంత్రిగా నున్నంతకాలములో, వెలయాండ్రతో పొత్తుజేసినవారికిం గఠినదండన విధింపఁబడుచుండెను.

రాజు—(కోపముతో) ఆలాగా! రాఘవుఁ డింతటివాఁడయ్యెనా? (కొంచెము యోచించి) మీ చిన్నవానినైన మీరు నివారించరాదా?

సోమ— అయ్యో! మహాప్రభూ! నాచేతనైనంతవరకు నివారించినాను. అది యేలాగో నాకు దెలియకుండునట్లు కార్యము జరిగించుకున్నారు. నిన్నరాత్రి నాకు తెలిసినది. 'మా దౌర్భాగ్యుని అట్టె చీవాట్లుపెట్టగా నాపైనే తిరుగబడి రాత్రికిరాత్రి లేచి నన్ను పట్టుకొని కొట్టి మాయిల్లు విడిచిపెట్టి తనభార్యను కుమారుని దీసికొని లేచి పోయినాడు.

రాజు— మంచిపనియైనది. తనశిక్ష తానే చేసికొనెను. మరి వాని నింటికి రానీయవద్దు.

సింగఁడు— అర్థి! సోమయాజులుగారి కోర్కె ఫలించినది.

సోమ— (కోపముతో) ఏమి? నాకోర్కె యేమి ఫలించినది? కుమారు నింటి నుండి వెళ్లగొట్టుటే నాకోర్కె యనుకున్నావా?

సింగఁడు— కాదు. కాదు. 'పుచ్చకాయలదొంగ' అనగానే భుజములు తడవు కొన్నాడట.

సోమ— (మిక్కిలి కోపముతో) మరియేమొ చెప్పు. చెప్పకుంటివా—

సింగడు— ఎందుకంతకోపగించెదరు. మీకు లాభకరమైన వర్తమానమే చెప్పెదను. శాంతించండి. రేపు రాహువు గ్రహణసమయమునందు మహారాణిగారు ఇచ్చెడి దానములలో మొదటిది మీకిచ్చునట్లు పద్దు వ్రాసినారు. అది యిప్పుడు జ్ఞాపకమువచ్చి యట్లన్నాను.

(అందరును నవ్వసాగిరి.)

ప్రధాని— అవును. నిజమైయుండవచ్చును. నెలరోజులైనది. మా చిన్నవాఁడు నాయెదుట పడకయే తిరుగుచున్నాడు.

రాజు— కావచ్చును. చాలకాలమైనది; వానిని మేమును జూడలేదు.

ప్రధాని— చిత్తము. ఇప్పుడు మనమూరకుండరాదు. వాని నిచ్చటికిఁ బిలిపించెదను. (దగ్గరనున్న భటులయం దొకనిబిలిచి) ఓరీ! నీవుపోయి రాఘవునితో

రాజాజ్ఞగాఁ జెప్పి, యిక్కడనున్నట్టుగా బిలుచుకొనిరమ్ము

భటుఁడు— చిత్తము. (అని వెడలిపోయెను)

అప్పుడు రాఘవుని కెట్టి కఠినశిక్ష విధింపఁబడునో యని యందరు నడలుచుండిరి. అయినను వారికోపములు శీఘ్రకాలములోనే నివారింపఁబడినవి. అప్పుడే గణపతిభట్టు శంకరభట్టు అను నిద్దరు బ్రాహ్మణులు చుట్టును గుడ్డలు చుట్టఁబడియున్న నొక చిత్రపటమును బట్టుకొని, మెల్లగా నడుచుచువచ్చి, రాజుగారి దర్శనముచేసి, యాశీర్వదించి యొకతావునఁ గూర్చుండిరి

గణపతిభట్టు— మహారాజా! ఏలినవారి యాజ్ఞాప్రకారము నే నెల్లయెడల సంచరించుచు నొకనాఁడు బెజవాడయం దొకసత్రమున దిగి వంటఁజేసికొనుచుండగా (శంకరభట్టునుజూపి) ఈ బ్రాహ్మణుఁడు నచ్చటికేవచ్చి మాటను దించెను. ఈయన చేతియందు నొకపటముండుటజూచి యది యేమని యడిగితిని. అందుకు ఈయన 'నేనొక రాజకుమారికిఁ దగిన వరునికై ప్రయత్నించుచుఁ దిరుగుచున్నాను. ఈ పటమునం దామెరూపము వ్రాయఁబడియున్నది' అనిచెప్పి 'మీ రెరిగియున్నంతమట్టుకు ఎక్కడనైన తగిన రాజకుమారుఁడున్నాడా?' అని నన్నడిగెను. ఆమాటలు నాకమృతోపమానములైనందున నేను వచ్చినపనియంతయుం జెప్పితిని. ఇద్దరిభోజనములైన తరువాత రెండుపటము లొక్కచోటనుంచి చూడగా, అనేకజన్మములనుండి మమ్మిద్దర నాశ్రయించియున్న దరిద్రదేవత నేటితో వదలినదని నిశ్చయముగా తోచినది. వెంటనే బయలుదేరి వారియూరికిపోతిమి నేనిచ్చినపటము చూచియు నేలినవారికీర్తియు రాఘవుని విద్యాబుద్ధులు నావలన వినియు నారాజుగారును వారి బంధువులును ఆకన్యకయు మిక్కిలి కుతూహలమును పొందిరి. ఆ చిన్నదియు ననేకపటములు చూచియు నిరాకరించి మన రాఘవునియందు బద్ధానురాగయై యున్నయది.

వీరనమంత్రి— (శంకరభట్టునుజూచి) ఆరాజెవరు? ఎక్కడ నివాసస్థలము?

శంకరభట్టు— అయ్యా! ఒరంగల్లులో పద్మనాభరాజు అను నొక రాజకుమారుఁడు గలఁడు. ఆయన అక్కడి రాజుగారికి బంధువు గొప్పవంశమునఁ బుట్టినవాఁడు. మిక్కిలి మర్యాదస్థుఁడు. ఆయనకు మాలతియను నొక కొమార్తెగలదు. ఆమె సమస్తవిద్యల నభ్యసించి సకల సద్గుణసంపన్నురాలై యున్నది. ఆమెకు వివాహమునకై తగిన వరుని వెదకిరండని మమ్ము ననేకులను బంచియుండిరి. ఎట్టి యోగ్యమైన సంబంధము వెదకివచ్చినను ఆమె కిష్టముకాలేదు. నేటికి దైవానుగ్రహమువలన మాకోర్కె ఫలించినది. అక్కడివారికందరకును సమాధానమయ్యెను. ఇకను ఏలినవారి యుద్దేశము దెలియుటకై వచ్చినాను (అని పటమును విప్పి రాజుగారిచేతి కిచ్చెను)

అది చూచి రాజు మొదలగువారందఱు పరమానందభరితులై యాపటమునందలి విగ్రహముయొక్క సౌందర్యమున కాశ్చర్యపడుచుఁ దదేకదృష్టితో పరవశమైన యట్లూరకయుండిరి. సింగఁడు అది కొంత దడవు కనిపెట్టి యొకయుక్తిచేసెను

సింగఁడు—(కొంచెము ముందుకునడిచి గణపతిభట్టును గట్టిగాపట్టుకొని భటుల వంకజూచుచు) పట్టుకో. పట్టుకో. కొట్టు కొట్టు. (అని గట్టిగా నరచెను)

అప్పుడందరును పటమువైపుననున్న దృష్టిని మరలించి సింగనివైపుజూడసాగిరి.

వీరనమంత్రి— అదియేమి? అదియేమోయి?

సింగఁడు— అయ్యా!. యీ బ్రాహ్మణుఁడు దేశదేశములుతిరిగి క్షుద్రవిద్యలు నేర్చి, యొక కామినిపటముఁ దెచ్చి, మన యేలినవారికిఁజూపి, మోహింపఁజేసెను. మీరందరు ఆమాయలోనే పడిపోయినారు. అదిగాక మరియొక పరరాజాశ్రితుని దెచ్చి యెదుటఁబెట్టినాడు. ఏమో యెవ్వఁడెటుఁగును? ఈ దుర్మార్గుని విడువరాదు.

ప్రధాని— (నవ్వుచు) ఆ పరరాజాశ్రితునిఁ బట్టుకొనక మన గణపతిభట్టునే పట్టుకొంటివేమోయి?

సింగఁడు— అయ్యో! అతఁడు క్రొత్తవాఁడు. అతని బలము నేనెఱుఁగను. తిరుగఁబడి నన్నే కొట్టునేమో. నేను తల్లికొక్కఁడను. మన గణపతిబొజ్జనే కదిలింపఁ జాలఁడు. నన్నేమిచేయగలఁడు?

రాజు— (నవ్వుచు) సరి. సరి. విడువుము.

సింగఁడు— విడువనా? విడువనా? భయములేదుగదా? ఏమో మీయన్నము తినుచున్నానుగనుక ఈపాటి యుపకారము చేసితిని. (అని విడిచెను)

అంతట రాజుగారి యాజ్ఞాప్రకారము రాఘవుఁడునువచ్చి రాజుగారికిని తండ్రికిని నమస్కారములుచేసి తనతావునఁ గూర్చుండెను రాజమంత్రుల కోపము లదివరకే మాయమయ్యెను. రాజుగారాపటమును రాఘవునిచేతికిచ్చి 'ఇది యేమో చూడుము' అనిరి. అది చూచునంతలో రాఘవునికన్నులు మిరుమిట్లుపడెను. గుండెలు ఝల్లుమనెను. తనువుపులకలెత్తెను. ముఖకమలము వికసించెను. దృష్టి యా పటము నుండి మరలదయ్యెను అట్టిసమయమున శంకరభట్టు మాలతీదేవియొక్క సుగుణము లను గీర్తింపసాగెను. పరమసుఖావహములైన యావాక్యములు శీఘ్రకాలములోనే ముగిసినందుకు రాఘవరాజు కొంత విచారపడి, యెట్టకేలకు ముఖమునందుఁ జిరు నగవు మొలకలెత్తఁ దలయెత్తి తండ్రిముఖముఁజూచెను. తండ్రి 'సమాధానమయ్యెనా' అని యడిగెను 'కాకేమి? ఈమెరూపముకంటె సుగుణజాలము వేయిరెట్లెక్కు డుగా నామనసు నాకర్షించినది' అనెను. అందరును సంతసించిరి. అప్పుడు ప్రధాని

శంకరభట్టుతో 'పద్మనాభరాజుగారితో నా వాక్యములుగా నిట్లనుము. 'మీతో మైత్రిమాత్రమే కాక త్రిలోకసుందరియగు కోడలును దొరికినందుకు మిక్కిలి సంతసించినారము. ముహూర్తము నిశ్చయించి శుభలేఖ వ్రాసినంతలో బయలుదేరుచున్నాము' అని చెప్పి యా యిద్దరు బ్రాహ్మణులకును తగిన బహుమానములుచేసి పంపెను. నాడు మిక్కిలి సంతోషముతో సభ ముగిసెను.

ఐదవ ప్రకరణము.

నీటిలో నగ్నిహోత్రముపుట్టుట.

రాఘవరాజా రాత్రి భోజనముచేసి యా పటము చేతఁ దీసికొని తాను మిక్కిలి మక్కువతో నాదరించుచున్నట్టియుఁ, దనకున్న మక్కువకంటె వేయిరెట్లెక్కువ మక్కువఁ దనయెడలఁ గనపరచుచున్నట్టియు, టక్కులాడియగు రామామణియను భోగవనితయింటికిఁ బోవలయునని మిక్కిలి యుత్సాహముతో రామరాజుగారి కెరుకలేకుండునట్లు బయలుదేరి రథమునెక్కి శరవేగముగఁ దోలుమని సారధి కాజ్ఞాపించెను. ఆ గుఱ్ఱపుబండి తన వాకిట నిలువగానే రామామణి మిక్కిలి వేగముతో వెలుపటికివచ్చి, రథము దిగివచ్చుచున్న రాఘవునికిఁ గైదండయొసఁగి, లోపలికిఁ గొనిపోయి, యొక పరిచారిక వెండిచెంబుతో నీళ్లు తెచ్చి యా రాజకుమారుని పాదములు గడిగి తడియొత్తినతరువాత, మేడమీఁది పడకటింటికిఁ గొనిపోయి, మిక్కిలి శృంగారముగ నలంకరింపఁబడియున్న మంచముపైఁ గూర్చుండఁజేసి, సమీపముననున్న బల్లపై నమర్చియున్న వెండిపళ్లెరమును గొంచెము ముందుకులాగి, వక్కలుగత్తెరించి, వెండి పాందానుం దెరచి, యొక్కొక్క తమలపాకుఁదీసి, తుడిచి, సున్నము రాసి, నారఁదీసి, చుట్టి, యందిచ్చుచు నిట్లని ప్రసంగింపసాగెను.

రామామణి — నేడు ప్రభువువారు మిక్కిలి యుల్లాసముగానున్నట్టు తోచుచున్నది. నా యదృష్టమే యదృష్టము.

రాఘవరాజు — అవును. (అని యొక సేవకుఁడప్పుడే రథముమీఁదినుండి పటము నెత్తుకొనివచ్చి యొక దాసిచేతికిచ్చి లోపలికంపగ నది పుచ్చుకొని రామామణిచేతికిచ్చెను)

రామామణి — (ఆ సౌందర్యమునకుఁ దనలోనే యాశ్చర్యపడి) ఇదేమిటి? (రాఘవుని ముఖముఁజూచి) ఆహా! (తలయాడించుచు) ఇక నే నేల? (అని కొంచెము వెనుకకు నడిచెను)

రాఘవ— (గుండెలదరలేచి చేయిచాచి యా వెలయాలి నాలింగనముచేసి తనకు మిక్కిలి సమీపముననున్న యొక కుర్చీమీఁద గూర్చుండఁజేసి) నా ప్రాణనాయకీ! ఏమని తలంచితివి? ఏల కోపగించెదవు? నా ప్రాణసమానవైన నీయందలి ప్రేమ యెప్పుడైన తగ్గునా?

రామా— ఏమని తలంచుటకు నేమి సందేహమున్నది? ఇతరస్త్రీలకు తమ రూపము ప్రభువువారి హస్తములందుండునంతటి భాగ్యము కలుగునా? ఈమె తప్పక మమ్మేలెడుదేవి. భోగస్త్రీకిఁ బుట్టి యీపాటి గ్రహింపఁజాలనా?

రాఘవ— అవును. ఈమె ఓరంగల్లు నందలి యొక రాజుగారి కుమార్తె. గణపతిభట్టు ఈసంబంధము మాటలాడి వచ్చినాఁడు. రూపము బాగున్నదా?

రామా— (ఉద్రేకించుచున్న యసూయను లోపలనే యణఁగఁద్రొక్కి) బాగుండకేమి? బాగుండనియెడల ప్రభువువారి సిరికన్ను దీనిపైఁబడునా?

రాఘ— (మిక్కిలి యుప్పొంగి) బాగుగాఁ జెప్పితివి. ఇదివర కెన్నిపటములలో చూచియున్నాము. అవి యెల్లను దీని కాలిగోరునైనఁ బోలవు. అదియంతయు నిప్పుడేల? వివాహమునకు నీవును రావలెను సుమీ.

రామా— సరి. సరి. ముందు నేనురావడమే చెప్పండి. అంతయు నేయుండి తమరే యిట్లందురా? ఇకను భోగస్త్రీలు మేళములుకట్టి యీ రాజ్యమునందు వివాహములలో నాట్యములుచేయుట సున్న. పూర్వము ఎక్కడనైన ఏమాత్రపు శుభకార్యమైనను అవతల డోలుమీఁద దెబ్బపడేసరికి ఇవతల వెలయాండ్రకాళ్ళగజ్జెలు గల్లున వినిపించవలెను. ఇప్పుడు వీరనమంత్రి కధికారమువచ్చినదిమొదలు తాళములు మూలఁజేరినవి. సరసములు చట్టుముట్టినవి. తుదకు రాజుగారును మీ నాయనగారును సైతము ఆయన దుర్బోధలలోనే పడిపోయినారు. ఈ చోళరాజ్యములో సరసాగ్రేసరులు మీరొక్కరు గనఁబడుచున్నారు. ఏకాలమునాటికైనఁ దమకు ప్రధానిపట్టమువచ్చునా. మాయందరికట్లువిడునా అని యీశ్వరధ్యానము చేయుచున్నాము.

రాఘ— (కొంతయోచించి) అవును. నీవు వచ్చుట సరికాదు. (మరికొంత దడవునకు) కానిమ్ము. మా నాయనగారును తమ యుద్యోగమును మాకొప్పగించవలెనని యోచించుచున్నారు. కొన్నిదినములు తాళినయెడల నీజాతివారల దుర్దశ వదలును.

రామా— తామిట్టి సౌందర్యవతిని పెండ్లియాడినతరువాత మరల మామీఁద దృష్టియుంతురా?

రాఘ— అట్లెప్పుడును యోచింపకుము. నిజముచెప్పనా? విను. నీకంటె నితర

స్త్రీతో పొత్తుచేయుట నాకు సమ్మతమే లేదు. మా నాయనగారికి రాజుగారికి, లోకమునకును వెరచి యిట్లు సమ్మతించితిని. ఇది సరియగునా? కాదా? నీవే చెప్పుము.

రామా— అమ్మయ్యా! ఎంతమాట! నేనూరక నవ్వుటాలకంటినిగాని తమ యభివృద్ధి నాకక్కరలేదా? ప్రభువులు అన్నివిధములచేతను సుఖముగా నున్నప్పుడు గదా నావంటి దానికి జీవనము. లేనిచో నాజన్మమేల? ఈమాటలు నా మనఃపూర్వకముగా జెప్పుచున్నాను సుమండీ— ఇతర భోగస్త్రీలవలె కడుపునిండ విషముంచుకొని పెదవులకు బెల్లము రాసుకొనుదానను గాను. అది తమకును విశదమే.

రాఘ— మే మెరుగుదుము. కనుకనే ఎందరున్నను నిన్నే చేపట్టుట.

ఈ రామామణి వారివీరివంటి దానను గానని చెప్పెనుగాని యందరి వెలయాండ్రలో నెక్కువ ఘటికురాలనుటకు సందేహము లేదు. ఆ పటమును జూచినప్పుడే దానికి గుండెలలో రాయి పడెను అదిమొదలు ఈ కార్యమున కేదో యొక విఘ్నము చేయవలయునని యోచించుచునే యుండెను. శంకరభట్టు గ్రామమును విడిచిపెట్టినట్లు వినిన తరువాత నొకరోజున నొక యుపాయము చేసెను రాఘవరాజు తనయింట లేని సమయముం జూచి, కొంచెము తెల్లరంగును సంగ్రహించి, వీధితలుపు వేయించి యాపటము నెత్తి జాగ్రతగా నడ్డాల నుంచుకొని, యొక సూది నా రంగులో ముంచి, యా విగ్రహము యొక్క కుడికంటి పాపనడుమ సూక్ష్మమైన తెల్లచుక్క నంటించి, అది యారినదాకను గాలిలో నుంచి, తరువాత పటము నెప్పటియట్లు మునుపున్న చోటనే యుంచి యెవరు నెఱుఁగని యట్లూరకుండెను. మరునాడు వాడుక ప్రకారము రాఘవరాజు తనతావున శయనించి, యా పటముఁ దీసిచూచుచు, కంటియందు మచ్చ యుండుట కనిపెట్టి, గుండెలు కొట్టుకొనగా ‘రామామణీ’ యని గట్టిగా నరచెను.

రామా— (తొట్రుపాటుతో పరుగెత్తివచ్చి) ఏమి సెలవు.

రాఘ— ఇది చూచితివా? (అని యా విగ్రహము యొక్క కన్నులు చూపెను)

రామా— కన్నులు మిక్కిలి విశాలములుగా నున్నవి. ప్రభువారి దేవికిఁ గన్నులయందు లక్ష్మీకళ లేకయుండునా? వేరె చూడనేల?

రాఘ— బాగుగా పరికించిచూడు. దీనికన్నులయందా కళఁగానము.

రామా— (ఆపటమును వెలుతురులోనికిఁ గొనిపోయి) అయ్యో! ఈమెకు గ్రుడ్డిఁ యున్నదో లేదో కాని నిజముగా నేనే గ్రుడ్డిదాననైతిని. ఇంతకాలము వరకును దెలియకపోయెను!

రాఘ— నీవు చెప్పినది నీమాటకేమిగాని ముందు మాయందును అంతకంటె ముందు మా నాయనగారియందును సభవారియందును వర్తించినది.

వీరభద్రయ్యయు కూలిమనుష్యుఁడును వచ్చుచున్నారు.

వెంక— ఏమోయి వీరభద్రయ్యా! అంతా క్షేమమా? నరసమ్మ, వెంకమ్మ, రామమ్మ, సూరిగాడు, పురుషోత్తము, సర్వయ్య, కామమ్మ అంతా క్షేమమేనా?

వీర—అంతా క్షేమం. పాపం ఆవిడ అదృష్టవంతురాలు. నిక్షేపంలాగు కన్నవాళ్ళందరూ బాగావుండఁగా ఆ వక్క ప్రాణంపోయింది. ఇక ఉన్న— (అని వలవల నేడ్చుచున్నాఁడు).

వెంక— (డగ్గుత్తికతో) అయ్యో నాయనా యేడవకు ఆమె చనిపోయినదిగా మన అదృష్టం అది. పుట్టుట గిట్టుటకొఱకే. యేడ్చినంతనే చచ్చినవాళ్లు రారు. ఋణం మనకు దానికి చెల్లింది. ఇకనేంచే— (అని యేడ్చుచున్నాఁడు.)

త్రివిక్రముఁడిదివఱకు దెబ్బలతిని యేడ్చుచున్నందున, నీయేడుపు సహకారిగా నాక పెద్దగోలపెట్టి గుక్క త్రిప్పక యేడ్వఁగా, నాప్రక్క గదిలోనున్న సీతమ్మయు, రామారావునుపారివచ్చితండ్రింజేరి యేడ్వనారంభించిరి. ఆపిల్లలనుజూచివీరభద్రుఁడు మఱింత కడుపుపట్ట లేక రామారావును కౌఁగిలించికొని "అయ్యో నాయనా" యని యేడ్చెను. క్రొత్తవారలను జూచినచో రామారావు సహజముగా నేడ్చును గావున, నదివఱకుఁ దెలియక యేడ్చుచున్నవాఁడు, తెలిసి యేడ్చెను. దానినిజూచి వీరభద్రుని కడుపు చెక్కలుగా గుండెలుబాదుకొని, మాటలాడనేరక క్రిందఁబడి పొరలుచుండెను. ఈగగ్గోలునంతను విని యిరుగుపొరుగులవారందరు వచ్చి, యేమని యడిగి, దుఃఖసాగరమగ్న మానసులగు వారివలనఁ బ్రత్యుత్తరముగానక, చూచుచుండిరి.

వీర— (రామారావును కౌఁగిలించుకొని) అయ్యో నాయనా చిన్నతనములో మనకెంతగతిపట్టినదిరా? (అని మరల మొదటికి వచ్చుచున్నాఁడు)

ఇంట నిట్టి సంక్షోభము జరుగుచున్నప్పుడు లక్ష్మీదేవమ్మ యింటివద్దలేదు. ఆమె మంచితీర్థము తెచ్చుటకై గోదావరికి కోటిలింగములవద్ది కేగియుండెను. ఆమె యుండెనేని వీరింత యేడ్చుట కవకాశముండకపోవును ఇట్టి సంక్షోభము గృహంబున నుండకయుపోవును. కాని యామె లేకపోవుటయే యిట్టి సంక్షోభమును కలుగఁజేసెను. చూచితిరా యొక్కమానిసియుండిన నెంతలాభముండునో! ఇంత యేడ్పునకును ముఖ్యకారణము ఆమె మృతినొందెనని వీరభద్రుఁడు తనయూర నొకరిచే వినుటయే. అక్కడ లక్ష్మీదేవమ్మ గోదావరికి నీళ్ళకుఁబోయెనుగదా ఆమె యక్కడ రీటిపై నీళ్ళబిందెనుంచి యివతల బట్టలుతికికొనుచుండఁగా నింతలో కెరటములవడిని గామె బిందె కొంచెముదూరమునకుఁబోయెను. వెంటనే యామె బిందెను తీసికొను

టకు మారుగా నివతల నుతుకుచున్న బట్టను గట్టునఁబెట్టి మఱిపోరాదాయనియెంచి, యాబట్టను మగనియందలి భక్తిప్రేమాదుల యాధిక్యముచే నది యాయన యంగ వస్త్రముగావున, చక్కఁగా నుతుకుచుండెను. ఇంతలో నీబిందె యొడ్డుదాటి యగాధమునకుఁబోయెను. అదిచూచి లక్ష్మీదేవమ్మ వెంటనే యచ్చటకుఁ బరువిడి, యాబిందెఁ దేఁబోయి, అడుగుకాలి కందమిచే చటాలున కూలి, పైకి రాలేక కొట్టుకొనుచుండెను. సాధారణముగా మన దేశమునందు పెక్కండ్రు స్త్రీలు మృతినొందుటకు ముఖ్యకారణమిదే. బిందెలు నీటిపైవిడిచి యివతల 'ఆసమ్మా' యని చెక్కిన చేతులిడి, తోడివారితో మాటలాడుచుఁగాని, బట్ట లుతుకుచుఁగాని, లేక యేదైన నితర చిత్రవస్తువులను జూచుచుకాని, కాలహరణముచేసి, యింతలో బిందె లోతునకుఁ గొట్టుకొనిపోయెనా దానింగొన ముందుకరిగియచ్చోఁ గూలి బయలువెడలు నుపాయంబుఁగానక, మునుగుచు లేచుచు, తేలుచు, నూపిరివెడలక, యెంతయు వంతచే నింటివద్ద తాము కన్న పసిబిడ్డలనుగాని, పండువంటి సంసారమునుగాని గూర్చి దుఃఖించుచు, నెగురుచు, లేచుచు, పైకి తేలిన తరిగట్టున నుండువారిం గాంచి 'నాయనలారా' యని యంతలో మఱల మునిగి, బాధపడిపడి, చెడి, బిందెలయాసచే నుసురుల 'బూసవదలి, నీరుద్రావి మృతినొందుదురు. ఆంధ్రదేశీయులగు స్త్రీమతల్లులారా! బాలుఁడనైనను, నాచెప్పు హితోపదేశమును జెవినిడుఁడు. ఎన్నఁడును నజాగ్రతగా బిందెల నీటవదలి యిటునటు చూడకుఁడు. ఒకవేళ బిందె లోతునకుఁ బోయెనా మరల దానిఁ గొనుటకై బారెడుదూరమేకదా యనుచు నేగకుఁడు. దూరము బారెడనుటకు మీప్రాణ మొకగ్రుక్కెఁడుకన్న నెక్కుడుగ నున్నదా! కాని యిప్పుడీయసందర్భపు ప్రసంగమేల? కార్యాంశమునకు వచ్చెదను. అట్లు లక్ష్మీదేవమ్మ నీళ్ళలోఁ బడియెనుకదా. ఆమె నెవ్వరును నీటినుండి పైకితీసినవారు లేరైరి. అప్పుడుదయను పదునొకండుగంట లాయెను. కోటిలింగము లూరికిదూరమగుటచేఁ గాఁబోలు నక్కడకీవేళపట్టున చాలమందిరారు.

ఇట్లుండఁగా నిట యెంతసేపైనను లక్ష్మీదేవమ్మ యింటికి రాకుండుటచే పాలకై యేడ్చుచున్న రామారావు 'అమ్మ అమ్మ" యని యేడ్వనారంభించెను.

వీర—(విచారములో) చిన్నాయనా ఏమిచేయను? మనగతి యీలాగు వచ్చినది. ఇంకను తల్లిపాలువదలని మన రాముఁడికి యిటువంటిస్థితి వచ్చినది. పాపం నాకు ప్రాణములు పోయినట్లున్నవి. వాడికి మళ్ళా యెవరైె నాపాల దాసీనైనా కుదిర్చినారా.

వెంక— నీమాటలు నాకు బోధపడినవికావు. బ్రాహ్మణ చిన్నవాణ్ని శూద్రు

వద్ద పాలుతాగిస్తారా? శూద్రులను తాకితేనే స్నానంచేయవలెనుగదా. కట్టిపాప పాపం వాణ్ణి పాలుగూడ త్రాగించినవెనుక వర్ణసంకరంకాదూ? 'కలౌపంచసహస్రాణి జాయతే వర్ణసంకరః' అని యిక అది ౨౦౦ యేళ్లున్నదికనుక యిటువంటి పెద్దమ్మ బుద్ధులు పుట్టుచున్నాయి. 'వినాశకాలే విపరీతబుద్ధిః' అని శాస్త్రకారకుఁ డూరికే అన్నారూ. వాణ్ణి అలా పాలుతాగించి యిక నేను యేమియేడవను. దీనికి సప్తజన్మాలు తపస్సుచేసినా ప్రాయశ్చిత్తములేదు. పట్నాసాల్లో నవనాగరీకులందరూ యిలాంటి దుర్మార్గపుపనులుచేసినా, నేను పిల్లవాడు చచ్చిపోయినా సరే యీపనిచేయను. త్రివిక్రమా! నీవుపోయి మీ అమ్మవంటచేసినదేమో కనుక్కోనిరా.

ఈమాట వినగానే వీరభద్రున కెంత సంతోషముగా నుండునో, ఆతని మనోకమలం బెట్లు వికసించునో నాకుఁ జెప్పతరంబుగాదు. నవ్వేము మొగము దేహమున కొకవిధమైన యందమొసఁగఁగా, తొట్రుపాటుగల మాటలు నోటినుండి ముత్యములవలె జలజలరాల, నోరుఁదెరువ, పవడంబులంజెక్కిన మల్లెమొగ్గలో యనఁ జెలువారుపండ్లు తొందరచే నొకదానినొకటితగిలి చలింప, ముద్దులు మూటగట్టెడు నాతనిమాటలు వినవలెనుగాని, వ్రాయుట యొకరితరంబుగాదు. కన్నుగలువలు అమృతాంశు నిభంబులగు నా 'అమ్మ' యను మాటలు వినినంతనె వికసించి శీతలహిమ బిందువులంబోలు నానంద బాష్పంబుతో నిండి నిండారుదేహంబున కొక చక్కని కళనీయ పులకితగాత్రుండై యున్న యా వీరభద్రునికి మనంబాయెడ నెట్లుండునో కదా. ఆహా! అట్లు ఒప్పుచున్న నూత్న సుకళాపూర్ణుండయిన యాతండిట్లనియె.

'నాయనా, అమ్మ అనుచున్నావు. అమ్మ సజీవురాలై యున్నదా?

వెంకటేశ్వరుఁ డామాటలు వినఁగానే, పెత్తియెత్తినవానివలె, పిచ్చిచూపులఁ జూచుచు, మనం బపారదుఃఖ సమన్వితంబుగా నేమియు తెలియంగనివాఁడుగాన నచ్చెరువుతోను, నిజదారకుం బ్రాణాపాయంబు వచ్చెనేమో యను భయముతోను,

'వీరభద్రా! యేమియో చెప్పుచున్నావు. నీమాటల గోల నాకేమియుఁ దెలియదు. యిది యేమిటి ఉదయమున నేకదా యది యింటిపనులన్నిఁటి నానర్చి గోదావరీ జలంబులందేనరిగె. ఆమె అక్కడ అపాయములం దగులలేదుకదా?'

దానిని వినఁగానే వీరభద్రుఁడు మఱింత సంతోషముతో నాడలు తెలియక చెడనేడ్చుచు, నా వెంకటేశ్వరుం గౌఁగిలించికొని, మూర్ఛచెందినవాని యట్లయి, కొంతసేపటికిం దెప్పిరిలి యిట్లనియె.

'మొన్నటి దినమున పరమదుర్మార్గుఁడు మన పరదేశరాజువచ్చి, అమ్మకు జ్వరము వచ్చి చనిపోయినదన్నాఁడు. అది వినినతోడనే నేను యింటిలోనైనఁ జెప్పకుండ

నిక్కడకు పారివచ్చినాను. పాపము ఆమె బ్రతికియుండగానే వానికిటులఁ జెప్ప నేమి చేటుకాలమువచ్చెనో' అక్కడితో వెంకటేశ్వరుని భయంబులన్నియు సూర్యకిరణ ప్రసారంబువలన మంచువిడునటుల విడిపోయెను. అంతట వెంకటేశ్వరుఁడు.

'ఇది అంతా చాలాచిత్రముగానున్నది. చెల్లమ్మ అవ్వ బాగావున్నదా. ఆమె చనిపోయెనని చెప్పవచ్చితివేమోనని నీవు ఏడుస్తూరాగా, చూచి నేను యేడ్చినాను. అంతా క్షేమముగద. పరదేశరాజు యిక్కడకువచ్చి సంవత్సరమైనది. వాడెలా చెప్పినాడో యిది'—

వీర — అలాగా. ఇది నాకూ చిత్రమే. అంతాక్షేమం. త్రివిక్రమా నీవుపోయి మీఅమ్మను పిలు, చూడవలెననియున్నది.

త్రివిక్రముఁడు మంచిదని లోపలకుఁబోయి తల్లి కనఁబడకపోవుటచే నీళ్లు దేఁబోయెనని యెఱింగి మరలవచ్చి 'అమ్మ నీళ్లకుఁబోయి మళ్ళీ యింకా రాలేదు' అనెను. ఆదినము కొంచెము పెందలకడనే ఆమె జలముఁ దేఁబోయెనుగాన నింతవరకు నామె యేల రాలేదోయని భయభ్రాంతుండై, వెంకటేశ్వరుండు తానే స్వయముగా లోనికిఁబోయి యామెంగానక యిదియేమియని విచారించి, యేచనతమకంబున నా చుట్టుపట్లనిల్లిలుఁ దిరిగికానక 'జాముప్రొద్దెక్కువరకే నేడీమె నీటికేగె, ఏలొకో యింత తడవయ్యె జలంబులఁ బడెనేమో' యని యూహించి వెంటనే వీరభద్ర త్రివిక్రమ సంయుతుండై, గోదావరికేగె. అట వెదుకగాఁ గొంతదూరంబున నీటియందుఁ బిండెయు, గట్టున తన బట్టలును గనపడెను. కాని యామెమాత్రే మక్షి గోచరము కాలేదు. విచారింపఁగా నక్కడ నొక బాలకుండు 'అయ్యా యిందాక నెవరో యిటుకువచ్చి యిందు బిండె తేఁబోయికూలెనని' యా చావుకబురు చల్లగా చెప్పెను.

ఈమాటలు వినఁగానే, వెంకటేశ్వరుని మనంబెట్లుండెనోకదా. ఎన్నఁడును బత్నీవియోగమెఱుంగని యాతనికి నేటికెంతటి విపత్తు సంభవించెనని యెరులాడుకొనకుందురా. చిఱుప్రాయమునసున్న యా త్రివిక్రముఁ డెట్లుండునో, నేతేరఁ దెలుపనేల. గతిమాలిన యాతని పసిబిడ్డల కెంతటివిపత్తు! ఆమె బ్రతికియున్నదని సంతోషముతోనున్న వీరభద్రుఁడా! కటా! ఇదియేమి పాపకర్మను. తుద కామె కళేబరమైన నట వెతకిన లేకుండెనే. ఇప్పుడిక్కడ నీవర్ణనసేయ నేరను. వారిదుఃఖము జగద్విదితము.

అంతట వెంకటేశ్వరుఁడు గృహంబున కరుదెంచి, దుఃఖించుచు, దిక్కుమాలిన యా పసిబిడ్డల నూరార్చుచునుండి కొండొకవతికిం దెప్పిరిలియు, మరల మరల

దుఃఖించుచు, నేలఁబడి పొరలుచు, గుండెలు బాదుకొనుచుఁ బ్రలాపించుచుండెను. పిమ్మట నామె దినవారాదులం జరిగించి యీ సంసారంబుఁ గడపికొనుచుండెను. ఆహా! ఆయన కెన్నికష్టములువచ్చెను. ఎంతవచ్చినను సుజనులు వానికిలొంగరు. కలిమిలేములు కావటికుండలని యెఱుఁగరా? ఆపదవచ్చినప్పుడు దుఃఖించుటయు, సంపదవచ్చిన మైమఱచియుంటయు సుజనలక్షణములుకావు. కావున మొదట దుఃఖించినను చిరకాలమట్లేయుండక వెంకటేశ్వరుఁడు ధైర్యమూని చరింపుచుండెను.

మూఁడవ ప్రకరణము.

తల్లి చనిపోయిననాటినుండియుఁ, ద్రివిక్రమునికిఁ గసటు లధికమాయెను. పడరానిబాములఁ బడుచున్నను, నాతఁడు వానికి లొంగకయేయుండెను. ఒక్కొక సారి యాతని కష్టములకు మిగుల విలపించుచు, నాతఁడు దేహమునురోసి యేగోదావరిలోనో యే పాడునూతిలోనో, పడి ప్రాణవిసర్జనముఁ జేయఁబూనును. మరల నాలోచించి, ప్రాణమన్న నెంతవారికైనఁ దీపుగావున 'ఛీ! యిది కూడదనును.' మఱి యొకసారి 'దానికేమి మనమొక్కరము లేకున్నఁ బ్రపంచమునకు లోపమా' యని యెన్నును. మరల 'కీర్తివంతుఁడనైచచ్చిన, మననామము కలకాలము నిలిచి, యుండును. ముందు కీర్తిసంపాదించి, మఱిచచ్చిన మేలనుకొనును. ఇట్లు ఆతఁడనుకొనుటకు ముఖ్యకారణము లాతనిని దుఃఖపెట్టు కష్టములే. వానిని గొంచెము వ్రాసెదను. ఆతనితండ్రి కీతఁడు కావ్యములను జదువుట యనిష్టముగాఁ దోచినందునను ద్రివిక్రమునకు వైదికము నేర్చికొనుట కప్పటికిష్టములేనందునను, పెద్దవాఁడుగావున నా వెంకటేశ్వరుఁడు ఆతనిఁ గొట్టుచుఁ, దిట్టుచు తిన్నగా నింతకూడైన నిడక మాడ్చుచుండెను. కన్నతల్లి గంగాభవానిలోఁ బడుటచేఁగదా తుదకట్టి దురవస్థ ప్రాప్తంబయ్యె. ఆకడ గడ్డంబడ నేరక నొండుగతికానక నొక్కనాఁడు త్రివిక్రముం డిట్లు తలపోయఁ దొడంగెను. 'నేను ఇప్పుడు కావ్యపంచకము ముగించితి. ఆంధ్రంబున నిఱువది ముప్పది ప్రబంధములను జదివితి. నాటకాలంకారములు సగమాయె. అమరము, నానార్థరత్నమాల, ఆంధ్రనామసంగ్రహము ముగిసెను. ఏకాక్షరనిఘంటును శబ్దరత్నాకరమును చదువఁబోవుచుంటిని. కవిత్వం బుభయభాషల నిరాటంకముగాఁ జెప్ప నేర్పడె. ఆశుధార ధారాళముగాఁ బోవుచుండె. అవధానంబుల నొనర్ప నలవాటు చేసికొనుచుంటి. ఇట్టి ప్రజ్ఞంబడసినను నన్ను గట్టడియైన నాతండ్రి, కనిపెంచిన తల్లి గతించిన కతంబున, కూటికివేపి కాటికంపఁ బ్రయత్నించుచున్నాఁడు. కాశీదేశ

మునం దేవభాష విశేషము వృద్ధిలోనున్నదనివిందు. నాకు వ్యాకరణంబు నేర్చికొన నిచ్చయుండె, నేనక్కడకుఁ బారిపోయెదఁగాక? అని యిట్లు ఆలోచన చేయు చుండెను. ఇంతలోఁ గాలాగ్ని రుద్రుండై వెంకటేశ్వరుఁ డరుదెంచి యొక చీపురు కట్టతో నాలుగుదెబ్బలఁగొట్టి—

వెం— నీవు నిన్న చేసినపని చెప్పు. బుద్ధిహీనుఁడవై దురాలోచనలుచేసి—

త్రి— (కంటికిఁ గడవెడుగా నేడ్చుచు) ఏమి నేనేమిచేసినాను.

వెంక— ఇంకా సిగ్గులేక అడుగబోవుచున్నావా! నీమూలముగా మాకుఁ దల వంపులు. కులము చెడపుట్టినావు.

త్రి— ఏమి. నేనేమితప్పుచేసినాను. ఏకర్మము నేనెఱుఁగనే.

వెంక— చాలు, నోరుమూసుకో సిగ్గులేక. నీకింత లేనిబుద్ధులుకూడానా, చిన్నవాడవనుకున్నాను. నీవు నిన్న వెంకయ్యగారింట్లో కాసులపేరెత్తుకొనిపోయి మనోరమకిచ్చి దానిని ముద్దులాడడంలోకి దిగింది నీ చదువు— (అని యొకచెంపను పండ్లూడునట్లు అయిదువ్రేళ్ళు నంటుకొన చరిచిలోనికిఁబోయెను.)

సకల సద్గుణంబులకుఁ బెన్నిధియగు త్రివిక్రమునకీ నిరాపనిందనుగుఱించి, యేమియుఁ దెలియలేదు. కాని విచారించినమీఁదట నీతనికైతవ మిత్రుండగు వెల్ల టూరి వినాయకరావువలననియ్యది పుట్టెనని తెలియవచ్చెను. ఆ వినాయకరావు ఒక భాగ్యవంతునియింట, నొక వారముదినములక్రిందట, నొక మంచి ముత్యములనత్తును, దొంగిలించి యీతనికిఁ జూపఁగా, నీ త్రివిక్రముఁ డానత్తును, యుక్తిగా నిజాధికారి కప్పగించునట్లు చేసెను. ఆవిరోధముచే నా మాయావియగు వినాయకరావు, ఈ నింద నితని కారోపించినాఁడు. తరువాత వెంకటేశ్వరుఁడును నిజస్థితి నెఱింగెను.

ఆ మఱునాడు ప్రతిదినమువలెఁగాక నంతకంటె మొదలకడనే లేచి వెంకటేశ్వ రుఁడు కాలోచితకృత్యంబుల నిర్వర్తించి, త్రివిక్రముని కొట్టులోనికిఁ బోయెను. కాని యచ్చో నాతండు గానరాఁడయ్యె. వెంకటేశ్వరుఁ డొకవేళ బయలుప్రదేశమునకుఁ గాని, మఱియొకచోటికిఁగాని పోయియుండునని తలఁచి, తన కుమారునికై వేఁచి యుండెను. కాని యెంతసేపటికైన నాతఁడు రాలేదు. ఆదినమున నంగడినుండి యనేకవస్తువులను గృహమునకుఁ దేవలసియుండెను. ఎక్కడికో దుస్సహవాస వాస నలచేఁ దిరుగఁబోయెనని, యావెఱ్ఱిబ్రాహ్మణుఁ డూహించినాఁడు. కాని, త్రివిక్రముని సుగుణసంపత్తి యాతనికి గోచరముకాలేదు. ఇట్లు వేఁచి, వేఁచి విసిగి, యాతఁడు వచ్చునని యాగనేల'యని, తానే స్వయముగా నా పణములకేగి, వలయు వస్తువాహన నివహమునుంగొని, బయలుదేరివచ్చెను. దారిలో నీతనిమనస్సున కెన్నిబుద్ధులైనఁబుట్టినవి.

త్రివిక్రముఁ డింటికి రాఁగానే నమలకుండ మ్రింగివేయవలెనను నంతకోప ముద్భవిల్లెను. ఇంతలోఁ దల్లివలె గోదావరిలోఁ బడెనేమోయని యొక భయముపుట్టెను. నాకోతలఁ బడనేరక పారిపోయెనేమో యని యొకచింతకలిగెను. లేక నూతఁగోఁతఁబడి ప్రాణత్యాగముఁ గావించెనేమోయని యొకసారి యనుకొనెను. చెడు సహవాసము వలన నెక్కడికోపోయి యుండవచ్చునని యొకపరి యూహించెను. ఇంతలో నాతని మనంబున నొక వెఱ్ఱి యాందోళనము కలిగెను. కాలుచేతులు వడకె. ధైర్యంబుతప్పె. కాని యది యెందుకైనది బోధపడలేదు. ఇట్లు డోలాయమానమానసుఁడై యిల్లుచేరి యంతటను మఱియొకమాటు వెదకి యాతనింగానక పలవించుచుండెను. ఆ దినమున మూఁడుయామములవరకు నాతఁడు ఊరి నాలుగుమూలల వెదకి, వెదకి, వేసారి, యెందునుగానక చేయు నుపాయంబులేక యెందైనఁబడిచచ్చెనో లేక పారిపోయెనో, యీ రెంటిలో నొకటి కావలెనని యూహించి, యింటికేతెంచెను. వచ్చి త్రివిక్రముని బట్టల పుస్తకమ్ముల వెతుకనెంచి వానికైచూడఁగా నవి కనఁబడలేదు. ఆతని చెంబొకటియు, వెంకటేశ్వరుని పెట్టెలోని యాఱునూఱు రూపాయలునుగూడలేవు. అక్కడికి వెంకటేశ్వరునకుఁ గుమారుఁడు బ్రతికియేయుండెననియు, నెక్కడికో పారిపోయెననియు బహుశః దూరదేశములకు విద్యాభ్యాసమునకై పోయియుండుననియుఁ దెలిసెను. అప్పటికి నాతని మనమునందలి దుఃఖమొక కొంతతీరెను. వెంటనే నలుదెసలకు ననేకులగు కూలివాండ్రను త్రివిక్రముని వెతుకనంపెను. కాని వారికెవ్వరికినిఁ త్రివిక్రముఁడు కనఁబడలేదు.

కటా! కట్టడిన్యై కల్లనిజంబు లారయక, నిష్కారణము తన సుతుని దండించుటవలనఁ, దన్నుఁ గట్టె త్రాళ్లు, తానే తెచ్చికొన్నట్లాయెనుగదా! మొదట బాలురకు విశేషమూ చనువిచ్చి భయపెట్టక తన్ను మీఱునట్లు చేసికొనుటయే యొకతప్పు. పిమ్మట తగునుపాయంబారసి యుక్తిగాఁ దనకు లొంగునట్లు చేసికొనకుండుట మఱియొకతప్పు. తప్పు తనదైనప్పుడు ముప్పువాటిల్లదా? ఇఁక త్రివిక్రమునిసంగతిని వర్ణింతము. వెంకటేశ్వరుఁడు తన లోపములచేఁ దానుచెడెనుగదా. ఇఁక ఆతనివలె వర్తించువారెవ్వరైన నుండిరేని, వారుమాత్ర మిబ్బందులకు లోనుగాకుండు పూర్వమే తగు శ్రద్ధవహించెదరుగాక.

అట్లు త్రివిక్రముఁడు తండ్రిపెట్టుబాధలఁ బడనేరక మిగుల సంతాపించుచు, నాదినమున గోరుచుట్టుమీద రోకలిపోటుపడినట్లు, యీబాధకు సహాయముగా, మఱియొక యహేతుకమైన నేరమునకు మిక్కుటమగు దండనమువచ్చుటచే, నెంతయు వంతంగుంది యిదివరకే పారిపోవఁ బ్రయత్నించుచున్నాఁడు గావున నాదినమున

నీకారణములచేఁ జారిపోయెను. అతఁడు కాశికిఁబోయినఁ గాసితప్పననిగదా పోయెను. అది యెట్లో ముందు చదువరులు గ్రహించెదరుగాక. అతఁడు రాజ మహేంద్రవరము దాటి, రాజానగరమువరకును గాలినడకనుబోయి, యాదినమున నచ్చట నాగి యట నొకబండిఁ గుదిర్చికొని, విజయనగరమువరకును బోయెను. విజయ నగరములో నచ్చటి మహారాజుగారిని సందర్శించుకొని యాయనపైని గొన్ని పద్యము లనుచెప్పి, యొక పాతికమందికి వరుసగా నవధానముంజేయువారు చెప్పునట్లు పద్య ములను జెప్పఁగా, వారిచాలుసి విద్యావైశద్యంబునకు వెఱగంది, నూటపదియాఱు రూప్యములను బహుమానమిచ్చి, యొక గొప్ప దుప్పటమునిచ్చి, తనతాలూకు స్వంత జవానుల నొక పదిమందిని గాశివరకుఁ దోడుగానంపి యాతఁడాపురి నున్నంత కాలమును నాతని కగు కర్చులను తాము భరింతుమని సెలవిచ్చిరి. ఇట్లు వారిని వీడ్కొని త్రివిక్రముఁడు తనకప్పుడబ్బిన మహాభాగ్యమునకు భగవంతుని వేవిధముల స్తోత్రము చేయుచు బయలుదేరెను. నోట నక్షరము ముక్కగలదు గావున త్రివిక్రమున కెచటనున్నను నిబ్బంది లేకపోయెను. కాని దేశములలో వట్టి దద్దన్నలు తిరిగిన యెడల, వారు ధనహీనులైనప్పుడు చావవలయునే గాని వేఱువిధము లేదుగదా. చూచి తిరా విద్యాప్రభావము. త్రివిక్రమునితోఁగూడ నిప్పుడు కాశీనగరమున కేగువారు పదునొకండుగురు. వారు నాలుగుబండ్లను చేసికొని, బయలుదేరిరి. ముప్పది నలువది మైళ్ళకొకొక్కచోట నాగుచు, నీవిధమున వారొక ౨౦౦ మైళ్ళదూరము గడచినవెనుక నొకనాఁడు రాత్రి రెండుజాములప్పు డొక మహారణ్యములో నీరు పోవుచుండఁగా సుమా రొకమైలుదూరమున ముందు గొప్ప యాక్రందనధ్వని యొకటి వినవచ్చెను. అప్పుడు ఈ నాలుగు బండ్లలోనివారును నిద్రించుచుండిరి. త్రివిక్రముఁడుమాత్ర మాసందడివలన మేల్కాంచి, చెవులొగ్గి యాధ్వని నాలించి యదియొక బాటసారిని దొంగలు కొట్టుటవలనఁ గలిగియుండవచ్చునని తలంచి, బాడివాండ్రను సేవకులను లేపి, బండివాండ్రను త్వరగా బండిద్రోలుట కాజ్ఞయిచ్చి, తక్కిన తమరు పదునొకండ్రును దండధరులై, కాలినడకను గబగబ పరుగెత్తుచువచ్చి, యా ఘోరకాననంబునందలి యాతస్కరుల యుద్ధవాటికరిగిరి. అచ్చో నారుబండ్లుండెను. సుమారిరువదిమంది బాటసారులును, నలువురు స్త్రీలును, నుండిరి. వారి నొక ముప్పదిమంది దొంగలు చుట్టుకొనిరి. వీరిని చూడఁగానే యా దొంగలలో కొందరు పారిపోయిరి. అందు ముప్వురికిమాత్రము కాళ్లువిరిగినందున పారిపోలేదు. కడమవాండ్రందరును పారిపోయిరి. ఇంతలో వీరందరును చేరిరి. అప్పుడీసంభాషణజరిగెను.

త్రి—ఎవరుమీరు,